తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2018 శనివారం సంపుటి :23 సంచిక : 356 పేజీలు :16 వెల : 5.00



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్‌డే వేడుకలను ఆసియాన్ దేశాల అధినేతలతో కలిసి వీక్షిస్తున్న ప్రధాని మోడీ



రాజ్‌పథ్‌లో రిపబ్లిక్‌డే వేడుకలసందర్భంగా ప్రదర్శించిన నిర్భయ్ క్షిపణి శకటం

ఆసియాన్ అధినేతల సాక్షిగా...

అపూర్వ 'బల'ప్రదర్శన

న్యూఢిల్లీ,జనవరి 26: ఆగ్నేయాసియా దేశాలతో సంబంధాలను పటిష్టంచేసుకునేదిశగా ఆసియాన్ బంధం 25 ఏళ్లు అయిన సందర్భంగా నిర్వహించిన ఆసియాన్ సదస్సుతో పాటు పది దేశాల అధిపతులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విశిష్ట అతిధులుగా పాల్గొనడం ఈ సారి 69వ గణతంత్రదినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగానిలిచింది. 14రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలనుంచి వచ్చిన సాంస్కృతిక బృందాలు తమతమ రాష్ట్రాల శకటాలపైనుంచి చేసిన నృత్యప్రదర్శనలు అందరినీ కట్టిపడేసాయి. పదిదేశాల శక్తివంతమైన అధిపతులు మొత్తం గణతంత్ర వేడుకలకు హాయాజరయ్యారు. రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్,ప్రధాని నరేంద్రమోడీ ఇతర కేంద్రమంత్రులు, వివిధ పార్టీల అధినేతలు ఈ వేడుకలను ఆసక్తిగా తిలకించారు. గణతంత్ర దినోత్సవ పేరేడ్‌ను ఢిల్లీ ఏరియా కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ ఝునరల్ ఆసిత్‌మిస్త్రీ ఆధ్వర్యంలో కొనసాగాయి. త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత భారత ఆయుధ సంపత్తిని ప్రదర్శించారు. వీటిలో సైన్యంలోని టి-90 ట్యాంక్ భీష్మ, బాల్‌వేమిషన్ పికెట్, బ్రహ్మోస్ క్షిపణి, శతృఆయుధాలను గుర్తించే రాడార్ స్వాతి, ట్యాంక్ టి.72, మొబైల్‌బేస్‌ట్రాన్స్ రిసీవర్‌స్టేషన్ ఆకాష్ వెపన్ వ్యవస్థలు వంటివి ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇకపోగా ఆసియాన్‌దేశాలనుంచి మైన్మార్ నుంచి కౌన్సెలర్ ఆంగ్‌సాన్ సూకీ, ≫2



దేశ పటిమను ప్రతిబింబించిన గణతంత్ర వేడుకలు



శుక్రవారం హైదరాబాద్‌లో 69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తున్న గవర్నర్ నరసింహన్

సంక్షేమం, అభివృద్ధిలో

తెలంగాణ ఆదర్శం

రైతులకు పెట్టుబడి పథకం, వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్

గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ నరసింహన్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి26: తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తోందని గవర్నర్ తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సంక్షేమ పథకాలకోసం ప్రభుత్వం ఏటా రూ.40 వేల కోట్లు ఖర్చు చేసో ్తందన్నారు. తెలంగాణ ఏర్పడిన ఆరు నెలల్లోనే విద్యుత్ కోతలను అధిగమించి ప్రభుత ్వం ఇప్పుడు ఏకంగా వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించడం గర్వకారణమని తెలిపారు. శుక్రవారం నాడు సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ నరసింహన్ తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్‌లో గవర్నర్ త్రివిధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రిపబ్లిక్ డే సందర్భంగా ఇదే విదేకపై తాను మాట్లాడానని, తమ ప్రభుత్వం అనేక అడ్డంకులు తొలగించుకుని అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షను వెల్లడించానని, ఇప్పుడు ప్రభుత్వం ఆ దశలోనే ఉందని,ఇంకా చెప్పాలంటే ఇప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఒక రోల్ మాడల్‌గా తెలంగాణ రాష్ట్రం ఉన ్నందుకు గరి ్వస్తున్నానని చెప్పారు. నిర్దేశిత బంగారు తెలంగాణకు రాష్ట్రం అడుగులు వేస్తోందని, ఆ లక్ష్యానికి తప్పకుండా చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మూడున్నర ఏళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధిలో దూసుకుపోతుందని, జాతీయ సగటు కంటే మిన్నగా 18శాతం వృద్ధి రేటుతో పరుగులు పెడుతూ తెలంగాణ దేశ నిర్మాణంలో కీలక పాత్ర ≫2



శుక్రవారం రాజ్‌భవన్‌లో రిపబ్లిక్‌డే సందర్భంగా గవర్నర్ నరసింహన్ నిర్వహించిన ఎట్‌హోంలో సిఎం కెసిఆర్, డిప్యూటీ సిఎంలు కడియం, మహమూద్ అలీ, కౌన్సిల్ చైర్మన్ స్వామి గౌడ్, ఎపి స్పీకర్ కోడెల

సందడి సందడిగా

గవర్నర్ ఎట్ హోం

కెసిఆర్ హాజరు, చంద్రబాబు గైర్హాజరు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ నరసింహన్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరికీ తేనేటి విందు ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమానికి టిడిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకాలేదు. టిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. అయితే ముందే తీర్మానించుకున్న మేరకు కాంగ్రెస్ నేతలు హాజరు కాలేదు, రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, మాజీ మంత్రి దానం నాగేందర్ హాజరు కావడంతో ఆ పార్టీ పరేషాన్‌లో పడింది.ఎట్‌హోమ్‌కు వెళ్లొద్దని కాంగ్రెస్ పార్టీ తీర్మానించినప్పటికీ వారు రాజ్‌భవన్‌కు వచ్చారు. పార్టీ నిర్ణయానికి సంబంధించి తమకు ముందస్తు సమాచారం లేదని,పార్టీ నుంచి తనకు ఫోన్ కాల్‌గానీ, మేసేజ్‌గానీ రాలేదని, ముందే తెలిస్తే తాను హాజరయ్యేవాడిని కాదని రాపోలు మీడియాతో అన్నారు. కాగా, ముందుగా నిర్ణయించుకున్న మేరకు లెఫ్ట్(సిపిఐ,సిపిఎం) నేతలువ్వరూ హాజరు కాలేదు, బిజెపి నేతలు కిషన్‌రెడ్డి, బండారు దత్తాత్రేయ తదితరులు హాజర య్యారు. ఎంఐఎం అధినేత,ఎంపీ అసదుద్దీన్ ఓవైసి హాజరయ్యారు.అసద్‌తో గవర్నర్ ప్రత్యేకంగా మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎంలు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, మంత్రులు హరీష్‌రావు, తుమ్మలనాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఈటెల రాజేందర్, ఎంపీలువినోద్, కేశవరావు, జితేందర్‌రెడ్డి, బల్కా సుమన్ తదితరులు హాజరయ్యారు. ఏపి నుంచి అసెంబ్లీ స్పీకర్ కోడెల, డిప్యూటీ సిఎం కెఇ కృష్ణమూర్తి, మంత్రులు పత్తిపాటి పుల్లారావు, కామినేని శ్రీనివాస్, వైఎస్సార్సీ ఎమ్మెల్సీ డాక్టర్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పిసింగ్,డిజిపి మహేందర్‌రెడ్డి ఇతర ఉన ్నతాధికారులు హాజరయ్యారు.

రాజ్యాంగ స్ఫూర్తిని అవమాన పరుస్తున్న పాలకులు: పిసిసి చీఫ్ ఉత్తమ్ 6లో

కుషాయిగూడలో

కాల్పుల కలకలం

వారాంతపు సంతలో స్థల వివాదం



శుక్రవారం కుషాయిగూడలో ఓ వ్యక్తి కాల్పులు జరిపిన దృశ్యం

హైదరాబాద్,జనవరి 26 ప్రభాతవార్త : స్ధానిక చర్లపల్లి ఈసీనగర్‌లోని కూరగాయల మార్కెట్ స్ధలం వ్యవహారంలో ఇరువురు వ్యాపారుల మధ్య జరిగిన సంఘర్షణ కాల్పల వరకు దారి తీసింది.స్ధానిక వారానికో సారి జరిగే సంత వద్ద రోడ్డు తవ్వకాలు జరుగడంతో మట్టి కుప్పలు ఉండటం స్థలంలో మార్పు చోటు చేసుకుంది. దీంతో బీహార్‌కు చెందిన గంజరాజ్ సింగ్ (52) స్ధానికంగా ఉండే దండు తులసీదాస్ మధ్య వివాదం ముదరడంతో గజ్‌రాజ్‌సింగ్ ఇంటికి వెళ్లి నాటుతుపాకి తీసుకొచ్చి చంపుతానని బెదిరింపులకు దిగాడు.అక్కడే ఉన్న పోలీసులు వెంటనే అతని చేతిలోఉన్న తుపాకీ పైకి పెట్టారు.
గాలిల్లో కాల్పులు జరగడంతో ప్రాణ నష్టం జరగలేదు.ఇరువర్గాల మధ్య గొడవతో నలుగురు గాయాల పాలైయ్యారు.కానిస్టేబుల్ చక్రపాణిరెడ్డి కాల్పులు జరిపిన వ్యక్తి అరెస్టు అదుపులోకి తీసుకున్నారు.సమాచారం అందు కున్న రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ సంఘటన స్థలానికి చేరుకుని వివాదంపై ఆరా తీశారు. ఆకాల్పల్లో చాకచక్యంగా వ్యవహరించిన చక్రపాణిరెడ్డిని కమీషనర్ అభినందించారు.



యాసంగిలో చివరి ఆయకట్టు రైతుకూ

సాగునీరు

కాలువల వెంట క్షేత్ర స్థాయిలో సిఇల పర్యవేక్షణ: మంత్రి హరీష్

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త : ఎస్సారెస్పీ, నిజాంసాగర్‌లలో చివరి ఆయకట్టు రైతులకు కూడా నీరందేలా చూడాలని మంత్రి హరీష్ రావు కోరారు. నాగార్జునసాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టుకు రబీ పంటకు సాగునీటి సరఫరాను క్రమబద్ధం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలసౌధలో ప్రాజెక్టుల ఆయకట్టుకు జరుగుతున్న సాగునీటి సరఫరాపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలువల వెంట సీఈ, ఎస్ఇలు ఇతర సిబ్బంది నిరంతరం తిరగాలనీ, సాగునీటి సరఫరా తీరును క్షేత్ర ≫2

సహకార సంఘాలకు పిఐసిలు

ఈనెల 31తో ముగుస్తున్న పాలకవర్గాలు

ఎన్నికలకు ఆసక్తి చూపని ప్రభుత్వం

అసెంబ్లీ తర్వాతే సంఘాలకు ఎన్నికలు

బడ్జెట్ సమావేశాల్లో సమగ్ర సహకార చట్టం

అధికారులే పర్సన్ ఇన్ ఛార్జీలు!

ఏర్పాట్లపై సహకార శాఖ కసరత్తు

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పిఏసీఎస్) పర్సన్ ఇన్ ఛార్జీలను (పిఐసి) నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వీటితోపాటు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిస్కాబ్), జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డిసిసిబి), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు (డిసిఎంఎస్)లకు కూడా పర్సన్ ఇన్‌ఛార్జీలను నియమించనున్నట్లు సమాచారం. సాధారణంగా పర్సన్ ఇన్ ఛార్జీలుగా అధికారులను నిర్వహిస్తుంటారు. వీరిని నియమిస్తే సహకార సంఘాలు మొత్తం ప్రభుత్వ నియంత్రణలోకి వస్తాయి. అయితే రాజకీయ అవసరాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటే ప్రస్తుతంఉన్న పాలకవర్గాల అధ్యక్షులను పర్సన్ ఇన్‌ఛార్జీలుగాకూడా నియమించే అవకాశం ఉంది. అయితే ఎక్కువ అధికారులనే పర్సన్ ఇన్ ఛార్జీలుగా నియమింపచేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ఆయా సహకార సంఘాల పాలకవర్గాల కాలపరిమితి ఈనెల 31వ తేదీతో ముగియనుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013 జనవరి నెలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఆ మరుసటి నెలలోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు ఎన్నికలను నిర్వహించారు. వీటికి ఇప్పట్లో ఎన్నికలను నిర్వహించే ఆలోచన ప్రభుత్వానికి లేనట్లు తెలియవచ్చింది. మరో ఐదురోజుల్లో సహకార సంఘాల పదవీ కాలం ముగుస్తున్నా ఇప్పటి వరకూ ప్రభుత్వం వాటికి ఎన్నికలను నిర్వహించే విషయంపై ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదు. ఒకవేళ ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకున్నా ఎన్నికల నిర్వహణకు కనీసం రెండునెలల సమయం పడుతుంది. ప్రధానంగా జిల్లాల పునర్వవస్థీకరణలో 31 జిల్లాలకు పెరగడంతో అప్పటి వరకూఉన్న సహకార సంఘాల పరిధిని విభజించాల్సి ఉంది. కొత్త జిల్లాల ప్రకారం సంఘాల ఆస్తులు, అప్పులను విభజించడం, సంఘాల పరిధిలోని గ్రామాలను కొత్తగా ఏర్పాటు అయ్యే వాటికి మార్చడం, కొత్తగా ఓటర్ల జాబితాలను తయారు చేయడం వంటివి ఇప్పట్లో జరిగే పరిస్థితి కాదని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. ఇప్పటికే పంట పెట్టుబడి విషయమై కసర్తు చేస్తున్న ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే పరిస్థితి ఏమాత్రం కనిపించడం లేదు. పిఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలం ఈనెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో తిరిగి ఎన్నిలను నిర్వహించాలంటే మూడు నెలల ముందుగానే ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణ విషయమై సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ప్రభుత్వానికి గతంలోనే నివేదిక అందించింది. అయితే దీనిపై ముఖ్యమంత్రి స్పందించకపోవడంతో వాటికి పర్సన్ ఇన్‌ఛార్జీలను నియమించేందుకు సహకారశాఖ అధికారవర్గాలు కసరత్తు చేస్తున్నాయి.
రాష్ట్రంలో 906 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, 10 జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచీలు, 9 డిసిఎంఎస్‌లు, టిస్కాబ్ ఉన్నాయి. ఈ సహకార సంఘాల ఎన్నికల్లో రైతులే ఓటర్లు కాబట్టి ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళ్లడం శ్రేయస్కరం కాదనేది సర్కారు ఆలోచనగా తెలుస్తోంది. పైగా వచ్చేఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే అందులో వ్యతిరేకత కనిపిస్తే వాటి ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందనేది ప్రభుత్వ ఆలోచనగాసమాచారం. అంతేకాకుండా రానున్న ఖరీఫ్ సీజను నుండి పెట్టుబడి పథకం కింద ఎకరానికి రెండు పంటలకు 8వేల రూపాయలను రైతులకు ఆర్థిక సాయంగా ఇవ్వనుంది. ఈ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 1.42 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతారు. దీన్ని అమలు చేశాక సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయనేది ప్రభుత్వ వాదనగా అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా సహకార చట్టం ప్రకారం ఆరు నెలల చొప్పున రెండు దఫాలుగా పర్సన్ ఇన్ ఛార్జీలను పొడిగించే వెసులుబాటు ఉంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఎపి ≫2

రిపబ్లిక్ వేడుకల్లో ఆరోవరుసలో రాహుల్

మొదటి వరుసలో అమిత్‌షా

వరుసలో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదన్న రాహుల్



న్యూఢిల్లీ,జనవరి26,ప్రభాతవార్త: దేశంలోని ప్రధాన ప్రతిపక్షపార్టీ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, శుక్రవారం రాజ్‌పథ్ మార్గంలో జరిగిన రిపబ్లిక్ పెరేడ్‌లో ఆరవ వరుసలో కూర్చొని పెరెడ్‌ను తిలకించారు. ఆయన పక్కన రాజ్య సభనేత గులాం నబీ ఆజాద్ కూర్చొన్నారు. ఆతర్వాత రాష్ట్రపతి భవన్‌లోజరిగిన ఎట్ హోమ్ కార్యక్రమంలోనూ ఆయన రెండవ వరుసలో కూర్చొని కనిపించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపిపై, కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసారు.

రాహుల్‌గాంధీకి ప్రోటో కాల్ ప్రకారం ఇవ్వవలసిన ప్రధాన్యత ఇవ్వలేదని.. గణతంత్ర వేడుకల వంటి కార్యక్రమంలో విదేశీ నేతల ముందు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధినేతను బిజెపి అవమాన పరిచిందని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం మండిపడింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్‌సింగ్ సుర్జేవాలా మాట్లాడుతూ... బిజెపి నీచ రాజకీయాలకు పాల్పడు తోందని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇంతమంది ఆసియాన్ సభ్యదేశాల ప్రతినిధులు తొలిసారిగా భారత్‌కు వాచ్చారని.. వారందరి ముందు రాహుల్‌ను అవమానించి బిజెపి తన వక్రబుద్ధిని చూపించింది విమర్శించారు.

సంప్రదాయం ప్రకారం ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడికి ముందువరసలో సీటును కేటాయించాలి అని అన్నారు.

దేశప్రతిష్టకు కొలమానమైన గణతంత్ర వేడుకలలో రాహుల్‌ను కాంగ్రెస్ పార్టీని అవమానించినట్లైందని ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. సాధారణంగా సంప్రదాయంప్రకారం విదేశీప్రతినిధులు, అధిపతులు, అధ్యక్షులువంటి ప్రముఖులు వచ్చినప్పుడు ప్రతిపక్షనేతలతోనూ, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షంతోనూ సమావేశాలు ఏర్పటుచేయటం ఆనవాయితి అని.. బిజెపి సంప్రదాయాలను, ఆనవాయితీలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు. అయితే శక్రవారం జరిగిన వేడుకలలో ప్రధాని, ఆసియాన్ దేశాల ప్రతినిధులు పెరేడ్‌ను తిలకించేందుకు ప్రత్యేక వేదికపై ఆసీనులయ్యారు.

'బల'ప్రదర్శన

వియత్నాం ప్రధాని నుగుయెన్ గ్జువాన్‌ఫుక్, ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటరెట్టే, థాయ్‌ప్రధాని జెన్‌రపెయూత్ చాన్‌ఓచా, సింగపూర్‌ప్రధాని లీహెసెన్‌లూంగ్, బ్రూనెసుల్తాన్ హాజీ హసనాల్‌బోల్కియా వంటి నేతలతోపాటు ఇండోనేసియా అధ్యక్షుడు జోకోవిడోడో,మలేసియా ప్రధాని నజీబ్‌రజాక్, లావోస్‌ప్రధాని తోంగ్లోమ్ సిసోలిత్, కాంబోడియా ప్రీమియం హెన్‌సెన్‌లు ఈ భారీ పెరేడ్‌ను ఆసక్తిగా తిలకించడంతోపాటు వారువెంట తెచ్చుకున్న కెమేరాల్లో బంధించారు. ఫ్లాగ్ మార్చ్‌లో సైనికదళాలు పదిదేశాల ఆసియాన్ దేశాల పతాకాలను చేతబూని పెరేడ్ నిర్వహించాయి. వివిధ రాష్ట్రాలు మంత్రిత్వశాఖలకు సంబంధించినమొత్తం 23శకటాలు ప్రదర్శించారు. ఆకాశవాణి శకటంతొలిసారిగా పాల్గొన్నది. 14 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలశకటాలు చరిత్రను తెలియజేస్తూ విశేషంగాప్రదర్శించాయి. ఇక పేరేడ్‌పరంగా అశ్వికదళం, పంజాబ్‌రెజిమెంట్, మరాఠాలైన్ ఇన్‌ఫాంట్రీ, డోగ్రా రెజిమెంట్, లడక్‌స్కౌట్స్, ఆర్టిలరీరెజిమెంట్, 123 ఇన్‌ఫ్యాంట్రీ బెటాలియన్, ప్రాదేశిక సైన్యం గ్రేనేడియర్స్ బెటాలియన్లు పాల్గొన్నాయి. నౌకాదళం, వైమానికదళం, మిలిటరీలనుంచి 144మంది చొప్పున సైనికులు రాజ్‌పథ్ కవాతులో పాల్గొన్నారు. ఇక భారత కోస్ట్‌గార్డ్, ఒంటెలసేన, శశస్త్రసీమాబల్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్, ఢిల్లీపోలీస్,ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల దళాలు కూడా పాల్గొన్నాయి.

అన్నింటికంటే సరిహద్దుభద్రతాదళానికి చెందిన సీమాభవాని కంటింజెంట్ పెరేడ్‌తో హాజరైన సభికులు, పెద్దలుమొత్తం అచ్చెరువొందారు. మోటారు బైక్‌లపై వివిధ వర్గాల దుస్తులు ధరించిన మహిళా కమాండోలు నిర్వహించిన సైనిక విన్యాసాలు ఆసియాన్‌దేశాధిపతులనేకాదు కేంద్రమంత్రులు, వివిధ పార్టీల నాయకులను సైతం విస్మయానికి గురిచేసాయి. ఇక పెరేడ్‌లో తొలిసారిగా ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్‌సి విక్రాంత్ నమూనా ప్రదర్శించారు. డిఆర్‌డిఒ నిర్భయ్ క్షిపణి, అశ్వినిరాడార్ వ్యవస్థలను ప్రదర్శనలో ఉంచారు. ఇక సాంస్కృతిక ప్రదర్శనలపరంగా ధిమాపూర్, నాగ్‌పూర్, ఢిల్లీ ప్రాంతాలనుంచి వచ్చిన పాఠశాలల బాలబాలికలు, గిరిజననృత్యాలు, ఆయా రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే శకటాలు గణతంత్ర దినోత్సవ పేరేడ్‌లో పాల్గొన్నాయి.

తొలుత అమర్‌జవాన్ జ్యోతివద్ద ప్రధాని మోడీ, రక్షణమంత్రి నిర్మలా సీతారామన్‌లు అమరవీరులకు నివాళులర్పించి అనంతరం రాజ్‌పథ్‌కు చేరుకున్నారు.

ప్రదర్శించిన శకటాల్లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆర్థికశాఖశకటాలు ఎక్కువగా ఆకర్షించాయి. పది ఆసియా దేశాల చిహ్నాలతో ప్రతినిధులతో శకటం చుట్టూ కనిపించారు. అలాగే ఆర్థికశాఖపరంగా పెద్దనోట్ల రద్దు, డిజిటల్ లావాదేవీలు, నల్లధనం కట్టడి కార్యాచరణను ప్రతిబింబించే దృశ్యాలను ఏర్పాటు చేసింది.





శుక్రవారం న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌వద్ద రాష్ట్రపతి కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వాగతం పలుకుతున్న ప్రధాని మోడీ

పిఐసిలు

పరస్పర సహాయ సహకార చట్టం (1995)ను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోంది. తదనుగుణంగానే గత ఏడాది ఏప్రిల్‌లో జీవో 28ని తీసుకువచ్చింది. ప్రతీ సంఘం కూడా 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలనే నిబంధనను చేర్చారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర సహకార ఎన్నికల ఆధీకృత సంస్థకు అప్పగించారు. ఈ సంస్థ గత మార్చిలో ఏర్పాటు అయ్యింది. అయితే దాని విధివిధానాలు, కార్యాచరణపై ప్రభుత్వం ఇంకా ఎటువంటి నియమాలను వెల్లడించ లేదు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా తీసుకురానున్న సమగ్ర సహకార చట్టాన్ని వచ్చే శాసనసభా బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రాష్ట్రంలో మూడు సహకార సంఘాల ఎన్నికల విషయమై కొందరు న్యాయస్థానానికి వెళ్లారు. 30 రోజుల్లో వాటికి ఎన్నికలను నిర్వహించాలంటూ కోర్టు ఆదేశించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయం వాటి నమూనా మార్గదర్శకాలను నాలుగు నెలల క్రితమే ప్రభుత్వానికి పంపించారు. దీనికి ప్రభుత్వం ఆమెదముద్ర వేయకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు జరగాల్సిన 3 సహకార సంఘాల ఎన్నికలూ నిలిచిపోయాయి.



టూత్‌పేస్టుతో మలేరియా మటుమాయం!!

కొత్త పేస్టును కనుగొన్న రోబో శాస్త్రవేత్త ఈవ్

ట్రైక్లోసన్ రసాయనంతో కొత్త ఎంజైమ్ మిశ్రమం

అతి చౌకలోనే మలేరియాతో పోరాటం

ఇంగ్లండ్ శాస్త్రవేత్తల అద్భుత కృషి

వార్త సైన్స్‌డెస్క్: ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ ప్రతి ఏడాది దాదాపుగా ఐదులక్షల మంది దోమ కాటు వల్లవచ్చే మలేరియాకు బలి అవుతున్నారు. ఎన్నోరకాల మందులు అందుబాటులో ఉన్నా ఆఫ్రికా దేశాలలో మరణాల సంఖ్య చాలా ఎక్కువే. ఇంగ్లడ్‌లోని రోబో శాస్త్రవేత్త ఈవ్ పుణ్యమా అని ఇప్పుడు ఒక చిన్ని టూత్‌పేస్టుతో మలేరియాని తరిమేయ వచ్చుట. సాధారణంగా టూత్‌పేస్టులు, సబ్బులు, సర్జికల్ లోషన్లలో వాడే ట్రైక్లోసన్ అనే తెల్లటి ఘన రసాయన పదార్థం మన శరీరంలో ఇఎన్‌ఆర్ అనే ఎంజైమ్ లాగా క్రిమి సంహారిగా పనిచేస్తుంది. తద్వారా అంటు రోగాలకు కారణమయ్యే క్రిములు మన దరి చేరవు. ఇది పాత విషయమే. అయితే దీని రశాయన సూత్రాన్ని, మాలిక్యూల్‌ని కొంచెం మార్చి మలేరియా క్రిమితో పోరాడే ఎంజైమ్ డి.హెచ్చ్.ఎఫ్.ఆర్‌గా మార్చవచ్చని ఇంగ్లండ్ లోని రోబో శాస్త్రవేత్త ఈవ్ కనుగొంది. ఈ కొత్త మిశ్రమాన్ని టూత్‌పేస్టులలో చొప్పించి తక్కువధరకే సులువుగా అందించే అవకాశాలు ఎక్కువని తేలింది. రోబో టెక్నాలజీని, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి జీవశాస్త్రరంగంలో అద్భుతాలను ఆవిష్కరించ వచ్చని శాస్త్రవేత్తలంటున్నారు.

సంతోషించే ప్రజలు 85%

వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎపి: గవర్నర్ నరసింహన్

విజయవాడ, జనవరి26 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ తొలుత పోలీస్‌ల గౌరవం వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. విభజన కష్టాలను ఏపీ ఎదుర్కొందన్నారు. ఏపీ ప్రజలకు గవర్నర్ గణతంత్ర దినోత్సవ శుభాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానీయుల త్యాగ ఫలితంగా ఇవాళ ఈ వేడుకలు జరుపుకుంటున్నామని వ్యాఖ్యనించారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకొని, అభివృద్ధి పథంలో ముందు కెళ్తున్నామన్నారు. ఏపీలో 85శాతం మంది ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఏపీప్రభుత్వం వేగంగా అభివృద్ధి చెందుతోందని కితాబిచ్చారు. త్వరలోనే చంద్రన్న విలేజ్‌మాల్స్ ప్రారంభం కానున్నాయని గవర్నర్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తోందని తెలిపారు. 10,720కిలోమీటర్ల పొడవైన రహదారులను రూ.7,621కోట్లతో అభివృద్ధి చేస్తోంది. కాపులకు 5శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేశామని, బీసీలకు నష్టం కలగకుండా కాపులకు రిజర్వేషన్లు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.10లక్షలు ఇస్తున్నామని చెప్పారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులు పెంచుతున్నామని, వాల్మికీ, బోయలను ఎస్టీల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరతామనిచెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం రూ.423కోట్లు ఖర్చు చేస్తోంది. సాంకేతికతను జోడించి ఉత్పాదకతను పెంచుతోంది. రాష్ట్రంలో ఉద్యానవన పంటల విస్తీర్ణం 40లక్షల నుంచి కోటి లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మత్స్యశాఖలో 33.76శాతం వృద్ధితో 2017లో ప్రగతి సాధించామన్నారు. ఎన్టీఆర భరోసా క్రింద పెన్షన్‌లను నెలకు రూ.1000, రూ.1500లు 45.39లక్షల మంది ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.

ఆదర్శం

పోషిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ విషయంలోనే చూస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో విద్యుత్ వ్యవస్థాపిత సామర్థ్యం 6,574 మెగావాట్లు ఉండగా, ఇప్పుడు విద్యుత్ 14,845మెగావాట్లు అందుబాటులో ఉందని, వాస్తవంగా ప్రభుత్వం 28వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యుత్ నిర్వహణను సమర్థవంతం చేయడంతో మిగులు విద్యుత్ ఉండే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన ఆరు నెలల్లోగానే విద్యుత్ ఉత్పత్తి సామర్థం పెరిగిందని, ఇప్పుడు రాష్ట్రంలో 24గంటలపాటు విద్యుత్‌ను అన్ని రంగాలకు అందించగలుగుతుందన్నారు. వృద్ధులు, వితంతువులతో పాటు ఒంటరి మహిళలకు పింఛన్ ఇస్తోందనాన్నరు. ఇక గ్రామీణ వ్యవస్థను ఆర్థికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో కులవృత్తుల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ఫించన్ రూ.200 నుంచి పెంచిన ప్రభుత్వం వితంతువులకు రూ.1000 పింఛన్,వికలాంగులకు రూ.1500, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు రూ.1000 చొప్పున ఫించన్ ఇస్తుందని మొత్తంగా 38లక్షల 87వేల లబ్దిదారులకు పింఛన్ అందుస్తోందన్నారు.

రైతుల కోసం ప్రత్యేకంగా బడ్జెట్

తమ ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి రైతుల కోసం ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని స్పష్టం చేశారు.35లక్షల రైతులకు సంబంధించి రూ.17వేల కోట్లరుణాలను ఎత్తివేసిందనితెలిపారు. నకిలీవిత్తనాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందన్నారు. నీటిపారుదల రంగంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని,తలపెట్టినప్రాజెక్టుల నిర్మాణాలకు ఏటా రూ.25 వేల కోట్లను కేటాయింపులు చేస్తుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో చాలా ప్రాంతాలకు సాగు నీరందుతుందని చెప్పారు. రైతులకు ఈ ఏడాది నుంచి పంట పెట్టుబడి అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తవుతే తెలంగాణలోని మారుమూల ప్రాంతాలకు సైతం సాగునీరు అందుతుందన్నారు. మిషన్ కాకతీయ పేరుతో రాష్ట్రంలోని 40వేల చెరువులను పునరుద్ధరణ చేస్తుందన్నారు. ఏటా రెండు సీజన్లకుగానూ రైతులకు ఎకరాకు రూ.8వేల చొప్పునపెట్టుబడి అందించేందుకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. భూప్రక్షాళన మొదటి దశను పూర్తి చేసుకున్న తమ ప్రభుత్వం త్వరలోనే రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించనుందన్నారు. అవినీతి నిర్మూలనకు తమ ప్రభుత్వం పారదర్శక విధానం అమలు చేస్తుందన్నారు.ఐదువేల ఎకరాలకు చొప్పున ఒక అధికారి చొప్పున 2,638 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను నియమించిందన్నారు. వారిని అగ్రామనిసులుగా మార్చి శిక్షణకూడా ఇచ్చింద న్నారు.ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతు సమన్వయ సమితులను కూడా ఏర్పాటు చేసిందన్నారు. వ్యవసాయ మార్కెట్లలో పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణాలు కూడా చేపడు తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు తెలంగాణలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్నగోదాములు అందుబాటులో ఉండగా, రాష్ట్రం ఏర్పడిన తర్వాత 22లక్షల 50వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం వరకు గోదాములను నిర్మాణం చేపట్టిందన్నారు. రైతులకు మద్దతు ధర లభించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అందులో బాగంగా క్రాప్ కాలనీలను ప్రోత్సహిస్తుందని, దీనివల్ల రైతులకు అత్యధిక లబ్ది జరుగుతుందన్నారు.

మానవ వనరుల అభివృద్దే లక్ష్యంగా కేటయింపులు

మానవ వనరుల అభివృద్ధికిగాను తమ ప్రభుత్వం అనేక



శుక్రవారం హైదరాబాద్‌లో రిపబ్లిక్‌డే వేడుకలకు హాజరైన సిఎం కెసిఆర్, స్పీకర్ మధుసూధనాచారి, మంత్రి నాయిని తదితరులు

చర్యలు తీసుకుందని,రూ.5వేల కోట్లు బడ్జెట్ కేటాయించి యాదవ, కుర్మలకు 75శాతం సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేసిందని, ఈ మేరకు 7లక్షల 61వేల కుటుంబాలకు కోటిన్నర గొర్రెలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటివరకు 40లక్షల గొర్రెలను అందించిందన్నారు.దీని వల్ల గొల్ల, కురుమల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. జలవనరులు ఉన్న చోట చేపల పంపిణీ కూడా చేసి మత్స్యకారులను బలోపేతం చేసింద న్నారు.కాగా, చేనేత రంగాన్ని కాపాడేందుకు వరంగల్‌లో కాకతీయ హ్యాండ్లూమ్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కాంప్లెక్స్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిందన్నారు. నాయి బ్రాహ్మణులు ఆధునిక సెలూన్లు పెట్టుకునేందుకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ సెలూన్లకు కూడా డొమస్టిక్ విద్యుత్ రేట్లు తీసుకుంటున్నారని, రజకులకు వాషింగ్ మిషన్లను సబ్సిడీ మీద అందిస్తున్నారన్నారు. నగరంలో కల్లు దుకణాలను తెరిచేందుకు అనుమతి ఇచ్చి గౌడ కుల స్తుల వారసత్వ వృత్తికి ఊరటను ఇచ్చిందని,ఇప్పుడు కల్లుగీత కార్మికులకు రూ.5లక్ష చొప్పున జీవిత భీమా,రూ.1000 చొప్పున పెన్షన్ అందిస్తున్నారన్నారు.ఎవరైతే తమ చేతివృత్తులను కొనసాగించేందుకు ముందుకురారో,వారికి ఇతరత్రా ఉపాధి అవకాశాలను కల్పిస్తునా ్నరన్నారు. అత్యంత వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్ల నిధులు కేటాయించిందన్నారు.

తమ ప్రభుత్వం కేజీ నుంచి పీజి వరకు ఉచిత విద్యను అందించే భాగంగా గత మూడున్నర సంవత్సరాలుగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పెద్ద ఎత్తున రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయించారు. చేయిస్తున్నారు కూడా. ఇప్పటి వరకు 542 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేశారు. మైనారిటీలకు 204, ఎస్సీలకు 104, ఎస్టీలకు 51,బీసీలకు 142రెసిడెన్షియల్ స్కూళ్లు, ఎస్సీ,ఎస్టీ మహిళలకు 30 డిగ్రీ కాలేజీలు వ్యవస్థాపితం చేశారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఒక్కోవిద్యార్థికి ఉచిత బోర్డింగ్, ఉచిత బట్టలు,ఉచిత పుస్తకాలు, ఇతర అవసరాల కోసం నెలకు లక్షా 25వేల చొప్పున ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ప్రజలకు ఉత్తమ వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, 102,104,108 సర్వీసులను అభివృద్ధి చేసిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.265కోట్లు కేటాయించిందన్నారు. ఇదే సమయంలో బాలింతలను కాపాడేందుకు కెసిఆర్ కిట్ పేరుతో కొత్త పథకం ప్రారంభించిందని,బాలింతలు సంతానం పొందిన తర్వాత మూడు ఇన్‌స్టాల్ మెంట్‌లో రూ.12వేలు అందిస్తుందన్నారు. వారికి ఆడపిల్లలు పుడితే అదనంగా మరో వెయ్యి రూపాయలు ఇస్తున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు రూ.42వేల కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. మూడున్నర ఏళ్లలో తమ ప్రభుత్వం రోడ్లను బాగా అభివృద్ధి చేస్తుందని, తెలంగాణకు హరితహారం పేరుతో చెట్లునాట్లే కార్యక్రమం ముమ్మరం చేసిందన్నారు. పరిపాలన సామర్థ్యం పెంచేందుకు కొత్తగా 21జిల్లాలను ఏర్పాటు చేయడంతోపాటు కొత్తగా 25 రెవెన్యూ డివిజన్లను, 125 మండలాలను, 7పోలీస్ కమిషనరేట్లను, 23 కొత్త పోలీస్ సబ్ డివిజన్లను, 28 కొత్త సర్కిళ్లను, 94 కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారన్నారు. టిఎస్ ఐపాస్ విధానం వచ్చిన తర్వాత రాష్ట్రంలో 6070 ఇండస్ట్రియల్ యూనిట్లు ఏర్పడ్డాయని, ఇందులో 2000 వరకు ప్రొడక్షన్‌లో ఉన్నాయని, దీంతో లక్షా 18వేల కోట్ల పెట్టుబడివచ్చిందన్నారు. కొత్త పరిశ్రమల యూనిట్లవల్ల రెండులక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. ఐటీ సెక్టార్‌లో తమ ప్రభుత్వం ముందుకుపోతుందని, ఐటీ ఎగుమతుల్లో రాష్ట్రం వాటా 12శాతం అభివృద్ధి ఉందని అంటూ పలు పథకాలను వివరించారు.

తెలుగులోనే ప్రసంగం ప్రారంభం, ముగింపు

గవర్నర్ నరసింహన్ ప్రసంగం ప్రారంభంలో తెలుగులో మాట్లాడి, తర్వాత ముగింపులోనూ తెలుగులో మాట్లాడారు. 'తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ రోజున, గణతంత్ర దేశ నిర్మాణానికి కృషి చేసిన మహానుభావులను స్మరించుకుంటూ నేడు మనం ఈ వేడుకలు జరుపుకుంటున్నాం. అన్ని వర్గాల ప్రజల ఆశలను అక్షరాల నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది' అంటూ ప్రసంగం ప్రారంభించారు. 'దేశంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అవకాశాలను అనుకూలంగా మలుచుకుంటూ అభివృద్ధి పథంలో నడుస్తూ దేశ నిర్మాణానికి పెద్ద ఎత్తున చేయూతను ఇస్తుంది. ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి మనమంతా మరలా అంకితమవుదాం. మీ అందరికీ మరోకసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుసుకుంటున్నాను. ధన్యవా దాలు' అని ప్రసంగం ముగించారు.

ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంస పత్రాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ అధికారులకు ప్రశంస పత్రాలు అందించింది. పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ నరసింహన్ పలు జిల్లాల కలెక్టర్లతో పాటు పోలీస్ అధికారులకు అవార్డులు అందజేశారు. అవార్డ్ తీసుకున్నవారిలో యాదాద్రి భువనగిరి కలెక్టర్ అనితా రామచంద్రన్‌తో పాటు షీటీమ్స్ ఇన్‌చార్జ్ స్వాతి లక్రా, ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు. కాగా గణతంత్ర దినోత్సవ ప్రసంగం ముగిసిన తర్వాత పరేడ్ నిర్వహించిన దళాలలకు గవర్నర్ బహుమతులు అందజేశారు.

స్మారక స్థూపం వద్ద కెసిఆర్ నివాళి

తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అమరవీరులకు నివాళులర్పించారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్ సమీపంలో ఉన్న సైనికుల స్మారక స్థూపం వద్ద నివాళి అర్పించారు. పుస్తకంలో సంతకం చేశారు. అనంతరం గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

సాగునీరు

స్థాయిలో పరిశీలించడంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇందుకోసం అవసరమైతే జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని కోరారు. రెవెన్యూ సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు. సంబంధిత జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగించాలనీ పేర్కొన్నారు. నీరు అత్యంత విలువైనదనీ, చుక్క నీరు కూడా వృధా పోకుండా అత్యంత పొదుపుగా వాడాలని ఆయన కోరారు. సాగునీటి క్రమబద్ధీకరణ వ్యవహారంలో ఎలాంటి లోటుపాట్లు జరిగినా ఈఈలదే బాధ్యత అనీ, వారిపై చర్యలకు ప్రభుత్వం వెనుకాడబోదన్నారు.

నీటిని వదిలినప్పుడల్లా అప్రకమత్తంగా ఉండాలనీ, రాత్రి, పగలూ పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల పరిధిలో రబీ ఆయకట్టును కాపాడాలవలసి ఉందన్నారు. ప్రధాన కాలువలకు ఆన్ అండ్ సేఫ్ పద్ధతిలో సాగునీటిని సరఫరా చేస్తున్నందున దిగువనున్న రైతులకు నీరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. శ్రీరామ్‌సాగర్ లోయర మానేరు డ్యాం ఎగువ, దిగువ ప్రాంతాల్లో ఉన్న డిస్ట్రిబ్యూటరీలు, ఎన్‌ఎస్‌పి,ఎడమ కాలువ కింద ఉన్న డిస్ట్రిబ్యూటరీలు, నిజాం సాగర్ కింద కాలువల పరిధజలోనూ ఆయకట్టుకు సాగునీటి సరఫరాపై క్షేత్ర స్థాయి పరిస్థితిని మంత్రి సమీక్షించారు.

ఎస్సారెస్పీ, ఎల్‌ఎండి ఎగువ ప్రాంతాలలో 4,07,417 ఎకరాలు, ఎల్‌ఎండి దిగువ భాగాన 1,52,588 ఎకరాలు, ఎన్‌ఎస్‌పి కింద 5,25,629 ఎకరాలు, నిజాం సాగర్ కింద 1,51,666 ఎకరాలకు, ఈ యాసంగిలో తప్పనిసరిగా నీరు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఈఎన్‌సి మురళీధర్‌రావు, సిఇలు శంకర్, సునీల్, మధుసూధన్‌రావు, ఎసీపీ, ఇఇలు పాల్గొన్నారు.

వారం - వర్జ్యం

27-1-2018 శనివారం

హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం

పుష్యమాసం శుక్లపక్షం

దశమి ఉ. 11.14 రోహిణి తె 4.05

రా. ఉ. 9.00-10.30

యమ. మ. 1.30-3.00

వ. రా. 8.44-10.12

వార్తాఫలం

మేషం: ఉమ్మడి కుటుంబ సభ్యుల మధ్య వైరానికి అవకాశం. ఋణాలు తీర్చక ఇబ్బందులకు అవకాశం. పుణ్యకార్య విలాసములు. నీచులతో, దుర్మార్గులతో కలహానికి అవకాశం .

వృషభం: కొత్తవిషయాలపై చర్చలు చేస్తారు. ఉమ్మడి వ్యాపారంలో లాభాలను పొందుతారు. వృత్తియందు ధనలాభాలను పొందుతారు.

మిథునం: కొన్ని ఆరోగ్యసమస్యలకు అవకాశం. మానసిక బాధలకు కూడా అవకాశం. సుఖహాని. అధికార సందర్శనం చేస్తారు.

కర్కాటకం: వృత్తియందు ఋణాలతో సంచరిస్తారు. యత్నకార్య సిద్ధి, ప్రమోషన్స్ పొందుతారు. అధికార కోపాలకు అవకాశం.

సింహం: ఉద్యోగంలో సౌఖ్యాన్ని పొందుతారు. వృత్తియందు విజయాలను పొందుతారు. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. ప్రమాదాలకు అవకాశం.

కన్య: ఉద్యోగసౌఖ్యాన్ని పొందుతారు. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. భోజనసౌఖ్యంతో ఆనందంగా గడుపుతారు. ప్రమోషన్స్, కొన్ని అనారోగ్య సమస్యలకు అవకాశం.

తుల: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. వ్యవహార విజయం. విలాస జీవిత విశేషాలు దారిద్ర్య సమస్యలకు అవకాశం.

వృశ్చికం: ఉత్సాహంగా గడుపుతారు. ఉద్యోగంలో అభివృద్ధిని పొందుతారు. బంధుదర్శనాలు చేస్తారు. దుష్టులకు దూరంగా వుండడం మంచిది.

ధనుస్సు: వృత్తియందు సామాన్య ఫలాలను అనుభవిస్తారు. స్నేహితులను కలిసి, ఆనందంగా వుంటారు. సంతాన విషయ చర్చలకు అవకాశం.

మకరం: కొన్ని వ్యతిరేకతలకు అవకాశం. గౌరవ భంగం, సుఖం, ఆనందంగా గడుపుతారు. మానసిక బాధలకు అవకాశం. వస్తుసముదాయం. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.

కుంభం: ప్రభుత్వపరంగా కొన్ని సమస్యలకు అవకాశం. దుష్టుల కలయికతో ఇబ్బందులు. వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. దారిద్రసమస్యలకు అవకాశం.

మీనం: ఉద్యోగంలో ప్రమోషన్స్ పొందుతారు. ఋణాలు తీరుస్తారు. స్నేహితులను కలుస్తారు. వాహన యోగం, ఋణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ముమ్మాటికీ రాజకీయ హత్యే

- రక్షణ కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు.
- కేసును సిబిఐకి అప్పగించి దర్యాప్తు జరపాలి
- నల్లగొండ మున్సిపల్ చైర్మన్ కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ


బొడ్డుపల్లి లక్ష్మిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేతలు

నల్లగొండ, జనవరి 26, ప్రభాతవార్త: నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి భర్త శ్రీనివాస్‌ది ముమ్మాటికి రాజకీయ హత్యేనని అని ఈహత్యపై సిబిఐ చే విచారణ జరిపించాలని దోషులు ఎంతటివారయిన కఠినంగా శిక్షించాలని టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం చైర్మన్ లక్ష్మి నివాసానికి సిఎల్పి లీడర్ జానారెడ్డి, రాష్ట్ర నాయకులు హనుమంతరావు, షబ్బీర్‌అలీతో కలిసి చేరుకొని. శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులు అర్పించి లక్ష్మిని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్‌కి ప్రాణభయం ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి రక్షణ కల్పించాలని కోరినా ఆయన పట్టించుకోవడం లేదని శ్రీనివాస్‌ను మట్టుపెట్టాలనే కుట్రతోనే గన్‌మేన్‌లను కాని, లైసెన్స్‌డ్ గన్‌కాని ఇవ్వలేదని అన్నారు. శ్రీనివాస్ హత్యకు టిఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలవంచుకునే విధంగా అతికిరాతకంగా శ్రీనివాస్‌ను హత్య చేసి కాంగ్రెస్ పార్టీని అణిచివేయాలని కుట్రపన్నారని ఆరోపించారు. పోలీసులు న్యాయంగా వ్యవహారించడం లేదని ప్రభుత్వానికి మద్దతుగా వ్యవహారిస్తున్నారని 36గంటలు గడిచినా నిందుతులను అరెస్టు చేయలేదని అన్నారు. శ్రీనివాస్‌ను టిఆర్ఎస్ చేరాలని అనేక సార్లు బెధిరింపులకు గురి చేశారని పార్టీ మారి అక్కడ ఇమడలేక మళ్లీ కాం గ్రెస్ వచ్చిన శ్రీనివాస్‌పై టిఆర్ఎస్ నాయకులు కక్ష్యగట్టి పథకం ప్రకారం హత్య చేసి అణుచరులపై నెట్టివేస్తున్నారని అన్నారు. ఈహత్యపై కాంగ్రెస్ పార్టీ చూస్తు ఊరుకోదని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు. లక్ష్మికుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండదండగా ఉంటుందని అన్నారు. సిఎల్పీ లీడర్ జానారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నందున దానికి బలహీన పర్చడానికి టిఆర్ఎస్ రాజకీయ హత్యలు ప్రేరేపిస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ఆగడాలను ఎండగడుతుండడంతో టిఆర్ఎస్ నాయకులు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. నిందుతుల కాల్‌డేటాను పరిశీలించి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి దోషులను కఠిణంగా శిక్షించాలని లేని పక్షంలో ప్రభుత్వమే హత్య చేయించినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస్‌తో మంచిగానే ఉంటూ ఇతర పార్టీ ఎమ్మెల్యేతో కుట్రలు చేసి అంతమొదించారని అన్నారు. సిబిఐతో విచారణ జరిపించి దోషులను శిక్షించాలన్నారు. హనుమంతరావు మాట్లాడుతూ హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేకు నయీంకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. బిసికి చెందిన ఒక మున్సిపల్ చైర్మన్ భర్తను రాజకీయంగా ఎదగకుండా పొట్టన పెట్టుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ అంటే హత్యలు చేయడమేనా అని అన్నారు. కెసిఆర్ నియంత పోకడలపై గ్రామగ్రామాన పర్యటించి ప్రచారం చేస్తామన్నారు. లక్ష్మి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసి అధ్యక్షుడు బూడిద బిక్షమయ్యగౌడ్, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ పాల్వాయి స్రవంతి, రాపోలు జయప్రకాశ్, కిసాన్‌సెల్ కోచైర్మన్ కుంభం కృష్ణారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ముత్తినేని వీరయ్యవర్మ, జఠంగి లక్ష్మమ్మ, వెంకటనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే ఈ కేసులో లొంగి పోయినట్లు చెప్తున్న నింధితులతో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే వీరేషం కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. వీటి ఆధారంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉద్రీతం చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి.

లొంగిపోయిన నిందితులు

శ్రీనివాస్ హత్య కేసులో ప్రధాన నిందితులు శుక్రవారం ఎస్పి వద్ద లొంగిపోయినట్లు విశ్వసనీయ సమాచారం చింతకుంట్ల రాంబాబు, మాంద్ర మల్లేష్, శరత్‌లను పోలీసులు నిందితులుగా గుర్తించారు. వీరు ముగ్గురు లొంగిపోయినట్లు తెలిసింది. అయితే పోలీసులు అధికారికంగా లొంగినట్లు ప్రకటించలేదు.

డివైడర్‌ను ఢీకొట్టిన హీరో నాని కారు



ప్రమాదానికి గురైన కారు

పంజాగుట్ట, జనవరి 26, ప్రభాతవార్త: సినీనటుడు నాని కారు శుక్రవారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్‌లో ప్రమాదానికి గురైంది. జూబ్లీహిల్స్ రోడ్ నం.45లో నాని కారు అదుపుతప్పి వేగంగా డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

ప్రమాదం జరిగిన సమయంలో కారులో డ్రైవర్ మాత్రమే ఉన్నట్లు సమాచారం. అయితే ఘటన ప్రాంతంలో ఎలాంటి సిసి టివి కెమెరాలు లేకపోవడం ప్రమాద ఘటనపై స్పష్టతలేదు. ఇదిలావుంటే ప్రమాదానికి గురైన కారు (టిఎస్07 ఎఫ్‌సి 0024) హీరో నాని తండ్రి గంటా రాంబాబు పేరుమీద ఉంది. అయితే గతంలో కూడా ఓవర్‌స్పీడ్ కారణంగా ఈ కారుపై ట్రాఫిక్ పోలీసులు 1400 చలానా విధించారు. ఆ చలానా ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. 3/పిపిడిఎ చట్టం (పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ డిస్ట్రక్షన్ యాక్ట్)కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కామెంట్ చేస్తే కేసులు రాజకీయ కక్షలో భాగమే

భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తున్న ప్రభుత్వం: టి.జాక్ చైర్మన్ ప్రొ. కోదండరామ్


శుక్రవారం హైదరాబాద్‌లోని టీ.జాక్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న టి జెఎసి చైర్మన్ కోదండరామ్

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్‌చేస్తే కేసులు పెడతామని సిఎం కెసిఆర్ ప్రకటించడం రాజకీయ కక్షలో భాగమేనని తెలంగాణ పొలిటికల్ జెఏసి చైర్మన్ ప్రొ. కోదండరామ్ అన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినరోజే ఇలాంటి చట్ట సవరణలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం ఆయన టీ.జాక్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలు కలిగించాలని రాజ్యాంగం చెప్పిందనీ, రాజ్యాంగంలో లోపం లేదనీ, పాలకులలోనే లోపం ఉందనీ, అందుకే మారుస్తామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ప్రజాస్వామిక హక్కును కాలరాస్తున్నదనీ, దీనిని ప్రతీ ప్రజాస్వామికవాది వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఈరోజు ఎంతో కీలకమైనదనీ, వచ్చిన స్వాతంత్ర్యానికి మార్గదర్శనం చేసిన రోజని గుర్తు చేశారు. 506, 507 ఐపిసి అమలు ప్రక్రియను మార్చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, న్యాయస్థానం జోక్యం లేకుండా సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు కామెంట్ పెట్టినా అరెస్టు చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ తరహా నిబంధనలు ప్రపంచంలో ఎక్కడా లేవనీ, తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరూ విమర్శించకూడదన్న ఉద్దేశ్యంతోనే పాలకులు ఈ విధమైన కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై కేసులు పెడతామని ప్రకటించిన సిఎంకు గతంలో ఆయన ఉద్యమం సమయంలో ఆ తరువాత కూడా ప్రతిపక్ష పార్టీలను పలుమార్లు పరుష పదజాలంతో విమర్శించిన విషయం గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు. రాజకీయకక్షతో చేసే ఇలాంటి చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామనీ, అసలు పరుష పదజాలం అంటే ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలని చూసిన ప్రతీసారి ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. రాజకీయ కక్షతోనే మంద కృష్ణ, అద్దంకి దయాకర్, ఒంటేరు ప్రతాపరెడ్డిపై కేసులు పెట్టారని విమర్శించారు. రాజ్యాంగంలో ఉండవలసిన అవసరంపై తాము చర్చిస్తున్నామనీ, రాజకీయాలు మారకుండా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరవని ఆయన స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలలో కొత్త పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేస్తామని కోదండరామ్ తెలిపారు.

నేటి నుండి అనంతపురం జిల్లాలో పవన్ పర్యటన


శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న పవన్

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ 27 నుండి 29 వరకూ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో పర్యటించనున్నారు. చలోరే చలోరే చల్ కార్యక్రమంలో భాగంగా కరవుపై అధ్యయనం, అవగాహనకోసం వివిధ కార్యక్రమాల్లో అక్కడ పాల్గొంటారు. 27 ఉదయం అనంతపురం చేరుకుంటారు. 11.20 గంటల తర్వాత అనంతపురంలోని గుత్తి రోడ్డులో జనసేన పార్టీ జిల్లా కార్యాలయం భవన నిర్మాణం నిమిత్తం భూమిపూజ చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకూ జరిగే జనసేన ప్రజా వేదికలో సీమ కరవుకు పరిష్కార మార్గాలు అనే అంశంపై రైతులు, వ్యవసాయ, నీటిపారుదల రంగాలకు చెందిన నిపుణుల గోష్టిలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం గుత్తి రోడ్డులోని కెటిఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కేవలం అహ్వానితులను మాత్రమే అనుమతిస్తారు. అనంతరం పార్టీ ముఖ్యులు, కార్యకర్తలతో మాట్లాడతారు. 28 ఉదయం కదిరికి వెళతారు. అక్కడ 11 గంటలకు నరసింహస్వామిని దర్శించుకుని కరవు పరిస్థితులపై స్థానికుల నుండి సమాచారాన్ని రాబడతారు. తదుపరి ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారు. అక్కడి నుండి 2.30 గంటలకు పుట్టపర్తికి చేరుకుని హనుమాన్ జంక్షన్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం4.30గంటలకు పుట్టపర్తి సత్య సాయి మందిరం, మంచినీటి పథకం, ఆసుపత్రిని సందర్శిస్తారు. రాత్రి అక్కడే బస చేస్తారు. 29 ఉదయం అక్కడ నుండి ధర్మవరం 8 గంటలకు చేరుకుంటారు. అక్కడ చేనేతకళాకారులతో మాట్లాడతారు. అనంతరం హిందూపురంవెళ్లి 2 గంటలకు జనసేనకార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.

నటులు సావిత్రి, ఎస్వీఆర్‌కు పద్మ అవార్డులు ఇవ్వాలి

రానున్న రోజుల్లో అలనాటి నటులు సావిత్రి, ఎస్వీ రంగారావులకు పద్మ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ప్రతిపాదించాలని పవన్ కల్యాణ్ సూచించారు. హైదరాబాద్‌లోని తమ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీత దర్శకుడు ఇళయరాజా, కిదాంబి శ్రీకాంత్‌తోపాటు పద్మ అవార్డు గ్రహీతలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పద్మ అవార్డులు అందుకున్న వారిలో తెలుగువారు ఇంకా ఉండి ఉంటే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు.

టైంస్లాట్ భక్తులకు గొప్పవరం

టిటిడి పరిపాలనా భవనంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

74 మందికి ప్రశంసాపత్రాలు అందజేసిన ఇఓ

ఉత్సవాలు వైభవంగా నిర్వహించామన్న ఇఓ

తిరుపతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానముల పరిపాలనా భవనంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. టిటిడి కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన మొత్తం 121 మంది ఉద్యోగులకు, 15 మంది అధికారులకు ఐదు గ్రాముల వెండి డాలర్‌తోపాటు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ముందుగా ఎస్వీ సంగీత కళాశాలకు చెందిన విద్యార్థులు ఆలపపించిన గీతానికి ఆకట్టుకునేలా నృత్య ప్రదర్శన చేశారు. గోవింద రాజ స్వామి కళాశాలకు చెందిన విద్యార్థులచే వందే మాతర గీతం ఆలపించగా, దానికి నృత్యాభినయం చేశారు. ఇంకా ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేసిన 74 మంది సిబ్బందికి కూడా ప్రశంసాపత్రాలు అందజేశారు. తరువాత ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ విశిష్టమైన రాజ్యాంగ నిర్మాణంలో పాలు పంచుకున్న మహనీయులను, స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. శ్రీవారి ఆలయంతో పాటు ఇతర టిటిడి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథసప్తమిలాంటి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు మెరుగైన సేవను అందించారని తెలిపారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ శ్రీవారి దర్శనార్థ వేచి ఉన్న భక్తుల నుంచి శ్రీవారి సేవకులద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టామని తెలిపారు. భక్తుల కోరిక మేరకు అదనంగా 50 వేల లడ్డూలను అందుబాటులో ఉంచామని తెలిపారు. కాలినడకన వచ్చే భక్తులకు రోజుకు 20వేల టోకెన్లు ఇస్తున్నామని తెలిపారు. ఇదేవిధంగా భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా, సులభతరంగా శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన టైంస్లాట్ విధానం కూడా విజయవంతమైందని తెలిపారు. మార్చి నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం ఆధునిక సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ ఆకె రవికృష్ణ, డిఎల్ఓ ఎంవి.రమణ నాయుడు, ఎఫ్ఎ సిఇఓ బాలాజీ, అదనపు సివిఎస్ఓ శివకుమార్‌రెడ్డి, ఎస్ఇ -2 రామచంద్రారెడ్డి, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, విజిఓ అశోక్‌కుమార్, ప్రజా సంబంధాల అధికారి రవి, డిప్యూటీ ఈఓలు కోదండరామారావు, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

నిశబ్దం కూడా ఓ విప్లవమే: ప్రజా కవి గద్దర్


శుక్రవారం మదనపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న ప్రజాకవి గద్దర్

పీలేరు, జనవరి 26, ప్రభాతవార్త: నిశబ్దం కూడా ఓ విప్లవమేనని ప్రజాకవి గద్దర్ అన్నారు.. శుక్రవారం మదనపల్లెలో జరుగు రాజ్యాంగ పరిరక్షణ సభకు విచ్చేసిన ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమాలు లేవు నిశబ్దంగా ఉన్నాయని భావించరాదని, ప్రస్తుతం జరుగుతున్న విధ్వంసకర అభివృద్ధితో సమాజంలోని బడుగు, బలహీన వర్గాలు మరింత నిరుపేదలుగా మిగిలిపోతున్నారన్నారు. విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హోదాను ఎందుకు ఇవ్వటం లేదన్నారు. ప్రస్తుతం దేశంలో బడా పారిశ్రామికవేత్తలు అందరి మెదళ్లలో ఒక చిప్‌ను ప్రవేశపెట్టారని, దీంతో సోషల్ మీడియాలు వాట్సప్, ఫేస్‌బుక్‌లతో కుటుంబాలు సైతం విచ్ఛిన్నమవుతున్నాయన్నారు. దేశంలో విదేశిపెట్టుబడులను ఆహ్వానిస్తే చిల్లరవర్తకుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కల యువత 67శాతం మంది ఉన్నారని, ఇది యువభారతమన్నారు. యువత సమాజంలో జరుగుతున్న పరిణామాలు గమనిస్తు పరాక్రమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందా.. అన్న నినాదంను ప్రతి ఒక్కరు ఏకీభవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, ప్రజాకవి పోతలూరి రెడ్డెప్ప, మదనపల్లె డివిజన్ సిపిఐ నేత శివ, తదితరులు పాల్గొన్నారు.

రేపు బిసి టీచర్ల రాష్ట్రస్థాయి సమావేశం


హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: బిసి టీచర్లకు ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలనీ, ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలని అలాగే క్రిమిలేయర్ తొలగిచాలని డిమాండ్‌చేస్తూ ఆదివారం (28న) బిసి టీచర్ల స్థాయి సమావేశం జరుపాలని నిర్ణయించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటలకు ఈసమావేశం ప్రారంభం అవుతుంది. ఈ సమావేశానికి బిసి టీచర్లలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, తెలంగాణ టీచర్స్ సంఘం అధ్యక్షులు కె. కృష్ణుడు పిలుపునిచ్చారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కాకపోవడంవలన ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో బిసిల ప్రాతినిధ్యం జాతీయ స్థాయిలో బిసి ఉద్యోగుల ప్రాతినిధ్యం 9 శాతం పెరగటం లేదన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి రాజ్యాంగపరమైన, చట్టపరమైన, న్యాయపరమైన ఆవరోధాలు లేవని వారు స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధమైన మండలకమిషన్ల ప్రమోషన్లలో రిజరే ్వషన్లు పెట్టాలని 1980లో సిఫార్సు చేసిందన్నారు. పార్లమెంటు నియమించిన నాచియప్పన్ కమిటీ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలనీ 2004లో సిఫార్సు చేసిందని గుర్తు చేశారు. అలాగే 2015లో జనాభా నిష్పత్తిలో ఆయా కేటగిరి స్థాయిల్లో బిసి ఉద్యోగులు సరిపోనూ లేకపోతే ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇక రిజర్వేషన్లు అనుభవించే ఏ వర్గానికి లేని క్రిమిలేయర్ బిసి వర్గానికి పెట్టి ఈకులాలను అణచివేస్తున్నారని కృష్ణయ్య, సత్యనారాయణ, కృష్ణుడు విమర్శించారు. రిజర్వేషన్లు పేదరికనిర్మూలన పథకం కాదు.. సామాజిక వివక్ష, కులవివక్ష, ఎదుర్కొంటున్న కులాలకు రిజర్వేషన్ల కావాలన్నారు. అలాగే జనా భా నిష్పత్తిలో కనీస ప్రాతినిధ్యం లేని కులాలకు రిజరే ్వషన్లు పెట్టాలి కానీ..ఆర్థిక ప్రాతిపదికన తీసుకోరాదన్నారు. అందుకే క్రిమిలేయర్ తొల గించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయాలని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదు పాయాల కల్పించి అన్నీ కేటగిరిల టీచర్లను, పిఇటి క్రాఫ్ట్ డ్రాయింగ్ టీచర్లను, కంప్యూటర్ టీచర్లను, జూనియ్ అసిస్టెంట్లను, లైబ్రేరియన్లను నియమించి ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయా లని వారు కోరారు.

తత్కాల్ పాస్‌పోర్టు నిబంధనలు సడలింపు



న్యూఢిల్లీ, జనవరి 26: తత్కాల్ పాస్‌పోర్టుల నిబంధనలను విదేశాంగశాఖ సడలించింది. తత్కాల్ పాస్‌పోర్టులకు ఇప్పటివరకూ క్లాస్ వన్ అధికారి సిఫారసులు అవసరం తప్పనిసరిగా ఉండేవి. అప్పటికప్పుడు లేదా తత్కాల్ పాస్‌పోర్టుకు ఈ నిబంధన నిక్కచ్చిగా అమలుచేసింది. అత్యవసరంగా పాస్‌పోర్టులు అవసరమైన వారికి ఈ నిబంధన పెద్ద అడ్డంకిగా మారింది. ఇప్పవరకూ తత్కాల్‌పరిధిలోని ఎఫ్ మార్గదర్శకాలప్రకారం క్లాస్ వన్ అధికారి సిఫారసులు తప్పనిసరిగా అవసరం అవుతాయి. ఇకపై ఈ నెల 25వ తేదీనుంచి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనల్లో ఈ సిఫారసులు అవసరం లేదని ఎత్తివేసింది. పూణె ప్రాంతీయపాస్‌పోర్టు అధికారి జెడి వైశం పాయన్ మాట్లాడుతూ ఇకపై తత్కాల్ పాస్‌పోర్టులకు క్లాస్‌వన్ అధికారి పరిశీలన అవసరం లేదని వెల్లడించారు. విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి, విదేశీ వ్యవహారాల పర్యవేక్షకులు ధ్యానేశ్వర్ మూలే మాట్లాడుతూ భారత ప్రజలను ప్రభుత్వం పూర్తిగా విశ్వసిస్తోందని, అందువల్లనే ఈ నిబంధనను ఎత్తివేసినట్లు తెలిపారు. ప్రజలకు సానుకూలమైన విధానాలను అమలుచేయడంలో విదేశాంగశాఖ ముందుంటుందని అన్నారు. ప్రతిఒక్క పౌరునికి క్లాస్‌వన్ అధికారి తెలిసి ఉండదని, అందువల్ల ఈ తాజా నిర్ణయంవల్ల దేశంలోని అనేకమంది సామాన్య పౌరులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఒక అభ్యర్థి అన్ని అధికారిక దస్త్రాలను, చెలామణిలో ఉన్న దస్త్రాలను అందచేస్తే మనకు తనిఖీచేసేందుకు మధ్యవర్తులు అవసరం లేదని అన్నారు. ఈ కొత్త నిబంధన అమలులోకి రావడంతో ఇక తత్కాల్ కేటగిరీ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేయాలంటే ఆధార్‌కార్డ్, పాన్‌కార్డు, ఓటరు కార్డు సరిపోతుందని అన్నారు. డిప్యూటి కార్యదర్శి హోదాకు తగ్గని అధికారులనే క్లాస్‌వన్ అధికారిగా పేర్కొంటారు. గజిటెడ్ అధికారులుఅంటే జిల్లా కలెక్టర్, ఎస్‌పి, అసిస్టెంట్ కమిషనర్, ఎక్కువ హోదాతో ఉన్న తహసీల్దార్లు కూడా క్లాస్ వన్ అధికారులుగా ఉంటారన్నారు. సాధారణ పాస్‌పోర్టు దరఖాస్తుకు తత్కాల్ పాస్‌పోర్టు దరఖాస్తుకు సత్వరపరిశీలన ఉంటుందని, ప్రాసెసింగ్ కూడా వేగంగా ఉంటుందన్నారు. తత్కాల్ పరిధిలో జారీ అయిన పాస్‌పోర్టులను కేవలం ఒకటినుంచి మూడు పని దినాల్లోపే అభ్యర్థికి వెళతాయని, అయితే అభ్యర్థులు పాస్‌పోర్టు సేవా కేంద్రాలో తగినంత సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు.

అసెంబ్లీ స్థానాల పెంపుపైనే సిఎం చంద్రబాబు దృష్టి: మధు


సిపిఎం ఎపి కార్యదర్శి మధు

తిరుపతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విభజన హామీల గురించి కేంద్ర ప్రభుత్వంతో ప్రస్తావించడం మాని, అసెంబ్లీ స్థానాలను పెంచుకునేందుకే ప్రయత్నాలు చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు ఆరోపించారు. ఆయన శుక్రవారం తిరుపతిలో విలేకరులతో మాట్లాడుతూ విభజన హామీల కోసం కోర్టుకు వెళతానని ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి, ముఖ్యమంత్రి కోర్టు ప్రస్తావన తీసుకుని వచ్చారని తెలిపారు. ఈ పేరుతో ప్రజలను నమ్మించడానికి ఆయన అవకాశ వాద రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. అసెంబ్లీ స్థానాలను పెంచుకోవడం కోసమే ఆయన ప్రధాన మంత్రిని కలుసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇటీవల జెర్రిపోతల గొట్టిపాటి, గంగపర్రు ఘటనలే సాక్ష్యాలని తెలిపారు. ఒక వైపు దళితులపై దాడులు జరుగుతుండగా, మరో వైపు దళిత తేజం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పుకుంటూ, దళితులను మోసం చేస్తున్నారని అన్నారు. ఇది కూడారాజకీయ ప్రయోజనం కోసమేనని అన్నారు. విద్యుత్తు శాఖలో కృత్రిమ లోటు చూపించి, విద్యుత్తు చార్జీలను పెంచడానికి కుట్రచేస్తున్నారని ఆరోపించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ)లో అన్యమత ఉద్యోగులనే పేరుతో 42 మందిపై చర్యలు తీసుకోవడం మానివేయాలని అన్నారు. జనసేన నేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేటట్లయితే, తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన వైఖరి ఏమిటో తెలియజేయాలని డిమాండు చేశారు.

వార్త

వినడంలో మనిషి తొందరపడాలి. కాని మాట్లాడటంలో తొందర పడకూడదు. అపార్థం చేసుకోవడంలో అసలు త్వరపడకూడదు.

-జేమ్స్ జ్యాడిత్

భూ ప్రక్షాళనతో వివాదాలకు తెరపడుతుందా?

దశాబ్దాలుగా రకరకాల వివాదాలతో మునిగితేలుతున్న భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం దాదాపు పూర్తి అయింది. మార్చి ఐదో తేదీ నాటికి పాసు పుస్తకాలన్నీ సిద్ధంగా ఉంటాయని, మార్చి పదకొండు తేదీన అందించనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు.ఆమేరకు గత రెండుమూడు రోజులుగా ఆయన సంబంధిత అధికారులతో సమీక్షల మీద సమీక్షలు చేస్తున్నారు. కొత్త పాసుపుస్తకాల పహాణీల రూపకల్పనలో సామాన్యులకు అర్థంకాని భాషలో ఉన్న పదాలను తొలగించి సరళమైనభాషలో గ్రామీణులకు సైతం అర్థం అయ్యే విధంగా రూపొందిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు. ఏదిఏమైనా ఈ భూప్రక్షాళనతో అనేక వివాదాలకు ముగింపు పలకవచ్చని న్యాయనిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ ఆలోచనావిధానం బాగుంది. ప్రభుత్వ సంకల్పాన్ని సమర్థించాల్సిందే. ఎన్నో వివాదాలకు తెరపడడమేకాక అవకతవకలు, అవినీతి, కొంత మేరకైనా తగ్గే అవకాశాలున్నాయి. అంతేకాదు భూవివాదాల కారణంగా జరుగుతున్న నేరాల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టవచ్చు. ఇందుకు కోట్లాది రూపాయలు వ్యయం అయినా రాష్ట్రంలోని లక్షలాది రైతు కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుంది. ఊరట కలిగిస్తుంది.అందులో సందేహం లేదు. అయితే అమలులోని సాధకబాధకాలు గూర్చి కూడా ఆలోచించాల్సిన అవసరంఉంది.శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దీనికి ఎలా తూట్లు పొడవవచ్చు? ఏరకంగా ఉపయోగించుకోవచ్చుననే దళారులు కూడా లేకపోలేదు.ప్రభుత్వం తాజాగా రైతులకు అందించే పాసుపుస్తకాలతో బ్యాంకురుణాలు కూడా పొందవచ్చునని ముఖ్యమంత్రితో సహా అధికారవర్గాలు అంటున్నాయి. కానీ బ్యాంకర్లు మాత్రం అంత సుముఖంగా లేరు. రైతుల వద్ద నుంచి పాసుపుస్తకాలు తీసుకొని బ్యాంకుకు తనఖా పెట్టుకున్నా కొందరు రైతులు రుణాలు చెల్లించడం లేదని వేలాది కేసులు వివిధ న్యాయస్థానాల్లో దశాబ్దాల తరబడి కొనసాగుతున్నాయని బ్యాంకర్లు అంటున్నారు. ఇందులో పెద్దరైతులే ఎక్కువగా ఉన్నారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ బాధ్యత కూడా రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు మండల రెవెన్యూ అధికారులకు కట్టబెట్టడం కూడా కొంత గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే కొన్ని రోజుల తర్వాత కానీ ఈ విషయంలో స్పష్టత రాదని రెవెన్యూ సిబ్బందికి కూడా రిజిస్ట్రేషన్‌కు సంబంధించి తర్ఫీదుఇచ్చిన తర్వాత అలాంటి సమస్యలు ఏవీ ఉండవని అధికారవర్గాలు వివరిస్తున్నాయి. అసలు వాస్తవంగా గతంలో భూములు, ఇతర స్థిరాస్తుల పంపకాలు కానీ, క్రయవిక్రయాలు కానీ, అన్నీ గ్రామపెద్ద మనుషుల ముందు తెల్లకాగితాల మీద రాసుకునేవారు. గ్రామాధికారులవద్ద ఉన్న రికార్డుల్లో మార్పులు చేయించుకునేవారు. ఏడాదికొకసారి జరిగే రివిజన్ కార్యక్రమాల్లో (జమాబందీ) ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఉన్నతాధికారులే గ్రామాలకు వచ్చి గ్రామపెద్దల సమక్షంలో మార్పులు చేర్పులు చేసేవారు. ఒకరి భూమి ఇంకొకరికి అమ్మడం కానీ, ఆ మేరకు పత్రాలుజారీచేయడం కానీ జరిగేవి కావు. ఆనాటి నైతిక విలువలు అవి. మారుతున్న కాలానుగుణంగా ఆ పద్ధతుల్లో అక్కడక్కడ వివాదాలు చోటుచేసుకోవడంతో చట్టబద్ధత కల్పించేందుకు తెల్లకాగితంపైకాకుండా ప్రభుత్వం వద్ద నుంచి స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి వాటిపై క్రయవిక్రయాలకు సంబంధించిన రాతకోతలన్నీ జరగాలన్న ఉద్దేశ్యంతో 1899 జూలై ఒకటో తేదీ ఆనాటి బ్రిటిష్ పాలకులు స్టాంపులు రిజిస్ట్రేషన్ చట్టాన్ని ప్రవేశాపెట్టారు.ఆ స్టాంపులుఎవరుకొన్నారు? ఎప్పుడు కొన్నారు? తదితర వివరాలతోపాటు స్పష్టంగా తేదీలను కూడా ఆ పత్రాలపై పేర్కొనే విధంగా చట్టానికి రూపకల్పన చేశారు. ఆదిలో గ్రామీణులు అంతగా పట్టించుకోకపోయినా హక్కులు ఏర్పడతాయని ప్రజలలో విశ్వాసం పెరిగిపోవడంతో రిజిస్ట్రేషన్లు పెరిగిపోయాయి.వేలాదికోట్లరూపాయలు ప్రభుత్వానికి ఆదాయం చేరుకునే స్థాయికి రిజిస్ట్రేషన్లు పెరిగాయి.పెరిగిన అవసరాలకు అనుగుణంగా స్టాంపులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. దీంతో స్టాంపులు తక్కువైనప్పుడు డబ్బురూపంలో చెల్లించవచ్చునని స్టాంపుల చట్టంలోని 41వ సెక్షన్‌కు సవరణ చేశారు. స్టాంపుల కొరత పరిస్థితిని గమనించిన దళారులు ఏకంగా నకిలీ స్టాంపులు సృష్టించడం ప్రారంభించారు. ఒక్క తేదీయే ముప్పై రెండువేల కోట్లవిలువైన నకిలీస్టాంపులను ముద్రించి దేశవ్యాప్తంగా అమ్ముకున్నట్లు బయటపడింది. ఈ కేసు సిబిఐ దర్యాప్తులోనే ఉంది. అసలువి ఏవో, నకిలీవేవో తెలియని సందిగ్ధపర్థితుల్లో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అయినవాటన్నింటిని ఆమోదించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ అవక తవకలను అరికట్టేందుకు తెలుగుదేశం కాలంలో కంప్యూటరీకరణ పేరుతో కోట్లాదిరూపాయలు ఖర్చుచేశారు. కంప్యూ టర్ ఎయిడెడ్ అడ్మిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ (కార్డు)ను అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టారు. చేతితో రాసే పనిని నిలిపివేస్తూ ప్రకటనలుచేశారు.గంటలోరిజిస్ట్రేషన్‌పేపర్లు చేతిలో ఉంటాయన్నారు.ఐదునిమిషాల్లో ఎన్‌కమ్‌రెన్స్ సర్టిఫికేట్ ఇస్తామన్నారు. దళారుల ప్రేమయం ఏమీ ఉండదన్నారు. కంప్యూటీకరణ వల్ల డబుల్ రిజిస్ట్రేషన్ అవకాశం లేదన్నారు. ఇలా అరచేతిలో వైకుంఠంచూపారు.కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చుఅయింది. ఆ కంప్యూటర్లను మూలన పెట్టారు. మళ్లీ కథ మామూలే. ఇలా ఎన్నోసార్లు మార్పులు, చేర్పులు చేసినా మరెన్నిసార్లు సవరణలు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంలేదు.చట్టప్రకారం నిర్ణీత ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత ఆ వ్యక్తికి ఆ ఆస్తిపై పూర్తి యాజమాన్యపు హక్కులు కల్పించాలి. ఆవ్యక్తికి తెలియకుండా సంబంధిత డాక్యుమెంట్ లేకుండా మరొకరు ఆ ఆస్తిని విక్రయించడానికి వీలులేకుండా పటిష్టంగా చట్టాన్ని కట్టుదిట్టం చేయాలి. అప్పుడే భూ ప్రక్షాళనకు అర్థం పరమార్థం ఉంటుంది.

> బట్టీపట్టి పరీక్షల్లో దానిని రాయడం కాకుండా పిల్లల్లో ఆలోచనల్ని, జిజ్ఞాసను రేకెత్తించేలా పాఠశాల విద్య ఉండాలి.



రామ్‌నాథ్ కోవింద్
రాష్ట్రపతి

> కుల రాజకీయాలకు ప్రధాన కారణం ఓటర్ల కుల పక్షపాతమే. ఈ విధానం మారాలంటే సామాజిక పరివర్తన రావాలి.



మోహన్ భగవత్
ఆరెస్సెస్ చీఫ్

ప్రజావాక్కు

పెరుగుతున్న మహిళా నేరస్తులు

ఎన్ని ఆధ్యాత్మిక ప్రసంగాలు విన్నా, ఎన్ని దేవుళ్లకు మొక్కినా లేదా ఎంతో మంది కౌన్సిలింగ్ చేసినా సమాజంలో నేర ప్రవృత్తి అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇంట్లో పెద్దాచిన్నా అంతా పాశ్చాత్యసంస్కృతికి అలవాటుపడి మానవ సంబంధాలకు ఉన్న విలువను మంటగలిపి విష సంస్కృతిని ఈ నేలపై విత్తి మొలకెత్తిస్తున్నారు. చాలా సందర్భాల్లో హింసాత్మక సంఘటనలకు పురుషులే ఎక్కువగా కారణమవుతున్నా నేడు వారితో సమానంగా కట్టుకున్న భర్తనే హత్యచేయించడం, ప్రియుడితో స్వేచ్ఛకోసం కన్న కొడుకునే మట్టుబెట్టడం లాంటి నేరాలలో మహిళలు కూడా వార్తల్లోకెక్కుతున్నారు. మహిళల నేరాల్లో దేశంలోని చాలా రాష్ట్రాలు ముందున్నా మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ తరహా కేసులు ఎక్కువ అయ్యాయి. కథలోనైనా, కవిత్వంలోనై నా, జీవితంలోనైనా స్త్రీ పాత్రల ఔచిత్యం దెబ్బతింటే సృష్టికి విఘాతం కలుగుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

ప్రత్యేక పరీక్షా కేంద్రాలు

మార్చి నెలలో పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. పరీక్షల్లో అక్రమాలను, మాస్ కాపీయింగ్‌ను అరికట్టేందుకు జంబ్లింగ్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఒకే కళాశాల లేక పాఠశాలవిద్యార్థులైతే మాస్ కాపీయింగ్‌కు పాల్పడే అవకాశముందని ఈ ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు మరో రకమైన సమస్య తలెత్తుతోంది. వేర్వేరు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు కలిపి సీట్లు కేటాయిస్తున్నారు. ఇలాంటప్పుడు కొందరు అబ్బాయిలు తమకు సమాధానాలు చూపించాల్సిందిగా విద్యార్థినులను ఒత్తిడి చేస్తున్నారు. కనుక జంబ్లింగ్ విధానం అనుసరించినా, అమ్మాయిలకు, అబ్బాయిలకు వేర్వేరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాల జిల్లా

సెల్ఫీపిచ్చి ప్రాణసంకటం

టెక్నాలజీ అభివృద్ధిచెందుతున్న కొద్దీ మానవుని ఆలోచనలు ఎంత పిచ్చిపోకడలు పోతుందో తెలియడంలేదు. జనాలలో సెల్ఫీ ఫొటోల పిచ్చి ఎక్కువైంది. ఒక్కోసారి ఇది ప్రాణాల మీదికి తెచ్చిపెడుతుంది.రన్నింగ్ ట్రైన్ ముందు నిలబడి సెల్ఫీదిగడం, జలపాతాలలో,హైవేలపై బైక్‌లు నడుపుతూ సెల్ఫీలు దిగడం తదితర మతిలేని పనులు చేస్తూ ప్రాణాలను కోల్పోతున్నారు.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

అధ్వాన్నంగా మారిన రహదారులు

రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా, అతిపెద్ద కార్పొరేషన్‌గా ప్రసిద్ధిగాంచిన వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ వార్డుల, డివిజన్‌ల రోడ్లు గోతులమయమై అధ్వాన్నంగా ఉన్నాయి. కేంద్రప్రభుత్వం వరంగల్ మహానగరాన్ని హృదయ్, స్మార్ట్‌సిటీగా ప్రకటించింది.వరంగల్ నగరంలోని చారిత్రక ప్రదేశాలనుసందర్శించడానికి వచ్చినఅతిథులు,పర్యాటకులు మాత్రం నగరంలోని రోడ్ల పారిశుద్ధ్యాన్ని చూసి నగరాన్ని స్మార్ట్‌సిటీగా ఎలా ఎంపిక చేసారనే సంశయం కలుగుతుంది.

-కామిడి సతీష్‌కుమార్, భూపాలపల్లి జిల్లా

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

తెలంగాణ రాష్ట్రంలో మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వాన్నంగాఉంది. పలుచోట్ల రోడ్లు అసలే అంతంత మాత్రం. వాటి నిర్మాణం,నిర్వహణ పనుల పర్యవేక్షణ,నియంత్రణ నానాటికీ తీసికట్టుగా తయారవుతోంది. డ్రైనేజీ దురవస్థ పౌరులకు ఎంతో ఇబ్బందికరంగా పరిణమిస్తోంది.గతంలోకురిసిన భారీ వర్షాలకు ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎదురైన సమస్యలతో. పాదచారులు, వాహనదారులు నరకయాతన పడాల్సి వచ్చింది.

-సి.రామకృష్ణ, హైదరాబాద్

పోస్టులను భర్తీ చేయాలి

సాధారణంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఇతర రంగాల కంటే విద్యాశాఖల్లోనే ఎక్కువగాఉంటాయి.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అనేక ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానీ అనేక చోట్ల విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరు. హేతుబద్ధీకరణ పేరిట పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇది పేద పిల్లలను చదువులకు దూరం చేయడమే అవుతుంది.

- ఎన్.సుదర్శన్‌రెడ్డి, వరంగల్‌జిల్లా

విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి వివిధ గ్రామాల పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలురాయడానికి వస్తుంటారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులులేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అన్ని వసతులున్న పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.

-గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఎంతకాలమీ వాచావాత్సల్యం

దామెర్ల సాయిబాబ

'ఏడవడం నేర్చుకున్న తర్వాత వ్యవసాయం చేయమన్నారు' పెద్దలు. ఏ సందర్భంలో ఈ మాటలు అన్నారో కానీప్రస్తుత కాలపరిస్థితులకు ఇవి మాత్రం రైతులకు అక్షరసత్యాలుగా కన్పిస్తున్నాయి. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని ఎన్నిక ప్రణాళికలో స్పష్టమైన విధానం ప్రకటించిన పార్టీలు, నాయకులు, అధికారంలోకి రావడంతో వాటిని మరిచిపోవడం ఆనవాయితీ అయిపోయింది. ఎన్నికల ముందు ఈ నాయకులు చెప్తున్న మాటలు, చేస్తున్న వాగ్దానాలు పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం రైతులకు కూడా పూర్తిగా తెలుసు. తాము వేదికలు ఎక్కి ఇస్తున్న హామీలు అధికారంలోకి వస్తే అమలు చేయలేమన్న విషయం కూడా నాయకులకు సైతం తెలుసు. గత ఏడు దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను ఇలా ఎవరు ఎంతకాలం మోసం చేసినా రైతులు తమలోతాము కుమిలిపోవడం తప్ప నోరు విప్పరు. బాధకలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుంది. అందుకే ఎవరైనా చనిపోయినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడవనిస్తారు. దీంతో వారికి కొంత బాధా, భారం తగ్గినట్టు భావంకలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాధా, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుది.వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో లేక వారికి కూడా రెట్టింపు నష్టం చేయడంలో కొందరు సంతృప్తి చెందడం పరిపాటి. అలాంటి వారిపై చర్యలు తీసుకోలేని నిస్సహాయస్థితిలోఉన్నప్పుడు మళ్లీ రోదనశరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారం మాత్రం కనుచూపు మేరలో కన్పించని పరిస్థితి నెలకొంటేకొందరు ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుంటారు. ఉభయరాష్ట్రాల్లోనే కాదు దేశం మొత్తం మీద రైతుల పరిస్థితి ఇలానే ఉంది. ప్రకృతి పెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనడానికి మానవుడు మానసికంగా కొంతమేరకు సిద్ధమవుతుంటాడు.అందులో భాగంగానే తుపాన్ బీభత్సాలు, కరవు కాటకాలతో వచ్చేబాధలను కొంతమేరకైనా మోయ గలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయ లేకపోతున్నారు.అందుకే ఏడవడం నేర్చుకుంటే సరి పోతుందనే భావనతో ఎంతోఅనుభవంతో మన పెద్దలు ముందుచూపుతో ఆ మాటలు చెప్పి ఉండవచ్చు. రైతుల కష్టాలు విత్తేదగ్గర నుంచి ఆరంభమై విక్రయించే వరకు కొనసాగుతూనే ఉంటాయి. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి, పెట్టిన పెట్టుబడి సర్వం కోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైనవారిని నిల దీస్తే దాడిచేయడానికి వచ్చారని కేసులుపెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో మౌనవేదనకు గురవుతున్నారు. ఇందుకు ఎన్నోసంఘటనలు ఉదహరించవచ్చు. అలాగే అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకుపోతే దళారులురింగ్‌గా ఏర్పడి ధరలుపెరగకుండా నియంత్రించి చివరకురైతులకు పెట్టుబడి సంగతి దేవుడెరుగు. కోసిన కూళ్లు,రవాణా ఖర్చులుకూడా రాని పరిస్థి తులు ఎదురై, కళ్లముందు జరుగుతున్న దోపిడీ, అన్యాయాన్ని నిల దీసే క్రమంలో ఆగ్రహావేశాలు అదుపు తప్పి రోడ్లెక్కితే బేడీలు వేసి జైళ్లకు పంపినసందర్భాలు కూడా ఎన్నోఉన్నాయి.అందుకే అలాంటి చర్యలకు ఒడిగట్టకుండా తమలో తాము కుళ్లికుళ్లి ఏడ్చి సరిపెట్టు కుంటున్నారు. ఇక అన్నిటి కంటే ఇటీవల పెరిగిన కూలీల సమస్యే రైతులను కృంగదీస్తున్నది. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏమేరకు ఉపయోగపడిందో కానీ వ్యవసాయాన్ని మాత్రం తీవ్ర సంక్షోభంలో నెట్టివేసింది.కూలీలు దొరక్కపోయినా, దొరికినా, రెట్టింపు ధరలకు డిమాండ్ చేసినా ఏమీ చేయలేని దయనీ యపరిస్థితి. ఇలా అన్నివైపుల నుంచి బాధఎక్కువైతే తమలోతాము కుమిలి పోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకటి రెండుకాదు ఏటా దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆహుతైపో తున్నారు. రైతులంటే సంపన్నులని, అన్నివసతులతో గ్రామాల్లో హాయిగా జీవిస్తున్నారనేది ఒక అపోహ ఉండేది. ఫ్యూడల్ వ్యవస్థకు పట్టుగొమ్మలని ఇతరుల

బాధకలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుంది. అందుకే ఎవరైనా చనిపోయినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడవనిస్తారు. దీంతో వారికి కొంత బాధా, భారం తగ్గినట్టు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే మరికొన్ని సందర్భాల్లో బాధా,నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుది. వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో లేక వారికి కూడా రెట్టింపు నష్టం చేయడంలో కొందరు సంతృప్తి చెందడం పరిపాటి. అలాంటి వారిపై చర్యలు తీసుకోలేని నిస్సహాయస్థితిలో ఉన్నప్పుడు మళ్లీ రోదనశరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా సమస్య పరిష్కారం మాత్రం కనుచూపు మేరలో కన్పించని పరిస్థితి నెలకొంటే కొందరు ఆత్మహ త్యలవైపు మొగ్గుచూపుతుంటారు.ఉభయరాష్ట్రాల్లోనే కాదు దేశం మొత్తం మీద రైతుల పరిస్థితి ఇలానే ఉంది.

ఒక్క మాట

కష్టాలతో బతికే స్వార్థపరులనే దురభిప్రాయం కూడా ఉండేది. నాలుగైదు దశాబ్దాలక్రితం ఆ పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో ఉన్న మాట వాస్తవమే కావచ్చు.కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఏ రైతు వ్యవసాయంతో సంపూర్ణ సంతృప్తితో లేడు.వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతుకుతున్న రైతులు రోజురోజుకు చితికిపోతున్నారు. అయితే వ్యవసాయంతో పాటు మరోచిన్న ఉద్యోగమో, వ్యాపారమో చేస్తున్న కుటుంబాలు మాత్రం ఈనాడు పల్లెసీమల్లో కొంతవరకైనా ఆర్థికస్థిరత్వంతో ఉన్నారు.వ్యవసాయంకాక మరేదైనా జీవనవిధానం ఎన్నుకోగలిగితే, లభిస్తే చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులందరూ వ్యవసాయం విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు.మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదనలేని వాస్తవం. అందుకే ఏమాత్రం అవకాశం దొరికినా గ్రామాలను,వ్యవసాయాన్నివదిలిపెట్టడానికి రైతులు వెనుకాడటం లేదు. కలుషితమైన గ్రామీణ రాజకీయాలు, ఈర్ష్యాద్వేషాల ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఈ ఆటుపోట్ల మధ్య వంద లాదిమంది బలైపోతున్నారు. తెలుగురాష్ట్రాల్లో అధికశాతం రైతుల పరిస్థితి అలానే ఉంది. సకాలంలో సరైన పెట్టుబడి పెట్టిఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి కన్నెర్రవల్ల నష్టపోతూ అప్పు పుట్టక,ఇల్లుగడవక ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛ వంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం.ఏడాది పొడుగునా కుటుం బానికి అయ్యే అన్ని ఖర్చులు వ్యవసాయం మీదనే రాబట్టుకోవడం కష్టసాధ్యమవుతున్నది. పిల్లలచదువులు,బట్టలు,మందులు, తదితర అన్ని ఖర్చులకు రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడాల్సిందే. ఈ ఖర్చులన్నీ విపరీతంగా పెరిగిపోయాయి. కానీ వ్యవసాయం మీద వస్తున్న ఆదాయం పెరుగుదల మాత్రం అంతంత మాత్రమే. అందుకే రైతులు పత్తి,మిర్చిలాంటి అధిక ఆదాయం ఉండి వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.ఈ వాణిజ్య పంటలసాగు ఒక జూదంలా తయారు అయింది,ఈ వ్యవ సాయ జూదంలో వేలాది మంది రైతులు చనిపోతున్నా మరో దారి లేక దాన్నే కొనసాగిస్తున్నారు.తాజాగా రైతుల పరిస్థితిని మెరుగు పరిచేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. రాబోయే బడ్జెట్‌లో ఇటుతెలంగాణ,అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు కేంద్రప్రభుత్వం కూడా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు చెప్తున్నారు. ఇప్పటివరకు రైతుల అభ్యున్నతికి పాలకులు ఏమి చేయలేదని చెప్పడంలేదు.అంతెందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌విడిపోయిన తరువాత రెండు రాష్ట్ర ప్రభుత్వాలు లక్షరూపాయల వరకు రుణ మాఫీచేశాయి.రెండు ప్రభుతాలేమో అన్నమాటకు అటోఇటో నిధులు విడుదల చేశాయి.వాయిదా పద్ధతిలో నిధులు విడుదల చేయడంలో రైతులకు ఆశించిన మేరకు ప్రయోజనం చేకూ రలేదు.కొందరు బ్యాంకర్ల అంకెల గారడీలతో కాగితాలకే పరిమితమైపోయింది.వడ్డీ విషయంలో పాలకులుమాట తప్పారనే చెప్పవ చ్చు.ఇక కోట్లాది రూపాయల ప్రజాధనం వ్యయంతో చేపడుతున్న అనేక పథకాలు,సబ్సీడీలు ఏమేరకు అర్హులైన రైతులకు అందుతున్నాయో పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి.గత రెండుమూడు సంవత్సరాలుగా యాభైశాతం సబ్సిడీపై ట్రాక్టర్లు ఎవరికి ఇచ్చారు ?అవి ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి?తదితర విషయాలపై దర్యాప్తు చేయిస్తే వాస్తవాలేమిటో బయటకు వస్తాయి. ఆ సంగతి అలా వదలిపెడితే పంటలు సమృద్ధిగా పండి ఆర్థికస్థితి బాగుపడాలంటే భూసార రుణ వసతి,నాణ్యమైన విత్తనాలు,కల్తీలేని క్రిమిసంహారక మందులు, ఎరువులు,నీటి వసతి వీటన్నింటికి మించి గిట్టుబాటు ప్రధానమైనవి. ఇందులో ఏఒక్కటిలో లోపం జరిగినా రైతు దెబ్బతినకతప్పదు.కేంద్ర,రాష్ట్రపాలకులు రైతులవిషయంలో మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికిఉన్న ఏకైక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా తక్షణంచర్యలు తీసుకోవాల్సిన తరుణమిది.వచ్చే ఆర్థిక సంవత్సరం కోసం త్వరలో కేంద్ర,రాష్ట్రాలు ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ నిధులను రైతుల సంక్షేమంకోసం వినియోగించి, వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుండి బయటపడేసేందుకు త్రికరణ శుద్ధిగా పాలకులు కృషి చేయాలి.ఇప్పుడు కావాల్సింది వాచావాత్సల్యం కాదు. చేతలుకావాలి.

దేశవాళీ గోసంపదపై తీరని అలక్ష్యం

పి.వి.ఆర్.మూర్తి

ప్రపంచం మొత్తం మీద పాల ఉత్పత్తిలో భారత్ వాటా 18శాతం. గత పదేళ్లుగా సగటున ఈ ఉత్పత్తి 4.2 శాతం వరకు పెరుగుతోంది. గత ఏడాది 6.7శాతం వరకు సగటు ఉత్పత్తి శాతంపెరిగింది.ఇప్పుడు వినియోగదారులు తలసరి లభ్యత 337 గ్రాములు కాగా మరో అయిదారేళ్లలో 500 గ్రాములకు పెరగవచ్చు. కేంద్ర ప్రభుత్వం పాడిపరిశ్రమపై దృష్టిసారిస్తోంది. ప్రస్తుతం 15.5కోట్ల టన్నులున్న పాల ఉత్పత్తిని 24 కోట్ల టన్నులకు పైగా పెంపొందించాలని ప్రభు త్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రపంచబ్యాంకు సహకారంతో 19 రాష్ట్రాల్లో జాతీయ పాడిపథకం (ఎన్‌డిపి) అమలవుతోంది. ఈ మేరకు పాడిపశువులను అభివృద్ధిచేయడానికి,పాలను శీతలీకరించడానికి కావలసిన ఏర్పాట్ల కోసం పథకాలు సిద్ధం అయ్యాయి.

మనదేశం కన్నా ఇతర దేశాలు పాడి ఉత్పత్తి అభివృద్ధిలో ప్రత్యే క శ్రద్ధ తీసుకొంటున్నాయి. సాలుసరి కిలోల వంతున ఆవుపాల సగటు దిగుబడిని లెక్కిస్తే ఇజ్రాయిల్‌లో 12,083, అమెరికాలో 9931 జపాన్‌లో 7497కిలోల దిగుబడి వస్తుండగా మన దేశంలో మాత్రం 3890 కిలోల దిగుబడి వస్తోంది. మనదేశంలోని పశుసంపద 65శాతం ఆవులే.మొత్తం 8.9కోట్లు ఆవులు మనదేశంలో ఉన్నట్టు లెక్కలు చెబుతున్నా పాల ఉత్పత్తిలో వాటి వాటా కేవలం 20శాతమే.దేశీయ ఆవుల్లో పాలిచ్చేవి ఐదు కోట్లలోపే. వీటిలో మూడింట రెండు వంతులు అత్యంత తక్కు వగా పాలదిగుబడి ఇస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆధునిక పరిజ్ఞానంతో పాలదిగుబడి పెంచవలసి ఉందని కేంద్రం యోచిస్తోంది. 2019నాటికి 60 లక్షల పెయ్యదూడలను పునరుత్పత్తి చేయడానికి ప్రణాళికలు తయారవు తున్నాయి. గిర్, రథి, రెడ్ సింధీ, సహివాల్, తర్‌పార్కర్ వంటి దేశ వాళీ గోసంపద మన కున్నా ఒంగోలు జాతి పశుగణాల అభివృద్ధిపై ఇంతవరకు పాలక వర్గాలు ఉపేక్షిస్తూ వస్తున్నాయి.ఒంగోలు జాతికి చెందిన దాదాపు వంద పశువులను బ్రెజిల్ తీసుకెళ్లి లక్షల సంఖ్యలో హైబ్రిడ్ ఒంగోలు జాతి పశువులను పునరుత్పత్తి చేయగలిగింది. బ్రెజిల్ కృషి వల్ల రూపొందిన కాంక్రిజ్ ఏడురెట్లు, అంబోలా పది రెట్లు ఎక్కువగా పాల దిగుబడిని అందిస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పద్ధతులు ఉపయోగించి పిండమార్పిడి చేయించే ప్రక్రియలను మహారాష్ట్ర,ఛత్తీస్‌గఢ్‌లతోపాటు తెలుగు రాష్ట్రాలు కూడా ఇప్పుడు అనుసరిస్తున్నాయి. ఈ దిశలోనే జినోమిక్స్ అనే పథకాన్ని కేంద్రంఇటీవల ఆవిష్కరించింది. మేలుజాతి పశువులకు చెందిన జన్యువులను చిప్‌ల రూపంలో భద్రపర్చి మనకు ఎప్పుడు అవసరం అనుకుంటే అప్పుడు కొత్తరకం జాతిపశువులను ఈ జినోమిక్స్ ప్రక్రియద్వారా కొత్తరకం పాడిపశువుల జాతిని అభివృద్ధి చేయవచ్చు.స్వదేశీ గిర్ ఆవుజాతికి చెందిన ఎ2-పాల సరఫరా నిమిత్తం రైతులకు 20 శాతం ప్రోత్సాహకాలను అందించడానికి జాతీయ పాడిపరిశ్రాభివృద్ధి బోర్డు(ఎన్‌డిడిబి) యోచిస్తోంది.కేవలం స్వదేశీజాతి పాడిపశువులపై ఆధార పడితే అనుకున్న లక్ష్యాన్ని సాధించలేమని వివిధ రకాలుగా పాడి అభివృద్ధికి ప్రయత్నిస్తోంది. జీనోమ్ సీక్వెన్సింగ్ అంటే దేశీయ గోజాతి జన్యు అమరిక ప్రక్రియను కేంద్రంచేపట్టడానికి సిద్ధమవుతోంది.

విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం ఉదాసీనత

కొణతాల రామకృష్ణ

అర్థాంతరంగా రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర విభజన జరిపి, అవశేష ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని నాటి యుపిఏ ప్రభుత్వం నడిసముద్రంలో పడవేయగా ఆ తరువాత ఎన్నో ఘనమైన హామీల వర్షంతో అధికారంలోకి వచ్చి న నరేంద్రమోడీ ప్రభుత్వం కూడాహామీలను నెరవేర్చడం లేదు. ముఖ్యంగా రెండు దశాబ్దాలకు పైగా కోటిమంది జనాభా గల ఉత్తరాంధ్ర ప్రజలు కోరు తున్న విశాఖపట్నంలో రైల్వేజోన్ ఏర్పర్చడం గురించి మాట్లాడక పోవడం నమ్మిన ప్రజలను వంచించినట్లే కాగలదు.గత సంవత్సరం రైల్వే మంత్రిగా ఉన్న సురేష్‌ప్రభు ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఇక సత్వరమే రైల్వేజోన్ ఏర్పడినట్లే అని మురిసిపోయాం.కానీ ఆ మురిపాలు మున్నాళ్ల ముచ్చటగా మిగిలిపోయాయి.ఆయనస్థానంలో రైల్వేశాఖను పీయూష్‌గోయల్ చేపట్టినా పరిస్థితి మామూలే. వచ్చే ఫిబ్రవరి ఒకటిన ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంట్‌కు సమర్పించే బడ్జెట్ లో రైల్వే అంశాలు కూడా ఉంటాయి. ఈ బడ్జెట్‌లో రైల్వేజోన్ ప్రక టించకపోతే ఈ ప్రభుత్వం కూడా ప్రజలను వంచనకు గురిచేసినట్లే అవుతుంది. అందుకనే ఈ విషయమై కేంద్రప్రభుత్వంపై మరోసారి ఒత్తిడి తెచ్చేందుకు రాజకీయాలతో నిమిత్తంలేకుండా ఉత్తరాంధ్ర చర్చా వేదిక ఆధ్వర్యంలో జనవరి 27నుండి29వరకు రైల్ దీక్ష చేపట్టాం. అన్ని రాజకీయపక్షాలు, ప్రజాసంఘాలకు చెందిన ప్రజలు వివిధ వర్గాల ప్రతినిధులతో కలిసి 27న విశాఖపట్నం నుండి బయలుదేరి ఏపీ ఎక్స్‌ప్రెస్ రైలులోనే దీక్ష ప్రారంభించి మరుసటిరోజు ఆ రైలు ఢిల్లీ చేరేవరకు కొనసాగిస్తాం. 29న మహాత్మాగాంధీ సమాధి రాజఘాట్ వద్ద గంటసేపు మౌనదీక్ష జరిపి తర్వాత ఆ దీక్షను ముగిస్తాం.అదే రోజున పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా సంబంధిత కేంద్రమంత్రులను, పార్లమెంట్ సభ్యులను కలిసి ఉత్తరాంధ్ర ప్రజల గోడును వినిపించి రైల్వేజోన్ విషయంలో వెంటనే తగునిర్ణయం ప్రకటించమని ఒత్తిడి తెచ్చే ప్రయత్నంచేస్తాం. వాస్తవానికి రెండున్నర దశా బ్దాల క్రితమే పి.వి నరసింహారావు ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా ఉన్న జాఫర్ షరీఫ్ విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రక టించారు. అందుకు సంబంధించిన ప్రక్రియను చేపట్టారు. అయితే ఆప్రక్రియ కార్యరూపం దాల్చేలోపే ఆ ప్రభుత్వ పదవీకాలం పూర్తి అయింది

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు

2014లో కొత్తగా ఏర్పడిన అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ఆరు నెలల్లో కొత్తరైల్వేజోన్ ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ చట్టంలో చేర్చడంతో తమ చిరకాల ఆకాంక్షలు తీరబోతు న్నట్లు ప్రజలు సంతోషించారు. పైగా బిజెపి-ఆంధ్రప్రదేశ్ తమ ఎన్నికల ప్రణాళికలో తాము అధికారంలోకి వస్తే రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. మధ్యలో రైల్వేజోన్ ఏర్పాటుకు సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉన్నాయని అంటూ సంకేతాలను మీడియాలో వ్యాప్తిచేస్తూ గందరగోళం సృష్టించే ప్రయత్నం కూడా చేశారు. అందుచేత ఇప్పటి వరకు రైల్వేజోన్ కోసం విశాఖపట్ట ణానికే పరిమితమైన ఈ ప్రాంత ఆందోళనలను మొదటిసారిగా రైల్ దీక్ష ద్వారా ఢిల్లీకి, కేంద్ర ప్రభుత్వ ముంగిటికి తీసుకువెళ్లుతున్నాం. దేశంలో ప్రతి రాష్ట్రంలో ఒక రైల్వేజోన్ ఏర్పర్చడం కేంద్ర ప్రభుత్వ విధానంగా ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మూడు రైల్వే డివిజన్‌లున్నా రైల్వేజోన్ లేకపోవడం గమనార్హం. ఉన్న దక్షిణ మధ్యరైల్వేజోన్ తెలంగాణ ప్రాంతానికి వెళ్లిపోయింది. కొత్తగా ఏర్పడిన చిన్న చిన్న రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్‌లకు కూడా రైల్వే జోన్‌లను ఏర్పాటు చేశారు. తూర్పుకోస్తాతీరంలో చెన్నై- కోల్‌కతా మహానగ రాల మధ్య గల అతిపెద్ద నగరం విశాఖపట్నం మాత్రమే. దేశంలో నే ప్రముఖమైన పారిశ్రామిక కేంద్రం మాత్రమే కాకుండా వ్యూహాత్మకంగా కీలకమైన నావికాదళం స్థావరం కూడా. పేరుపొందిన విద్య, వాణిజ్య, పర్యాటక కేంద్రం. మూడు రాష్ట్రాలకు ఏపీ, ఛత్తీస్‌గఢ్,ఒడిశాలకు కూడలి. రైల్వేజోన్ ఏర్పాటు చేయడానికి విశాఖపట్టణానికి గల అర్హతలు, అవకాశాలు ప్రస్తుతం రైల్వేజోన్‌లు ఉన్న అనేక రాష్ట్రాలకు లేవని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి అంటే ఆ రాష్ట్రంలో కనీసం 600 కి.మీ రైల్వే లైన్లు ఉండాలని ప్రమాణాలను రూపొందించారు. కానీ వాజ్‌పేయి ప్రభుత్వంలో కేవలం 292 కి.మీ రైల్వే లైన్లున్న ఛత్తీస్‌గఢ్‌లో 411 కిమీ రైల్వే లైన్లున్న జార్ఖండ్‌లో రైల్వేజోన్లు ర్పాటు చేసారు. ఏపీలో కేవలం విశాఖపట్నం డివిజన్‌లో మాత్రమే 1,052కి.మీ రైల్వే లైన్లు ఉన్నాయి.ప్రస్తుతం వాల్తేర్‌డివిజన్‌లో భాగంగాఉన్న ఈస్ట్‌కోస్ట్ రైల్వేస్ జోన్ వార్షిక ఆదాయంలో సుమారు 60 శాతం ఇక్కడి నుండే వస్తున్నది.ప్రస్తుతం ఉన్న ప్రమాణాల ప్రకారం రైల్వేజోన్‌కు అవసరమైనవసతుల కల్పనకోసం200 ఎకరాల భూమి అవసరం కాగలదు. అయితే విశాఖపట్నంలో రైల్వే ల వద్దనే 782 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. పైగా రైల్వే ఆసుపత్రి, క్వార్టర్స్ వంటి పలు మౌలిక సదుపాయాలు ఇప్పటికే ఇక్కడఉన్నాయి. దేశంలో అతిపెద్ద డీజిల్ లోకోషెడ్ ఇక్కడే ఉంది. వ్యాగన్ వర్క్‌షాప్, కోచ్‌డిపోవంటి పలు కీలకరైల్వే మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయి. ఒక రైల్వే జోన్‌కు అవసరమైన అనువైన పరిసరాలు బహుశా దేశంలో మర్కెదాలేవని చెప్పవచ్చు.ఇక విశాఖపట్నంఓడరేవుకు తోడుగా గంగవరం ఓడరేవు కూడా ఉంది. నావికాదళానికి దేశంలో మూడు ముఖ్యమైన స్థావరాలలో ఇదొక్కటి. తూర్పు దళం కేంద్ర కార్యాలయం కూడా ఉంది. స్టీల్ ప్లాంట్‌తో పాటు హిందుస్థాన్ పెట్రోలియం, బిడిఎల్, బిహెచ్ఇఎల్, ఎన్‌టి పిసి, ఫార్మా సిటీ, గ్యాస్ ఆథారిటీ వంటి అనేక దేశానికి తలమానికంగా నిలిచిన పలుకేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇక్కడనే ఉన్నాయి.జాతీయస్థాయి ప్రసిద్ధిపొందిన పలు విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలున్నాయి. ప్రతిపాదిత వైజాగ్- చెన్నై పారిశ్రామిక కారిడార్ ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. ఇక్కడ రైల్వేజోన్ ఏర్పాటు చేయడంలో ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి ఏకాభిప్రాయం ఉన్నది. ఇప్పటికే రాష్ట్ర శాసనసభ మూడు తీర్మానాలు కూడా చేసింది. ఇక్కడ రైల్వేజోన్ ఏర్పాటుచేయాలనీ రాష్ట్రప్రభుత్వం అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. మున్ముందు ఈ ప్రాంతంలో మరిన్ని భారీ పారిశ్రామిక పెట్టుబడులకు రంగం సిద్ధమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థికరాజధానిగా అభివృద్ధి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఎన్నో ఆశలు కల్పించి నరేంద్రమోడీ ప్రభుత్వం ఈ విషయంలో మొండి చేయి చూపితే ఉత్తరాంధ్ర ప్రజలలో తీవ్ర అశాంతికి కారణమయ్యే ప్రమాదం ఉంది.2016 మార్చి 16న లోక్‌సభలో కేంద్ర రైల్వే సహాయమంత్రి మనోజ్‌సిన్హా ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయమై కమిటీ నివేదికను సమర్పించిందని వెల్లడించారు. అయితే చివరి నిర్ణయం తీసుకొనే ముందు పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వాలతో సహా అందుకు సంబంధించిన వివిధ వర్గాల వారిని కూడా సంప్రదించాలని ఆ కమిటీని రైల్వే మంత్రి అడిగారని చెప్పారు. ఈ మాట చెప్పి రెండు ఏళ్లు కావస్తున్నది. ఇంకెంతకాలం సంప్రదింపులు జరుపవలసి ఉంది? ఈ విషయంలో ఘోరమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది.

విభజన చట్ట ప్రకారం నెరవేర్చవలసిన విధుల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలం అవుతున్నదని అంటూ ఉభయ రాష్ట్రాల హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయ డంతో తగిన సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసిందికూడా. పొరుగున ఉన్న ఒడిశాలో రాజకీయంగా ప్రాపకం సంపాదించడానికి మోడీప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ఈ రైల్వేజోన్ విషయంలో ఈప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నదని స్పష్టం అవుతున్నది. ఇటువంటి విద్రోహాన్ని తెలుగు ప్రజలు జీర్ణించుకోలేరని బిజెపి అధినాయకత్వం గ్రహించాలి. పార్లమెంటులో చేసిన చట్టాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నట్లు చెప్పకతప్పదు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వంలో భాగస్వామి. టిడిపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. వారిలో ఒకరు ఉత్తరాంధ్రకు చెందినవారే. అదే విధంగా బిజెపికి చెందిన ఇద్దరు రాష్ట్ర మంత్రివర్గంలోఉన్నారు. అయినా రైల్వేజోన్ విషయంలో కేంద్రానికి వినతి పత్రాలు ఇచ్చి ఊరుకోవడం మినహా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైల్వేజోన్ సాధనకు తగు ఆసక్తి ప్రదర్శించడం లేదని చెప్పక తప్పదు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి భేషజాలకు పోకుండా రైల్వేజోన్ సాధనకు ఉమ్మడిగా కేంద్రంపై ఒత్తిడి తెస్తే గాని రైల్వే జోన్ సాధించుకోలేమని గ్రహించాలి.

(రచయిత: మాజీ పార్లమెంటు సభ్యులు)

త్వరలో అసెంబ్లీ, శాసనమండలి ఉద్యోగాల భర్తీ

ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యత: స్పీకర్ కోడెల



ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న స్పీకర్ కోడెల, శాసనమండలి ఛైర్మన్ ఫరూక్

అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త: ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునరంకిత మవుదామని స్పీకర్ కోడెల శివప్రసాదరావు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శాసనసభ, మండలి ఉద్యోగులతో అసెంబ్లీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావుమాట్లాడారు. చట్ట సభలు సజావుగా పనిచేస్తేనే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేవి చట్టసభలన్నారు. ప్రజా ప్రతినిధులు తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి చట్టసభలను వేదికగా చేసుకుంటురన్నారు. పాలన సవ్యంగా సాగాలంటే ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమన్నారు. చట్టసభలు ఎంత ముఖ్యమో దాంట్లో పనిచేసే ఉద్యోగులు సంక్షేమం కూడా ప్రభుత్వానికి అంతేముఖ్యమన్నారు. ఇప్పటికీ 60శాతం సౌకర్యాలతోనే ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. త్వరలో అసెంబ్లీ, శాసనమండలి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ కూడా చేస్తామని స్పీకర్ తెలిపారు. విధుల నిర్వహణలో ఉద్యోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలో కొత్త భవనం నిర్మించనున్నారన్నారు. ఆ భవనం అందుబాటులోకి వస్తే ఉద్యోగులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందన్నారు ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీలో ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యమిస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. త్వరలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయమన్నారు. విదేశాల్లో ఉన్న ఆంధ్రులు కూడా కష్టపడుతూ, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తెస్తున్నారన్నారు.

చట్ట సభల నిర్వహణ కష్టంగా మారింది: ఛైర్మన్ ఫరూక్

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల త్యాగం మరువలేనిదని శాసనమండలి ఛైర్మన్ ఎన్ఎండి ఫరూక్ కొనియాడారు. కుటుంబాలు హైదరాబాద్‌లో ఉన్నా, సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనకు ఉద్యోగులు కష్టించి పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల త్యాగం మరువలేనిదన్నారు. 1950లో మద్రాసులో, 1953లో కర్నూలులో, 1956లో హైదరాబాద్‌లో, ఇప్పుడు అమరావతిలో గణతంత్ర దినోత్సవాలు జరుపుకుంటున్నామనా న్నరు. ప్రస్తుతం చట్టసభల నిర్వహణ కష్టంగా మారిందని, అయినప్పటికీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిసు_్నామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేశారన్నారు. అంతకంటే ఎక్కువగా అమరావతిని సీఎం అభివృద్ధి చేయడం ఖాయమన్నారు. అనంతరం ఉద్యోగులకు హెల్త్‌కార్డులను శాసనమండలి ఛైర్మన్ ఎన్ఎండి ఫరూక్, స్పీకర్ కోడెల శివప్రసాదరావు అందజేశారు. సంక్రాంతి, రిపబ్లిక్ డే ఉత్సవాల సందర్భంఆ నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు కూడా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిఎం నివాసంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఎం సతీమణి భువనేశ్వరి



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సిఎం సతీమణి భనేశ్వరి, మనవడు నారా దేవాన్ష్

అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త: ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువారం సీఎం చంద్రబాబు సతీమణి భవనేశ్వరి, మనవడు నారా దేవాన్ష్ కలిసి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

సేవా రంగంలోనూ వృద్ధికి కృషి: సతీష్ చంద్ర



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సతీష్‌చంద్ర

అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త: విజయవాడ లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యా లయం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత భద్రతా సిబ్బంది నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన కారణంగా ఏర్పడిన సమస్యలను ఒక్కొక్కటి అధిగమిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో సేవా రంగం ద్వారా వస్తున్న ఆదాయం వల్లే తెలంగాణ రాష్ట్ర ఆర్థికంగా బలంగా ఉందన్నారు. అమరావతిలో నిర్మించనున్న రాష్ట్ర రాజధాని ద్వారా ఇక్కడ కూడా సేవా రంగంలో మంచి వృద్ధి రేటును సాధించాలని పట్టుదలతో ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. వివిధ రంగాల్లో నెలకొలనున్న పరిశ్రమల వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. కష్టపడి పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులను సతీష్ చంద్ర అభినందించారు. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యాలయం కార్యదర్శి గిరిజాశంకర్, అదనపు కార్యదర్శి ఎవి రాజమౌళి పాటు కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నించి భంగపడ్డ విపక్షాలు: ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప



నందిగామలో పోలీసుస్టేషన్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న చిన్నరాజప్ప

నందిగామ, జనవరి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులకు విఘాతం కలిగించేందుకు విపక్షం ప్రయతి ్నంచి భంగపడిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప అన్నారు.రాష్ట్రంలో అంతరంగిక శాఖ అత్యంత పటిష్టంగా ఉందని,పోలీసు వ్యవస్థలో నూతన సాంకేతిక విధానాలను అనుసరించటం ద్వారా అనుహ్య ఫలితాలను సాధిస్తున్నామన్నారు. శుక్రవారం రాత్రి నందిగామ ముఖ్యమంత్రి చంద్ర బాబు రహదారిలో రూ.1.86కోట్లు వ్యయంతో నిర్మించిన అత్యాధునీక నమునా పోలీసుస్టేషన్‌ను మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించరు.ఈ సందర్భంగా శాసన సభ్యురాలుసౌమ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ఉదే ్వగంతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని నేరరహితంగా మార్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అంకితభావంతో పనిచేస్తుందన్నారు. అందులో భాగంగా అత్యంత సమర్ధవంతంగా ఎర్రచందనం పోలీసులు పట్టుకునేందుకు వీలుగా చంద్రబాబు అండగా నిలిచారన్నారు. ఇసుక అక్రమ రవాణా, గంజాయి స్మగర్లు, అరాచకశక్తులను అత్యంత నిర్దాక్షిణ్యంగా ముఖ్యమంత్రి అణచి వేసారన్నారు. ఈ విషయంలో అంతరంగికశాఖకు ఆయన పూర్తి అధికారాన్ని ఇచ్చారన్నారు.తద్వారా రాష్ట్రంలో పోలీసుశాఖ సమర్ధవంతంగా పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితులు అదుపులో వుండి,ప్రశాంత వాతా వరణం ఉండటాన్ని సహించలేని ప్రతిపక్షం కాపు రిజర్వేషనులు,తరువాత ఎస్సీ లు,ప్రత్యేకహోదా ఇతర ఉద్యమాలను లేవనెత్తించిందన్నారు.ఆయా సందర్భాలో పోలీసులు సమర్ధవంతంగా వ్యవహ రించి పరిస్థితులను పూర్తి అదుపులోకి తీసుకుని వచ్చిందన్నారు.రాష్ట్రంలో నూతన సాంకేతిక వ్యవస్థతో పోలీసు యంత్రాంగం పటిష్టంగా ఉం దన్నారు. పోలీసులు ఇప్పుడు ఎంతటి నేరాన్ని అయినా గుర్తించటానికి వీలుగా సాంకేతిక విజ్ఞానాన్ని వారికి అందుబాటులో ఉంచినట్లు వివరించారు.మంగళగిరి రూ.40కోట్లుతో నిర్మించిన డిజిపి కార్యాలయం ద్వారా రాష్ట్రంలో ఏ మూల ఏమీ జరుగుతుందో గుర్తించటానికి వీలు కలుగు తుందన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి మూలం చంద్రబాబు అన్నారు. ప్రజాసమస్యలను ఆయన పాదయాత్ర ద్వారా తెలుసుకుని,వాటిని పరిష్కరిస్తామని వాగ్దానం చేసి,హామీలను అమలు చేసారన్నారు.కాపులకు రిజర్వేషనులు కల్పిం చటంతో పాటుగా పలు సామాజిక వర్గాల అభ్యున్నతికి తనకు తానుగా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు.సామాజిక పెన్షనులు మొత్తాల పెంపు,గృహనిర్మాణం,వివిధ వర్గాలకు చెందిన పేద యువతుల వివాహానికి చేయూత ప్రాధాన్యతను కల్పిస్తున్నారన్నారు.రాష్ట్రాన్ని ఐటిరంగంలో అత్య ంత వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరిం చారు.

రూ.51వేల కోట్ల రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్ధ అభివృద్ధి: మంత్రి దేవినేని

ఈ సభలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నరేళ్ళ కాలంలో రూ.51వేల కోట్లతో ఇరిగేషన్ వ్యవస్ధను అభివృద్ధి పరిచామన్నారు.పోలవరం ప్రాజెక్టును అనుకున్న సమయం చేయటంతో పాటు రూ.4500ల కోట్లతో ప్రతిపాదించిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రికార్డు స్ధాయిలో 2018పూర్తి చేస్తామన్నారు.ముక్తాల వద్ద మరో అదనపు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఎన్ఎస్‌పి కాల్వలకు అనుసంధానం చేస్తామన్నారు.మున్నేటి కాల్వలకు కృష్ణా జలాలను అందచేసి సాగునీటి సమస్యను తీరుస్తామన్నారు.సుబాబుల్ రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో తాను,వ్యవసాయ,మార్కెటింగ్‌శాఖా మం త్రులతో ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం అనేక పర్యాయాలు ధర విషయంలో గుణాత్మక చర్యలు తీసుకుందన్నారు.ఖచ్చితంగా రైతులకు ప్రయోజనకరమయిన ధర లభిస్తుందన్నారు. గతంతో ఎస్పీఎం కంపెనీ రైతులకు చెల్లించాల్సి న బకాయిల్లో రూ.6.80కోట్లు ప్రభుత్వం రైతులకు చెల్లింపచేస్తుందన్నారు.రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ధాన్యం,మినుము,పెసలను ప్రభుత్వం కొనుగోలు చేయిస్తుందన్నారు.రాష్ట్రంలో అత్యంత పటిష్టం,సమర్ధవంతమయిన స్ధితిలో పోలీసుశాఖ ఉందన్నారు.నందిగామలో అత్యంత ఆధునీక సదుపాయాలతో నందిగామలో పోలీసు స్టేషన్ నిర్మాణానికి ఇరిగేషన్ శాఖ స్ధలాన్ని ఇచ్చినట్లు వివరించారు.జిల్లా ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.170 కేటాయించినట్లు వివరిం చారు. రాష్ట్రంలో దళితుల ప్రయోజనాలకు చంద్ర బాబు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో దళితుల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. తెలుగుదేశం, దళిత తేజం కార్యక్రమం ద్వారా నేరుగా దళితుల సమస్యల పరిష్కారానికి కృషిజరుగుతుందన్నారు.1 25 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని స్మృతివనంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో అంబేద్కర్ జయంతివ వరకు దళితతేజం కార్యక్రమం జరుగు తుందన్నారు.సౌమ్య అధ్యక్షోపన్యాసంలో నంది గామలో పోలీసు క్వార్టర్లు నిర్మించాలన్నారు. ఆయనజిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి,జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), పోలీసుగృహనిర్మాణ సంస్ద ఛైర్మన్ నాగుల్‌మీరా, ఎఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి), మున్సిపల్ ఛైర్మన్ వై.పద్మావతి.కాపు కార్పోరేషన్ సంచాలకులు వడ్డెల్లి సాంబశివరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉద్యోగులు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి: ద్వివేది



గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది

అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త: సచివాలయంలో రిపబ్లిక్ డే శుక్రవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ దివ్వేది మాట్లాడుతూ మహాత్మాగాంధీ చూపిన బాటలో అందరూ పయనించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. రాష్ట్ర విభజనతో నవ్యాంధ్ర ప్రదేశ్ పునాదుల స్థాయి నుంచి నిర్మించుకోవాల్సి న పరిస్థితుల ఏర్పడ్డాయన్నారు. ఉద్యోగులంతా కష్టించి పనిచేసి, రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాయల భద్రతాధికారి కె.కె.మూర్తి, పలువురు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

విజయవాడ సిటీ, జనవరి 26, ప్రభాతవార్త: రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో 69వ గణ తంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్ర వారం ఆ శాఖ సంచాలకులు ఉద్యోగుల సమక్షం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దేశాభివృద్ధికి ఉద్యోగులంతా కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గిరిజ నులను దేశాభివృద్ధిలో భాగస్వాములుగా చేయడ ానికి ఉద్యోగులంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో అదనపు సం చాలకులు బివి బాలయోగి, ట్రైకార్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ రవీంద్రబాబు, ఉప సంచాలకులు సివి మణికుమార్, చిన్నబాబు, రత్నమాల, చంద్రిక, కమల, మల్లికార్జునరెడ్డి, మందారాణి, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

శరవేగంతో రాకెట్ ప్రయోగ వేదికల అభివృద్ధి



గణతంత్ర వేడుకల్లో సైనిక వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్

శ్రీహరికోట (తడ), జనవరి 26, ప్రభాతవార్త: శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో రాకెట్ ప్రయోగ వేదికల అభివృద్ధి పనులు శరవేగంతో జరుపుతున్నట్లు షార్ డైరెక్టర్ పి కున్హికృష్ణన్ పేర్కొన్నారు. 69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్లో జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం స్థానిక అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం షార్‌లో ఉన్న మొదటి, రెండవ ప్రయోగ వేదికలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. మరిన్ని రాకెట్ల ప్రయోగాల కోసం రాకెట్ ప్రయోగ వేదికల వద్ద చేస్తున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. మొదటి ప్రయోగ వేదిక వద్ద రూ.435 కోట్లతో పనులు జరుపుతున్నట్లు చెప్పారు. రెండవ ప్రయోగ వేదిక వద్ద రూ.630 కోట్ల అంచనాతో మొదలుపెట్టిన పనులు పూర్తి చేశామన్నారు. ఇక్కడ సెకండ్ వెహికల్ అసెంబుల్ బిల్డింగ్ నిర్మిస్తున్నామన్నారు. ఏడాదికి ఆరు ప్రయోగాలు చేసేందుకు అవకాశం ఉన్న సెకండ్ లాంచ్‌ప్యాడ్‌లో ఇకపై 11 ప్రయోగాలకు అవకాశం ఉంటుంద న్నారు. నాలుగు నెలల్లో సెకండ్ వెహికల్ అసెంబుల్ బిల్డింగ్ పనులు పూర్తవుతాయన్నారు. మొదటి ప్రయోగ వేదిక నుంచి ఏడాదికి కనీసం 15 రాకెట్ల ప్రయోగ సామర్థ్యాన్ని కలిగి ఉండేలా పనులు జరుపుతామని చెప్పారు. షార్‌లో అతి పెద్దవైన రెండు ఘన ఇంధన కర్మాగారాల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రూ.650 కోట్ల అంచనాలతో ఇక్కడ 29 రకాల వసతులతో అత్యంత ఆధునికమైన భవనాలు నిర్మించి ఉన్నామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్ని పూర్తయిన తర్వాత షార్ నుంచి రాకెట్ ప్రయోగాలు రెట్టింపవుతాయన్న ఆశాభావాన్ని కున్హికృష్ణన్ వెల్లడించారు.

ఈ ఏడాదే చంద్రయాన్-2 ప్రయోగం: కున్హికృష్ణన్

2018లోనే చంద్రయాన్ 2 ప్రయోగం శ్రీహరికోట నుంచి జరపనున్నట్లు కున్హికృష్ణన్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-2ను జిఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు ఆయన చెప్పారు. అంతకుముందే ఫిబ్రవరి నెలాఖరున జిఎస్ఎల్‌వి ఎఫ్08 రాకెట్ ద్వారా కమ్యూనికేషన్ ఉపగ్రహం జిశాట్ 6ఎ ప్రయోగం ఉంటుందన్నారు. పిఎస్ఎల్‌వి సి41 ద్వారా భారతీయ తొమ్మిదవ దిక్సూచి ఉపగ్రహం ఐఆర్ఎన్ఎస్ఎస్ 1ఐ ప్రయోగం ఉంటుందన్నారు. గత ఏడాది ఈ సీరిస్ ఉపగ్రహం ప్రయోగంలో వైఫల్యం చెందడంతో మళ్లీ అటువంటి ఉపగ్రహ ప్రయోగం అవసరమైందని చెప్పారు. అతి బరువైన ఉపగ్రహాలను మోసుకెళ్లే జిఎస్ఎల్‌వి మార్క్3 డి-2 ప్రయోగం కూడా ఈ ఏడాది షార్ నుంచి జరపనున్నట్లు కున్హికృష్ణన్ పేర్కొన్నారు. ఈ రాకెట్ ద్వారా జిశాట్ 29 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నటు చెప్పారు. ఈ సమావేశంలో షార్ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ, పిఆర్ఓ విశ్వనాథశర్మ పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



జాతీయజెండాకు వందనం చేస్తున్న శ్యాంకిషోర్

విజయవాడ సిటీ, జనవరి 26, ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి కార్యాలయంలో 69వ గణతంత్ర వేడుకలు ఘ నంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాంకిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంది సహా పలువురు త్యాగమూర్తుల త్యాగాలకు నిదర్శనంగా గణతంత్ర దినోత్సవాన్ని ఏటా నిర్వహించుకుంటు న్నామన్నారు. దేశభక్తి, జాతీయవాదం ఆధారంగా బిజెపి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని అవినీతి లేని అభివృద్ధి సాధించటానికి చేస్తున్నారని నవభారత నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార వ్యవర్గ సభ్యులు వి శ్రీనివాసరాజు, ఎంవి సుబ్బారావు, ఎన్ శ్రీనివాసరావు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎల్ఆర్‌కె ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్‌బాజీ, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగురవేసిన జగన్

- సగుటూరులో ఘనంగా గణతంత్ర్య దినోత్సవం - హాజరైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, వైఎస్సార్సీశ్రేణులు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రతిపక్షనేత జగన్

నెల్లూరు (ఓజిలి,) జనవరి 26, ప్రభాతవార్త: వైఎస్సార్సీ అధినేత, ప్రతిపక్షనేత జగన్ 69వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఓజిలి మండలం సగుటూరు గ్రామంలో మువ్వన్నెల జాతీయ జెండాను శుక్రవారం ఎగురవేశారు. దీంతో సగు టూరులో భారీ సంఖ్యలో వైకాపా శ్రేణులు, ఎంపీలు, ఎమ్మెల్యే విచ్చేసి గణతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా 72వ రోజు సగుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంకు జగన్న పాదయాత్ర చేరుకుంది. దీంతో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగన్ తమ పార్టీ శ్రేణుల మధ్య ఎంతో వైభవంగా జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, అనిల్‌కుమార్‌యాదవ్, జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిలుతోపాటు పలువురు పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులతోపాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి అధినాయకుడు హోదాలో జగన్ జెండాను ఆవిష్కరించడంతో అక్కడున్న పార్టీ శ్రేణుల్లో దేశభక్తితోపాటు ఉత్సాహం రెట్టింపు అయ్యింది. అనంతరం ఆయన జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. ఈ శుభసమయంలో మనదేశ స్వాంతంత్ర్యం కోసం పోరా డిన ఎందరో అమరవీరులను, త్యాగమూర్తులను స్మరించుకోవడం మన విధిగా భావించారు. ఆ మహనీయుల ఆశయాల సాధనకు మనమందరం కృషి చేద్దామన్నారు. భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదిన యావత్తు భారతదేశం ప్రజలు గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో మునిగితేలుతారని గుర్తు చేశారు. రాజ్యంగ స్పూర్తికి అణుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయన పాఠశాలల విద్యార్థులతో ముచ్చటిం చారు. విద్యార్థుళకు నాయకులకు, ప్రజలందరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మురళీధర్, గోపాల్‌రెడ్డి, దువ్వూరు బాలచంద్రారెడ్డి, మధురెడ్డి, బాబు రెడ్డి, తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, హరినాథ్‌రెడ్డి, రవిరాజు, ప్రభాకర్‌రాజు, 786 రఫీ, కట్టా కమలాకర్‌రెడ్డి, రాజసులోచనమ్మ, రత్నశ్రీ, కళత్తూరు శేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే జోన్ సాధనకోసం నేడు ఢిల్లీకి కొణతాల

జనవరి 26, ఉత్తరాంధ్ర ప్రతినిధి, ప్రభాతవార్త: విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ ఉత్తరాంధ్ర చర్చావేదిక చేపట్టిన ఢిల్లీ యాత్రకు అఖిలపక్ష పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించాయి. శనివారం విశాఖ నుంచి ఢిల్లీ వరకూ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ నాయకత్వంలో ఉత్తరాంధ్ర చర్చావేదిక సభ్యులు రైలు యాత్రను చేపట్టనున్నారు. దీనికి కాంగ్రెస్, సీపీఐ, సీపిఎం, లోక్‌సత్తా పార్టీలు పూర్తి మద్దతు ప్రకటించాయి. శుక్రవారం సాయంత్రం ఇక్కడ కొణతాల రామకృష్ణతో పాటు, కాంగ్రెస్ నాయకులు ద్రోణంరాజు శ్రీనివాస్, సీపీఎం నాయకుడు సిహెచ్.నర్సింగరావు, కేంద్ర మాజీ మంత్రి కణితి విశ్వనాథం, లోక్‌సత్తా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బాబ్జీ తదితరులు శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. శనివారం ఉదయం ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి బయలు దేరి వెల్తున్నామని కొణతాల చెప్పారు. ఈ రైలు ఢిల్లీ చేరేంత వరకూ రైలులోనే నిరాహార దీక్ష చేపడతామని అక్కడకు చేరిన తరువాత దీక్ష విరమించి సమస్యల పరిష్కరించాలని కోరుతూ కేంద్ర మంత్రులను కలుస్తామని చెప్పారు. ఈనెల 31వ తేదీన ఉత్తరాంధ్ర చర్చావేదిక సభ్యులను కలుసుకోవడానికి మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ అంగీకరించారని కొణతాల చెప్పారు. మాజీ ప్రధానితోపాటు రైల్వే, ఆర్థిక, మానవ వనరుల శాఖల మంత్రులను కలిసి విభజన హామీలను అమలుచేయాలని కోరతామని చెప్పారు. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా దెబ్బతిందని, దీన్ని సరిచేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ప్రత్యేక హోదా అవసరమని అఖిల పక్షనాయకులు స్పష్టం చేశారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుచేస్తామని యుపిఎ ప్రభుత్వం విభజన చట్టంలో పేర్కొందని అయితే ఇంతవరకూ జోన్ ఏర్పాటు కాకపోవడం అన్యాయమని ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని అవమానపరుస్తున్న పాలకులు

పిసిసి చీఫ్ ఉత్తమ్



శుక్రవారం గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గాంధీభవన్‌లో 69వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత, తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ రాజ్యాంగ బద్ధంగా వ్యవహరిస్తూ అదే స్ఫూర్తిగా ముందుకు సాగుతుందన్నారు. కానీ నేడు పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువల పట్ల, ప్రజల మనోభావాలపై గౌరవం లేకుండా పోయిందని, నియంతన పాలన కొనసాగుతోంది ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధంగా నియమాలను తుంగలోకి తొక్కి ప్రజలను కష్టాల పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు భట్టి విక్రమార్క, సిఎల్పీనేత కుందూరు జానారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ కేంద్రమంత్రి సర్వేసత్యనారాయణ, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్ధన్‌రెడ్డి, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారదలతో పాటు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

అసెంబ్లీలో జాతీయ జెండాను ఎగురవేసిన స్పీకర్

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఎస్.మధుసూదనాచారి శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉదయం అసెంబ్లీలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో స్పీకర్‌తోపాటు.. డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి, అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యం ప్రపంచ దేశాలకే ఆదర్శం

శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్



శుక్రవారం శాసనమండలిలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఛైర్మన్ స్వామిగౌడ్

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: భారత ప్రజాస్వామ్యం ప్రపంచ దేశాలకే ఆదర్శమని శాసన మండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్ అన్నారు. దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. 69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామిగౌడ్ తెలంగాణ శాసన మండలిలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడిన అనంతరం అనేక సంక్షేమ పథకాల అమలుతో దేశంలోనే ముందు వరుసలో నిలచిందని చెప్పారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చేలా అనేక కొత్త పథకాలకు శ్రీకారం చుట్టడంతో పాటు సమర్ధంగా అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మండలిలో విపక్ష నేత షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థలో టూరిజం, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం జాతయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన కార్యాలయమైన అరణ్య భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహంచారు. పీసీసీఎఫ్ పీకే ఝా జాతయ జెండాను ఆవిష్కరించి జాతీయ నాయకులకు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ శాఖ చేపట్టిన అన్ని కార్యక్రమాలకు మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. వృత్తి జీవితంలో మంచి ప్రతిభ కనబరచిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు పురస్కారాలను అందించారు. ఈ వేడుకలలో పీసీసీఎఫ్ వైల్డ్‌లైఫ్ డా.మనోరంజన్, పీసీసీఎఫ్ ఐటీ రఘువీర్‌తో పాటు అదనపు అటవీ సంరక్షణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో గణతంత్ర వేడుకలు

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: భారత 69వ గణతంత్ర వేడుకలను టిఆర్ఎస్ ఘనంగా నిర్వహించింది. తెలంగాణభవన్‌లో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతోపాటు పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ వేడుకలను హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాల్లో దేశంలోని 29 రాష్ట్రాల క్నా ముందంజలో ఉందని హోంమంత్రి నాయిని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా తాగునీరు, నూతన ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలకు సాగు నీరు త్వరలోనే అందిస్తామన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ఆప్ ఎమ్మెల్యేలు తరహాలో వేటు వేయాలని కాంగ్రెస్ నేత రేవంత్ కోరడం విడ్డూరమన్నారు. టిడిపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్ రాజీనామా ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. రేవంత్ రాజీనామా చేసిన తర్వాతే టిఆర్ఎస్ ఎమ్మెల్యేల విషయం మాట్లాడాలని సూచించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచిందని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ చెప్పారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సిఇఐజి రమణప్రసాద్‌కు టిఎస్ ఐపాస్ అవార్డు



శుక్రవారం గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌నుంచి అవార్డు అందుకుంటున్న సిఇజి రమణప్రసాద్

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఐపాస్ పథకం అమలులో విద్యుత్ తనిఖీ విభాగం కనబరిచిన ప్రతిభకు గానూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిఎస్ ఐపాస్ అవార్డుకు ఎంపిక చేసింది. పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ చేతుల మీదుగా చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ రమణప్రసాద్‌కి అందజేశారు. టిఎస్ ఐపాస్‌లో భాగంగా పరిశ్రమలకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా నివారించే సేఫ్టీ ప్రొవిజన్స్ పాటించేలా ప్రోత్సహిస్తూ విద్యుత్ అనుమతుల కోసం దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేయడం కోసం విద్యుత్ తనికీ విభాగం వేగవంతంగా సేవలు నిర్వహించింది. ఫలితంగా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా విద్యుత్ తనిఖీ విభాగం సిఇఐజి రమణప్రసాద్ మాట్లాడుతూ పరిశ్రమలకు అనుమతిస్తూ రాష్ట్రం బంగారు తెలంగాణగా ఆవిర్భవించడంలో తమ వంతు కృషి చేయడంతో పాటు దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈ అవార్డును అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

త్యాగమూర్తుల స్ఫూర్తితో అభ్యున్నతికై కృషి

బస్‌భవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: నాటి త్యాగమూర్తుల స్ఫూర్తితో సంస్థ అభ్యున్నతి కోసం అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలని, ఎందరో మహానీయుల త్యాగఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య భారతదేశంలో ప్రతి ఒక్కరూ జాతి పురోభివృద్ధికి తోడ్పాటునందిం చాలని టిఎస్ ఆర్టీసీ ఎండి. జివి.రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం బస్‌భవన్‌లో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలో జాతీయ జెండాను ఎగురువేసి అనంతరం ఆయన గౌరవవందనం స్వీకరించారు. ఈసందర్భంగా ఎండి మాట్లాడుతూ త్యాగమూర్తుల ద్వారా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను భావితరాల వారికి పదిలంగా అందించడమే కాక జాతి ఔన్నత్యాన్ని పెంచేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. సంస్థ సిబ్బంది, క్రమశిక్షణ, అంకితా భావంకు మారు పేరుగా నిలువాలని కోరారు. ప్రజాసేవే పరమావధిగా సేవలు అందిస్తున్న సంస్థ ఆర్థిక పరిపుష్టికి అందరు తోడ్పాటునందించాలి చెప్పా రు. టిఎస్‌ఆర్టీసకి ఇప్పటికే దేశంలోనే మంచి గుర్తిం పు ఉందని, అదేస్థాయిని నెలబెట్టుకోవడానికి మరింత కృషి అవసరమన్నారు. మహానీయుల ఆశయాలు, అడుగు జాడలు స్ఫూర్తిదాయకమంటూ వారి త్యాగ నిరతిని సంస్థ ఎండి రమణరావు కొనియాడారు. ఈకార్య క్రమంలో ఈడిలు (రెవెన్యూ) సంస్థ కార్యదర్శి రవీందర్, సత్యనారాయణ, వేణు, ఉన్నతా ధికారులు, యూనియన్ ప్రతినిధులు, నాయకులు, ఉద్యోగుల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కలెక్టర్లు లేకుండానే రిపబ్లిక్ డే

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారిగా కలెక్టర్లు లేకుండా ఆరు జిల్లాల్లో రిపబ్లిక్ డే ఉత్సవాలు జరిగాయి. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఐఏఎస్‌లను బదిలీ చేసింది. అయితే ఈ బదిలీల్లో రాష్ట్రంలోని మెదక్, కొమరంభీం ఆసిఫాబాద్, వమబూబాబాద్, జయ శంకర్ భూపాలపల్లి, వరంగల్ రూరల్ జిల్లాలకు కలెక్టర్లను నియమించ లేదు. ఈనేపథ్యంలో ఆయా జిల్లాల్లో శుక్రవారం జరిగిన రిపబ్లిక్ డే దినోత్సవంలో సంయుక్త కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులు జెండా వందనం చేశారు.

రామ్‌గోపాల్ వర్మను జైల్లో పెట్టాలి: ఐద్వా

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: రామ్‌గోపాల్ వర్మను అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని అఃల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో శుక్రవారం ఒక కార్యక్రమం లో పాల్గొన్న ఐద్వా నాయకురాలు మణి మాట్లాడుతూ ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ అని, లాభాల కోసం ఎంతటికైనా దిగజారతారన్నారు. ఇటువంటి వ్యక్తులు తయారవడానికి వ్యవస్థదే లోప మని వ్యాఖ్యానించారు. పోర్న్, ఛైల్డ్ పోర్న్ తీస్తారు, వ్యభిచారాన్ని చట్టబద్ధం చేస్తారు, తాగుడిని ప్రోత్సహిస్తారు అని వర్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభం కోసం ఎంతటికైనా దిగజారే ఈ వ్యవస్థ మారితేనే కాని మహిళలు కోరుకునే మంచి సమాజం రాదని వెల్లడించారు. నిజంగా మహిళల సెక్స్ స్వేచ్ఛ కోసమే రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతున్నట్టయితే బట్టలు ధరించిన మహిళలను చూపించవచ్చన్నారు. మహిళలను కించపరచే వాళ్ల తాట తీస్తామని ఇప్పటికే ప్రభుత్వం ఒక ప్రకటన చేసి ఉన్నట్లయితే బాగుండేదని చెప్పారు. రామ్‌గోపాల్ వర్మ సమాజంలో ఉండదగ్గ మనిషికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాలు మహిళల వైపు ఉన్నాయా లేక రామ్‌గోపాల్ వర్మ లాంటి దిగజారుడు మనిషి వైపు ఉన్నాయా, ఆయన చేసే వ్యాపారం వైపు ఉన్నాయా అనేది ప్రభుత్వాలే తేల్చాలని డిమాండ్ చేశారు. తక్షణం రామ్‌గోపాల్ వర్మను అరెస్ట్ చేసి ఈ సమాజంలో మహిళలను కించపరిచే వారికి ఒక సందేశాన్ని ఇచ్చే బాధ్యతను ముఖ్య మంత్రులు తీసుకోవాలని మణి వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌లో ధిక్కార స్వరం

కలకలం రేపిన గవర్నర్ ఎట్‌హోం

పార్టీ నిర్ణయాన్ని పక్కన పెట్టిన సీనియర్ నేతలు దానం, రాపోలు

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌లో మళ్లీ దిక్కార స్వరం వినిపిస్తోంది. ఒవేపు నేతలు టిపిసిసి అధ్యక్షుని నిర్ణయాలను వ్యతిరేకిస్తూ లేఖలు రాస్తుంటే మరోవైపు పార్టీ నిర్ణయాన్ని సొంత పార్టీ నేతలే పెడచెవిన పెట్టి పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ రాజ్‌భవన్‌లో నిర్వహించే ఎట్‌హోమ్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరించాలని నిర్ణయించింది. రాష్ట్ర గవర్నర్ నరసింహన్ అధికార పార్టీ పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని, టిఆర్ఎస్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఇప్పటికే కాంగ్రెస్ మండిపడుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించిన గవర్నర్ నరసింహన్ ప్రభుత్వ పనితీరును, సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులపై ప్రశంసలు కురిపించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గవర్నర్‌పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అదే విధంగా రాష్ట్రంలో జరిగే ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై ఫిర్యాదుచేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని పార్టీ గత కొంతకాలంగా ఆగ్రహంతో ఉంది. ఇటీవల గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చే క్రమం లో వాగ్వాదం చోటు చేసుకున్న సంఘటన విధితమే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎట్‌హోం కార్యక్రమాన్ని బహిష్కరించాలని నిర్ణయం తీసుకుంది. టికాంగ్రెస్ పార్టీ తరపున కానీ తెలంగాణ కాంగ్రెస్ శాసనసభపక్షం తరపున కానీ ఎట్‌హోమ్ కార్యక్రమానికి వెళ్లకూడదని గాంధీభవన్‌లో ఉత్తమ కుమార్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంది. అయితే పార్టీ నిర్ణయాన్ని పక్కన పెట్టిన కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, రాపోలు ఆనందబాస్కర్‌లు రాజ్‌భవన్‌లో నిర్వహించిన గవర్నర్ ఎట్‌హోమ్ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సంఘటన తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది. నేతలు కావాలనే పార్టీ నిర్ణయాన్ని దిక్కరించారనే విమర్శలు వ్యక్తమవుతునాయి. పార్టీ ముఖ్యనేతలు సమిష్టిగా ఉదయం తీసుకున్న నిర్ణయాన్ని సాయంత్రమే ఉల్లంఘిచడంపై టిపిసిసి ఆగ్రహంతో ఉంది.

పార్టీ నిర్ణయాన్ని ఉల్లంఘించడంపై రాపోలు ఆనంద బాస్కర్ మాట్లాడుతూ ఎట్‌హోమ్ కార్యక్రమానికి వెళ్లొద్దని తనకు ఎలాంటి సమాచారం లేదని, చెబితే వెళ్లేవాడిని కాదన్నారు. పార్టీ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని తెలియకపోవడం వల్లే ఇలా జరిగిందని పేర్కొన్నారు. సీనియర్ నేత, మాజీ మంత్రి దానం నాగేందర్ పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి అడుతున్నా ఆయనను పక్కన పెట్టి వేరే నేతకు ఇవ్వాలని పార్టీ భావిస్తున్నా నేపథ్యంలో కొంత పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సముచిత పదవులు ఇవ్వకపోతే పార్టీకి నష్టం జరుగుతుందని పలు మార్లు ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి నష్టం జరుగకుండా బలహీన వర్గాలకు చెందిన నేతలకు పదవులు ఇవ్వాలని ఇటీవల రాహుల్‌గాంధీ వద్ద ప్రస్తావించానని చెబుతున్నారు.

ఉత్తమ్‌పై శశిధర్‌రెడ్డి లేఖాస్త్రం

ఉత్తమ్‌పై శశిధర్‌రెడ్డి లేఖాస్త్రం: బిజెపి ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపుదల ప్రతిపాదనను పెంచే అవకాశాలపై తనకు అనుమానాలు ఉన్నాయని అయినప్పటికీ పిసిసి అధ్యక్షులుగా మీరిచ్చిన సమాచారం ప్రకారం ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ కూడా కసరత్తు ప్రారంభిస్తే మంచిదని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కా ంగ్రెస్ పార్టీ తన అధ్యక్షతన ఒక కమిటీని నియమించాలని గతంలోనే తాను సూచించానని ఆయన ఉత్తమ్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రధాని అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచేందుకు నిర్ణయించారని ఉత్తమ్ ప్రకటించిన నేపథ్యంలో తనకు అనేక ఫోన్లు వచ్చాయని శశిధర్‌రెడ్డి లేఖలో ప్రస్తావించారు. తాను నియోజకవర్గాల పెంపుపై 2013నుంచి పలు కార్యక్రమాలుచేపడతున్నానని ఈ మేరకు అన్ని పక్షాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటుచేశానని గుర్తు చేశారు. మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరి జలాల వినియోగంపై ఇలాంటి సమావేశాలు నిర్వహించడంపై నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. ఒకవేళ నియోజకవర్గాల విభజన జరిగితే ఈ ప్రక్రియలో కాంగ్రెస్ అప్రమత్తంగా ఉండాలని లేనట్టయితే అధికార పార్టీ మొత్తం వ్యవహారాన్ని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రమాదం ఉందని శశిధర్‌రెడ్డి హెచ్చరించారు. గతంలో కొత్త జిల్లాల ఏర్పాటు విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ మౌనంగా ఉందని పిసిసి అధ్యక్షుడు తీసుకున్న ప్రత్యేక నిర్ణయం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, దీంతో టిఆర్ఎస్ పార్టీ తమకు అనుకూలంగా జిల్లాలవిభజన చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఒక సమావేశంలో కూడా తన అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించానని, మల్లు రవి, నాగయ్య ద్వారా కూడా ఉత్తమ్‌కు ఈ సమాచారం పంపించానని ఆయన వివరించారు. కానీ ఇప్పటి వరకు ఉత్తమ్ ఈ విషయంలో ఎలాంటి చర్య తీసుకోలేదని, అంటే ఈ సమస్య తీవ్రత పట్ల ఉత్తమ్‌కు శ్రద్ధ లేదని తనకు అర్ధమైందని ఆయన విమర్శించారు. ఒక పైలట్‌గా ఉన్న అనుభవం దీనికి సరిపోతుందని సూచించారు. ఎపి, తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య పెరగడం వల్ల అధికార పార్టీలకే ప్రయోజనం అని కొంత మంది సీనియర్ నేతలు చెబుతున్నారని, ఈ బిల్లు వస్తే రాజ్యసభలో నిలువరించాలని కూడా కొందరు అభిప్రాయ పడుతున్నారని, కానీ ఈ వాదన సమంజసం కాదని అభిప్రాయ పడ్డారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే ఆయా పార్టీల నుంచి కొందరు నేతలు కా ంగ్రెస్‌లో చేరుతారని, తమ క్యాడర్‌కు కూడా అదనంగా అవకాశాలు లభిస్తాయని శశిధర్ పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం ఈ విషయంలో రాజ్యసభలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మనం కట్టుబడి ఉండాల్సిందేనని కానీ రాష్ట్రం తరపున కొంత కసరత్తు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. లేనట్లయితే జిల్లాల విభజన సమయంలో జరిగిన నష్టమే పార్టీకి పునరావృతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల పునర్విభజన కోసం పార్టీ పరంగా ఒక కమిటీ వేయాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. నా అభిప్రాయంలో సరింది కానట్లయితే టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ పదవికి రాజీనామాకు సిద్ధమని శశిధర్‌రెడ్డి ప్రకటించారు.

సిద్దిపేటజిల్లా కోహెడ మండల గణతంత్ర వేడుకల్లో విషాదం

- జాతీయ జెండాపైపు విద్యుత్ తీగలకు తగిలి సెక్యూరిటీ గార్డ్ మృతి
- రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి హరీష్‌రావు
- మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం: హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కోహెడ, జనవరి 26, ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఇనుప పైపును (పోల్) ఏర్పాటు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్ మృతిచెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోహెడలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెపల్లికి చెందిన గొట్టె చంద్రయ్య (45) సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ఏర్పాటు చేస్తున్న తరుణంలో రంగుల కాగితాలు అతికించిన జాతీయ జెండా ఇనుప పైపును (పోల్) దిమ్మెలో పెట్టె సమయంలో పైపు బ్యాలెన్స్ తప్పి పైన ఉన్న 11/కెవి విద్యుత్ తీగలకు తగిలింది. జెండా పైపును పట్టుకొని ఉన్న గొట్టె చంద్రయ్య విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఈ విషయాన్ని గమనించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్స్ ఇతర సిబ్బంది స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్ళేలోపు గొట్టె చంద్రయ్య మృతి చెందాడు. మృతినికి భార్య లత, కూమార్తె లక్కి ఉంది. మృతిచెందిన చంద్రయ్యను కుటుంబసభ్యులు, గ్రామస్థులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్దకు తరలించి, బైఠాయించారు. ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ వచ్చేవంతవరకు కదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. ప్రభుత్వం నుండి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా, డబుల్ బెడ్ రూం ఇళ్ళు, మూడెకరాల భూమి, చంద్రయ్య భార్య లతకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాల్సిందిగా అఖిలపక్షం నాయకులు, దళిత సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, గ్రామస్థులు డిమాండ్ చేశారు. మృతుని కుటుంబసభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతిడికుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో హుస్నాబాద్ ఆర్డీవో శంకర్ కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డిఎంవో నాగమారుతిశర్మ, ఎంపిపి ఉప్పులస్వామి, జడ్‌పిటిసి పొన్నాల లక్ష్మయ్య, ఎఎంసి చైర్మన్ తైదల రవీందర్, వైస్ చైర్మన్ తోట ఆంజనేయులు, తహశీల్దార్ కెఎస్ శ్రీనివాస్, ఎంపిడివో హరిప్రియా, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, టిఆర్ఎస్ నాయకులు పేర్యాల రవీందర్‌రావు, బస్వాపూర్ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, ఎంపిటిసిలు కొక్కుల రమేష్, టి.నాగరాజు, జేరిపోతుల బాలరాజు, సెక్యూరిటీగార్డు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలుస సుభాష్, బిసి నాయకులు పిడిశెట్టి రాజు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, యువత మండల అధ్యక్షుడు జాలిగాం శంకర్, అఖిలపక్షం నాయకులు ఖమ్మం వెంకటేశం, గుగ్గిళ్ళ శ్రీనివాస్, చేపూరి తిరుపతి, నారోజు కోటేశ్వరాచారి, వేల్పుల సంపత్, ఆరెజంగం జగదీష్, బందెల బాలకిషన్, ముంజ గోపి తదితరులున్నారు. అలాగే సంఘటన స్థలాన్ని సిఐ శ్రీనివాస్‌జీ, ఎస్ఐ చందా తిరుపతిలు పరిశీలించారు.

మంత్రి హరీష్‌రావు స్పందించి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

జాతీయ జెండాపైపు విద్యుత్ తీగలకు తగిలి సెక్యూరిటీ గార్డ్ గొట్టె చంద్రయ్య మృతి చెందిన సంఘటనపై మంత్రి హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనారు. ఈ సంఘటగన మంత్రి హరీష్‌రావును కలిచి వేసింది. వెంటనే మంత్రి హరీష్ రావు స్పందించి మృతుడి కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

మృతిని కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సెక్యూరిటీగార్డ్‌గా పనిచేస్తున్న గొట్టె చంద్రయ్య జాతీయ జెండా పైపును ఏర్పాటు చేస్తున్నప్పుడు పైపుకు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్ వచ్చి మృతి చెందడం చాలా బాధకరమని తెలిపారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే విద్యుత్ శాఖ నుండి పరిహారం వచ్చేవిధంగా చూస్తానని పేర్కొన్నారు. మృతుడి అంత్యక్రియల నిమిత్తం కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి 10వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు.

రాజ్యాంగం అమల్లోకొచ్చి 68 ఏళ్లైనా..నేటికీ పేదరికమే

రాష్ట్రంలో ప్రయోజనం లేని కెసిఆర్ పాలన, అప్పులు పెరిగాయి!!: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రాజ్యాంగం అమల్లోకి వచ్చి 68 ఏళ్ల అయినా నేటికి నిరుపేదలు నిరుపేదలుగానే ఉన్నారనీ..కాంగ్రెస్ ఏకచత్రాధిపత్య పాలనలో రాజ్యాంగానికి విరుద్ధంగా కొన్నివర్గాల చేతిలో రాజకీయ గుత్తాధిపత్యం ఉన్నందువల్ల పేదలు బాధలు పడతున్న సందర్భంలో స్వాతంత్ర్య ఫలాలు రాజ్యాంగం ద్వారా అందరికి అందించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి రాజకీయాల్లో, సంక్షేమ పథకాల అమలులో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్‌భవన్‌లో 69వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎల్. రమణ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. తదన ంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎల్.రమణ ప్రసంగిస్తూ అలాంటి పార్టీని లేకుండా చేయాలని ఎవరు ఎన్నికుట్రలు చేస్తున్నా మొక్కవోని ధైర్యంతో ఎన్టీఆర్, చంద్రబాబు అడుడుజాడల్లో నడుస్తూ ముందుకెళ్తున్నామన్నారు. కేసిఆర్ ప్రభుత్వ పాలన సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని, కానీ రాష్ట్ర అప్పులు రోజురోజుకూ పెరుగుతున్నాయని మండిపడ్డారు. కేసిఆర్ రాజ్యాం గం రాష్ట్రంలో అమలు చేస్తున్నవారికి బుద్ధి చెప్పాలంటే అది తెలుగుదేశం పార్టీ వల్లనే సాధ్యమవుతుందన్నారు. పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని 117 సార్లు సవరించుకున్నామని ఇంకా లోపాలుంటే వాటిపై సమీక్ష చేసుకోవాల్సి ఉందన్నారు. తాను చెప్పిందే రాజ్యాంగమని కేసిఆర్ పాలన తీరు ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే సామాజిక న్యాయం పాటిస్తుందన్నారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ రమావత్ మాట్లాడుతూ దేశం భిన్నత్వంలో ఏకత్వంగా వెళ్తున్నందంటే అది డా.బిఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారరు. స్వాత ంత్ర్య ఫలాలను పేదలకు అందించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ. పెద్దిరెడ్డి. అధికార ప్రతినిది అరవింద్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడగా..కార్యక్రమాల కమిటీ కన్వీనర్, ప్రధాన కార్యదర్శి జి.బుచ్చిలింగం, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి కొమ్మినేని సాయివికాస్, స్టేట్‌ఆర్గ నైజింగ్ సెక్రెటరీ రాజునాయక్, ఐలయ్యయాదవ్, కార్య దర్శులు పద్మావతి, జిమ్మిబాబు, ఇందిర, టిఎన్‌టి యూసి అధ్యక్షుడు బిఎన్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, లీగల్‌సెల్ అధ్యక్షుగు గురుమూర్తి, మైనార్టీ నాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కస్టమ్స్ జోనల్ శిక్షణ సంస్థ

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకమైన నేషనల్ అకాడమి ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదకద్రవ్యాల జోనల్ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. అత్తాపూర్‌లో ఏర్పాటు చేయనున్న ఈ శిక్షణా సంస్థ నిర్మాణానికి గాను దాదాపు 47 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. ఇందులోనే అన్ని మౌలిక సదుపాయాలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పన్నులు చెల్లించే వారికి సౌలభ్యంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. శిక్షణ, పరిపాలన, హాస్టర్, క్రీడలు, రిక్రియేషన్ సుపాయాలకు వేర్వేరు భవనాలను నిర్మించనున్నారు. పరోక్ష పన్నులు, జీఎస్టీ, ఇతర విభాగాల్లో ఇక్కడ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారవర్గాలు ఇప్పటికే ప్రతిపాదనలను రూపొందించారు.

ప్రకృతివైద్యమే ఆమెకు ప్రాణం

ఆమె నివాసం ఒక చిన్న కుటీరం. కుటీరం అంటే అలాంటిది ఇలాంటి కాదు, ఆకులతో నిర్మించిన పచ్చటి కుటీరం. అందులోనే ఆమె నివాసం. అదే అనేకులకు ప్రకృతి పాఠాలను చెప్పే టీచర్‌గా ఆమెను మలచింది. ప్రకృతిని అమితంగా ప్రేమించే ఆమె, ఒక గిరిజన మహిళ. చదువు పెద్దగా లేదు, 8వ తరగతి వరకు మాత్రమే చదివారు, నాగరికత అసలే తెలియదు. అయితేనేమి దేవుడు సృష్టించిన ప్రకృతిని ఆమె అభ్యాసం చేయడం ఆరంభించింది. అదే ఆమెను ఉన్నత శిఖరాల్ని అధిరోహించేలా చేసింది. చివరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులో తన పేరును నమోదు చేసుకుంది. గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులో లక్ష్మీకుట్టీ ఎంపికయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కేరళ రాష్ట్రానికి చెందిన ఆమె తిరువనంతపురం జిల్లాలోని కల్లూరు అనే ఒక అరణ్యంలో నివస్తున్నారు. 75 సంవత్సరాల వయసులో ఇక్కడి గిరిజన ప్రజలకు ప్రకృతి పాఠాలను నేర్పిస్తున్నారు. హెర్బల్ మెడిసిన్‌లో విశేష సేవలందిస్తూ, మొక్కల నుంచి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. విషపురుగులు, కీటకాలు, పాములు కరిచినప్పుడు వాటి విషప్రభావంతో అనేకులు మరణిస్తున్న సంఘటన ఆమెను కదిలించింది. అలాగని, ఆ అడవులను వదిలేసి, నగరాలు, పట్టణాల్లో జీవించలేరు. ఆ పల్లెలు, అడవులే వారికి ప్రాణం, జీవనాధారం. జీవనబండిని లాగేందుకు ఏదో ఒక పని చేసుకోవాలి. వారికి తెలిసిన పని వ్యవసాయం, అడవులను చదునుచేసి, కూరగాయలు, పండ్లతోటల్ని పెంచడం వారికి తెలిసిన విద్య. ఈ ప్రయత్నంలో వారు కీటకాలు, పాముల కాటుకు గురయ్యేవారు. దీంతో అర్ధాంతరంగా తనువు చాలించేవారు. వీటిని చూస్తున్న లక్ష్మీకుట్టి, ఆకులు, మొక్కలతో మందులను (వనమూలికలతో) తయారు చేయడం నేర్చుకున్నారు. ఈ పసరుతోనే ఆమె వైద్యం చేయడం అలవర్చుకున్నారు. దీంతో ఆమెకు 'జంగిల్ గ్రాండ్‌మదర్' అనే బిరుదు లభించింది. అడవి అమ్మమ్మ, నాన్నమ్మ అన్నీ తానై అక్కడి వారికి చికిత్స చేయడం ఆమెకు చెప్పలేనంత ఆనందాన్ని కలిగిస్తుందని, అంటారు లక్ష్మీకుట్టి. లక్ష్మీకుట్టి ఆయాగా కూడా పనిచేస్తున్నారు. మహిళలకు కాన్పు సమయంలో దగ్గరుండి, ఎన్నో కాన్పులను చేసిన ఘనత కూడా ఆమెకు ఉంది. వైద్య అధికారులు కానీ, ఇతర అటవీశాఖ అధికారులు కానీ మొక్కల గురించి ఏమైనా తెలుసుకోవాలంటే, దానిపై పరిశోధన చేయాలనుకుంటే, తప్పనిసరిగా లక్ష్మీకుట్టిని కలిసి, ఆమె నుంచి వివరాలను సేకరిస్తారు. ఎందుకంటే మొక్కలపై ఆమెకు ఉన్న పరిజ్ఞానం అలాంటి. అందుకే ఆమె నుంచి సేకరించిన వివరాలను ఒక పుస్తకంగా రాసి, ఆమె పేరుతో విడుదల చేయాలను ఇక్కడి అధికారులు తీర్మానించారు. ఆమె చేస్తున్న సేవ ఒక్క కేరళ రాష్ట్రంలోనే కాక, దేశమంతా తెలుసు. ఇంత పేరు పొందిన ఆమెకు ఎన్నో అవార్డులు, సన్మానాలు రాష్ట్రం నుంచి అందుతున్నా, తన కుటీరాన్ని వదిలేసి, బయటకు వచ్చేందుకు ఇష్టపడడం లేదు. తన తదానంతరం ఈ కుటీరాన్ని వైద్యశాలగా మార్చాలని, అనేకులకు చికిత్స అందించే గృహంగా కావాలని ఆమె ఆకాంక్ష. దక్షణభారతదేశంలో పలు విద్యాలయాల్లో ఇప్పటికీ ఆమె మొక్కలు, ప్రకృతిపై పాఠాలను బోధిస్తున్నారు. వైద్యసంబంధమైన పరిజ్ఞానం కూడా ఆమెకు ఎంతో ఉంది. అడవుల్లోని పలు ప్రాంతాలను లక్ష్మీకుట్టి పర్యటించారు. ఆయాప్రాంతాల్లోని ప్రజలను, గిరిజనులు, హరిజనులను కలిసి, వారి కష్టసుఖాలను అడిగితెలుసుకునేవారు. లక్ష్మీకుట్టి చేస్తున్న సేవను కేరళ ప్రభుత్వం గుర్తించి 1995లో 'నేటి వైద్యరత్నం' అవార్డు ఇచ్చి, సత్కరించింది. ఈ అవార్డు రావడంతో అనేకులు ఆమెను దర్శించడం ఆరంభించారు. 2016 సంవత్సరంలో హైదరాబాద్‌లో జరిగిన జీవవైవిధ్య సభకు కూడా హాజరయ్యారు. 1950లో గిరిజన తెగల నుంచి స్కూలుకు వెళ్లి బాలిక లక్ష్మీకుట్టి ఒక్కటే. ఇప్పటికీ ఆమెకు ఇది ఆశ్చర్యంగానే అనిపిస్తుంది. స్కూలు కోసం ఆమె ప్రతిరోజూ పదిమైళ్లు నడిచేవారు. ఆమె 8వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. 16వ తేట ఆమె మతాన్‌కున్నిని వివాహం చేసుకున్నారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఆమె భర్త గత సంవత్సరం మరణించారు. అయితే వీరు తమ పిల్లలకు మంచి విద్యను అందించగల్గారు. కానీ ఆమె పెద్ద కుమారుడిని ఒక ఏనుగు చంపడం ఆమెను అమితంగా బాధించిన అంశమని అంటారు. రెండవ కుమారుడు కూడా ప్రమాదంలో మరణించారు. మూడోకుమారుడు రైల్వేలో పనిచేస్తున్నాడు. అయితే నా ప్రపంచమే ప్రకృతి అని, అదే తన వైద్యశాల అని అంటారు. ఆమె పలు ఆర్టికల్స్ రాసారు. అంతేకాదు, ఆమె కవితలు కూడా రాశారు. ఎవరికి ఏ చిన్న అనారోగ్యం కలిగినా, వెంటనే లక్ష్మీకుట్టి వద్దకు పరుగెత్తుకుని వచ్చేసారు. ఆమె తనకు తెలిసిన మొక్కల పసరు, చెట్ల మందులతో వాటిని నయం చేస్తు న్నారు. ఇదే ఈమె జీవనాధారమయ్యింది. ❒







చెలి చిట్కాలు

◆ పెరుగు వడలు చేస్తున్నప్పుడు పప్పులో కాస్త పచ్చి కొబ్బరితురుము, ఉడికించిన బంగాళాదుంప ముద్ద చేరిస్తే వడలు రుచికరంగా, మృదువుగా వస్తాయి.

◆ పూరీలు కరకరలాడుతూ రావాలంటే పిండిలో కాస్త బ్రెడ్‌పొడి చేర్చాలి.

◆ గొంతునొప్పి తీవ్రంగా ఉన్నపుడు చింతపండు కలిపిన నీళ్లను పుక్కిలిస్తే నొప్పి తగ్గే అవకాశం ఉంది.

◆ ఉడకబెట్టిన గుడ్లు ఎక్కువ రోజులు చెడిపోకుండా ఉండాలంటే పెంకు తీసిన గుడ్లను చల్లటి నీరున్న పాత్రలో ఉంచి ఫ్రిజ్‌లో పెట్టండి.

బెండు ముక్కలతో...

❂ బెండు ముక్కలని గ్యాస్ సిలిండర్‌లు, సోఫాలు, కుర్చీలు, టేబుల్స్ కింద వేస్తే అవి జరుపుకునేప్పుడు నేలమీద గీతలు పడకుండా ఉంటాయి.

❂ చదరంగా ఉండే బెండు ముక్కని వంటింటికి తగిలించుకుంటే, గుండు సూదులు, కుట్టుకునే సూదులు, పెన్‌రీఫిల్స్ అవసరానికి వాడుకోవటానికి ఎంతో బాగుంటుంది.

❂ అవసరమైన సైజులతో కత్తిరించుకున్న శాండ్‌పేపర్ మీ పిల్లల పెన్సిల్ బాక్స్ మూతలో ఉంచితే ఎరేజర్ శుభ్రం చేసుకోవటానికి ఉపయోగపడుతుంది. ❒

టూత్‌పేస్ట్, పౌడర్‌తో...

❂ ఒక చెంచాడు టూత్‌పౌడర్‌ని నేల శుభ్రపరిచే నీళ్ల బకెట్‌లో వేయండి. నేల మునుపటి కంటే బాగా, త్వరగా శుభ్రపడుతుంది.

❂ ఫ్రిడ్జ్, వైట్ డోర్స్, షోకేసులను శుభ్రపరచుకోవటానికి పాత టూత్ పౌడర్‌ని ఉపయోగించండి.

❂ తేనెటీగ కుట్టి మంటపుడుతూ ఉంటే ఆ ప్రదేశంలో టూత్‌పేస్ట్ పూయండి. అందులో ఉండే మింట్ మంటని తగ్గిస్తుంది. అలాగే మొటిమలకి కూడా టూత్‌పేస్ట్‌ని రాస్తే త్వరగా తగ్గుతాయి. ❒

అర్ధశలభాసనం

ఈ ఆసనం వేయడం వలన ఎన్నో ప్రయోజనాలున్నాయి. దీనిని వేసిన తరువాత చూస్తే 'మిడత' ఆకారంలో ఉంటుంది. కాట్టి దీనిని అర్ధశలభాసనం అని అంటారు. శలభ అంటే మిడత అని అర్థం.

ఆసనవిధానం

నేలమీద బోర్లా పడుకుని రెండు కాళ్లు, చేతులు నిటారుగా ఉంచాలి.

తరువాత మెల్లగా శ్వాసను తీసుకుంటూ, ఒక కాలిని మాత్రమే వీలయినంత ఎత్తుకు ఎత్తి వీలయినంత సేపు ఉండి, మళ్లీ యధాస్థానానికి వచ్చేయాలి. అదేవిధంగా మళ్లీ రెండవ కాలును కూడా చేయాలి. ఇలా పదిసార్లు చేయాలి.

ఉపయోగాలు

ఈ ఆసనం వేయడం వలన పొట్ట పెరగకుండా అరికడుతుంది.

కాళ్లకు మంచి బలం వస్తుంది. వెన్ను ముక కూడా గట్టిపడుతుంది.

ప్రేగులు శుభ్రపడతాయి. మూలవ్యాధి వంటివి నివారించబడతాయి. ❒



ముందు మీ తల్లికి సహాయం చేయండి



డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

మనస్విని

నమస్కారం మేడమ్. నాపేరు కుమారి. నేను గత 2 సంవత్సరాలుగా అమెరికాలో ఉంటున్నాను. ఈమధ్యకాంలో మా నాన్నగారు మరణించారు. ఆ బెంగతో మా అమ్మ మంచం పట్టారు. మా అమ్మ మా అన్నయ్య దగ్గర వుంటుంది. కానీ మా అమ్మ ఆరోగ్యం పట్ల మా అన్నయ్య, వదినలు జాగ్రత్తలు తీసుకోవటం లేదు అని తెలిసింది. నాకు అక్కడికి రావాలని ఉందికానీ, రాలేని పరిస్థితులలో ఉన్నాను. అమ్మ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోమని మా అన్న, వదినదలతో చెప్పాలని అనుకుంటున్నాను. కానీ చెబితే వాళ్లు ఎలా అర్థం చేసుకుంటారో అనిపిస్తుంది. మా అమ్మ ఆరోగ్యం పట్ల నాకు చాలా బాధగా ఉంది. ఈ సమస్యను నేను పరిష్కరించుకోవాలో దయచేసి సలహా ఇవ్వగలరని కోరుతున్నాను. - కుమారి, అమెరికా

మీరు తప్పక ఈ ఆందోళనల నుండి బయటపడగలరు. ఏ సమస్యకైనా పరిష్కారమార్గం ఉంటుంది. ఆలోచిస్తే ఎన్నో మార్గాలు కన్పిస్తాయి. ఒక్క సమస్యను అనేక మార్గాలు పరిష్కారదిశగా కన్పిస్తాయి. ఇందులో సందేహం లేదు. మీరు ఇక్కడకు వచ్చి మీ తల్లిగారిని చూచుకోగలరు. లేదా మీ అన్నయ్య వదినలకు చెప్పగలరు. మంచి నర్సుల సహాయం ఇప్పించగలరు. వైద్యసదుపాయాలు కల్పించగలరు. ప్రేమ ఆప్యాయతలు అందించగలరు. మనకు కోర్కె ఉంటే తప్పక అది నెరవేరుతుంది. ఇప్పుడు వృద్ధులకు మంచి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో అనుమానం లేదు. వృద్ధులకు తప్పక ఆసరా ఇవ్వాలి. ప్రేమతో చూసుకోవాలి. ఇది తప్పనిసరి. మీరు ఎవరో ఏదో అనుకుంటారని వెనుకాడవద్దు. ముందుకెళ్లి మీ తల్లిగారికి సహాయసహకారాలు అందించండి. వారి అవసరాలు తీర్చండి. తీర్చే ఏర్పాట్లు చేయండి. దయ, ప్రేమ, అనుబంధాలు వృద్ధులకు ఎంతో సంతృప్తినిస్తాయి. ఇవన్నీ తప్పక చేయవలసిన పనులు.

పిల్లలు వ్యాపారం చేయనంటున్నారు

నమస్కారం మేడమ్, నా వయస్సు 48 సంవత్సరాలు. నా భర్త పెద్ద వ్యాపారవేత్త. నాకు ముగ్గురు పిల్లలు, వాళ్లు విదేశాలలో మంచి ఉద్యోగాలలో ఉన్నారు. ఆర్థికపరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. మంచిస్థాయిలో ఉన్నాం. కానీ ఈమధ్యకాలంలో నా భర్త తన వ్యాపారంలో పిల్లలకి బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయం గూర్చి పిల్లలను అడిగితే వాళ్లు తమకు ఆసక్తి లేదని, ఇక్కడ మంచి ఉద్యోగాలను వదులుకోమని చెప్పారు. ఈ విషయం గూర్చి నేను నా పిల్లలకు, భర్తకు నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. కానీ వాళ్లు ఎవరూ నా మాటకు ఒప్పుకోవటం లేదు. ఇదే విషయం గూర్చి ఈ మధ్యకాలంలో నా భర్త నాపట్ల చాలా కోపంగా వ్యవహారస్తున్నారు. నీ పిల్లలు, మీవైపు కుటుంబ సభ్యులందరూ ఇలానే అని చాలా అసభ్యకరంగా మాట్లాడుతున్నారు. ఈ సమస్య వల్ల నేను చాలా కుంగిపోతున్నాను. అటు పిల్లలకు, ఇటు భర్త మధ్య నలిగిపోతున్నాను. నేను ఏమి చేయాలి? సలహా ఇవ్వండి. - ఝాన్సీలక్ష్మి, హైదరాబాద్

మీరు చిన్న సమస్యలకి కూడా ఎక్కువగా బాధపడుతున్నారు. ఇలా బాధపడకూడదు. ధైర్యంగా నిలదొక్కుకోవాలి. ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి. సానుకూలంగా ఆలోచిస్తే, ఎన్నో రకాల పరిష్కారమార్గాలు కనపడతాయి. ఆలోచనల్లో, అంతశక్తి ఉంది. సంకల్పబలం ఎంతో పెద్దది. అన్ని సమస్యలను సానుకూలంగా చర్చించుకోవాలి. చర్చల ద్వారా అన్నీ పరిష్కారం అవుతాయి. పరస్పర అంగీకారంతో, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని కనుక్కోండి. అప్పుడు అందరూ ఆనందంగా ఉండవచ్చు. వేరేవారికి కోపం కలిగించే విషయాలు మాట్లాడేటప్పుడు, చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరి దృక్పథం వారిది. అందువల్ల పరస్పరం సహకరించుకోవాలి. పిల్లలు, భర్త మీకు ఆత్మీయులే. అందువల్ల ప్రేమానుభూతులతో చర్చల ద్వారా, చక్కని నిర్ణయాలు తీసుకోవాలి. జీవితం అమూల్యమైనది. ప్రతిక్షణం విలువైంది. సద్వినియోగం చేసుకోవాలి. ఆనందంగా జీవించాలి. ఇది తప్పనిసరి. ❒



బి.పి.లో సిస్టోలిక్, డయస్టోలిక్ అంటే?

మన శరీరంలోని కణజాలానికి అంతటికీ ప్రాణవాయువు, పోషక పదార్థాల అవసరం ఉంటుంది. ఆక్సిజన్, పోషక పదార్థాలతో కూడిన రక్తం ఏదైనా వత్తిడితో నెట్టబడితే తప్ప ఆయా శరీర కణజాలాలన్నింటికీ చేరుకోదు. రక్తానికి అవసరమైన ఈ ఒత్తిడిని గుండె తన పంపింగ్ వ్యవస్థ ద్వారా అందిస్తుంది. గుండె ఎంత కష్టపడి పనిచేస్తున్నదనేది బిపిని కొలిచినప్పుడు సిస్టోలిక్ రీడింగ్ తెలియజేస్తుంది. ధమనులు తమలో ప్రవహిస్తున్న రక్తం మీద కలుగజేసే వత్తిడిని డయస్టోలిక్ రీడింగ్ తెలియజేస్తుంది. సాధ్యమైనంతవరకు ఒత్తిడి లేకుండా చూసుకోవడం మంచిది.

మధుమేహానికి ధనియాలు

అభ్రకాన్ని శుద్ధి చేసేందుకు ఆయుర్వేద వైద్యులు ధనియాలని ప్రముఖంగా వాడతారు. కఠినమైన ఖనిజాల్నే శుద్ధి చేయగల శక్తి వున్న ఈ ధనియాలు సున్నితమైన శరీరాన్ని ఇంకెంతంగా సంరక్షిస్తాయో తెలుసుకుందాం!

◆ మధుమేహం, పేగుపూత, నోటిపూత, మూత్రవ్యాధులు అతిగా దప్పిక, అజీర్తి, నెమ్ము, జలుబు, జ్వరం, శోష, అలర్జీ ఈ వ్యాధులన్నింటి పైనా ధనియాల ప్రభావం వుంది. చేదు, కారం వుండని విచిత్రమైన రుచి వీటిది.

◆ ధనియాల్ని దంచి, నీళ్ల కలిపి గుడ్డలో వేసి పిండి తీసిన రసమే ధనియాల కషాయం. అంటే దాహాన్ని తగ్గించి మూత్రాన్ని ఎక్కువ జారీచేసి, వంటికి పట్టిన నీరు తగ్గించే గుణం దీనికుంది. ధనియాల కషాయం తాగితే మూత్రంలో మంట తగ్గుతుంది.

ఎప్పుడూ వేడిచేసిందంటూ బాధపడే వ్యక్తులు రోజూ దీన్ని పథ్యంగా తీసుకుంటే మూత్రంలో క్షారలక్షణాల్ని పెంచి వేడిని, ఆమ్లగుణాల్ని తగ్గించేస్తుంది. ఆగకుండా ఎక్కిళ్లు వచ్చేటప్పుడు ఇది తక్కువ అవుతుంది.

◆ ధనియం గుండె జబ్బులకు పథ్యం. అజీర్తిపైన దీని ప్రభావం వేరే వివరించనవసరం లేదు. ధనియాల చారుకున్న శక్తిని అంత తేలికగా కొట్టివేయడానికి వీల్లేదు. దగ్గు, జలుబు, ఆయాసం విరేచనాలలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. కడుపులో పాముల్ని బైటపడేస్తుంది.

◆ ధనియాలు ఒక భాగం, ఎండించిన ముదురు చింతాకు ఒక భాగం, తగినంత ఉప్పు, కారం చేర్చి పొడిచేసి రోజూ అన్నంతో తింటే రక్తక్షీణత, ఆకలి తక్కువగా వుండడం, కామెర్ల వ్యాధులకు లివర్ని బలపరచి రోగశాంతిని ఇస్తుంది.

◆ ధనియాలు మంచిగంధం కలిపి మెత్తగానూరి కళ్లు, నుదురు తలకు పట్టువేస్తే కళ్లు బైర్లు కమ్మడం, చీకట్లు ముసరడం, తలనొప్పులు, కళ్లకలకలు తగ్గుతాయి.

◆ ధనియాల రసాన్ని రోజూ ఉదయం, సాయంకాలం తాగితే మధుమేహరోగులకు దాహం తగ్గుతుంది.

◆ ధనియాలు, లవంగాలు, శొంఠి ఈ మూడింటినీ సమానంగా కలిపి వేడినీళ్లతో తీసుకుంటే జ్వరం తగ్గుతుంది. పంచదార, కర్పూరం కూడా కలిపి తీసుకోవచ్చు.

◆ ఎలర్జీ లక్షణాలపైన ధనియాలకు మంచి ప్రభావం ఉంది. ఎలర్జీ వలన వచ్చే దద్దుర్లు, జలుబు, ముక్కుదిబ్బడ, ఆయాసం, దగ్గులకు ధనియాల కషాయం మంచి ఉపశమనాన్నిస్తుంది. ❒



ధర్మాచరణం

ఆధ్యాత్మికం

'ధృఞ్' ధారణేయను ధాతువు నుండి ధర్మమనెడి శబ్దము పుట్టినది. ధారణయనగా ధరించుట.

"ధరతీతి ధర్మః" ధరించుట-పోషించుటయను రెండు పనులు ధర్మమనబడుచున్నవి. ధర్మము నాశ్రయించే భూదేవి సమస్తమునూ మోయుచున్నది. రాజులు ప్రజాపాలనము చేయుచున్నారు. మానవులు ధర్మమార్గ ప్రవర్తకులు. ధర్మాచరణ మనునది భగవంతుడు మానవునకు ప్రత్యేకంగా ఇచ్చిన వరం. దేవతలు ధర్మమార్గంలో చరించే అవకాశం లేనివారు. పశుపక్ష్యాదులు అజ్ఞానదశలో ఉన్నందున ధర్మాచరణను కోల్పోయి ఉన్నాయి. మానవుడొక్కడే ధర్మమార్గంలో చరించగలడు. అందుచేతనే మానవుని శరీరము ధర్మక్షేత్రమని కృష్ణభగవానుడు భగవద్గీతలో ప్రథమ శ్లోకంలోనే వివరించారు. "ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతాయుయుత్సవః" అని ధర్మం పట్ల సరిగా అవగాహన లేనివారు అరిషడ్వర్గాలకు దాసులై అధర్మపరులౌతారు. వారు చేయు పనులు కూడా ప్రతిరూపములుగా ఉంటాయి. దక్షప్రజాపతి యజ్ఞ మాచరిస్తే అది యుద్ధం అయింది. అర్జునుడు సాగించిన యుద్ధము యజ్ఞమై భాసించింది. అహంకార ప్రేరిత కర్మలు అనర్థమునే అందిస్తాయి. దక్షుడు ధర్మమును విస్మరించి దక్షతను కోల్పోయి దండింపబడినాడు. పుణ్యం లేకున్నా పరవాలేదు. పాపం లేకుండా చూసుకోవాలి. ధర్మం నాచరింపకపోయినా దోషం లేదు. అధర్మం నాచరించకుండా ఉండాలి. అధర్మ ఫలితముల నెరిగినవారు దాని జోలికి పోరు. ధర్మమనెడి దానికి పలు అర్థాలున్నాయి. షడ్దర్శనాచార్యుల వారి నిర్వచనంలో

శ్లో॥ "యతోభ్యుదయ నిశ్శ్రేయస సిద్ధిః సధర్మః" వైశేషిక దర్శనంలో వ్యక్తి ఔన్నత్యమునకు సమాజ కల్యాణమునకు ఉపకరించునది ధర్మము అని కణాదమహర్షి తెలిపారు. ధర్మాచరణము మీదనే వ్యక్తి వికాసము-సమాజ అభ్యుదయము ఆధారపడియుంది. ఉన్నతిని గోరువారు ధర్మమును విస్మరింపరాదు. పూర్వమీమాంస దర్శనంలో జైమిని ముని ఇలా చెప్పారు.

'చోదనా లక్షణో అర్థో ధర్మః' అని ఎవరి లక్షణములను, గుణములను అనుసరించి వారి వారి ధర్మములను నిర్వహించాలి. వెలుగుట దీపం ధర్మం. ఈదుట చేప ధర్మం. దీపం వెలుతురు నివ్వకపోయినా, చేప ఈదుట మానినా వ్యతిరేకమే కదా! వ్యక్తి ధర్మమునుపేక్షించినచో పశుతుల్యుడని భావము. ధర్మమునుపేక్షించి పతితులు కారాదు. ఆంధ్రమహాభారతంలో

శ్లో॥ ధర్మఏవహతోహన్తి-ధర్మో రక్షతి రక్షితః
తస్మాద్ధర్మం నత్యజామి-మనోధర్మ హతోనధీత్॥

అని నిర్వచనం ధర్మమును రక్షించిన వాడు ధర్మం చేత రక్షింపబడతాడు. ధర్మమును నశింపజేయు వాడు ధర్మముచే నశింపబడును. కాన ధర్మమును ఎవరూ త్యజింపరాదు. దానిని రక్షించుకొనుటకు దీక్ష వహింపవలయును.

వస్తువులు గానీ, వ్యక్తులుగానీ ధర్మము వలననే తమ అస్తిత్వమును కాపాడుకొనుట జరుగుచున్నది. వేడి అగ్ని ధర్మము. ఉష్ణము లేనిచో అది అగ్ని అనిపించుకోదు. స్వభావం నశింపగనే స్వరూపం గూడ నశిస్తుంది. ధర్మమును కోల్పోవగనే తమ మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. విశ్వం కూడా ధర్మంపై నాధారపడి యున్నది. ధర్మమే ఆధారమై జగతిని నిలబెట్టుచున్నది. తైత్తిరీయోపనిషత్‌లో ధర్మోవిశ్వస్యజగతః ప్రతిష్ఠాః అని ఉన్నది. అందుకే లోకంలో దానధర్మాలని వాడుక కల్గినది. దాన విషయంలో ధర్మపదం కల్గినది. దానం చేయుట ధర్మము. స్వభావము. ధర్మము అందించునదియేగాని ఆశించునది గాదు.

సాగరము జలమును ఆవిరిగా మారుస్తుంది. మేఘంగా తయారై వర్షిస్తుంది. అలాగే నదులు చెట్లు, సూర్యచంద్రులు ఫలితాలు ఆశింపక తమ ధర్మాన్ని స్వభావాలను పరోపకారం కొరకు ఆచరించుచున్నది. ఇవి మహత్తర కార్యాలు. ఈధర్మప్రవర్తనమే వీటికి నూతన సొగసునందించినవి. సూర్యునిలోని తేజమును, నదులలోని స్వచ్ఛతకు సాగరంలోని పూర్ణత్వమునకు చెట్లలోని పచ్చదనానికి ధర్మమే కారణం. వీటికి దుఃఖం తెలియదు.

ధర్మమునాచరింపవలయును. అధర్మమునకు అర్ధాంగి అసత్యమే కదా! ఆత్మా సత్యం తదన్యత్ సర్వం మిథ్య. ఆత్మ ఒక్కటే సత్యం. దానికన్యమైనదంతయు మిథ్యయని ఆదిశంకరులు తెలిపారు. అజ్ఞానం వలన మానవులు విద్యుక్త ధర్మాలను విడవడం తామసం. అధర్మజీవనం శ్మశానంతో ఆగదు. పిదప కూడా ఫలితాలను అందిస్తూనే ఉంటుంది.

అధర్మప్రవర్తన వలన నరకప్రాప్తి కలుగుతుంది. అధర్మం విషవృక్షం. దానిని ధర్మఖడ్గంతో ఛేదించాలి. కావున కలిమానవులు ధర్మమును మెల్లగా ఆర్జించుకోవాలి. ధార్మికుడైన వ్యక్తి తేనెటీగల వలె కొద్దికొద్దిగా ధర్మాచరణము ద్వారా ధర్మఫలాన్ని సంగ్రహించాలి.

ఆ ఫలం రేపు తనకూ, లోకానికీ కూడా ఉపకరించేలా చూడాలి. ధర్మాచరణంలో ఎవరికీ హాని కల్పించకుండా, ఎవరి హృదయమును భగ్నమొనర్పకుండా మెలగాలి. అధర్మాన్ని నశింపచేయాలి. ధర్మాన్ని పెంపొందించుకోవాలి. ధర్మవృక్షానికి ప్రేమఫలం పుడుతుంది. అది పరమపురుషార్థమైన మోక్షమును అందిస్తుంది. వేదాలలో చతుర్విధ పురుషార్థాలలో ధర్మానికే ప్రాధాన్యత నివ్వబడినది. వేదమూలోఖిలం ధర్మః అని శాస్త్రం. మన ధర్మమే సమాజ ధర్మం.

- మూర్తి



ఫిక్షనల్ పొలిటికల్ డ్రామా

సూపర్‌స్టార్ మహేష్‌బాబు నటిస్తున్న తాజా చిత్రం ' భరత్ అనే నేను'.. శ్రీమంతుడు, తర్వాత కొరటాల శివతో మహేష్‌చేస్తున్న చిత్రం కావటంతో దీనిపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి.. రాజకీయ నేపథ్యంలో ఉండ నున్న ఈసినిమా కథ సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో నడిచే ఫిక్షనల్ పొటిటికల్ డ్రామాగా ఉంటుందని దర్శకుడు కొరటాల శివ అన ఆనరు.. కాగా శుక్ర వారం రిపబ్లిక్ డే సందర్భంగా టీం విభిన్నమైన పద్ధతిలో రిలీజ్ చేసిన మహేష్ ప్రమాణ స్వీకారం అభిమానుల్ని విపరీతంగా ఆకట్టుకుంది.. అంతేకాగా మహేష్ ఫస్ట్‌లుక్ కూడ అందరినీ ఇంప్రెస్ చేసింది..డివివి దానయ్య నిర్మిస్తున్న ఈచిత్రాన్ని ఏప్రిల్ 27న విడుదల చేయాలని అనుకున్నామన్నారు. ఇందులో మహేష్‌బాబుకు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ కైరా అద్వానీ నటిస్తోంది. ఈచిత్రం ప్రచారంలో భాగంగా సరికొత్త పంథాను ఫాలో అయింది టీం.. ఫస్ట్‌లుక్ పేరుతో మహేష్‌బాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న ఆడియోను సోషల్ మీడియాలో , ఎఫ్‌ఎం రేడియోల్లో విడుదల చేశారు.. దాదాపు నిమిషం ఉన్న ఈ ఆడియోలో మహేష్‌బాబు తన వాయిస్‌లోని బేస్‌తో అభిమానుల్ని ఆకట్టుకున్నారు. దీనికి దేవిశ్రీ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ మహేష్ ప్రమాణానికి తోడుకావటంతో ఉర్రూతలూగించింది.. మహేష్‌బాబు ప్రమాణం గంభీరంగా , ప్రొఫెషనల్‌గా ఉంది.. భరత్ అనే నేను అంటూ మొదలుపెట్టి దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ మహేష్ ముగిస్తాడు.. ఇప్పటికే మహేష్ ప్రమాణం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

'టెంపర్' హిందీ రీమేక్



అందాలతార శ్రీదేవి ఇపుడు తన కూతురుని హీరోయిన్ చేసేస్తున్న సంగతి తెలిసిందే.. మరాఠీ మూవీ సైరత్‌ను హిందీలో రీమేక్ చేస్తుండగా, ఈ సినిమాల షాహిద్‌కపూర్ సోదరుడు ఇషాన్‌కట్టర్‌కి జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది.. ఇపుడు జానీ ్వ తదుపరి చిత్రం కూడ ఖాయం అయిపోనట్టు తెలుస్తోంది.. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన తెలుగు మూవీ 'టెంపర్'ను హిందీలో శింబా అంటూ రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే.. రణవీర్‌సింగ్ హీరోగా రూపొం దుతున్న ఈచిత్రంలో జాన్వి కపూర్‌ని హీరోయిన్‌గా ఫిక్స్ చేశారట.. తెలుగులో కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రను హిందీలో జాన్వి చేయనుంది.. అయితే టెంపర్ తోపోల్చితే శింబాలో హీరోయిన్ రోల్ డిఫరెంట్‌గా ఉంటుందట.

చేతిలోనే చెయ్యేసి..

అరుణ్ రాహుల్, అంజనా జంటగా సుమన్, భానుచందర్ ప్రధానపాత్రలో కట్ల రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో కెజె రాజేష్ నిర్మిస్తున్న చిత్రం 'చేతిలో చెయ్యేసి చెప్పుబావా'.. శుక్రవార ం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైంది.. హీరో హీరోయిన్లపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి నిర్మాత సాయివెంకట్, క్లాప్ ఇచ్చారు.. నటులు సుమన్, భానుచందర్ దర్శకుడికి స్క్రిప్టు అందించారు. అనంతరం సాయి వెంకట్



మీడియాతో మాట్లాడారు.. మంచి టైటిల్ పెట్టారని, తప్పకుండా మంచి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పార్థసారథి మాట్లాడుతూ, గాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న నేను మణిశర్మ దగ్గర చాలా సినిమాలకు పనిచేశానని, ఈ కథ విన్నాను మంచి లవ్‌స్టోరీ, ప్రేమకథకు సంగీతం ప్రాముఖ్య వహిస్తుంటే, తప్పకుండా ఈసినిమాకు మంచి సంగీతం అందిస్తాను అన్నా రు.. హీరో రాజేష్ మాట్లాడుతూ, మంచి కథతో చేస్తున్న ప్రయత్నాన్ని సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. హీరోయిన్ అంజనా మాట్లాడుతూ, తెలుగులో హీరోయిన్‌గా పరిచయం అవుతున్నందుకు ఆనందంగా ఉంద న్నారు. ఈసినిమా తనకు హీరోయిన్ గా మంచి గుర్తింపు తెస్తుందన్న నమ్మకం ఉందన్నారు.



ఓ సైనికా

స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ , అను ఇమ్మా న్యుయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయం అవుతూ తెరకెక్కుతున్న చిత్రం 'నాపే రు సూర్య నా ఇల్లు ఇండియా.. కె.నాగ బాబు సమర్పణలో రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో శిరీష శ్రీధర్ నిర్మా తగా, బన్నీ వాసు సహ నిర్మాతగా నిర్మిస్తు న్నారు.. ఈచిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, శరత్‌కుమార్‌ల ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. విశాల్‌శేఖర్ సంగీ తం అంది స్తున్నారు. ఈచిత్రంలోని ఓ సైనికా.. అనే ఫస్ట్ సాంగ్‌ను గణతంత్ర వేడుక సందర్భంగా శుక్ర వారం విడుదల చేశారు.. ఈ పాట గురించి గీత రచయిత రామజోగయ్యశాస్త్రి తన అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. మన సైనికులకు పెద్ద ట్రిబ్యూట్ ఇచ్చామని అన్పిం చిందన్నారు.. ఇలాంటి పాట రాసే అవకాశం రావటం చాలా హ్యాపీగా ఉందన్నారు.



న్యూమూవీ లుక్: రిపబ్లిక్‌డే సందర్భంగా రంగస్థలం రామ్‌చరణ్ లుక్‌ను శుక్రవారం విడుదల చేశారు.

ఛలో.ప్రీరిలీజ్ వేడుక



యంగ్‌హీరో నాగశౌర్య హీరోగా రష్మిక మండన్నా హీరోయిన్‌గా ఐరా క్రియేషన్స్ పతాకంపై శంకర్ ప్రసాద్ ముల్పూరి సమర్ప ణలో వెంకీ కుడుముల దర్శకత్వంలో ఉషా ముల్పూరి నిర్మిస్తున్నచిత్రం ఛలో.. ఈచిత్రం టీజర్‌కి, ట్రైలర్‌కు విశేష స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. మహతి సంగీతం అందించిన ఈచిత్రంలోని చూసే చూడుగానే పాట సంగీత ప్రియులను ఆకట్టుకుం టోంది..ఈచిత్రం ప్రీరిలీజ్ వేడుకను పోలీస్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారను. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ దర్శకులు వంశీ పైడిపల్లి, నందినిరెడ్డి, ప్రముఖ నిర్మాత సి.కల్యా ణ్, సంగీత దర్శకులు మహతి స్వర సాగర్, కల్యాణ్‌మాలిక్ , నటి ప్రగతి, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిరంజీవి మాట్లాడుతూ, హీరో నాగశౌర్య చాలా స్మార్ట్‌గా ఉన్నాడని, ఇలాంటి హీరోలు ఖచ్చితంగా ఇండస్ట్రీకి రావాలి , కావాలి అన్నారు.. అపుడు పరిశ్రమకు ఒక ఫ్రెష్‌నెస్, కొత్త ఉత్సాహం ఉంటుందన్నారు. నిర్మాత సి.కల్యాణ్ మాట్లా డుతూ, చిరంజీవిగారు యంగ్ స్టర్స్‌ని బ్లెస్ చేసేత్తు ప్రతి ఒక్కరూ సక్సెస్ అయ్యారన్నారు. .అలాగే ఇపుడు మా నాగశౌర్యను బ్లెస్ చేయటానికి వచ్చారని ఈసినిమాకు అన్నీ శుభసూచికాలే అన్నారు. రిలీజ్‌కు ముందే సక్సెస్ టాక్ సంపాదిం చింద న్నారు.. దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ, తాను చిరంజీవి గారి అభిమానినని ఇంద్ర, ఠాగూర్ వంటి ఎన్నో సినిమాలకు కటౌట్లు కట్టానని అన్నారు. ఆయన్ని కలిసే అవకాశం రాలేదని అన్నారు మా చిత్రం ప్రీరిలీజ్ వేడుకలో కలుస్తానని అస్సలు ఊహించలేదని అన్నారు..



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన చిత్రం 'టచ్‌చేసి చూడు' బేబీ భవ్యసమర్పణలో లక్ష్మీ నరసింహా ప్రొడక్షన్స్ పతాకంపై నల్లమలుపు శ్రీ వా్ ్ట (బుజ్జి), వల్లభనేని వంశీ సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది..ి ాక్రమ్ సిరికొండ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతునానరు. రాశీఖన్నా, సీరత్‌కపూర నాయికలు.. ఈసినిమాసెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఫిబ్రవరి 2న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. ఈ సందర్భంగా సీరత్‌కపూర్‌తో ఇంటర్వ్యూ...

మనసులను తాకటం అని అర్థం

టచ్ చేసి చూడు గురించి ?

టచ్ చేసి చూడు అనేపదాలకు ఉన్నది ఉన్నట్టు అర్థం తీసు కోకండి.. టచ్‌చేసి చూడు అంటే టచ్ చేసి చూడటం కాదు. కాకపోతే మనసులను తాకటం అని అర్థం

మీ పాత్ర గురించి?

చాలా వైవిధ్యంగా ఉంటుంది. మామూలుగా చూసే రొటీన్ పాత్రల్లాగా అన్పించదు.

అంటే ఏ విధంగా..

అబ్బాయిలను డామినేట్ చేసే పాత్రన్నమాట.. మామూలుగా మనం అమ్మాయిలను డామినేట్ చేసే అబ్బాయిల పాత్రలను చూస్తుంటా. కదా.. ఇది దానికి వేరుగా అన్నమాట.. మనసులో ఏం ఉంటే అది చేసుకుంటూ వెళ్లే అమ్మాయిగా నటించాను.. ఎక్కడా ఇబ్బంది పడలేదు.. రవితేజగారు ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా కన్పిస్తారు.. మామూలుగా ఖాకీని చూడగానే ఎవరికైనా భయం ఉంటుంది కదా.. కానీ నాకు అలాంటి భయాలేమీ ఉండవు.. సినిమా మొత్తం సీన్లు చాలా బాగుంటాయి.

కెరీర్‌లో అప్, డౌన్స్‌ను ఎలా స్వీకరిస్తారు?

ఈ ఏడాది చాలా బాగుంది నాకు.. రన్‌రాజా రన్ కూడ పెద్దహిట్ సినిమానే కదా.. బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్లు కురిసి సినిమాలు చేయాలి అని ప్రతిఒక్కరికీ ఉంటుంది.. కానీ కొన్నిసార్లు ఫలితాలు తారుమారవుతాయి.. అంత మాత్రానికే నేను ఇబ్బందిపడను.. కాకపోతే నేను నటించే ప్రతిసినిమానూ, ప్రతిపాత్రనూ మంచి ఎక్స్‌పీరియన్స్ అని అనుకుంటాను.. ఆ పాత్రల పట్ల ఎంతోమంది అనుభవజు ్ఞలను కలిశానని అనుకుంటాను.. అంతేకాని జయాపజయాల గురించి నేను పట్టించుకోను.. నాపాత్ర గురించి మాత్రమే ఆలోచిస్తా.. రాజుగారి గది 2 నుంచి టచ్ చేసి చూడుఎ వరకు ఇపుడు కెరీర్ గ్రాఫ్ చాలా బాగుంది.. ఇలాంటి సినిమాలు కదా నేను చేయాల్సింది అని కూడ అన్పిస్తోంది.

ఇద్దరు హీరోయిన్లు కదా ఎలా అన్పించింది?

ఇద్దరికీ ప్రాధాన్యత ఉంటుంది.. ఒకరికి ఎక్కువ, ఒకరికి తక్కువ అన్నట్టు ఏమీ ఉండదు. టచ్ చేసి చూడు అనే టైటిల్‌కి తగ్గట్టుఆనే సినిమా సాగుతుంది.. సెకండ్ లీడ్ తరహా పాత్ర కాదు.. రవితేజగారితో ఇంత త్వరగా పనిచేయాల్సి రావటం చాలా ఆనందంగా ఉంది.. సోలో లీడ్ ఉన్న సినిమా చేయడానికి మొగ్గుచూపుతాను.. నిజంగా నా పాత్రకు ప్రాముఖ్యత లేకపోతే నేను చేయను.

రవితేజతో పనిచేయటం ఎలా అన్పించింది?

ఆయన చాలా డౌన్ టు ఎర్త్ పర్సన్.. చిన్నపిల్లల మనస్తత్వం ఉంటుంది. కొత్త విషయాలకోసం పరుగులు తీస్తారు.. ఇన్నేళ్లు సినిమాపరిశ్రమలో ఉన్నామన్న అహంకారం, రిలాక్స్‌గా ఉండటం, ఆయనకు తెలియదు.. ఆయన సెట్‌లోకి వస్తే సెట్‌కి జీవకళ ఉంటుంది. అందరినీ నవ్వుతూ పలకరిస్తారు. తనతో పనిచేసే ఆర్టిస్టుతో చాలా కోఆపరేటివ్‌గా ఉంటారు. చాలా పాజిటివ్‌గా ప్రవర్తిస్తారు.. సీన్ బెటర్‌మెంట్ కోంస కూడ కో ఆర్టిస్టులతో మాట్లాడతారు. ఎదుటివారిని గౌరవించటం తెలిసిన వ్యక్తి.

రియల్‌లైఫ్‌లో కూడ డామినేటింగ్‌గా ఉంటారా?

లేదండీ.. ఉన్నదున్నట్టు మాట్లాడతా.. కానీ ఈసినిమాలోని పాత్రలా అంత గట్టిగా మాట్లాడేదాన్ని కాదు..

మీ పాత్ర ఫస్టాఫ్‌లో ఉంటుందా? సెకండాఫ్‌లో ఉంటుందా?

నా గోల్ సెకండాఫ్‌లో ఎంటర్ అవుతుంది.. రాశికన్నా రోల్ పస్టాఫ్‌లో ఉంటుంది.. నేను ఎడిట్: తర్వాత సినిమా ఇంకా చూడలేదు.. నాకు రాశికి మధ్య సన్నివేశాలు లేవు.. ఇద్దరి ప్లాట్స్ డిఫరెంట్‌గా ఉంటాయి.

కథను ఎంచుకునేటపుడు ఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటారు?

కచ్చితంగా మంచి కథ. కథలో నాపాత్రకు ఎలాంటి ప్రాముఖ్యత ఉందని ఆలోచిస్తా... కేవలం నా పాత్ర గ్లామర్‌కే పరిమితం కావాలని అనుకోను.

తదుపరి చిత్రాలు

రానాతో సురేష్‌ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఓ సినిమా చేస్తున్నా.. అలాగే గుంటూరు టాకీస్ ఫేమ్ సిద్ధుతో ఓసినిమా చేస్తున్నాను.. దీనికి రవికాంత్ పేరెపు దర్శకుడు.. మరో సినిమాకు కమిట్ అయ్యాను త్వరలోనే వివరాలు తెలియజేస్తా.

న్యూ ఫొటోషూట్ రాయ్‌లక్ష్మి



ప్రైవేటీకరణా .. వాటా విక్రయమా?

కామరాజర్‌పోర్టుపై బడ్జెట్‌లోనే నిర్ణయం

ముంబయి,జనవరి 26: నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో కామరాజర్ ఒడరేవును ప్రైవేటీకరించడమా లేక ఐపిఒకు రావడమా అన్నది నిర్దేశిస్తుందని పోర్టు వర్గాలు పేర్కొంటున్నాయి. కేంద్రప్రభుత్వ ఆథర్వ్యంలో నడుస్తున్న ఏకైక ఒడరేవుగా కామారాజర్ ఒడరేవు నిలిచింది. ఒక కంపెనీ తరహాలో ఈ ఒడరేవును కేంద్రం నిర్వహిస్తోంది. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ అరవింద్ పనగారియా ఆధ్వర్యంలోనే ఈ పోర్టును నూరుశాతం విక్రయించడమే మేలని సూచించారు. ప్రైవేటు సంస్థలకు విక్రయించవచ్చని, లేదా ప్రభుత్వం ఐపిఒకు రావాలని నీతి ఆయోగ్ సూచించింది. కేంద్రప్రభుత్వం ఈఒడరేవులో 66.66శాతం వాటాలను కలిగి ఉంది. సమీపంలోని చెన్నైపోర్టుట్రస్టు కూడా ప్రభుత్వపరంగా నడుస్తున్నదే ఇందులో 33.33శాతం వాటాలను కలిగి ఉంది. కామరాజర్‌పోర్టు పటిష్టమైన లాభదాయకత కంపెనీగాను, డివిడెండ్లు చెల్లిస్తున్న కంపెనీగా నిలిచింది. 2017 ఆర్థిక సంవత్సరంలో 30.02 మిలియన్ టన్నుల కార్గోను నమోదుచేసింది. మొత్తం 620.14 కోట్ల రూపాయలు రాబడులు సాధించింది. 30.02 మిలియన్ టన్నుల వద్ద పోర్టు తన సామర్థ్యంలో 79శాం మాత్రమే వినియోగించుకుంటున్నది. పోర్టు కంపెనీ ఆరు విస్తరణప్రాజెక్టులను చేపట్టింది. అదనంగా 29 మిలియన్‌టన్నుల సామర్ధ్యానికి పెంచేందుకు సుమారు 6834 కోట్ల రూపాయలు పెట్టుబడులు ప్రతిపాధించింది. షిప్పింగ్‌శాఖ సహాయ మంత్రి పోన్ రాధాకృష్ణన్ గడచిన డిసెంబరు 28వ తేదీనే ఈ ప్రతిపాదన చేసారు. ఈమూలధన వ్యయం మొత్తం అంతర్గత నిధులు, ప్రైవేటు నిధులు, రుణపరపతి ద్వారా సమీకరించుకుంటుంది. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కామరాజర్ ఒడరేవును కంపెనీల చట్టంపరిధిలో ఏర్పాటు చేసారు. 2001లో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించింది. కార్గో సౌకర్యాలను ప్రైవేటునిధులతో వృద్ధిచేయాలని నిర్ణయించింది. పోర్టు అథారిటీ సాధారణ మౌలికవసరుల్లో పెట్టుబడులు పెడుతుంది. ఛానెల్ డీపనెంగ్, డ్రెడ్జింగ్, బ్రేక్‌వాటర్, రైలు, రోడ్డు కనెక్టివిటీలపై ఒడరేవు యాజమాన్యం ప్రాజెక్టులు చేపుడుతుంది. చెన్నైపోర్టుట్రస్టుకు శాటిలైట్ పోర్టుగా పరిగణించిన ఈపోర్టును దుమ్ముతో ఉన్న కార్గోను కూడా రవాణాచేస్తుంది. బొగ్గు, ముడి ఇనుము వంటి వాటినిసైతం రవాణాచేస్తుంది. ఆ తర్వాత స్వచ్ఛమైన కార్గో రవాణాకు కంటైనర్లను సైతం వినియోగించింది. కామరాజర్ అంతకుముందు ఎన్నోర్‌పోర్టు లిమిటెడ్‌గా అవతరించింది. చెన్నైకు సమీపంలోని ఎన్నోర్‌వద్ద ముందు కార్యకలాపాలను ప్రారంభించింది. తర్వాత 2014లో కామరాజర్ ఒడరేవుగా నామకరణం చేసారు. కాంగ్రెస్ నేత తమిళనాడు ముఖ్యమంత్రి కుమారసామికామరాజ్ పేరును ఈ పోర్టుకు పెట్టారు. జికె వాసన్ హయాంలోనే ఈ పేరుమార్పిడి జరిగింది. మార్కెట్ శక్తుల ఆధారంగా కామరాజర్‌లో రేట్లు ఉంటాయి. 11మేజర్ పోర్టుట్రస్టుల్లో ఉన్న రేట్లను కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. టారిఫ్ అథారిటీ ఆఫ్ మేజర్ పోర్ట్సు(టాంప్) నిర్ణయిస్తుంది. గత ఏడాది కామారాజర్ రేవులో డాలర్ ఆధారిత రుణం 100 మిలియన్ డాలర్లు సమీకరించింది. యాక్సిస్ బ్యాంకు నుంచి తీసుకున్న ఈ రుణాన్ని పోర్టు విస్తరణకు వినియోగించింది. కామారాజర్ ఒడరేవు విస్తరణలో ఈ రుణాన్ని వినియోగించి కొత్త కోల్ లోడింగ్ బెర్త్‌ను ఏర్పాటు చేసింది. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వ ర్యంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థ టాన్ జెడ్‌కోకు బొగ్గు సరఫరా కోసం ఈ బెర్త్ నిర్మాణం అవుతున్నది. అలాగే కొత్త ఆటోమొబైల్ ఎగుమతిటెర్మినల్‌ను కూడా నిర్మిస్తోంది. మూడువేల కార్లను ఎగుమతి చేసేందుకు వీలుగాకొత్త టెర్మినల్ నిర్మించేందుకు నిర్ణయించింది.



ఉత్పత్తి అమ్మకాల్లో ఎన్‌ఎండిసి రికార్డు

హైదరాబాద్,జనవరి 26: ప్రభుత్వరంగంలోని జాతీయ గనుల అభివృద్ధిసంస్థ (ఎన్‌ఎండిసి) గతంలో ఎన్నడూలేనివిధంగా ఉత్పత్తి, విక్రయాల్లో రికార్డు సృష్టించిందని సంస్థ సిఎండి బైజేందర్‌కుమార్ సంతృప్తి వ్యక్తంచేసారు. దేశీయంగాను, ప్రపంచ వ్యాప్తంగా పలు సవాళ్లు ఎదురైనప్పటికీ సంస్థ ఉత్పత్తి, అమ్మకాల్లో రికార్డులు మాత్రం నమోదుచేసిందని కుమార్ అభినందించారు. సంస్థ వజ్రోత్సవ సంవత్సరంలో మంచి రికార్డుసాధించామని వెల్లడించారు. వజ్రోత్సవం సందర్భంగా అనేకఅంతర్జాతీయ జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని ఆయన హర్షం వ్యక్తంచేసారు. కార్పొరేట్ కార్యాలయంలో సీనియర్ ఉద్యోగి కె.అంజయ్యతో కలిసి ఆయన 69వ గణతంత్ర దినోత్సవ జెండాను ఆవిష్కరించారు. సంస్థ కార్యాలయంలో గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ



పోటీల్లోవిజేతలకు బహుమతులు అందించారు. క్రీడా విజేతలకు సైతం పలు బహుమతులు లభించాయి. రానున్న సంవత్సరాల్లో కూడా ఇదేనైపుణ్యాన్ని ఎన్‌ఎండిసి కొనసాగిస్తుందని, గతంలో సాధించిన విజయాలస్ఫూర్తిగా మరింతగాముందుకు సాగుతామని బైజేందర్ కుమార్ వెల్లడించారు. వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఎన్‌ఎండిసి అంతర్జాతీయసదస్సు నిర్వహించనున్నది. సెప్టెంబరులో జరిగే ఈ సదస్సుకోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌నుసైతం సిఎండి విడుదల చేసారు. డాక్టర్‌నరేంద్రకె నందా, ప్రొడక్షన్ డైరెక్టర్ పికె సత్పతి, ఫైనాన్స్ డైరెక్టర్‌డిఎస్ అహ్లూవాలియా, చీఫ్ విజిలెన్స్ అధికారి కె.విద్యాసాగర్ ఇతర సీనియర్‌అధికారుల సమక్షంలోవెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

ప్రభుత్వబ్యాంకుల్లో తగ్గుతున్న మొండిబకాయిలు

దివాలాచట్టం ప్రయోగంతో దిగివస్తున్న రుణభారం

ముంబయి,జనవరి26: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కొండంత ఎత్తుకు పెరిగిపోతున్న నిరర్థక ఆస్తులు క్రమేపీ తగ్గుముఖం పడుతున్నాయి. 2015నుంచి ప్రారంభించిన ఈ డ్రైవ్‌లో సత్ఫలితాలు వస్తున్నాయి. బ్యాంకర్లు దివాలా చట్టం అనుసరించడంతో ఎన్‌సిఎల్‌టిలో కేసులు దాఖలుచేస్తుండటంతో ఆశించిన ఫలితాలు వస్తున్నాయి. మొత్తం అడ్వాన్సుల్లో మూడు నెల్లోనే 0.4శాతం తగ్గినట్లు తేలింది. బ్యాంకుల్లో రానిబాకీలు మొత్తంగాచూస్తే 9.46 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. మొత్తం అడ్వాన్సుల్లో 12.6శాతంగా ఉన్నట్లు అంచనా. తదనంతరం ఈ గణాంకాలు నిష్పత్తి సెప్టెంబరు చివరినాటికి 12.2శాతానికి తగ్గాయి. 2015 తర్వాత ఇదే తొలిసారిగా నిరర్థక ఆస్తుల్లో తగ్గడం కనిపించింది. వార్షిక పద్ధతిలో చూస్తే 2006 మార్చి నుంచి నిరర్థక ఆస్తులు పెరుగుతూనే వస్తున్నాయి. గడచిన నాలుగేళ్లుగా మరింతపెరిగాయి. కంపెనీలు తమ రుణాలను చెల్లించే స్తోమత లేదని వెనకడుగు వేయడమే ఇందుకుకీలకం. 2015 చివరిప్రాంతంలో రిజర్వుబ్యాంకు స్థిరాస్తిప్రమాణాలను సమీక్షించడం ప్రారంభించింది. రికార్డుల్లో కొన్ని రుణాలను దాచి ప్రస్తావిస్తున్నాయని బ్యాంకులపై వచ్చిన ఆరోపణలపై రిజర్వుబ్యాంకు దృష్టిపెట్టింది. దేశంలోని అతిపెద్ద బకాయిదారులు 40 మంది కార్పొరేట్ బకాయిలను దివాలా విధానంలో పరిష్కరించాలని నిర్ణయించింది. ప్రభుత్వం ఈ మేరకు బ్యాంకింగ్ రంగానికి సంస్కరణలపరంగా అధికారాలను సైతం కట్టబెట్టింది. అంతేకాకుండా ప్రభుత్వం 33 బిలియన్ డాలర్ల పునర్‌మూలధన ప్రణాళికలను కూడా ప్రభుత్వరంగ బ్యాంకులకు అందించింది. సమస్యాత్మక ఆస్తుల నిష్పత్తి పరంగాచూస్తే ప్రస్తుత స్థాయికి మించి పెరగదని అంచనా. మరింత తగ్గేందుకు వీలుగా ఆర్‌బిఐ ప్రమాణాలు దోహదంచేస్తాయని పిట్జ్‌రేటింగ్స్ అసోసియేట్ డైరెక్టర్ జాబిన్ జాకబ్ వెల్లడించారు. ప్రభుత్వం బుధవారమే మొదటి విడత మూలధన ప్రణాళికను ప్రకటించింది. సుమారు 20 బ్యాంకులకు 14 బిలియన్ డాలర్ల వనరులను అందిస్తోంది. దేశంలోని 21 ప్రభుత్వరంగ బ్యాంకుల్లో మొండి బకాయిలు 8.25 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. మొత్తం రుణాల్లో 16.2 శాతంగా ఉన్నాయి. ప్రైవేటురంగ బ్యాంకులు 4.65శాతం మొత్తం రుణాల్లో రానిబాకీలు ఉన్నట్లు అంచనా. వీటి విలువ 1.06 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. విదేశీ బ్యాంకుల రానిబాకీలు 14,852కోట్ల రూపాయలుగా ఉన్నాయి. మొత్తం రుణాల్లో



4.2శాతంగా ఉన్నట్లు అంచనా. 60 నుంచి 90రోజులకు బకాయిపడితే వీటిని వసూలు చేయడం కష్టమని భావిస్తే వాటన్నింటినీ మొండిబకాయిలుగా పరిగణిస్తారు. ఎక్కువ బకాయిలున్న కేసులు 1.63 లక్షల కోట్ల రూపాయల నుంచి 1.53 లక్షల కోట్లకు తగ్గినట్లు ఫిట్జ్‌రేటింగ్స్ అంచనావేసింది.

ఫ్యూచర్ గ్రూప్‌చేతికి వల్కన్ ఎక్స్‌ప్రెస్

న్యూఢిల్లీ,జనవరి 26: కిశోర్‌బియాని ఆధ్వర్యంలోని ఫ్యూచర్ సప్లైచైన్ సొల్యూషన్స్ ఆన్‌లైన్ రిటైల్ సంస్థ స్నాప్‌డీల్ రవాణా విభాగం వల్కన్ ఎక్స్‌ప్రెస్‌ను పూర్తి నగదు డీల్‌తో కొనుగోలుచేసింది. రూ.35కోట్లకు ఈ డీల్‌ను ముగించినట్లు ఫ్యూచర్ గ్రూప్ వ్యవస్థాపకులు ఛైర్మన్ కిశోర్‌బియాని వెల్లడించారు. కంపెని చిట్టచివరి కస్టమరుకుసైతం తమసేవలను అందించే లక్ష్యంతో ఇ-కామర్స్, రిటైల్ క్లయంట్ల సేవలను మరింత వృద్ధిచేసేందుకు ఈ ట్రాన్స్‌పోర్టు విభాగాన్ని కొనుగోలుచేసింది. స్నాప్‌డీల్‌ముఖ్యవ్యూహకర్త పెట్టుబడుల అధికారి జాసన్ కొఠారిమాట్లాడుతూ ఫ్రీచార్జ్‌ను విక్రయించిన తరహాలోనే స్నాప్‌డీల్ వల్కన్ ఎక్స్‌ప్రెస్‌ను ఫ్యూచర్‌గ్రూప్‌కు విక్రయించిందని అన్నారు. తమకు అంత ప్రాధాన్యం లేనిసంస్థగా భావించినందువల్లనే విక్రయించామన్నారు. కంపెనీ కీలక ఇకామర్స్ బిజినెస్‌పైనే దృష్టికేంద్రీకరించిందని అన్నారు. ఫ్యూచర్‌గ్రూప్‌కు దేశవ్యాప్తంగా బేస్ ఉందని, అందువల్ల వల్కన్ ఫ్యూచర్స్‌కు మంచి బిజినెస్ ఇస్తుందని అన్నారు. ఇటీవలికాలంలో ఫ్యూచర్‌గ్రూప్ ఎక్కువ కొనుగోళ్లచేపట్టింది. గత ఏడాది అక్టోబరులో ఫ్యూచర్ రిటైల్ షాపర్స్ స్టాప్‌తో హైపర్‌సిటీ రిటైల్‌ను రూ.655కోట్లకు కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. గతవారంలో ఫ్యూచర్ రిటైల్ ట్రావెల్‌న్యూస్ సర్వీసెస్ ఇండియాను రూ.100 కోట్ల డీల్‌తో కొనుగోలుచేస్తున్నట్లు ప్రకటించింది. మెట్టా కేపిటల్ అడ్వయిజర్స్ ఫ్యూచర్ సప్లయిచైన్‌కు సలహాదారుగా వ్యవహరించింది. ఫ్యూచర్ సప్లయిచైన్ భారత్ దేశవ్యాప్తంగా 44 గోదాములు, 14 లాజిస్టిక్ హబ్‌లు, 106శాఖలు ఉన్నాయి. మొత్తం 4.2 మిలియన్ల చదరపు అడుగదుల గోదాము స్థలం అందుబాటులో ఉంది. గత ఏడాది జూలైలోనే స్నాప్‌డీల్ తన పేమెంట్ వాలెట్ ఫ్రీచార్జ్‌ను యాక్సిస్‌బ్యాంకుకు రూ.385 కోట్లకు విక్రయించింది. వల్కన్ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగులకు అంతర్గతంగా ఇచ్చిన మెయిల్‌లో ఈవివరాలను వెల్లడించింది. లాజిస్టిక్స్ రంగంలో మరింత మార్పులు సంభవిస్తాయని, వల్కన్ సామర్ధ్యం నైపుణ్యాలు ఫ్యూచర్ సప్లయిచైన్‌కు ఎంతో కీలకం



గా ఉంటాయని వెల్లడించింది. 2014లో ప్రారంభించిన వల్కన్ రవాణాసేవలను దేశవ్యాప్తంగా అందిస్తోంది. రెండువేల పిన్‌కోడ్లకు వందనగరాల్లో సేవలందిస్తోంది. ఫ్యూచర్‌గ్రూప్‌తో జరిగిన ఈ డీల్‌తో స్నాప్‌డీల్‌కు మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇ-కామర్స్ పోటీలో ఫ్లిప్‌కార్ట్,అమెజాన్ సంస్థలకు గట్టిపోటీ ఇచ్చేందుకు ఈడీలక్ష దోహదం చేస్తుందని అంచనా. గతఏడాది స్నాప్‌డీల్ ఫ్లిప్‌కార్ట్ కొనుగోలు డీల్‌ను తిరస్కరించింది. జపాన్ పెట్టుబడుల బ్యాంకు సాఫ్ట్‌బ్యాంకుపరంగా ఈడీల్‌ను స్వతంత్రంగా నిర్వహిస్తామని ప్రకటించడమే ఇందుకు కీలకం.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (27 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	380	Hyderabad
(రిటైల్ ధర రూ.4.40		(Retail Price Rs.4.40)
విజయవాడ	397	Vijayawada
గోదావరి	397	Godavari
విశాఖపట్నం	402	Visakha
వరంగల్	382	Warangal
చిత్తూరు	388	Chittoor
చెన్నై	395	Chennai
ముంబయి	425	Mumbai
న్యూఢిల్లీ	410	New Delhi
కోల్‌కతా	446	Kolkata
బెంగళూరు	390	Bangalore
నమక్కల్	380	Namakkal

బులియన్ ధరలు

	26 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30690	30600
22 క్యారెట్లు (10గ్రా)99.5	28810	28720
వెండి .999 (కేజీ)	41977	42446
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30670	30580
22 క్యారెట్లు (10గ్రా)99.5	28790	28700
వెండి .999 (కేజీ)	41969	42464
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజీ)	41985	42456
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30750	30650
22 క్యారెట్లు (10గ్రా)	28870	28770
వెండి (కేజీ)	41992	42482
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30700	30610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28820	28730
వెండి .999 (కేజీ)	41977	42446
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజీ)	41977	42446

హెచ్‌వన్‌బి వీసాలు పెంపుకోసం సెనేటర్ల బిల్లు

వాషింగ్టన్, జనవరి 26: హెచ్-1బి వీసాలను ఎలా కఠినతరం చేయాలి? అని ట్రంప్ అడ్మినిస్ట్రేటివ్ యోచిస్తూ ఉంటే, మరో వైపు వీటి పరిమితిని పెంచాలని రిపబ్లికన్ సెనేటర్లు కోరుతున్నారు. ప్రపంచంలో ఉన్న ఉత్తమమైన, ప్రతిభావంతమైన వారిని అమెరికాకు తీసుకువచ్చే లక్ష్యంతో, వార్షికంగా ఇచ్చే హెచ్-1బి వీసాలను పెంచాలంటూ ఇద్దరు రిపబ్లిక్ సెనేటర్లు ఓ బిల్లును సెనేట్‌లో ప్రవేశపెట్టారు. ఆరిన్ హాచ్, జెఫ్ఫ్ ఫ్లాక్ అనే సెనేటర్లు ది ఇమ్మిగ్రేషన్ ఇన్నోవేసన్(1-స్క్వేర్) యాక్ట్ 2018 పేరుతో దీన్ని ప్రవేశపెట్టారు. చట్టబద్ధమైన స్టేటస్‌ను కోల్పోకుండానే హెచ్-1బి వీసా హోల్డర్స్ తమ ఉద్యోగాన్ని మార్చుకునేలా కూడా ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ లాంటి టాప్ అమెరికన్ ఐటీ కంపెనీలు, యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీ కౌన్సిల్ లాంటి టాప్ ట్రేడ్ బాడీలు కూడా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పోటీని ఇలానే కొనసాగించడాన్ని ఈ బిల్లుఎక్కువగా ఫోకస్ చేస్తుందని హాచ్, ఫ్లాక్ తెలిపారు. ఎక్కడైతే అమెరికా లేబర్ తక్కువగా ఉంటుందో అక్కడ పరిశ్రమల కోసం హెచ్-1బి వీసా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. హెచ్-1బి ప్రోగ్రామ్‌లో సంస్కరణలు, మోసపూరితాలను తగ్గించి, వర్కర్లను కాపాడుతుందని, ఎక్కువ ప్రతిభావంతులైన వర్కర్లకు గ్రీన్ కార్డు సౌలభ్యాన్ని పెంచుతుందని తెలిపారు. హెచ్-1బి వీసాలు, గ్రీన్‌కార్డుల నుంచి వసూలు ఫీజులను ఎస్‌టిఇఎం వర్కర్లశిక్షణ, విద్యనుప్రమోట్ చేయడానికి ఉపయోగించాలని సెనేటర్లు కోరారు. ప్రతిభావంతమైన ఇమ్మిగ్రేషన్, మెరి ఆధారిత ఇమ్మిగ్రేషన్ అని, తమకు ఎక్కువ నైపుణ్యమైన ఇమ్మిగ్రేషన్ సిస్టమ్ కావాలని హాచ్ అన్నారు. వీసా ఫీజులను పెంచడం ద్వారా వచ్చిన మొత్తాన్ని ఎస్‌టిఇఎం



విద్యకు, వర్కర్‌శిక్షణ కార్యక్రమాలకు ఒక బిలియన్ డాలర్ల కొత్త ఫండింగ్‌ను అందించామని చెప్పారు. అన్ని వైపుల నుంచి ఈ బిల్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి హెచ్-1బి వీసాల సరఫరాకు అనుమతి ఇవ్వాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తుందని చెప్పారు.

వాట్సాప్‌తో కోటక్, ప్రభుదాస్‌లీలాధర్ సేవలు

చెన్నై,జనవరి 26: వాట్సాప్‌నుంచి వచ్చిన బిజినెస్ యాప్‌సాయంతోనే కోటక్, ప్రభుదాస్ లీలాధర్ వంటి సంస్థలు సేవలందించేందుకు సన్నద్ధం అవుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ వినియోగం భారీస్థాయిలో పెరిగింది. వీటికి తోడు సోషల్ వెబ్‌సైట్లు యాప్‌లను కూడా విడుదల చేస్తున్నాయి. ఫేస్‌బుక్ అధీనంలోని వాట్సాప్ ఇందుకు బిజినెస్ వేదిక అయింది. కోటక్ సెక్యూరిటీస్ కొత్తగా చాట్‌టు ట్రేడ్ సేవలను కస్టమర్లకోసం ప్రారంభించింది. చాటింగ్ ద్వారానే ట్రేడింగ్‌ను సులభంచేసింది. ప్రభుదాస్ లీలాధర్ ఇప్పటికే వాట్సాప్ బిజినెస్ యాప్‌ద్వారా తన సేవలను అందిస్తోంది. కస్టమర్లు ఈక్విటీ డెరివేటివ్ సగ్మెంట్లలో లైవ్‌చాట్ ఆప్షన్‌ద్వారా చర్చించకునే సదుపాయం ఉంది. లైవ్‌మార్కెట్‌నువయా డీలర్‌ద్వారా ట్రేడింగ్ చేసుఎకునే సదుపాయంఉంది. కేవలం చర్చల ద్వారానే ట్రేడింగ్‌కు వీలు కలుగుతోంది. వాట్సాప్ లేదా టెలిగ్రామ్‌మెసేంజర్‌ద్వారా కూడా తమ రిజిష్టర్డు మొబైల్ నుంచి 7400102102 నెంబరును రిజిష్టరుచేసుకుని చర్చలు జరపవచ్చని అంచనావేసింది. జీవితకాలంలో ఒకేసారి అధీకృత సర్టిఫికేషన్ అవసరం అవుతుంది. ఎలాంటి మానవ ప్రమేయంలేకుండానే ధృవీకరణ రెండు స్టెప్‌ల విధానంలో పూర్తవుతుంది. ఎనిమిది సెక్యూరిటీ ప్రశ్నల్లో కస్టమరు కనీసం మూడు ప్రశ్నలకు సమాధానాలివ్వాల్సి ఉంటుంది. తేలికపాటి ప్రశ్నలను మాత్రమేఅడుగుతారు. ఆతర్వాత లాగిన్ యాక్సెస్ కోడ్‌కు సైతం ప్రశ్నలు ఉంటాయి. ఈ తతంగం పూర్తయిన తర్వాత ఈ చాట్‌ను డీలర్లకు అందచేస్తారు. ప్రభుదాస్ లీలాధర్ మాత్రం వాట్సాప్ కామన్ నంబరు 022-66322366 నంబరు సాయంతో సేవలు విజ్ఞప్తి, నివేదికలు, సందేహాలు, ఫిర్యాదులుఇతర రోజువారి ట్రేడింగ్ అవసరాలను



తీర్చుకునే సదుపాయం ఉంది. కోటక్ సెక్యూరిటీస్ ఎండి సిఇఒ కమేలష్‌రావు మాట్లాడుతూ చాట్‌టు ట్రేడ్ కస్టమర్‌లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సాంకేతికపరమైన కొత్త ఒరవడుల ఆధారంగా చాట్‌టుట్రేడ్ ఆప్షన్ ప్రవేశపెట్టామని, ఈక్విటీ,డెరివేటివ్ ట్రేడింగ్‌లలో యాప్ ట్రేడింగ్ ఎంతో సానుకూలంగా ఉంటుందని వెల్లడించారు.

25%కి కార్పొరేట్ పన్ను

పారిశ్రామికవేత్త గోయంకా

న్యూఢిల్లీ,జనవరి 26: ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తమకు హామీఇచ్చినట్లుగా కార్పొరేట్ పన్నును 30శాతం నుంచి 25శాతానికి తగ్గించగలరని భావిస్తున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయంకా పేర్కొన్నారు. దావోస్ సదస్సుకు హాజరైన ఆయన బడ్జెట్‌పై మాట్లాడుతూ జిడిపి వృద్ధి 7.4శాతానికి చేరుతుందని ప్రపంచ ఆర్థిక సంస్థలు సైతం ఇదేవిషయాన్ని వెల్లడించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. ఆర్థికలోటు కట్టడికి 50వేల కోట్ల మార్కెట్‌నిధుల సమీకరణలను తగ్గించి 20వేల కోట్లకు తగ్గించడం ఆర్థిక వృద్ధికి నిదర్శనమిన అన్నారు. జిఎస్‌టి వసూళ్లు కూడా కొంతమేర అసంతృప్తి కలిగించాయని, డిసెంబరు చివరినాటికి 80,808 కోట్లుగా ఉన్నాయి. జిఎస్‌టి అమలు తర్వాత నుంచి తక్కువగానే ఉన్నట్లు అంచనా. నాలుగో త్రైమాసికంలో జిఎస్‌టి పరంగా కొంత నిధులు అందుతాయని అంచనా. 200 ఉత్పత్తులకుపైగా పన్ను శ్లాబ్‌లను మార్చడం కూడా ఒకింత కారణం అయింది. ముడిచమురుధరలు కొంత దిగుమతి బిల్లుపై ప్రభావం చూపించాయి. మేకిన్ ఇండియా కార్యాచరణకు నిర్మాణాత్మక మార్పులు దోహదం చేస్తున్నాయి. జిఎస్‌టి, నేరుగా



లబ్దిబదిలీ, బ్యాంకులకు పునఃమూలధనీకరణ, డిజిటైజేషన్ వంటివి కొంత వృద్ధిని పెంచుతాయని అన్నారు. అయితే ఉపాధి కల్పనమరింతగా పెరగాల్సి ఉంది. ఇన్‌ఫ్రా రంగంలో ప్రభుత్వ వ్యయం పెరిగితే ఉపాధి కల్పన పెరుగుతుందని గోయంకా అభిప్రాయపడ్డారు. భారత్‌లోని 49 శాతం సిబ్బంది వ్యవసాయరంగంలోనే ఉన్నారు. రైతులకు రెట్టింపు, మూడురెట్లు ఆదాయం కల్పిస్తామన్న హామీలు నెరవేర్చాల్సి ఉందని గోయంకా వెల్లడించారు. సబ్సిడీలు, రుణమాఫీలు రైతాంగానికి ఏమాత్రం మేలుచేయలేక పోయాయని అంచనా. ఈ పరిస్థితుల్లో కార్పొరేట్ పన్నును జైట్లీ 25శాతానికి తగ్గించడం వల్ల కార్పొరేట్‌రంగానికి కొంత ఊతం ఇచ్చినట్లవుతుందని సంజీవ్‌గోయంకా వెల్లడించారు. రానున్న కొత్త బడ్జెట్ అందరి ఆశలను తీరుస్తుందన్న అంచనాలే కార్పొరేట్‌రంగంలో ఉన్నాయని ఆ దిశగా అరుణ్‌జైట్లీ చర్యలు చేపడతారన్న ఆశాభావం ఆర్‌పిజి ఎంటర్‌ప్రైజెస్ అధినేత వ్యక్తం చేసారు.

స్టాక్ మార్కెట్లకు సెలవ్

ముంబై, జనవరి 26: నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. దీంతో డెరివేటివ్‌సిరీస్ ముగింపు రోజు 25నే గత వారం కూడా ముగిసింది. కాగా గతవారంఒ దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త గరిష్టాల రికార్డులను సాధించాయి. మార్కెట్ చరిత్రలో తొలిసారి సెన్సెక్స్ 36,000పాయింట్ల మైలురాయిని అందుకాగా, నిఫ్టీ 11,000పాయింట్ల మార్క్‌ను సులభంగా అధిగమించింది. గతవారం సెన్సెక్స్ 539 పాయింట్లు పెరిగి 36,050వద్ద నిలవగా, నిఫ్టీ 175 పాయింట్లు పెరిగి 11,07వద్ద స్థిరపడింది. అయితే చిన్న షేర్లలో అమ్మకాలదే పైచేయి కావడంతో బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచీలు కేవలం 0.4శాతం లాభపడగా, స్మాల్‌క్యాప్ 0.6శాతం తిరోగమించింది. ఎన్‌ఎస్‌ఇ జనవరి డెరివేటివ్స్ గత 22 నెలల్లోనే అత్యధిక రిటర్నులు ఇచ్చిన సిరీస్‌గా నిలిచింది. జనవరి సిరీస్‌లో నిఫ్టీ 579 పాయింట్లు జంప్‌చేయగా, బ్యాంకు నిఫ్టీసైతం 1950 పాయింట్లు దూసుకెళ్లడం విశేషం. సెన్సెక్స్ ప్రైవేట్ రంగంలోని యాక్సిస్‌బ్యాంకు, ఎస్‌బ్యాంకు 4శాతం చొప్పున జంప్‌చేయగా, కొటక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంకు దాదాపు 3శాతం పెరిగాయి. ఇతర దిగ్గజాలలో ఒఎన్‌జిసి దాదాపు 8శాతం దూసుకెళ్ల



గా, టిసిఎస్,కోల్‌ఇండియా,ఆర్‌ఐఎల్, ఎల్‌అండ్‌టి 5-3శాతం మధ్య ఎగశాయి. భారతీఎయిర్‌టెల్ 9 శాతం కుప్పకూలగా, విప్రో,టాటామోటార్స్, ఏసియన్ పెయింట్స్ 5-3శాతం మధ్య పతనమయ్యాయి.

లగ్జరీబ్రాండ్లపై పన్నులు తగ్గించాల్సిందే

జాగ్వార్ ఎండి రోహిత్‌సూరి

న్యూఢిల్లీ,జనవరి 26: టాటామోటార్స్ అధీనంలోని జాగ్వార్ ల్యాండ్‌రోవర్ కొత్తబడ్జెట్‌లో జిఎస్‌టి రేట్లనుసడలించాలని కోరుతోంది. ప్రీమియం సెడాన్, ఎస్‌యువిలపై జిఎస్‌టి రేట్లను సవరించాల్సిన అవసరం ఉందని, భారత్‌లో విలాసవంతమైన కార్ల అమ్మకాలు పెరగాలంటే జిఎస్‌టి వంటి పన్నుల తగ్గింపు ఎంతో కీలకమని వెల్లడించింది. పన్నుల్లో తగ్గింపులు, ఈ సెగ్మెంట్‌కు దీర్ఘకాలిక విధివిధానాలు వంటివి ప్రీమియంకార్ల సెగ్మెంట్ పెరిగేందుకు దోహదంచేస్తాయని అంచనా. అంతేకాకుండా ఈ రంగం విస్తరిస్తే ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని అంచనావేసింది. భారత్ లాంటి దేశాలకు జిఎస్‌టి వంటి పన్నుల సంస్కరణలు అవసరమేనని, ప్రభుత్వం ఈ పన్ను అమలుకు తీసుకున్న చర్యలు సజావుగా ఉన్నాయని



జెఎల్ఆర్ ఇండియా అధ్యక్షుడు ఎండి రోహిత్‌సూరి వెల్లడించారు. అయితే ఏమార్కెట్‌లో కార్య కలాపాలు నిర్వహించినా కార్లతయారీదారులకు సరైన పన్నురేట్లు అవసరమని ఆయన అన్నారు. సెడాన్‌లపై 48శాతం పన్నులు, ఎస్‌యువిలపై 50శాతం పన్నులు వసూలుచేస్తున్నారు. ఈపన్నులు అత్యంత ఎక్కువగా ఉన్నాయని, దీనివల్ల ప్రీమియం లగ్జరీ బ్రాండ్లు విక్రయాల్లో వెనుకబడుతున్నాయన్నారు. ఈమార్కెట్‌ను విస్తరించి మరింతగా ఉపాధి అవకాశాలు పెంచేందుకుగాను ఆటోమొబైల్ రంగంలో పన్నులను సరవించాల్సిన అవసరం ఎంతైనాఉందని రోహిత్‌సూరి అన్నారు. రోడ్‌టాక్స్ వంటివాటితోపాటు ప్రస్తుత పన్నులను కూడా తగ్గించాల్సి ఉందన్నారు. జిఎస్‌టి హయాంలోనే ఎక్కువ పరిశీలించాలని ఆయన సూచించారు. స్థిర త్వం, దీర్ఘకాలిక పాలసీలు, పన్నుల రంగం వంటి వాటిపైనే ఆటోమొబైల్ ప్రీమియం మార్కెట్ నడుస్తుందన్నారు. భారత్‌లో జాగ్వార్ పోర్టుఫోలియోలో ఎక్స్‌ఇ, ఎక్స్‌ఎఫ్, ఎఫ్‌పేస్, ఎక్స్‌జె వంటి బ్రాండ్లు ఉన్నాయి. ల్యాండ్‌రోవర్ పరంగాచూస్తే డిస్కవరీ స్పోర్టు, రేంజిరోవర్ ఎవోక్ వెర్షన్లు ఎక్కువ మార్కెట్ అవుతున్నాయి. భారత్‌లో జాగ్వార్ ల్యాండ్‌రోవర్ బ్రాండ్ విస్తరించాలంటే మరింతగా పన్నులరంగం సంస్కరణలు అవసరమని రోహిత్‌సూరి అన్నారు.

గణతంత్ర దినోత్సవంలో ఆసియాన్ అతిథులే ప్రత్యేక ఆకర్షణ

న్యూఢిల్లీ, జనవరి 26: ఆగ్నేయాసియాకు చెందిన పదిదేశాల అధిపతులు ముఖ్యఅతిధులుగా రావడంతోపాటు గణతంత్ర దినోత్స పేరేడ్‌లో సరిహద్దు భద్రతాదళం మహిళా కమాండోలు నిర్వహించిన సాహస యాత్ర అన్ని వర్గాలతోపాటు విదేశీ అతిథులనుసైతం విశేషంగా ఆకర్షించింది. పది దేశాల శక్తివంతమైన ఆగ్నేయాసియా బ్లాక్ ప్రతినిదులు ముఖ్యఅతిధులుగా రావడంతో ఈసారి గణతంత్ర వేడుకలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. వేలాదిమంది ఈ వేడుకలను స్వయంగా వీక్షించారు. గంటన్నరకు పైగా పేరేడ్ మార్చ్‌ను ఎనిమిది కిలోమీటర్ల నిడివితో నిర్వహించారు. రాజ్‌పథ్ నుంచి ఎర్రకోట వరకూ విస్తృతమైన సెక్యూరిటీ కవర్ మధ్య ఈ గణతంత్ర దినోత్సవ పేరేడ్ జరిగింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తోపాటు పది దేశాల అధిపతులు రావడం ప్రపంచ వ్యాప్తంగా భారత గణతంత్ర వేడుకలకు ప్రాధాన్యత వచ్చింది. ఈ పేరేడ్‌ను ఢిల్లీ ఏరియా కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ ఆసిత్ మిస్త్రీ ఆధ్వర్యంలో జరిగాయి. రాష్ట్రపతి త్రివిధ దళాల గౌరవవందనం స్వీకరించిన తర్వాత మన ఆయుధ సంపత్తి ప్రదర్శన, అనంతరం వివిధ రాష్ట్రాల శకటాలు, ఆపై మిలిటరీ కవాతు తదనంతరం మోటారు బైక్‌లపై మహిళా కమాండోలు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకున్నాయి. మైన్మార్ దేశ కౌన్సెలర్ ఆంగ్‌సాన్ సూక్యీ, వియత్నాం ప్రధాని నుగుయెన్ గ్జువాన్ ఫుక్, ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటరెట్టీ, థాయ్‌ప్రధాని జెన్‌రపెయూత్‌చాన్ ఓచా, సింగపూర్‌ప్రధాని లీహ్సెన్‌లూంగ్, బ్రూనె సుల్తాన్ హాజీ హసనాల్ బోల్కియా వంటి ఆసియాన్ నేతలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడో, మలేసియా ప్రధాని నజీబ్‌రజాక్, లావోస్ ప్రధాని తోంగ్లోమ్ సిసోలిత్, కాంబోడియా ప్రీమియర్ హెన్‌సెన్‌లుకూడా ఈ గ్రాండ్ పేరేడ్‌ను వీక్షించారు. వీరంతా పేరేడ్‌దృశ్యాలను మొత్తం తమ తమ కెమేరాల్లో బంధించడం కనిపించింది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఆరోగ్యమంత్రి జెపినడ్డా, సమాచార ప్రసారశాఖల మంత్రి స్మృతిఇరాని, న్యాయశాఖమంత్రి రవిశంకర్ ప్రసాద్, పర్యావరణమంత్రి హర్షవర్ధన్ వంటి వారు కూడా కనిపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, రాజ్యసభప్రతిపక్ష నాయకుడు గులాంనబీ ఆజాద్ వంటివారు వచ్చారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటి సిఎం మనీష్ సిసోడియాలు కూడా వేడుకల్లో పాల్గొన్నారు. ఆసియాన్ పతాకంతో కూడిన ఫ్లాగ్‌మార్చ్‌జరిగింది. పది దేశాల పతాకాలనుచేబూనిని సైనిక దళాలు ఈ పేరేడ్‌లో పాల్గొన్నాయి. వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వశాఖలకు సంబంధించిన మొత్తం 23 శకటాలను ప్రదర్శించారు. మొదటిసారిగా ఆకాశవాణి శకటం కూడా పేరేడ్‌లో పాల్గొన్నది. 14 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు చరిత్రను తెలియజేస్తూ ప్రదర్శనగా వచ్చాయి. సరిహద్దుభద్రతాదళానికి చెందిన సీమాభవాని కంటింజెంట్ పెరేడ్ అత్యద్భుతంగా సాగింది. చూపరులందరినీ కట్టిపడేసింది. భారత సైన్యంలోని టి-90ట్యాంక్‌భీష్మ, బాల్‌వేమిషన్ పికేట్, బ్రహ్మోస్ క్షిపణి, ఆయుధాలను గుర్తించే రాడార్ స్వాతి, బ్రిడ్జి నిర్మించే ట్యాంక్ టి-72, మొబైల్ బేస్ ట్రాన్స్ రిసీవర్ స్టేషన్ ఆకాష్ వెపన్ వ్యవస్థలు వంటివాటిని పేరేడ్‌లో ప్రదర్శించారు. ఆశ్వికదళం61వ కావల్రీనుంచి రాగా పంజాబ్ రెజిమెంట్, మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ, డోగ్రా రెజిమెంట్, లడక్ స్కౌట్స్, ఆర్టిలరీ రెజిమెంట్, 123 ఇన్‌ఫ్యాంట్రీ బెటాలియన్, ప్రాదేశిక సైన్యం గ్రేనేడియర్స్ వంటి దళాలు పేరేడ్‌లో పాల్గొన్నాయి. నౌకా దళానికి సంబంధించిన 144 మంది యువ నావికులతో లెఫ్టినెంట్ తుషార్ గౌతమ్, వైమానికదళ కంటింజెం ట్‌కు సంబంధించి 144 మందితో స్క్వాడ్రన్ లీడర్ అత్తల్‌సింగ్ షెకాన్‌ల నేతృత్వంలో కొనసాగాయి. పారామిలిటరీ, ఇతర సైనిక దళాలు బిఎస్‌ఎఫ్ రాజ్‌పథ్ వద్ద కవాతు నిర్వహించాయి. ఒంటెల దళం, భారత కోస్ట్‌గార్డ్, శశస్త్రసీమాబల్, ఇండో టిబెటన్ బోర్డర్‌పోలీస్, ఢిల్లీ పోలీస్, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు కూడా పేరేడ్‌లో కవాతునిర్వహించారు. నౌకాదళం పరంగా స్వదేశీయ తయారీ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎసి, విక్రాంత్‌ను ప్రదర్శించారు. 2020 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసే విక్రాంత్ ఈ ప్రదర్శనకు వచ్చింది. డిఆర్‌డిఒ నిర్భయ్ క్షిపణి, అశ్విని రాడార్ వ్యవస్థలను ప్రదర్శించింది. స్వదేశీతను ప్రోత్సహిస్తున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నినాదంతో ఎయిర్‌పోర్స్ శకటం వచ్చింది. తేజా మల్టీరోల్ ఫైటర్ విమానం, రుద్రా హెలికాప్టర్, ఆరుద్ర రాడార్, ఆకాష్‌క్షిపణి వ్యవస్థలను ఏర్పాటుచేసింది. మోడీ ప్రతి నెలా నిర్వహించే మన్‌కీ బాత్ ప్రధాన లక్ష్యంగా ఆకాశవాణి శకటం కదిలింది. ఆదాయపు పన్నుశాఖ శకటం కూడా పెద్ద నోట్ల రద్దు, నల్లధన కట్టడికి సంబంధించి ప్రత్యేక శకటాన్ని ప్రదర్శించింది. కేంద్ర ప్రభుత్వం తరపున 61 గిరిజన అతిధులను వివిధ ప్రాంతాల నుంచి ఆహ్వానించారు. మొత్తం 18 మందికి వచ్చిన జాతీయ సాహస బాలల అవార్డల్లో 15 మంది ఈ ఎరేడ్‌లో పాల్గొన్నారు. ఢిల్లీ నుంచి మూడు స్కూళ్ల నుంచి వచ్చిన 800 మంది బాలబాలికలు, నాగ్‌పూర్, ధిమాపూర్‌ల నుంచి వచ్చిన సాంస్కృతిక బృందాల ప్రదర్శలను విదేశీ అతిధులను కట్టిపడేసాయి. 21 తుపాకుల గౌరవ వందనంతోపాటు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. పేరేడ్‌కు ముందే ప్రధాన మంత్రి మోడీ, రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళపతులు అమర్‌జవాన్ జ్యోతివద్ద నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా అన్నిరకాలుగా అత్యాధునిక రక్షణ బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.

బిఎస్‌ఎఫ్ మహిళా కమాండోల ప్రదర్శన అదుర్స్



మోటారు బైక్‌లపై ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళా కమాండోలు

దక్షిణ కాశ్మీర్‌లో ఆత్మాహుతి బాంబర్‌ను అరెస్టు చేసిన పోలీసులు



గురువారం జమ్ముకాశ్మీర్ పోలీసులు అనుమానిత మహిళను అదుపులోకి తీసుకుంటున్న దృశ్యం

శ్రీనగర్, జనవరి 26: ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న ఒక మహిళను జమ్ముకాశ్మీర్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. దక్షిణ కాశ్మీర్ ప్రాంతంలో ఆమె సంచరిస్తుండగా పట్టుకున్నట్లు సమాచారం. ఈమె కదలికలపై ముందుగానే తమకు సమాచారం ఉందని, అన్ని వైపుల నుంచి నిఘాపెంచిన తర్వాత చివరకు గురువారం రాత్రి ఆమెను అదుపులోకి తీసుకోగలిగామని అదనపు డైరెక్టర్ జనరల్ మునీర్‌ఖాన్ వెల్లడించారు. కాశ్మీర్ రేంజి ఐజిగా కూడా వ్యవహారిస్తున్న ఖాన్ మాట్లాడుతూ ఆమెను విచారిస్తున్నామని, ఆమె విషయమై ఇతర దర్యాప్తు సంస్థలతో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఆమెనుంచి సమగ్ర సమాచారం రాబట్టేందుకే కృషిచేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర విచారణ అనంతరమే ఒక నిర్ణయానికి రాగలమని అదనపు డిజి వెల్లడించారు. కేంద్ర ఇంటిలిజెన్స్ ఏజెన్సీల నుంచే ఈ సమాచారం రాష్ట్ర పోలీస్‌లకు అందింది. పూణె నుంచి వచ్చిన ఒక మహిళ కాశ్మీర్ లోయలోకి వెళ్లిందని ఐసిస్ సంస్థల ఉగ్రవాదులతో నిత్యం సంభాషిస్తున్నట్లు తెలిపారు. దీనితో అప్రమత్తమైన పోలీసులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ సమాచారాన్ని రాష్ట్రం మొత్తం పంపించారు. 18 ఏళ్ల కాశ్మీరేతర యువతి మానవ బాంబుగా మారి విధ్వంసం సృష్టించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వేడుకల ప్రాంతంలో మొత్తం మహిళలను తనిఖీలు నిర్వహించారు. జాతివ్యతిరేక శక్తులపై మరింత నిఘా పెంచారు. ఈ సందేశాన్ని ఈ నెల 23వ తేదీనే రాష్ట్రం మొత్తం వ్యాపించేలా చేసారు. 2015లోనే ఈ మహిళను పూణె యాంటి టెర్రిజమ్ స్క్వాడ్ విచారణ చేసింది. ఐసిస్ మద్దతు దారులతో సంబంధాలు ఉన్నట్లు అనుమానించిన పోలీసులు అప్పట్లోనే ఆమెతో మాట్లాడారు. ఆమె సిరియాకు వెళ్లేందుకు సన్నద్ధం అవుతోందని ఎటి ఎస్ వెల్లడించింది. ఈమె పూణె కళాశాలలో 11వ తరగతి చదువుతున్నదని వెంటనే ఆమెకు కౌన్సెలింగ్ ఇప్పించినట్లు ఎటిఎస్ అధికారులు వెల్లడించారు.

కర్ణి సేన జాతీయ కార్యదర్శి అరెస్టు



సూరజ్‌పాల్ అము

గుర్‌గావ్, జనవరి 26: పద్మావతి చిత్రం విడుదలను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ఉద్యమం ఆందోళనకు తెగబడిన రాజ్‌పుత్ సంఘం కర్ణి సేన జాతీయ కార్యదర్శి సురజ్‌పాల్ అమును పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. గుర్‌గావ్ పోలీసులు ఆయన్ను పద్మావతి చిత్రానికి వ్యతిరేకంగా చెలరేగిన ఉద్రిక్తతలకు బాధ్యునిగా చేస్తూ అరెస్టు చేసినట్లు తెలిపారు. సంజయ్‌లీలా బన్సాలి దర్శకత్వంలో రూపొందిన పద్మావత్ చిత్రంలో రాజ్‌పుత్‌లను కించపరుస్తూ, పద్మావత్ చరిత్రను వక్రీకరించారని దేశవ్యాప్తంగా కర్నిసేన నిరసనలకు పిలుపునిచ్చింది. గురువారమే అమును అదుపులోకి తీసుకున్న పోలీసులు శుక్రవారం ఆయన్ను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని అందువల్లనే అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. ఆయనను నాలుగు రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపించినట్లు గురుగావ్ పోలీస్ పౌరసంబంధాల అధికారి రవీందర్‌కుమార్ వెల్లడించారు. బుధవారం కూడా గుర్‌గావ్‌లోని ఒక స్కూలు బస్సులో 20నుంచి 25 మంది చిన్నపిల్లలున్నప్పటికీ బస్సుపై ఆందోళనకారులు దాడులకు పూనుకున్నారు. వందలాది మంది ఆందోళనకారులు వీధుల్లోనికి వచ్చి వాహనాలను తగులబెట్టారు. అలాగే ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించారని అభియోగాలు నమోదయ్యాయి. ఈ ఆందోళనలన్నీ కర్నిసేన ఆధ్వర్యంలోనే జరిగాయని పోలీసులు నిర్ధారించారు. అయితే పోలీసులు కర్నిసేన పేరునుమాత్రం ఎఫ్ఐఆర్‌లో పొందుపరచలేదు. స్కూలు బస్సుపై జరిగిన దాడి సంఘటనలో కర్నిసేన పేరును చేర్చలేదు. అలాగే హర్యానా రోడ్‌వేస్ బస్సు దగ్ధంకేసులో కూడా కర్నిసేన పేరులేదు. ఈప్రాంతంలో శాంతి సామరస్య వాతావరణానికి సూరజ్‌పాల్ అము ఆధ్వర్యంలోని ఆందోళనకారులు విఘాతం కలిగించారని పోలీసులు తెలిపారు. ఎంజిరోడ్డులో ఆయనమద్దతుదారులను కూడా కలుసుకునేందుకు యత్నించారని, ఆయన నివాసం నుంచే ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు కుమార్ వెల్లడించారు. డిఎల్‌ఎఫ్ ప్రాంతంలో ఉన్న ఆయన నివాసం నుంచి అమును అదుపులోకి తీసుకుని తరలించారు. ఎలాంటి అపోహలకు తావులేదని, పుకార్లనునమ్మవద్దని, నిషేధాజ్ఞలను పాటించాలని పాలనాయంత్రాంగం పోలీస్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అంతకుముందు నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు గాను 31 మంది నిరసనకారులను అరెస్టుచేశారు. సెక్షన్ 144 ఉల్లంఘించారని పోలీసులు తెలిపారు. వీఆరిలో 18 మందిపై హర్యానా రోడ్‌వేస్ బసు దగ్ధం, స్కూలు బస్సుపై రాళ్లురువ్విన సంఘటనలకు సంబంధించి కేసులు నమోదు చేసినట్లు పోలీస్ పిఆర్‌ఒ రవీందర్‌కుమార్ వెల్లడించారు.

'రాజ్యాంగాన్ని పరిరక్షించండి' పేరిట ప్రతిపక్షాల మార్చ్



రాజ్యాంగ పరిరక్షణపేరిట ముంబయిలో మార్చ్‌ను నిర్వహించినట్లు నిపుణులు

ముంబయి, జనవరి 26: రాజ్యాంగాన్ని పరిరక్షించడం అన్న నినాదంతో కీలక పార్టీలు కొన్ని ముంబైలో ర్యాలీతీసాయి. ప్రతిపక్షాలకు చెందిన శరద్‌పవార్, శరద్‌యాదవ్, డి.రాజా, హార్దిక్ పటేల్, ఒమర్ అబ్దుల్లా, దినేశ్ త్రివేది, సుశీల్ కుమార్ షిండే ముంబైలో శుక్రవారం కలుసుకుని చర్చలు జరిపారు. మహారాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నేత రాధాకృష్ణ విఖే పాటిల్ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఎన్‌సిపి నాయకులు ప్రఫుల్ పటేల్, డిపిత్రిపాఠి, మాజీ ఎంపి రామ్‌జెత్మలానీలువంటివారుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మాజీ రైల్వే మంత్రి త్రివేదిని ఈర్యాలీలో పాల్గొనేందుకు పంపించింది. 2019 లోక్‌సభ ఎన్నికలకుగాను ప్రతిపక్షాలను, బిజెపి వ్యతిరేకశక్తులన్నింటినీ ఒకే వేదిక పైకి తెచ్చేందుకుగాను రాజ్యాంగ పరిరక్షణపేరిట మార్చ్‌ను నిర్వహించినట్లు నిపుణులు చెపుతున్నారు. బిజెపి మహారాష్ట్ర యూనిట్‌కూడా తిరంగ యాత్ర పేరిట శుక్రవారం నగరంలో మార్చ్‌ను నిర్వహించింది. మహారాష్ట్ర నుంచి స్వతంత్ర ఎంపి రాజుశెట్టి ఈ మార్చ్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. మార్చ్‌లో పాల్గొనేందుకు ప్రముఖులందరూ ముంబై యూనివర్సిటీ సమీపంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కలుసుకున్నారు. అక్కడినుంచి గేట్‌వే ఆఫ్ ఇండియాగా చెపుతున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వరకూ మార్చ్‌ను నిర్వహించారు. ఎలాంటి ప్రసంగాలు లేకుండా శివాజీ విగ్రహం వరకూ నడుచుకుంటూ వెళ్లి అక్కడ కాసేపు కూర్చుని ర్యాలీని ముగించినట్లు తెలిపారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ చవాన్, ముంబై కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ నిరుపమ్‌లు కూడా ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ మనుమడు తుషార్ గాంధీ కూడా ర్యాలీకి హాజరయ్యారు. జమ్ము కాశ్మీర్ నుంచి ఒమర్ అబ్దుల్లా, టిఎంసి నుంచి దినేష్ త్రివేది, కాంగ్రెస్ నుంచి సుశీల్‌కుమార్ షిండేలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతిపక్షాల కార్యక్రమం ప్రభావం కనిపించకుండా చేసేందుకు బిజెపి కూడా శుక్రవారం నగరంలో తిరంగా యాత్రను నిర్వహించింది. ముంబై బిజెపి ఛీఫ్ ఆశిశ్ షేలార్ మాట్లాడుతూ ఈ యాత్రలో అనేకమంది మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారని వివరించారు. యాత్ర పూర్తయిన తర్వాత చివరిగా ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ర్యాలీనుద్దేశించి కామ్‌గర్ మైదాన్‌లో ప్రసంగిస్తారని వివరించారు. దాదర్‌లోని చైతన్య భూమి నుంచి ప్రారంభించిన ర్యాలీ సెంట్రల్ ముంబయిలోని కామ్‌గర్ మైదాన్ వరకూ నిర్వహించారు.

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు పొంచివున్న ప్రమాదం



సీతారామ్ ఏచూరి

న్యూఢిల్లీ, జనవరి 26: రాజ్యాంగ మౌలిక సూత్రాల స్వరూప స్వభావాలకు పెద్ద ముప్పుపొంచి ఉందని, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి వెల్లడించారు. 69వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న భారత్‌లో ఇప్పటికీ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయన్నారు. గణతంత్ర దినత్సోవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపిన సీతారామ్ ఈరోజు ఎంతో పవిత్రమైనదని, భారత్ విలువలు, మౌలిక సూత్రాలను ఆకళింపు చేసుకున్న రోజు అని అన్నారు. వాటిని మరింతముందుకు తీసుకెళ్లాల్సి ఉందని, ప్రతి పౌరునికి సహజ న్యాయ సూత్రాల ప్రకారం సమానత్వం కల్పించాలని యేచూరి తన ట్వీట్‌లోపేర్కొన్నారు. 68 ఏళ్లక్రితం రాజ్యాంగాన్ని మనం రచించుకున్నామని వీటిలో ప్రధానమైనవి అందరికీ సమానత్వ హక్కులు ప్రధానమని ప్రస్తుతం ఇదే అతిపెద్ద ప్రమాదంలో పడిందని యేచూరి పేర్కొన్నారు.

ఇప్పటివరకూ సాధించిన సమానత్వం, సోదర సమానత్వానికి మించి మనం సాధించాల్సింది ఎంతో ఉందని సీతారాం వెల్లడించారు.

జాట్, గుజ్జర్ల ఓటుబ్యాంకులపైనే పార్టీల వ్యూహం

- ముస్లిం ఎఎస్‌సి ఓటర్లకు గేలం వేస్తున్న బిజెపి, కాంగ్రెస్
- రాజస్థాన్‌లో ఊపందుకుంటున్న అజ్మీర్, ఆల్వాల్ ఉప ఎన్నికలు

జైపూర్, జనవరి 26: రాజస్తాన్‌లో జరగనున్న అజ్మీర్, ఆల్వాల్ లోక్‌సభ ఉప ఎన్నికలు ఆ రాష్ట్రంలోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు విషమపరీక్షగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా ఈ ఉప ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు నిలువుటద్దంగాను, రిఫరెండమ్‌గాను భావించవచ్చని రాజకీయ పరిశీలకుల అంచనా. సామ స్వరూప్ లాంబా పిన్న వయస్కుడు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బిజెపి అభ్యర్థిగా అజ్మీర్ లోక్‌సభ స్థానంలో ఆయన పోటీకి దిగారు. ప్రాథమికంగా ఈ నియోజకవర్గంలో జాట్ కులస్తులు ఎక్కువ మంది ఉంటారు. ఆయన తండ్రి సన్వర్‌లాల్‌జాట్ పార్టీకి రాష్ట్రానికి చేసిన సేవలకు గుర్తుగా అజ్మీర్ స్థానం టికెట్ ఆయనకు ఇచ్చింది. అజ్మీర్ నియోజకవర్గంలోని గ్రామాలకు మంచినీళ్లను తెచ్చారు. సన్వర్‌లాల్‌జీచేసిన సేవలకు గుర్తుగానే తాను ఓట్లను అభ్యర్థిస్తానని ఐదునిమిషాల ప్రసంగంలో లాంబా వెల్లడించారు. సన్వర్‌లాల్ మృతితో అజ్మీర్ స్థానంలో ఉప ఎన్నిక అనివార ్యయఅయింది. ఎవరుగెలిచినా ఏడాది కాలానికి మించకుండా మాత్రమే ఎంపిగా ఉంటారు. ఆ తర్వాత మళ్లీ పార్టీ టికెట్ ఇస్తే ఐదేళ్ల కాలపరిమితిగల లోక్‌సభకు పోటీచేస్తారు. అజ్మీర్, ఆల్వాల్ రెండుచోట్లా కూడా ఈనెల 29వ తేదీ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి పరంగా అటుముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా, గుజరాత్‌పరంగా ఛీఫ్ సచిన్‌పైలట్‌లకు ఈ ఎన్నికలు తమసొంత ఎన్నికలుతరహాలోనే భావించిప్రచారంచేస్తున్నారు. వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా తీసుకునిప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గాల్లో వారాలతరబడి మకాంవేసి వ్యూహాలుఅమలుచేస్తున్నారు. రెండు పార్టీల శిబిరాలు కూడా తమ తమ సమీకరణలను మారుస్తున్నాయి. డిసెంబరులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సైతం ఈ ఉప ఎన్నికలు రిఫరెండమ్ వంటివని చెపుతున్నారు. అలాగే ఈ ఇద్దరు నేతలకు కూడా పార్టీపరంగా అంతర్గతంగా పట్టును ఈ రెండు ఉప ఎన్నికలు నిరూపించనున్నాయి. అజ్మీర్‌పరంగా 1.8 మిలియన్ల మంది ఓటర్లు ఉన్నారు. ప్రచారంలో పైలట్ తన కారును తనేనడుపుకుంటూ వెళుతున్నారు. ముస్లిం ఓటుబ్యాంకును కొల్లగొట్టేప్రయత్నాలుచేస్తున్నారు. హాతౌండి గ్రామంలో ఆయన ప్రసంగిస్తూ వసుంధర ప్రభుత్వాన్ని ఆర్థికమందగమనం, వ్యవసాయ రంగంలో అలజిలను ప్రస్తావిస్తూ విమర్శించారు. విద్యారంగాన్నిప్రైవేటీకరిస్తూ ప్రభుత్వ స్కూళ్లను మూసివేస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో ఐదు ఉప ఎన్నికలు జరిగాయని, బిజెపి మూడింట పరాజయం పాలయిందన్నారు. ప్రతి ఎన్నిక కూడా ముఖ్యమైనదేనని, ఈ ఉప ఎన్నికల ప్రభావం రాష్ట్ర రాజకీయ మూడ్ ఎలా ఉంటుందన్నది స్పష్టం కాబోదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఈ ఉప ఎన్నికలు సన్నద్ధం చేస్తున్నట్లేనని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పునరుత్తేజం లభించేదిగా ఉంటే వసుంధర రాజేకు తన స్థాయిని పునరేకీకరణకు సవాల్‌వంటిదేనని చెపుతున్నారు. ఆమె సొంత పార్టీలోనే ఆమె విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉప ఎన్నికలకోసం ఆమె సుమారు పక్షం రోజులపాటు అజ్మీర్ నియోజకవర్గంలో గడిపారు. అజ్మీర్ జిల్లా అధ్యక్షుడు బిపి సారస్వత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ధోల్‌పూర్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, 2013లో తాము నిర్ణయాత్మకంగా గెలిచామన్నారు. అప్పటినుంచి పైలట్ మళ్లీ కనిపించలేదని, ఈ ఉప ఎన్నికకూడా కీలకమనదేనని ఆయన అన్నారు. 2018 ఎన్నికలకుగాను పార్టీ కేడర్ మరింత కష్టపడాల్సి ఉంటుందని అంచనాలు చెపుతున్నాయి. వసుంధర రాజే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, అజ్మీర్‌ఎంపిగా పైలట్ అభివృద్ధి రికార్డు ఎంతో కీలకం అవుతాయి. బిజెపి నియోజకవర్గంలో 1907 బూత్‌లను ఏర్పాటుచేసింది. జాట్‌ల పనితీరు, సన్వర్ జాట్‌కుమారుడిపై ఉన్న సానుభూతి రాజే ప్రభుత్వ పథకాలే బిజెపి అభ్యర్థికి వరంలా ఉంటాయి. సహజంగానే ఎన్నికల్లో తలెత్తే కులంకార్డు కూడా ఇక్కడ భారీగా పనిచేస్తోంది. పైలట్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వసుంధర రాజే కులం ఆధారిత సమావేశాలుని ర్వహిస్తున్నారని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూ నిర్భీతిగా కుల రాజకీయాల్లో పాల్గొనడం విడ్డూరంగా ఉందన్నారు. పైలట్ ఎందుకు దౌసా నుంచి చివరకు అజ్మీర్‌ను తన నియోజకవర్గంగా ఎంచుకున్నారని వెల్లడించింది. కేవలం గుజ్జర్ల ప్రాతినిధ్యం ఎక్కువ ఉన్నందునే పైలట్ ఎంచుకున్నారని ఆరోపించింది. తమఅధినేతపై కులం ఆపాదించేముందు తాను చూసుకోవాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు సారస్వత్ విమర్శించారు. ఈ నియోజకవర్గంలో సుమారు రెండులక్షల మందికిపైగా జాట్ ఓటర్లు ఉన్నారు. బిజెపి ఈ జాట్‌ల పునరేకీకరణకు తన అభ్యర్థిని వినియోగిస్తోంది. సాంప్రదాయంగా బిజెపికి ఉన్న 1.25 లక్షలమంది బ్రాహ్మణులు కూడా ఉన్నారు. కాంగ్రెస్ బ్రాహ్మణ అభ్యర్థిని నియమించింది. రఘుశర్మ తన కులానికి చెందిన ఓట్లను సగానికిపైగా సాధించగలరని విశ్వసిస్తున్నారు. మరో 1.75 లక్షలమంది రాజ్‌పుత్‌లు ఉన్నారు. పద్మావత్ విషయంలో రాజ్‌పుత్‌లు బిజెపిపై అసంతృప్తితో ఉన్నారు. దీనికితోడు రాజ్‌పుత్ గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌పాల్‌ను హత్యయచేయడాన్ని కూడా వీరు జీర్ణించుకోలేకోతున్నారు. వీరికితోడు సింధీ ఓటర్లవైపు కూడా బిజెపి ఆధారపడింది. అజ్మీర్‌నగరంలోనే లక్షమంది ఓటర్లు ఉన్నారు. వీరితోపాటుగా బనియా ఓటుబ్యాంకు కూడా ఉంది. గుజ్జర్ ఓటుబ్యాంకుపై ఎక్కువ ఆధారపడిన బిజెపికి ధీటుగా కాంగ్రెస్‌కూడా పైలట్‌కు ఉన్న గుజ్జర్ గుర్తింపును కాపాడుకుంటూ వస్తోంది. అలాగే కాంగ్రెస్ పార్టీ రెండులక్షల ముస్లింఓటర్లపై కాంగ్రెస్ ఆధారపడుతోంది. ఎస్‌సి ఓటుబ్యాంకు తమదేనని చెపుతోంది.



గతంలో 34 రిజర్వుడుస్థానాల్లో ఒక్కటికూడా తమకు రాలేదని, అయితే బిజెపి అగ్రవర్ణ అహంకారం క్రమేపీ తెలుస్తోందని, అందువల్ల తమకు ధోకాలేదని కాంగ్రెస్‌నేతలు చెపుతున్నారు. అజ్మీర్ లోక్‌సభలో మొత్తం 1.8 మిలియన్ల ఓటర్లుంటే ఎక్కువగ ఆజాట్లు, ఎస్‌సిలు, ముస్లింలు, బ్రాహ్మణులు, రాజ్‌పుత్‌లు, గుజ్జర్లు, సింధీలు, బనియాస్ ఉన్నారు. బిజెపి తరపున రామ్‌స్వరూప్ లాంబా, కాంగ్రెస్ తరపున రఘుశర్మ పోటీచేస్తున్నారు. సన్వర్‌లాల్‌జాట్‌కుమారునిగా లాంబాకు సానుభూతి ఉంటుందని చెపుతుంటే పార్టీపరంగా చేసిన సేవలే ఉపాధ్యక్షునిగా ఉన్న రఘుశర్మను గెలిపిస్తాయని, ప్రభుత్వ వ్యతిరేకత తమకు సానుకూలం అవుతుందని కాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తోంది.

అసెంబ్లీలో ప్రశ్నలు వేయని 16 మంది ఎమ్మెల్యేలు

అగర్తలా, జనవరి 26: 60 మంది సభ్యులున్న త్రిపుర అసెంబ్లీలో కనీసం 16 మంది ఎమ్మెల్యేలు ఐదేళ్ల కాలంలో ఒక్కప్రశ్నను సైతం సంధించిన దాఖలాలులేవు. త్రిపుర ఎన్నికల వాచ్ ఈ అంశాన్ని వెల్లడించింది. మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రతన్‌లాల్ నాథ్ ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు వేస్తే, సిపిఎం ఎమ్మెల్యేహరిచరణ్ సర్కార్ 15 సమావేశాల్లో కేవలం ఒకే ఒక్క ప్రశ్న వేసినట్లు తేలింది. అసెంబ్లీలో మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు 4032 ప్రశ్నలు సంధించారు. రతన్‌లాల్ నాథ్ 1706ప్రశ్నలువేసి 42శాతం ప్రశ్నల్లో ఆయనదే సింహభాగం వాటాగా సాధించారు. త్రిపుర ఎన్నికలవాచ్ సమన్వయకుడు బిస్వేందు భట్టాచార్జీ మాట్లాడుతూ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేదే సింహ భాగమని పేర్కొన్నారు. సిపిఎం ఎమ్మెల్యే సమీర్‌దేబ్ సర్కార్, మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆశిశ్ కుమార్ సాహాలు వరుసగా 488 ప్రశ్నలు, 240 ప్రశ్నలను సంధించారు. వీరిద్దరూ తదనంతరం బిజెపిలో చేరిపోయారు. 11వ అసెంబ్లీ సమావేశాల్లో కేవలం నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే పూర్తిస్థాయిలో హాజరయ్యారు. ప్రణబ్ దేబ్‌బర్మా, కేశబ్ దేబ్‌బర్మా, రాజ్‌కుమార్‌చౌదరి, లలిత్‌కుమార్ దేబర్మలు మాత్రమే నూరుశాతం హాజరు పాటించారు. 11వ అసెంబ్లీ 73 రోజులపాటు పనిచేసింది. 2013 మార్చి నుంచి గత ఏడాది నవంబరు వరకూ 73 రోజులు పనిచేస్తే.. అత్యంత సుదీర్ఘ సమావేశంగా 2015లో 12 రోజులు మాత్రమే కొనసాగింది. అలాగే 2013 జులై ఒకటవ తేదీ అతిస్వల్పవ్యవధి సమావేశంగా రికార్డయింది. ఈ కాలంలో 47 బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిలో రెండుమినహా అన్ని బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందాయి. 2008లో పదవ అసెంబ్లీ 34 బిల్లుల్లో 26 బిల్లులను ఆమోదించింది. 2013లో ఆ అసెంబ్లీ కాలపరిమితి ముగిసింది.






న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకల్లో అందరినీ ఆకట్టుకున్న కర్ణాటక,త్రిపుర,హిమాచలప్రదేశ్ శకటాలు

భారీ ఎత్తున పశుక్రాంతి

గరిష్టంగా రూ.1.20 లక్షలు పలికిన ధూళియా జాతి గేదెలు

నార్సింగి, జనవరి 26 ప్రభాతవార్త : నగర శివారు ప్రాంతంలోని గండిపేట్ మండలం నార్సింగి గ్రామంలో శుక్రవారం జరిగిన పశు సంక్రాంతి పర్వదినం కన్నుల పండువగా సాగింది. వంద సంవత్సరాలకు ముందు నుంచే నార్సింగి గ్రామంలో ఈ పశువుల సంత కొనసాగుతూ వస్తుంది. ప్రతిఏటా సంక్రాంతి పర్వదినం జరిగిన రెండో శుక్రవారం నాడు నార్సింగిలోని పశువుల సంత వందలాది పశువుల క్రయ విక్రయాలతో కిటకిటలాడుతుంటుంది. సంక్రాంతి పర్వదినం నాటికి పొలాల్లోని పంటంతా రైతులు కోసుకొని ఇళ్లకు తెచ్చుకుంటారు. అవసరాలకు సరిపడా ధాన్యాలను ఇళ్ల వద్దనే ఉంచుకొని మిగితా ధాన్యాలను విక్రయిస్తారు. ఇలా విక్రయించగా వచ్చిన ఆదాయంతో పశు సంక్రాంతి రోజున పాడినిచ్చే మేలు రకమైన గేదెలు, ఆవులను కొనడం దశాబ్దాల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ఈ నార్సింగి పశువుల సంత నుంచే నిజాం నవాబులకు పాల సరఫరా జరుగుతుండేదని పలువురు గ్రామ పెద్దలు తెలిపారు. ఆనాటి నుంచే నార్సింగి గ్రామంలో పశువుల సంతకు ప్రత్యేకత ఉండేదని స్థానికులు వివరించారు. దేశంలోనే ఈ పశు సంక్రాంతి పర్వదినం కేవలం రెండు ప్రాంతాలలో నిర్వహిస్తారని, సంక్రాంతి పర్వదినం ముగిసిన తొలి శుక్రవారంనాడు మహారాష్ట్రలోని షోలాపూర్‌లో, రెండో శుక్రవారం నాడు రాజేంద్రనగర్ మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం నార్సింగి గ్రామానికి మన రాష్ట్రంలోని రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఒంగోలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున గేదెలు వచ్చాయి. సుమారు 300.కు పైగా మేలు రకమైన గేదెలు నార్సింగి గ్రామంలో అమ్మకానికి వచ్చాయి. ఈ గేదెలను రైతులు, వ్యాపారాలు చూపరులను ఆకట్టుకునే విధంగా అందంగా ముస్తాబు చేశారు. బంతి పూల దండలు, రిబ్బెన్లు, మువ్వలు కట్టి రంగులు చల్లి గేదెలను భాజా బజంత్రీల మధ్య ఊరేగించారు. వ్యాపారులు మేలు రకమైన గేదెలను కొనేందుకు ఎగబడ్డారు. ఈ సారి ధూళియా జాతి గేదెను రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మీర్జాగూడ గ్రామానికి చెందిన జంగయ్య యాదవ్ కొన్నాడు. ఇలా రూ.లక్ష, 80వేలు, 50.వేలకు సుమారు 52. వరకు గేదెలు, రూ.లక్షకు ఒక ఆవు చొప్పున నాలుగు ఆవులను మెదక్ జిల్లా పటాన్‌చెరువు మండలం భానూరుకు చెందిన వ్యక్తులు కొన్నారు. ఇలా 28.ఆవులును నార్సింగి సంతలో రైతులు కొన్నారని నార్సింగి మార్కెట్ శాఖ కార్యదర్శి వరలక్ష్మీ తెలిపారు. ఈ మేలురకమైన గేదెలు ఉదయం 10.లీటర్లు, సాయంత్రం 8.లీటర్ల వరకు పాల దిగుబడిని ఇస్తాయని పలువురు రైతులు వివరించారు. పశు సంక్రాంతి పర్వదినం సందర్భంగా నార్సింగిలోని మార్కెట్ కమిటీ ఆవరణ అంతా వందలాది గేదెలు, వేలాది మంది ప్రజలతో కిటకిటలాడింది.



నార్సింగి పశువుల సంతలో దున్నపోతుతో విన్యాసాలు చేయిస్తున్న దృశ్యం

ఈ పర్వదినాన్ని చూసేందుకు హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన రైతులు, వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున వచ్చారు. నార్సింగి పశువుల సంతను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.ప్రకాశ్‌గౌడ్, ఏంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ మమత, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తి ప్రవీణ్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మేలు రకమైన గేదెలు ఈ సంతలో ఏడాదికోమారు లభిస్తుండడం, అవికూడా రూ.25.వేలు మొదలుకొని రూ.లక్షల వరకు ధర పలుకుతున్నా రైతులు, వ్యాపారులు వాటిని కొంటుండడం ఆనందంగా ఉందని తెలిపారు. ఒక్కో మేలు రకమైన గేదె రోజుకు 20.లీటర్ల వరకు పాలను ఇస్తుండడంతో దాన్ని పెంచుకునే రైతు కుటుంభం మొత్తం ఈ గేదెపై ఆధారపడి జీవించవచ్చని తెలిపారు. నేటికీ పాడి పశువులకు డిమాండ్ తగ్గకపోవడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

కార్యదర్శి వివరణ : నార్సింగి మార్కెట్‌లో శుక్రవారం రూ.50.లక్షల వరకు క్రయ విక్రయాలు జరిగాయని, మార్కెట్‌కు రూ.50.వేల ఆదాయం వచ్చిందని కార్యదర్శి వరలక్ష్మీ తెలిపారు. ప్రసార సాధనాలలో తమ పేరు రావాలని కొందరు అధిక ధరకు గేదెలను కొన్నట్లు ప్రకటించుకున్నారని, తమ వద్ద అధికారికంగా మాత్రం ధూళియా జాతి గేదెను రూ.లక్షా 20వేలకు కొన్నట్లు రిసిప్టు తీసుకున్నారని వివరించారు. మేలు రకమైన గేదెలు, ఆవులు, మేకపోతులు, దున్నపోతులు చాలా వరకు మార్కెట్‌కు వచ్చాయని తెలిపారు. గత ఏడాది కంటే ఈ సారి ఆవుల వ్యాపారం ఎక్కువగా సాగిందన్నారు. 52.గేదెలు, 28.ఆవులు అమ్ముడయ్యాయని వివరించారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి: జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పిలుపు



సదస్సులో ప్రసంగిస్తున్న జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రమాదం పడిందని, ఈ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సుప్రింకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్.బి.సుదర్శన్‌రెడ్డి సూచించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రతినిధులు రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఇండియా అసోసియేషన్ ఆఫ్ లాయర్, ప్రోగ్రసివ్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'రాజ్యాంగ పరిరక్షణ' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం వచ్చిన ఎం జరిగింది, ఎం జరగబోతుంది అనే చరిత్ర చెపుతుందని, అన్ని వ్యవస్థలను నియంత్రించేది రాజ్యాంగమేనని, స్వేచ్ఛ, భావ ప్రకటన, సౌభ్రాతృత్వంపై చర్చ జరగాలని ఆయన సూచించారు. పాలాభిషేకాలు, పాద పూజలు చేయడం మానుకోవాలని, నలుగురు వ్యక్తులు కలిసి సభలు, సమావేశాలు, చర్చలు ఎందుకు జరుపుకోకూడదని ఆయన ప్రశ్నించారు. ఆదేశిక సూత్రాలు అమలు జరగడం లేదన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం మొదటి నుంచి ప్రమాదం ఎదుర్కొంటున్నదని, ఇప్పటికే 123 సార్లు రాజ్యాంగాన్ని సవరించడం జరిగిందని, సంఘ్‌పరివార్‌కు రాజ్యాంగంపైన నమ్మకం లేదని, రాజ్యాంగంపైన తమకు పనిలేనట్లుగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. అటల్‌బిహారి వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటించారని, నరేంద్రమోదీ ప్రధానిగా వచ్చిన తరువాత లోపాయికారిగా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. నేడు సమాజంలో స్వేచ్ఛ, భావ ప్రకటన, సౌభ్రాతృత్వం లేదని, రాజకీయ, ఆర్థిక సమానత్వం రావాలన్నారు. ప్రముఖ పాత్రికేయులు రాఘవాచార్యులు ప్రసంగిస్తూ రాజ్యాంగంలో మంచి చెడులతోపాటు లోసుగులు ఉన్నాయని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాజ్యాంగం అమలుకు మంచి వ్యక్తులు ఉండాలని, కాని లేరన్నారు. ఈ సదస్సుకు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బోమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా సినీయర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జగదీశ్వర్, మోహన్‌రెడ్డి, నలమల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా, అనేక మంది న్యాయవాదుల తదితరులు హాజరైనారు.

వ్యాధి వచ్చాక నయం చేసే కంటే రాకుండా నిరోధించడం ఉత్తమం

డాక్టర్ హిమబిందు సింగ్

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త పిల్లలకు వ్యాధి వచ్చాక నయం చేసే కంటే రాకుండా నిరోధించడమే ఉత్తమమని ఫిడియాట్రిక్స్ అకాడమి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ హిమబిందు సింగ్ అన్నారు. శుక్రవారం పిడియాట్రిక్ అకాడమి తెలంగాణ రాష్ట్ర విభాగం-2018 నూతన కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ విభాగానికి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రమాదకర వ్యాధుల నుండి పిల్లలను కాపాడటం తొలి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్లలోపు పిల్లలు అనారోగ్యంతో చనిపోతున్నవారి సంఖ్య పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యం నుండి యవ్వనం దశలో హార్మోన్ల మార్పులతో పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. తల్లి పాలు, టీకాల ప్రముఖ్యత తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంగా పనిచేస్తాయన్నారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్‌తో పాటు వత్తిడిలేని చదువు అందించాలన్నారు. 0-18వయస్సులోపు పిల్లల ఆరోగ్యంపై అశ్రద్ధ వహించరాదని సూచించారు. తమ అసోసియేషన్ కార్యాక్రమాలు జిల్లా స్థాయిలో విస్తృతం చేస్తామన్నారు.

అందుకు ప్రభుత్వ సహకారంతో అంగన్‌వాడీ, ఆశ వర్కర్ల సహకారం తీసు కుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ ఫిడియాట్రిక్ అకాడమి ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ సోహన్, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌రెడ్డి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఇ.రవీందర్‌రెడ్డి, నియో బిబిసి చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎం.రంగయ్య, ఫిడియాట్రిక్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ రంగనాథ్,అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ ఎస్.శ్రీకృష్ణ, కోశాధికారి డాక్టర్ గార్లపాటి లక్ష్మన్, వచ్చే రాష్ట్ర కమిటీకి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న డాక్టర్ లక్ష్మన్‌కుమార్, రెంబో చిల్డ్రన్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ లీనతారెడ్డి, డాక్టర్ జయంత రమేష్ తదితరులు మాట్లాడారు.



ఫిడియాట్రిక్ అకాడమి నూతన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు డా॥హిమబిందు సింగ్, చిత్రంలో డా॥సంతోష్ సోహాన్ తదితరులు

కేరళలో నిబంధనలను ఉల్లంఘించిన ఆర్ఎస్ఎస్ ఛీఫ్

-ఆర్ఎస్ఎస్ పాఠశాలలో జండా ఎగురవేసిన మోహన్ భగవత్

-నిబంధనల ప్రకారం స్కూళ్లలో ప్రిన్సిపాల్ మాత్రమే ఎగురవేయాలి

-పాఠశాల ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ శిక్షణా శిబిరం



జండా ఎగురవేస్తున్న ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగత్

పాలక్కడ్(కేరళ),జనవరి26,ప్రభాతవార్త రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఛీఫ్ మోహన్ భగత్ శుక్రవారం కేరళలో నిబంధనలను ఉల్లంఘించారు. పాలక్కడ్‌లో ఆర్ఎస్ఎస్ నుడుపుతున్న పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండా ఎగురవేపారు. కేరళలో ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం పాఠశాల ప్రాంగణాలలో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుడు లేదా ప్రిన్సిపాల్ మాత్రమే లేదా వారి ఆధ్వర్యంలో మాత్రమే జండాను ఎగురవేయటం, జండా వందనం చేయటం వంటివి నిర్వహించాలి. ఇతర వ్యక్తులు పాఠశాల ప్రాంగణంలో జండాను ఎగుర వేయకూడదు. అయితే పాలక్కడ్‌లో ఆర్ఎస్ఎస్ నడుపుతున్న ఈ పాఠశాల ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ మూడురోజుల పాటు రాష్ట్రవ్యాప్త శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసింది.

ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మోహన్ భగత్ నిబంధనను ఉల్లంఘిస్తూ శుక్రవారం పాఠశాలలో జండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో కేరళ బిజెపికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ సభ్యులు సుమారు 8వేల మంది పైగా పాల్గొన్నట్లు తెలుస్తోంది. జండా వందన కార్యక్రమంలో పాల్గొని మోహన్ భగత్ ప్రసంగించారు. తన ప్రసంగంలో కేరళలో జండా వందనంపై ఉన్న నిబంధనల గురించి మాట్లాడలేదు.దేశ భక్తితో ఉగ్రవాదులను ఎదుర్కోనాలన్నారు. మోహన్ భగత్ కేరళలో నిబంధనలను ఉల్లంఘించటం ఇది రెండవసారి. 2017లో కూడా ఇలాగే నిబంధనలను కాదని ప్రభుత్వ నిధులతో నడుస్తున్న పాఠశాలలో జండా ఎగుర వేసారు. దానిపై ఎట్టకేలకు నెలరోజుల క్రితం ఆ స్కూల్ ప్రిన్సిపాల్, మేనేజర్‌పై చర్యలు తీసు కోమని కేరళ ముఖ్యమంత్రి ఆదేశించారు. తాజాగా శుక్రవారం పాలక్కడ్‌లో ఆర్ఎస్ఎస్ నడుపుతున్న పాఠశాల ప్రాంగణంలో నిబంధనలకు వ్యతిరేకంగా మోహన్ భగత్ జండా ఎగురవేయటం గమనార్హం

కాగితాల్లోనే రైల్వే ప్రయాణీకుల భద్రత...అమలుకు నోచుకోని రైల్వేశాఖ సంస్కరణలు

హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త: ప్రయాణీకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని... వారి సంరక్షణే ధ్యేయంగా పలు రకాల చర్యలు తీసుకుంటున్నామని... భద్రత విషయంలో ఎప్పటికప్పుడూ సమీక్ష జరుపుతున్నామని... ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బంది చర్యలు తీసుకుంటున్నామని రైల్వేశాఖతో పాటు రైల్వేబోర్డు ఇతర ఉన్నతాధికారులు పదే పదే ఈ మాటలను వల్లె వేస్తున్నారు. కానీ ఆచరణలో మాత్రం ఇవేవి సరైన రీతిలో అమలు కావడం లేదు. దీం తో ఏళ్లు గడుస్తున్నా... ప్రయాణీకుల భద్రత ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారుతోంది. భద్రత కోసం ఉన్నతాధికారులు చూపుతున్న శ్రద్ధ, చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధి కార యంత్రాంగం, సిబ్బంది ఆశించిన మేరకు చొరవ చూపడం లేదు. దీంతో సంస్కరణలు ఆటకెక్క ప్రయాణీకుల భద్రత గాల్లో దీపంలా మారుతోంది. భద్రత కోసం రైల్వేశాఖ చెస్తున్న ప్రకటనలు, ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. విషయంలో కోసం రైల్వేబోర్డు పలు రకాల చర్యలకు శ్రీకారం చుడుతున్నా... వాటి అమలు అంతంత మాత్రంగా ఉండడంతో ఫలితాలు రావడం లేదు. పైగా సంఘటనలు జరిగితే తప్ప కిందిస్థాయి అధికారు లతో పాటు రైల్వే యంత్రాంగం, రైల్వే పోలీసులు స్ప oదించే పరిస్థితి లేదు. వీటి విషయంలో అధికారులతో పాటు పోలీసులు గతానుభవాలను పాఠాలుగా కూడా తీసుకోవడం లేదు. దీంతో మరింత పగడ్బందీగా ఉండాల్సిన భ ద్రత చర్యలు... రోజు రోజుకు క్షీణిస్తున్నాయి. సంస్కరణల అమలు విషయంలో రైల్వేశాఖతో పాటు బోర్డు కఠినమైన చర్యలు తీసుకుంటే తప్ప పరిస్థితులు మెరుగుపడేలా కనిపించడం లేదని పలువురు రైల్వే నిపుణుల అభిప్రాయపడుతున్నారు.

పరిస్థితులివి....రైళ్లు, రైల్వే స్టేషన్లు పోకిరీలకు అడ్డాగా మారడంతో ఈ పరిస్థితి నెలకొంది. పోకిరీల ఆటకట్టించి ప్రయాణీకుల భద్రతకు భరోసా కల్పించాల్సిన రైల్వే పోలీసులు ప్రయత్నాలు ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. దీంతో రై ళ్లో ప్రయాణాలంటేనే భయాందోలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా మహిళలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. రైల్వే అధికారులు ప్రవేశపెట్టిన టోల్‌ఫ్రీ నెంబర్లతో పాటు మొబైల్ అప్లికేషన్‌పై ప్రయాణీకులకు అవగాహన లేకపోవడం ఈ పరిస్థితులకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. రైళ్లల్లో ప్రయాణాల సందర్భంగా ప్రయాణీకులకు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సేవలందించేం దుకు రైల్వేశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌తో పాటు మొబైల్ అప్లికేషన్లను ప్రవేశపెట్టింది. అయితే ప్రయాణీకుల వీటిపై పెద్దగా అవగాహన లేకపవడంతో ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతున్నాయి. వారం రోజుల కిందట ఒంటరిగా ప్రయాణిస్తున్న తల్లికూతుళ్ళను పలువురు పోరికీలు తీవ్ర స్థాయిలో వేధింపులకు గురిచేశారు. సదరు తల్లి విషయాన్ని సంబంధింత పోలీసులకు తెలియజేయడంతో వారు కాసేపు కాపలాగా వ్యవహరించి తిరిగి వెళ్ళిపోయారు. తమ పై ఫిర్యాదు చేశారనే ఆగ్రహించిన సదరు పోకిరీలు కూతురిపై అత్యాచారం చేసేందుకు యత్నించడంతో తల్లి కూతరితో సహా రైలు నుంచి కిందకు దూకింది. దీంతో తీ వ్రగాయాల పాలైయ్యారు. గత నెలలో మిలీనియం, చెన్నై ఎగ్మోరే ఎక్స్‌ప్రెస్‌ల్లో వరుసగా చోటుచేసుకుంటున్న స ంఘటనలు మహిళా ప్రయాణీకుల భద్రతను మరింత ప్రశ్నార్ధకంగా మార్చాయి. చెన్నై నుంచి విజయవాడ వెళ్తున్న మిలీనియం ఎక్స్‌ప్రెస్‌లో ముగ్గురు మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజ నీర్లను పోకిరీలు వేధించిన సంఘటన ఇటీవల సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. పోకిరీల వేధింపులు భరించలేక అందులో ఒక మహిళ సిగరాయకొండ స్టేషన్ వద్ద రైల్లోంచి కిందకు దూకడంతో తీవ్ర గాయాలపాలైంది. పోకిరీల భారీ నుంచి రక్షణ కోసం ఆ మహిళలు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ కోసం రైల్వేలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్‌తో పాటు మొబైల్ యాప్‌లపై అవగాహన లేకపో వడంతో వారు పోకిరీల చేతిలో తీరని అవస్థలకు గురయ్యారు. అవగాహన లేని ఈ యాప్, టోల్‌ఫ్రీ ఏ మాత్రం అక్కరకు రాలేదు. మరో ఘటనలో చెన్నై నుంచి కాచిగూడ కు వచ్చిన ఎగ్మోరే ఎక్స్‌ప్రెస్‌లోని కొందరు మహిళల మంగళసూత్రాలను అపమరణకు గురయ్యాయి, పట్టపగలే ఇలాంటి అకృత్యాలు జరగడం మహిళా ప్రయాణీకుల రైల్లో ఎంత భద్రత ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఈ రెండు ఘటనల్లోనూ ఆర్పీఎఫ్ సిబ్బంది నేరస్తులను పట్టుకు న్నప్పటికీ ముందుస్తు భద్రత లేకుండా పోయింది.

అవసరాలు పగలు.... గస్తీ రాత్రిళ్లు

హైదరాబాద్, సికి ంద్రాబాద్, కాచిగూడ స్టేషన్ల నుంచి రోజు సుమారు 150 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, మరో 100కు పైగా ప్యాసింజర్ రైళ్లు వివిద ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తాయి. ఇవి కాకుండా 121 ఎంఎంటీఎస్ సర్వీసులు సిటీలో అందుబాటులో ఉన్నాయి. రోజుకు 3,5లక్షల మంది రైళ్ళల్లో ప్రయాణీస్తున్నారు. ఈ రైళ్ళల్లో సగానికి పైగా పగటిపూట బయలుదేరేవే. కానీ రైల్వే భద్రతా వ్యవస్థ మాత్రం ఎక్కువ శాతం రాత్రి వేళలకే పరిమితమైంది. పగటి పూట రైల్వే స్టేషన్లకే పరిమితమవుతుంది. దీంతో పోకిరీలు, దొంగలు, అసాంఘిక శక్తులు పగటిపూట రైళ్ళల్లో తమ ప్రతాపాన్ని చూపుతున్నారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు మచ్చుకైనా కనిపించడం లేదు. 2015లో మహిళా ప్రయాణీకుల భద్రత కోసం రైల్వేశాఖ 182 టోల్‌ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టింది. ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే సమీపంలోని డివిజనల్ కార్యాలయం వెంటనే ఆర్పీఎఫ్‌ను అప్రమత్తం చేస్తుంది. అయితే దీనిపై సరైన ప్రచారం లేకపో వడంతో ఈ సేవలు అధిక శాతం మంది ప్రయాణీకులు ఉపయోగించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా రైల్వేశాఖ ప్రయాణీకుల అవసరాలను గుర్తించి అవసరమైన గస్తీని ఏర్పాటు చేయడంతో పాటు టోల్‌ఫ్రీ నెంబర్లతో పాటు మొ బైల్‌యాప్‌లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు రైల్వే రంగ నిపుణులు కోరుతున్నారు.

ఇబ్బందులను ఎదుర్కొనే సదుపాయలున్నా

రైలు ప్రయాణాల సందర్భంగా ప్రయాణీకులు తమకు ఎదురైయ్యే సమస్యలను ఎదుర్కొనే సత్తాతో పాటు అవసరమయ్యే సదుపాయాలున్నా ఫలితాలు దక్కడం లేదు. ప్రధానంగా అత్యావసరం పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్లతో పాటు మొబైల్ యాప్‌లపై ప్రయాణీకులకు ఏ మాత్రం అవగాహన లేకపో వడంతో ఈ పరిస్థితులు ఎదురవుతున్నాయి. సాధారణంగా ప్రయాణ సమయంలో ఎదురయ్యే సమస్యలు, భద్రతా పరమైన అంశాలపై ఫిర్యాదు కోసం రైల్వే శాఖ మరో టోల్‌ఫ్రీ నెంబర్ కూడా తీసుకొచ్చింది. దక్షిణ మధ్య రైల్వే నిర్వహిస్తున్న ఈ టోల్‌ఫ్రీ నెంబర్ 8121281212కు ప్రయాణీకులు ఎస్ఎంఎస్ రూపంలో ఫిర్యాదు చేయవచ్చు.

పద్మ అవార్డుల ఎంపికలో తెలంగాణ సహా పలు రాష్ట్రాలను పట్టించుకోకపోవడం అన్యాయం

ప్రధానికి లేక రాసిన టిఆర్ఎస్ కరీంనగర్ ఎంపి వినోద్‌కుమార్

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త పద్మ అవార్డుల ఎంపికలో కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట వేస్తూ తెలంగాణ సహా పలు రాష్ట్రాలను పట్టించు కోకపోవడంపై టిఆర్ఎస్ ఎంపి వినోద్‌కుమార్ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పద్మ అవార్డులకు నిర్దేశించిన మార్గదర్శకాలకు దగ్గ ప్రతిభ తెలంగాణలో చాలా మంది కవులు కళాకారులకు ఉన్నవారిలో ఒక్కరు కూడా ఆ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపిక కాక పోవడం నిరాశ కలిగించిందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాలకు పెద్ద సంఖ్యలో అవార్డులు లభించి ఇంకొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఇవ్వకపోతే అది మంచి సంప్రదాయం అనిపించుకోదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవార్డులకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినా వాటిని ఎంపిక కమిటీ పరిగణనలోకి తీసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందని వినోద్ తెలిపారు. ఇకపై పద్మ అవార్డుల ఎంపిక సమతుల్యత ఉండేలా అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తన లేఖలో ప్రధానిని కోరారు.



హైదరాబాదులో శుక్రవారం రాజ్‌భవన్‌లో జరిగిన ఎట్‌హోమ్ కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్‌తో, ముఖ్యమంత్రి కెసిఆర్, టి.సుబ్బిరామిరెడ్డి,అసదుద్దీన్ పాల్గొన్న దృశ్యం

స్వాతంత్ర్యం ఎంతో మంది త్యాగాల ఫలం

విశ్వగురువుగా భారత్ అవతరించాలి..29 మంది దేశభక్తులతోనే అది సాధ్యం:స్వామి పరిపూర్ణానంద స్వామి

భారతమాతకు మహాహారతి కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్తగణతంత్ర్య దినోత్సవం సందర్భంగా భరతజాతి ఔన్నత్యాన్ని, విశిష్టతను, సమగ్రతను చాటిచెప్పేవిధంగా బిజెపి ఏర్పాటు చేసిన భారతమాతకు మహాహారతి అనే కార్యక్రమంతో నెక్లెస్‌రోడ్డు ప్రాంతం భారత్‌మాతకు జై..అనే నినాదాలతో మారుమోగింది. 26 అడుగుల ఎత్తు ఉన్న భరతమాత విగ్రహానికి ఇరు వైపులా 1500 మంది భరతమాత వేషధారణతో విద్యార్థినిలు పాల్గొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో భరతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'భారతమాతకు సప్త మహాహారతి' కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు స్వామిపరిపూర్ణానంద, ఫౌండేషన్ ఛైర్మన్ బిజెపి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, ఫౌండేషన్ ఫ్యాట్రన్ చింతల రాంచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, ఎంపి బండాదు దత్తాత్రేయ, బిజెపి ఎమ్మెల్యే ఎన్‌వివిఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం స్వామి పరిపూర్ణానంద మాట్లాడుతూ మనం పీల్చే స్వేఛ్ఛావాయువులు మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, ఆజాద్ చంద్రశేఖర్, సుభాష్ చంద్రబోస్, స్వామివివేకానంద, రాజ్‌గురు లాంటి ఎందరో ప్రాణాల త్యాగఫలమని స్వామి పరిపూర్ణానంద అనా న్నరు. గొంతుపై కత్తి పెట్టినా భారత్‌మాతాకి జై అని అనని వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన విమర్శించారు. ఈ దేశానికి 29 మంది దేశ భక్తులు కావాలని, వారితోనే భారత దేశం విశ్వగురువు అవుతోందన్నారు. జాతీయ జెండా వెనుకాల 300 ఏళ్ల పోరాట చరిత్ర ఉందన్నారు. కొన్ని వేల మంది ప్రాణాల తర్పణమే ఈ దేశమని ఆయన ఉద్వేగంగా చెప్పారు. స్త్రీ జాతికి ప్రథమస్థానం, గోమాతకు సముచిత స్థానమిచ్చిన ఘనత భారత్‌దేనన్నారు. 126 కోట్ల మంది ప్రజలు భరత మాత బిడ్డలుగా కలసికట్టుగా మెలగాలన్నారు. డెబ్బై ఏళ్ల తరువాత స్వేఛ్ఛా భారతం వచ్చిందని, డెబ్బై ఏళ్ల తరువాత స్వఛ్ఛా భారతం ఏర్పడుతుందన్నారు. మద్య పానం, దూమపానం లాంటి చెడు వ్యసనాలకు యువత బానిసై ఎంతో మంది ప్రాణాలను బలి కొంటున్నారన్నారు. ఆరోగ్య కరమైన యువ భారతంగా ముందుకు సాగాలని ఆయన యువతకు సూచించారు.

అనంతరం బిజెపి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి భారత మాతకు సప్త మహా హారతిని ప్రారంభించారు. ఈ మహాహారతి ఘట్టం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేశభక్తి గీతాలతో సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ప్రజ లను ఎంతగానో అలరించాయి. 1500 మంది భారతమాత వేషధారణతో విద్యార్థినులు సాధించిన వండర్ రికార్డు సర్టిఫికేట్‌ను సంస్థ ప్రతినిధులు కిషన్‌రెడ్డికి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో సినీనటి మంచు లక్ష్మీ, ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, బిజెపి నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో భరత్‌రెడ్డి అరెస్టు

హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:నిజామాబాద్ జిల్లా బీజేపీ నేత భరత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్ట్ చేశారు. దళితులపై దాడి చేసి అవమానించిన కేసులో బీజేపీ నేత గత 22రోజులుగా తప్పించుకోని తిరుగుతున్నాడు. ఈ క్రమంలో భరత్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు నిజామాబాద్ తరలించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం ఎర్రకుంట చెరువు నుంచి అక్రమంగా జరుపుతున్న మొరం తవ్వకాలను అడ్డుకున్నందుకు అభంగపట్నానికి చెందిన దళితులు లక్షణ్,రాజేశ్వర్‌లను మురికి నీళ్లలో ముంచి భరత్‌రెడ్డి అవమానించాడు. వాటితో పాటు మోకాళ్లపై కూర్చొపెట్టాడు.

తప్పుచేశామని ఒప్పుకోవాలని బూతులు తిట్టి కర్రతో బెదిరించాడు.

ఈ సంఘటనకు సంబం ధించిన వీడియో సోషల్‌సైట్లలో వైరల్‌కావడంతో అతను అజ్ఞాతంలోకి వెళ్లాడు. బాధితులు కూడా కనిపించకుండా పోవడంతో వారి బంధువులు తమ వారిని భరత్‌రెడ్డి కిడ్నాప్ చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు.భరత్‌రెడ్డిని అరెస్టు చేయాలని దళితసంఘాలు ఆందోళన చేపట్టడంతో వారం రోజుల క్రితం బాధితులు లక్ష్మణ్, రాజేశ్వర్ హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు, ఈ క్రమంలో భరత్‌రెడ్డి తమను అవమానించలేదని, దొరల రాజ్యం సినిమాషూటింగ్‌లో భాగమని చెప్పారు.కాని వారు అభంగపట్నం చేరుకున్నాక తమను భరత్‌రెడ్డి కిడ్నాప్ చేశాడని, ప్రాణాలు కాపాడుకునేందుకే అలా సినిమా షూటింగ్ అని చెప్పామన్నారు. కాగా భరత్‌రెడ్డిపై పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని గణతంత్ర వేడుకలలో అల్లర్లు

-కస్‌గంజ్ పట్టణంలో అల్లర్లు, ఒకరు మృతి

-విహెచ్‌పి,ఎవిబిపి సంయుక్తంగా బైక్ ర్యాలీ

-భావోద్వేగాలకు లోనై ఒక వర్గం ర్యాలీపై రాళ్ల దాడి

-స్వల్పంగా కాల్పులు,లాఠీచార్జి ... తాత్కాలిక కర్ఫ్యూ



ఉత్తరప్రదేశ్‌లో కస్‌గంజ్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలో అల్లర్లలో రాళ్లను చేతిలో ఉంచుకున్న వ్యక్తి

లక్నో, జనవరి 26,ప్రభాతవార్త ఉత్తరప్రదేశ్‌లో కస్‌గంజ్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలో అల్లర్లు జరిగాయి. అల్లరి మూకలపై స్వల్పంగా ఫైరింగ్, లాఠీఛార్జ్ జరిగింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ పట్టణంలో శుక్రవారం గణతంత్ర వేడుకలలో భాగంగా విశ్వహిందూ పరిషత్, అఖిల భారత విద్యార్థిపరిషత్ సంయుక్తంగా బైక్ ర్యాలీని నిర వ్వహించాయి.శుక్రవారం ఉదయం ర్యాలీ ప్రారంభమైన కొద్దిసేపటికి కొంతమంది ర్యాలీపై రాళ్ళు రువ్వారు. ప్రతిగా ర్యాలీలోని సభ్యులు దాడికి దిగారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు కొద్దిసేపు పోలీసులు ప్రయత్నించారు. అదుపు చేయలేకపోవటంతో స్వల్పంగా కాల్పులు, లాఠీఛార్జి చేసారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా కొందరికి గాయాలయ్యాయి. సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాళ్ళురువ్విన ఘటన ముందుగా ప్లాన్ చేసుకున్నట్టు లేదని..అప్పటికప్పుడు భావోద్వేగాలకు లోను అయి ఒక వర్గం మరో వర్గంపై దాడికి దిగినట్లు తెలిపారు. పట్టణంలో ఉద్రిక్త వాతావరణం తొలగించేందుకు తాత్కాలికంగా కర్ఫ్యూ విధించినట్లు తెలిపారు.

ఎల్‌ఓసిలో మిఠాయిల పంపకం ఆనవాయితీ బంద్



భారత్-పాక్ సరిహద్దులలో ఇరుదేశాలు జవాన్ల కవాతు (ఫైల్ ఫోటో)

-జనవరి26న పాక్ జవాన్లకు స్వీట్లు పంచటం ఆనవాయితి

-ఈసారి పాక్ జవాన్లకు మిఠాయిలను పంచని భారత్

-వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ వక్ర బుద్దే కారణం

-జనవరిలో 134 సార్లు పాక్ కాల్పుల ఉల్లంఘన

న్యూఢిల్లీ, జనవరి26, ప్రభాతవార్తగణతంత్రదినం వేళ దేశమంతటా వేడుకలు జరుగుతుంటే భారత్-పాక్ సరిహద్దులలో పాక్-భారత్ జవాన్ల మధ్య మౌనం రాజ్యమేలింది. ప్రతి ఏడాదీ జనవరి,26న సరిహద్దులలో వాస్తవాధీన రేఖ వెంబడి భారత్-పాక్ జవాన్లు మిఠాయిలను ఇచ్చి పుచ్చుకోవటం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి అట్టారీ-వాఘా సరిహద్దులలో ఇరుపక్షాల జవాన్లు మిఠాయిలను పంచుకోలేదు. సరిహద్దు భద్రతా దళం(బియస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ కెకె.శర్మ మాట్లాడుతూ...గత కొద్దికాలంగా సరిహద్దులలో వాస్తవాధీనరేఖ వెంబడి పాక్ తన వక్రబుద్ధిని చూపిస్తూ కాల్పుల ఒప్పందం ఉల్లంఘనలకు పాల్పడుతోందిని అన్నారు. అందుకు నిరసనగా ఈ సారి మిఠయిలను సరిహద్దులలో పాక్ జవాన్లకు పంచలేదన్నారు. ప్రతి ఏడాదీ స్వీట్లు పంచుకోవటం ఆనవాయితీ అని తెలిపారు.జనవరిలో ఇప్పటి వరకూ పాక్ 134సార్లు వాస్తవాధీన రేఖ వెంబడి కాల్పుల ఒప్పందం ఉల్లంఘనకు పాల్పడిందని అన్నారు.

టి. పోలీస్ విభాగాన్ని వెంటాడుతున్న సిబ్బంది కొరత

మొత్తం పోస్టుల్లో 20 శాతానికి పైగా ఖాళీలు

ప్రతీ విషయానికి లండన్, అమెరికాలను పోల్చుతున్న సర్కారు

ఖాళీల భర్తీలో అక్కడి పద్ధతులను అనుసరించడంలో విఫలం

హైదరాబాద్‌లో 40 శాతం, సైబరాబాద్‌లో 40 శాతం, రాచకొండలో 30 శాతం ఖాళీలు



హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు శాఖను సిబ్బంది కొరత వెంటాడుతోంది. మొత్తం పోస్టుల్లో 20 శాతం వరకు ఖాళీలు వుండడం ఒక ఎ త్తయితే నూతన భర్తీలు చేబట్టి, కొత్త వారు ఉద్యోగాల్లో చేరే సమయానికి పదవీ విరమణ చేస్తున్న వారితో ఖాళీల సంఖ్య పూర్వపు స్థితికి చేరుతుండడం మరో ఎత్తు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా వుండడం చెప్పుకోదగ్గ అంశం. ప్రస్తుతం శిక్షణ లో వున్న పదివేల మందికి పైగా యువ పోలీసులు మరో రెండు నెలల్లో ఉద్యోగాల్లో చేరనున్నా ఇదే సమయంలో ఖాళీల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరగడం మ రో విశేషం. సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత ్వం మరో 17 వేల పైచిలుకు కొత్త పోస్టులను మంజూరు చేసినా ఈ పోస్టుల భర్తీ పూర్తయి, కొత్త వారు శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి కనీసం ఏడాదిన్నర నుంచి రెండేళ్ల వ్యవధి పట్టే వీలుండడంతో అప్పటి వరకు సమస్య మరింత జటిలం కానుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు టి. పోలీసు విభాగాన్ని బలోపేతం చేసే విషయంలో ప్రతీసారి లండన్, అమెరికాలో వున్న విధానాలతో పోల్చే ప్రభుత్వం ఖాళీల భర్తీ వి షయంలో మాత్రం అక్కడి పద్ధతులను అనుసరించక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర పోలీసు శాఖ వ్యవహారం ఊపర్ షేర్వాని...అందర్ పరేషాని.. .అన్నట్లుగా వుంది. పోలీసు శాఖను మానస పుత్రికగా భావించే సర్కారు ఇందు కోసం వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణకు అధికారులు కూడా తమ వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తూనే వున్నా సిబ్బంది కొరత వల్ల చాలా పనులు అనుకున్న సమయానికి పూర్తవడం లేదు. ఇదే సమయంలో ప్రస్తుతం వున్న సిబ్బందిపై అ దనపు భారం తప్పడం లేదు. చాలా చోట్ల నైట్ బీట్లు (రాత్రి వేళలో గస్తీ) పూర్తి స్థాయిలో జరగడం లేదు. ఉమ్మడి ఎపి హాయంలో కూడా సిబ్బంది కొరత తీవ్రంగా వుండడం గమనార్హం. ఇప్పుడు తెలంగాణ పోలీసు విభాగానికి సిబ్బంది కొరత అంశం వారసత్వంగా వచ్చిందని చెప్పాలి. రాష్ట్ర పోలీసు శాఖలో మొత్తం పోస్టులు 68, 631 కాగా అధికారిక లెక్కల ప్రకారం 7731 పోస్టులు ఖాళీగా వున్నాయి. అంటే మొత్తం ఖాళీలు 12 శాతానికి పైగానే వున్నాయన్న మాట. అయితే అనధికార లెక్క ల ప్రకారం ఈ ఖాళీలు 15 వేల పైచిలుకు అని అధికారులే చెబుతున్నారు. అంటే ఖాళీల శాతం 20 శాతం పైమాటేనన్న మాట. అధికారికంగా వున్న ఖాళీలు అన ధికార ఖాళీల మధ్య వున్న వ్యత్యాసానికి గల కారణాలు ఏమిటంటే చాలా కాలంగా విధులకు డుమ్మా కొడుతున్న వారు, నెలల తరబడి సిక్ లీవుతో విధులకు దూరం గా వున్న వారు, క్రమ శిక్షణారాహిత్యం కింద ఆరు నెలల నుంచి ఏడాది కాలం పాటు సస్పెండ్ అయిన వారు లేదా విధుల నుంచి తొలగించబడ్డ వారు, ఎసిబి కేసు ల్లో ఇరుకు ్కని సస్పెండ్ లేదా డిస్మిస్ అయిన వారి వివరాలు. ఈ తరహాలో నెలకొన్న ఖాళీలను పోలీసు శాఖ పరిగణలోకి తీసుకోదు. ఇక ఇదే సమయంలో ప్రతీ నెల పోలీసు శాఖలో రెండు నుంచి మూడు శాతం వరకు అన్ని కేటగిరీల ఉద్యోగులు పదవీ విరమణ చేస్తుంటారు. ఈ లెక్కన ప్రతీ నెల ఏర్పడే ఖాళీలు వెయ్యి వరకు వు ంటాయన్న మాట. ఇలా అనేక రకాలుగా ఏర్పడుతున్న ఖాళీల సంఖ్య 20 శాతం పైగానే వుందనేది నిర్వివాదాంశం. సిబ్బంది కొరత ఎక్కువగా వున్నది హైదరాబాద్ పోలీసు విభాగంలోనేనని చెప్పాలి. సిటీ పోలీసు విభాగంలో ఇదివరకెన్నడూ లేనంతగా 40 శాతం పోస్టులు ఖాళీగా వుండడం గమనార్హం. హైదరాబాద్ పోలీసు విభా గంలో 13 వేల పైచిలుకు పోస్టులుంటే సుమారు ఐదు వేల పైచిలుకు పోస్టులు ఖాళీగా వున్నాయి. సైబరాబాద్‌లో నాలుగు వేల పోస్టులకు గాను 1700కు పైగా పో స్టులు ఖాళీగా వున్నాయి. రాచకొండ పరిధిలో నాలుగువేల రెండు వేల పైచిలుకు పోస్టులకుగాను 1300 పైగా పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇదే సమయంలో ఇతర జిల్లాలు, కమిషనరేట్లలో కూడా ఖాళీల సంఖ్య ఎక్కువగానే వుండడం విశేషం. ఖాళీ పోస్టులను భర్తీ చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పది వేల పైచి లుకు పోస్టులను సర్కారు భర్తీ చేయగా ఇందులో ఎంపికైన అధికారులు, కానిస్టేబుళ్లు ప్రస్తుతం శిక్షణలో వున్నారు. వీరంతా వచ్చే మార్చిలో విధుల్లో చేరే వీలుంది. వీ రంతా విధుల్లో చేరితే సమస్య కొంత వరకు తీరే వీలుంది.

అయితే ఇదే సమయంలో పదవీ విరమణ చేసే వారితో ఏర్పడ్డ ఖాళీలతో కలిపితే మొత్తం ఖాళీలు మరోసా రి పెరిగే వీలుంది. ప్రతీ ఏటా ఖాళీలను అంచనా వేసి భర్తీలు నిర్వహించే పద్ధతి లండన్, అమెరికాలో వుంటే ఇక్కడ....

ఇదిలావుండగా తెలంగాణ పోలీసు విభాగాన్ని ప్రతీ విషయానికి లండన్, అమెరికా పోలీసు విభాగంతో పోలుస్తున్న సర్కారు ఇదే సమయంలో ఖాళీల భర్తీ విషయం లో మాత్రం మరో రకంగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో ఖాళీలు మూడు శాతం నుంచి ఐదు శాతానికి మించవని స్వయంగా పోలీసు అధికారులే చెబుతున్నారు.

అక్కడ జరిగే పోలీసు భర్తీలు ప్రతీ ఏడాది ముందస్తు అంచనాలతో జరుగుతాయి. అంటే పదవీ విరమణ చేసే వారి స్థానంలో కొత్త వారు అదే రోజున విధుల్లో చేరతారన్న మాట. అంటే ఏడాది ముందుగానే వీరి భర్తీలు జరుగాయి. మొత్తం మీద అక్కడ పోలీసు ఖాళీలు మూడు శాతం మించకుండా చర్యలు తీసుకుంటారు. ఇక తెలంగాణకు వచ్చే సరికి ఆ మాటకు వస్తే మొత్తం దేశ వ్యాప్తంగా అన్ని చోట్ల దీనికి భిన ్నంగా ఖాళీల భర్తీలు ఆయా ప్రభుత్వాల ఇష్టాను సారం జరుగుతాయి. ఇదే పద్ధతి ఒకప్పుడు ఉమ్మడి ఎపిలో ఇప్పుడు తెలంగాణలోనూ కొనసాగుతుండడం గమనార్హం. ఇతర రాష్ట్రాల విషయం ఎలా వున్నా తెలంగాణలో సిబ్బంది కొరత తీవ్రంగా వుండడం వల్ల వున్న సిబ్బందిపై అదనపు భారం పడుతోంది. ప్రస్తుతం వున్న ఖాళీలకు తోడు, వచ్చే ఏడాదిలో జరిగే పదవీ విరమణ ద్వారా ఏర్పడే ఖాళీలను కూడా పరిగణలోకి తీసుకుని కొత్త భర్తీలు చేబట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల పోలీసు శాఖ నిరంతం బలంగా వుండే వీలుంటుందని వారంటున్నారు.

ఇక సిబ్బంది కొరత వల్ల చాలా ప్రాంతాలలో రాత్రి వేళ గస్తీ బృందాలు కేవలం కొన్ని ప్రాంతాలలోనే విధులు నిర్వహించే పరిస్థితి నెలకొంది. పోలీసు పరిభాషలో నైట్ బీట్‌లుగా పిలిచే గస్తీ వ్యవస్థ మరింత పటిష్ఠం కావాలంటే ఖాళీల సంఖ్యను వెంటనే పూరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ విషయంలో సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి వుంది.

ఇదిగో,అదిగో, మాటలే తప్ప పూర్తికాని కనకదుర్గ ఫ్లైఓవరు

నందిగామ,ప్రభాతవార్త:ఆ వంతెన పూర్తికాదు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు.దారి వదిలితే 15మీటర్ల దూరంలో నగరంలోకి అడుగుపెడతానికి వీలున్నా,అయిదు కిలో మీటర్లు చుట్టు తిరగాల్సిన పరిస్థితి. విజయ వాడనగర, పరిసరవాసులకు కనకదుర్గ ఫ్లైఓవరు నిర్మాణ పనుల్లో చోటు చేసుకుంటున్న నిర్మాణ జాప్యం ఓ తీరనిశాపంగా మారింది.ఆంధ్ర ప్రదేశ్ కార్య నిర్వాహక రాజధాని విజయవాడలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈకనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణం ఇప్పట్లో ఆరంభ అయ్యే అవకాశాలు కన్పించటంలేదు.ఈ ఫైవంతెన ఆరంభానికి సంబంధించి ఇంచుమించు రెండేళ్ళగా ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ఏవీ కార్యచరణకు నోచుకోవటంలేదు ఉభయ తెలుగురాష్ట్రాల నడుమ ఒకరకంగా ప్రధాన ముఖదా ్వరంగా వర్ణింప బడుతున్న ఈ వారధిని తాజాగా 2018 మార్చి నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆ ఆనావాళ్ళు కన్పించటంలేదు.ఈ వంతెన నిర్మాణానికి నిధుల కొరత వెంటాడుతునే ఉంది. వంతెన పూర్తయినా,పూర్తికాకున్నా దిగువ భాగంలో నాలుగువరుసల రహదారిని 2018 జనవరి నాటికి పూర్తి చేసి,వాహనాల రాకపోకలకు అనుమ తినిస్తామంటూ అధికారులు ప్రకటనలు చేస్తూ వచ్చారు. అది జరుగకపోగా ఇప్పుడు ఫిబ్రవరి మాసాంతానికిగాని పూర్తయ్యే అవకాశాలు లేవని అధికారులే అంటున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ వంతెనకు కేం ద్రం నుండి విడుదల కావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయటంలేదని,దాంతో కంట్రాక్టరు పనులు నత్తనడక సాగిస్తున్నారు.కేంద్రం నుంచి ఇప్పటి వరకు జరిగిన పనులకు సంబంధించి భారీగా బిల్లుల మొత్తం బకాయిలు ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా నిధులను ఖర్చు చేయటంలో ఉదారంగా వ్యవహరిస్తున్నప్పటికి అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉంది.ఈ వంతెన ప్రారంబించట మాటలే వున్నా,వంతెన పక్కగా నాలుగలైన్ల రహదారిని పూర్తి చేయటంలోను ఆలస్యమవుతుంది.ఈ దారి ద్వారా జనవరి నాటికి కనకదుర్గగుడి దిగువ నుంచి వాహనాలను జనవరి నాటికి అనుమతిస్తామని జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఇటీవల ప్రకటించిన ప్పటికి అందుకు అనుగుణంగా పనులేవి జరుగుతున్న దాఖాలాలు కన్పించటం లేదు. ఈ వంతెనకు సంబంధించి 23 స్పాన్లు ఇంకా పూర్తి కావాల్సి వుంది.ఇప్పటి వరకు 15 స్పాన్లు పూర్తి చేసారు .అయితే పూర్తయిన స్పానులకు సంబంధించిన రూ..20కోట్లు వరకు కేంద్రం నుంచి కాంట్రాక్టరుకు బిల్లులు రావాల్సి వుంది.మిగిలిన స్పానులు నిర్మాణానికి సంబంధించి రూ.46కోట్లు బిల్లులను కేంద్రం చెల్లింపు చేయాల్సి వుంటుంది.లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఈ వంతెన నిర్మా ణానికి రూ.170కోట్లు చెల్లించగా, కేంద్రం మాత్రం రూ.150కోట్లు చెల్లించింది. అంతేకాకుండా ఆయా నిర్మాణాల ప్రతిపాదన,బిల్లు మంజూరు విష యంలో బెంగుళూరులో వున్న కేంద్ర గణాంక ,చెల్లింపుల కార్యాలయం(పీఏఓ) రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తుంది. వంతెన నిర్మాణంలో జాప్యా న్ని నివరించేందుకు అవసరమయిన చర్యలు తీసుకోమని,ప్రధానంగా తన వాటా ధనం చెల్లించమని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినప్పటికి అందుకు స్పందన కల్పించటంలేదని అధికారులు అంటున్నారు.గత ఏడాది అంతానికి పిల్లర్లు పని పూర్తవుతుందని, అనుసరణగా స్లాబ్బు భాగాన్ని పూర్తి చేస్తామని అధికారులు చెప్పుకొచ్చారు. క్యాలెండరు మారి 2018 అడుగుపెట్టింది.ఇప్పుడు సంవత్సరాంతం అనే మాట అలానే విన్పిస్తుంది.ఎందుకంటే ఇందుకు సంబంధించి డిజైనింగ్‌లో మార్పులు పని పురోగతి అడ్డంకిగా నిలిచాయి,మారుతూ వచ్చిన డిజైన్లకు అనుగుణంగా అవసరమయిన అనుమతులు కేంద్రం నుంచి ఎప్పుడు సకాలంలో వచ్చిన పరిస్దితులు లేవు.అంతేకాకుండా ఇందుకు అనుకున్నదానికన్నా అదనంగా నిధులు ఖర్చు చేయాల్సి వుండగా, అందుకు కేంద్రం అంగీకరించటం లేదు.విజయవాడ నగరపాలకసంస్ధ వద్ద అండర్‌పాస్ పూర్త యిన ప్పటికి,డిజన్లు మార్చాలనే ప్రతిపాదనలు వచ్చాయి. అదనంగా మరో రూ.19కోట్లు ఇందుకు అవసర మగుతుందని ఇటీవల నిర్మాణ ఒప్పందదారులు చెప్పుకొచ్చారు.



కనకదుర్గ ఫ్లైవోవరు తాజా నిర్మాణ దశ

అయితే నిధుల మంజూరుకు సంబంధించి అధికారుల్లోను,నిర్మాణ ఒప్పందారుల్లో సందిగ్ధత నెలకుంది.ఈ క్రమంలో జిల్లా కలెక్టరు, ఇతర ఉన్నతాధికారులు ఫ్లైవోవరు ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది మొదట్లోనే ప్రారంభిస్తా మంటున్నారు. మొత్తమ్మీద వంతెన నిర్మాణం జరుగుతున్న తీరు చూస్తుంటే ప్రభుత్వం చెబుతున్నట్లు వచ్చే మార్చి నాటికి ఈ వంతెన పూర్తయ్యేట్లు లేదు.నిజానికి 2016 ఆగస్టు నాటికి కేవలం నాలుగు నెలల వ్యవధిలో ప్రభుత్వం ఈ వంతెనను పూర్తి చేసామని ప్రకటించింది. అప్పటనుంచి ప్రభుత్వం ప్రారంభానికి సంబంధించి తేదిలు ప్రకటించటం, పొడిగించటం రివాజుగా మారింది.తాజా వంతెన నిర్మాణానికి అత్యవసరంగా రూ.10కోట్లు నిధులు కేటాయించాలని కాంట్రక్టర్లు కేంద్రాన్ని అర్ధించారు.అది జరుగక పోవటంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధుల కేటాయింపు సిద్దపడుతుందనే సమాచారం వెలుగులోకి వచ్చినా,ఇందుకు సంబంధించి స్పష్టత లేదు.వంతెన నిర్మాణంలో జరుగుతున్న ఈ తీవ్ర జాప్యం విజయవాడలో తీవ్ర రద్దీకి కారణంగా మారింది.వంతెన నిర్మాణం జరుగుతున్న తీరు గమనిస్తే 2019 ఎన్నికల నాటికైనా పూర్తవుతుందో లేదోననే సందేహం తలెత్తుంది.అయితే వంతెనకు సంబంధించి 5వింగ్స్,20 స్పాన్లు పూర్తి చేసామని రహదారులు భవనాల శాఖ ఎస్ఇ జాన్‌మోషే తెలిపారు.అన్ని కలిసి వస్తే ఫిబ్రవరి నెలాఖరు వంతెన పూర్తవుతుందంటున్నారు.హైదారాబాద్ నుంచి విజయవాడ వెళ్ళాలంటే రక్తపోటే...

హైదారాబాద్ నుంచి విజయవాడ వెళ్ళేవారికి, అటునుంచి హైదారాబాద్ వచ్చే వాహనదారులకు ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందిగా పరిణ మించింది. హైదారాబాద్ నుంచి రెండున్నర గంటలనుంచి మూడుగంటలలోపు గొల్లపూడి వరకు చేరుకునే వాహనాలు నగరంలోకి అడుగు పెట్టాలంటే దాదాపు గంటనుంచి రెండు గంటలు పడుతుంది. ప్రయాణీకులు దాంతో వాహనాల్లో ఎప్పుడు గమ్యం చేరుకుంటామనే ఉద్వేగంతో రక్త పోటుకు గురవుతున్నారు.గొల్లపూడి నుంచి ఇటీవల వరకు పాలఫ్యాక్టరీ మీదుగా వాహనాలను నగరంలోకి అనుమతించేవారు,అయితే ఇప్పుడు సింగునగర్ మీదుగా తిప్పుతున్నారు.కొని ్న సమ యాల్లో నిడమానూరు ఫ్లైవోవరుకు మళ్ళీ స్తున్నారు.నిజానికి ఇంత అవసరంలేనప్పటికి పోలీసుల నిర్ణయాల్లో అనిశ్చిత నెలకొనటంతో ఈ పరిస్థితి ఎర్పడుతుంది. నగరంలోకి రావాలంటే వాహనదారులను 10నుంచి 12కిలో మీటర్లు ఎందుకు చుట్టు తిప్పాలో అర్ధంగాని పరిస్థితి, వాస్తవానికి కనకదుర్గ ఫ్లైవోవరు నిర్మాణ కారణంగా ట్రాఫిక్‌ను మళ్ళీంచినా నగరంలోకి వెళ్ళటానికి అనేక అంతర్గత మార్గాలున్నాయి.వీటిని ఎందుకు పోలీసులు మూసి వేస్తున్నారో అర్దంకాదు.పోనీ వాహనాలను ప్రస్తుత దారుల్లోకే మళ్ళీంచినా రోడ్డులపై వున్న ఆక్రమణలను తొలిగించవచ్చు అది జరుగుటంలేదు. చనుమోలు వెంకట్రావు ఫ్లైవోవరు కిందనుంచి నగరంలోకి దారులున్నాయి.వీటిపై రెండేళ్ళగా వెళ్ళుతున్న వాహనాల తాకిడి అవి పనికిరాకుండా పోయాయి.పుష్కరాల నిధులతో వీటిని విస్తరిస్తామని ప్రకటించినా అది జరుగలేదు. ఫ్లైవోరు దిగువ నుంచి వించిపేట మీదుగా రైల్వే స్టేషన్ వెళ్ళటోని అవకాశాలున్నా, ఆ దారిలో ఆక్ర మణల తొలిగింపుకు ప్రయత్నాలు జరుగటంలేదు. ఇకపోతే వించిపేట ఎగువన కేదేశ్వరపేట వైపుకు నిర్మించిన ఫ్లైవోరు అప్రోచ్ కుంగే స్దితిలో వుంది. దాన్ని సైతం ప్రభుత్వం పట్టించుకున్న పరిస్ధితులు లేవు. ట్రాఫిక్‌ను నగరం వెలుపలనుంచి మ ళ్ళీంచేందుకు పెద్దసంఖ్యలో మోహరిస్తున్న పోలీ సులు.రద్దీ నియంత్రణకు ఏ మాత్రం ఆలోచిస్తున్న దాఖలాలు లేవు.వీటన్నింటిని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ నివారణ కనకదుర్గా ఫ్లైవోవరు దిగువ నాలుగు వరసుల

శ్రీరాంసాగర్ కింద రబీ ప్రశ్నార్థకమే

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు సాగు నీరందే అవకాశాలు కనిపించడం లేదు. రబీ సాగు నిమిత్తం 4.10 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందివ్వనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత ్వం ప్రకటించింది. అయితే జలాశయంలో నీటి నిల్వలు తగినంతగా లేకపోవడంతో పూర్తి స్థాయిలో సాగు నీరు సరఫరా చేయడం అనుమానాదాస్పదమే అవుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాశయంలో రబీ ప్రారంభమైన డిసెంబర్ 25వ తేదీ నాటికి కేవలం 47 టిఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంది. గత ఏడాది రబీ సీజనుకు అదే సమయానికి 80 టిఎంసీల నీళ్లు ఉన్నాయి. గత సీజనుతో పోలిస్తే ఈ రబీ సీజనుకు నీటి నిల్వ సగానికి తగ్గడంతో సాగు నీటి సరఫరాకు అవాంతరాలు ఎదుర్కోనాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ప్రస్తుత రబీ సీజనులో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద మొత్తం 4.15 లక్షల ఎకరాలు సాగవుతున్నాయి. లక్ష్మీ కాలువ కింద నిజామాబాద్ జిల్లా పరిధిలో 16 వేల ఎకరాలు, నిర్మల్ జిల్లా పరిధిలోని సరస్వతి కాలువ కింద 16,400 ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా, కరీంనగర్ జిల్లాల పరిధిలో సుమారు 3.70 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాల్సి ఉంది. అలాగే కాకతీయ కాలువ పరిధిలోని ఎల్ఎండీ ఎగువ భాగం వరకూ ఆయకట్టుకు సాగునీటిని సరఫరా చేసేలా నీటి పారుదల శాఖ ప్రణాళికలను రూపొందించింది. కాకతీయ కాలువకు వారబందీ విధానంలో నీటిని విడుదల చేస్తున్నారు. తొలుత రోజుకు ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అయితే చివరి ఆయకట్టుకు సాగునీరు చేరకపోవడంతో ప్రస్తుతం రోజుకు ఆరు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఎస్టి, ఎస్సీనిధులు దారిమళ్లుతున్నాయా..!

నందిగామ,జనవరి19,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళిక పరిదిలో కేటాయించిన నిధుల వినియోగంపై పలు విమర్శలువెల్లువవుతున్నాయి.ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో తప్పించి ఈ నిధులను ఎస్సీ,ఎస్టీ ఆవాశిత ప్రాంతాల్లో అభివృద్ధికి కేటాయించే ఆలోచన చేయటం లేదు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో(2016-17) నగర,పట్టణ పరిధిలో ఈ నిధుల తో చేపట్టిన అభివృద్ధిపనులపై పలు ఆరోపణలు తలెత్తాయి. సిమెంటురోడ్లు, డ్రైయిన్లు,సామాజిక భవనాలు తదితరాల నిర్మాణం విషయంలో సుమారు రూ.600కోట్లపైగానే ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికి,పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించే విషయంలో వెనుకడుగువేస్తుంది.నిబంధనలకు విరుద్ధంగా స్థానిక సంస్థల పరిధిలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులే కాంట్రాక్టరుల అవతారమెత్తి పనులు నాణ్యతా ప్రమాణాలకు భిన్నంగా చేసారనే అభియోగాలు వెల్లువెత్తాయి.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం విజిలెన్స్,ఎన్‌ఫోర్సుమెంటు తనిఖీలు చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ తనిఖీలో అధికారులు పలు నాణ్యతాలోపాలను పసిగట్టటం సామాజిక సంక్షేమశాఖను ఆశ్చర్యపరుస్తుంది. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళిక పేరును మార్చేసి సుస్థిర,సమ్మిళిత అభివృద్ధి నిధిగా మార్పు చేసింది. ఆంగ్లంలోకి వచ్చేసరికి ఈ ప్రణాళికను ఎస్సీ.ఎస్టీ సస్టెయినబుల్,ఇంక్లూజివ్ దెవలఫ్మెంటు ఫండ్‌గా వ్యవహరిస్తుంది. సుస్థిరత,సమ్మిళిత అభివృద్ధిలో భాగంగా ఎస్సీ,ఎస్సీవరాలకు చెందిన వారికి ఆదాయ వనరులుగా పరిణమించే,అంటే ఆర్థిక ప్రయోజనాలను కలిగించే కార్యక్రమాలకు తప్పని సరిగా 25శాతం నిధులు వ్యయం చేయాల్సి ఉంది. స్వయంగా ముఖ్యమంత్రి ఈ నిధికి సంబంధించిన కార్యచరణ ప్రణాళికను రూపొందించే నిమిత్తం పలు పర్యాయాలు జరిగిన సమావేశాల్లో సంబంధిత సమితి సభ్యులకు ఆదేశాలు జారీచేసారు.ఆ దిశలో గత ఆర్థికసంవత్సరం కొన్ని కార్యక్రమాలు జరిగినా అవి మొక్కుబడిగా ప్రారంభోత్సవాల సందర్భాల్లో కొందరు ప్రయోజనదారులకే లబ్ధి చేకూర్చాయి తప్పించి వేలమంది అర్జిదారులను పట్టించుకోలేదనే ఆరోపణలు స్పష్టంగా వున్నాయి.ఇందుకు సంబంధించి సుమారు 3000 అర్జీలు వివిధ దశలో పరిష్కారం కాకుండా వున్నాయి.వీటి విషయంలో ఆయా మండలాల్లో,పట్టణాలు,నగరాల్లో రుణకమిటీలు వ్యవహరించిన తీరు తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం కలిగించేది వుందని రాష్ట్రముఖ్యమంత్రి పార్టీ రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇదంతా గమనిస్తుంటే ఏ మేరకు ఎస్సీ.ఎస్టీ సస్టెయినబుల్,ఇంక్లూజివ్ దెవలఫ్మెంటు ఫండ్ నుంచి ఆయా నగరాలు,పట్టణాలకు కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయి.ఈ నిధులనుంచి ఎసీ,ఎస్టీ ఆవాశిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు పట్టణాలు,నగరాలో కనిష్టంగా సగటున రూ.5కోట్లు, నగరాలకు గరిష్టంగా సగటున రూ.100కోట్లు వరకు కేటాయించారు. సదరు అభివృద్ధి పనులు నిజంగానే ఎస్సీ,ఎస్టీ ప్రాంతాల్లో జరిగినట్లు దాఖలాలు లేవు.ఆయా సంస్థల సాధారణ నిధుల పరిధిలో అభివృద్ధి జరగాల్సిన ప్రాంతాల్లో ఎవ్వరో ఒక్కరిని సామాజిక వర్గాల వారు నివాశమున్నట్లు చూపించి నిధులు దారి మళ్ళించిన పరిస్థితులే అనేక పురపాలక సంఘాల్లో వున్నాయి.సుస్థిర సమ్మిళిత నిధి పరిధిలో అమరావతిలో బాబాసాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించాలని నిర్ణయించారు. గత నెల 14న ఆయన 126వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విగ్రహా శంకుస్థాపనచేసారు.వాస్తవానికి ఈ విగ్రహ శంకుస్థాపన బాబాసాహేబ్ 125వ జయంతినాటికి శంకుస్థాపన చేసుకోవాల్సి వుంది.వచ్చే ఏడాదికి ఈ విగ్రహా నిర్మాణం పూర్తి కావాల్సి వుంది.ఎస్సీ.ఎస్టీ సస్టెయినబుల్,ఇంక్లూజివ్ దెవలఫ్మెంటు ఫండ్ నిధులతోనే ఈ విగ్రహం వున్న ప్రాంతంలో సుమారు రూ.100కోట్లు వినియోగించి స్మృతి వనం2018 డిసెంబరు నాటికి పూర్తి అయ్యే విధంగా ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇందుకు అనుగుణంగా పనులు ప్రారంభించింది. అయితే నిర్మాణం పూర్తి చేయటానికి అవసరమయిన దశ,దిశా నిర్దేశం జరుగలేదని దళిత,ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.ఎస్సీ.ఎస్టీ సస్టెయినబుల్,ఇంక్లూజివ్ దెవలఫ్మెంటు ఫండ్‌లతో ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో రూ.195.25కోట్లుతో చిన్నపాటి కళావేదికల నిర్మాణం,ఈ పాఠశాలల్లో ఎల్ఇడి దీపాల వినియోగం, సౌరవీధిదీపాలు,సౌరవిద్యుత్తు ప్రహరీ,అంతర్గత కేమేరాలు,వైఫై,లైబ్రరీ వంటి ఏర్పాట్లుకు కార్యచరణను ప్రభుత్వం రూపొందించింది. అంతవరకు బాగానే వున్నా రాష్ట్రంలో 125పైగా ఎస్సీఎస్టీ భవనాలు శిధిల స్థితిలో వున్నాయి.వీటికి ఏలాంటి మౌళిక వసతుల కల్పన జరుగలేదు.రూ.40కోట్లతో రాష్ట్రంలోని 20 ప్రాంతాల్లో అంబేద్కర్ సామాజిక భవనాల నిర్మాణానికి ఫండ్ పరిధిలో నిర్ణయించారు. అయితే వీటికి స్థల సేకరణ,ఇతరంశాల విషయంలో స్పష్టతలేదు.13జిల్లా కేంద్రాల్లో ఒక్కొక్కటి రూ.1.35కోట్లు వినియోగంతో గిరిజన భవనాల నిర్మాణానికి దాదాపు రెండు నెలల కితం నిర్ణయం తీసుకున్నా,కార్యచరణ దిశలో తదనుగుణంగా ఎటువంటి చర్యలు చేపట్టలేదు.ఏలూరులో రూ.అయిదుకోట్లు అధ్యయన కేంద్ర నిర్మాణం కోసం వ్యయం చేయాల్సి వుంది. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగా 512 సామాజిక భవనాలను నిర్మించాలనే నిర్ణయం ఇంకా కాగితాలపైనే ఉంది.ఈ పరిస్థితుల నడుమ అనుకున్నరీతిలో సుస్థిర.సమ్మిళిత అభివృద్ధి నిధి పరిధి పథకాలు జరుగటంలేదంటున్నారు.2017-18 ఆర్థిక ప్రణాళికలో సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు రూ.454కోట్లు,ఉపాధి యూనిట్ల కోసం రూ.847 కోట్లు.ప్రీమెట్రిక్ ఉపకారవేతనాలకు రూ.80కోట్లు, పోస్టు మెట్రిక్ ఉపకారవేతనాలకోసం రూ.705 కోట్లు,ఎస్సీవర్గాల గృహాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు రూ.159 కోట్లు,కేంద్రీయ గురుకులపాఠశాలల కోసం రూ. 524కోట్లు కేటాయించారు.

ఎస్టీల స్వయం ఉపాధి కల్పనా యూనిట్ల కోసం రూ.252కోట్లు, విద్యాసంస్థల కోసం రూ.567కోట్లు, పోస్టు మెట్రిక్ ఉపకారవేతనాలకోసం రూ.201కోట్లు,ప్రీమెట్రిక్ ఉపకారవేతనాల కోసం రూ.40కోట్లు,విద్యుత్తుచార్జీల తిరిగి చెల్లింపుకోసం రూ.25కోట్లు కేటాయించారు.గిరిజన గురుకులాలకు రూ.227కోట్లు కేటాయించారు. అయితే ఈ నిధుల వినియోగంపై పలు సందేహాలను వ్యక్తమగుతున్నాయి.నిజానికి గత బడ్జెట్ కేటాయింపుకన్నా ఎకు వయినప్పటికి,ఆ ఆర్థిక ప్రణాళిక పరిధిలో 36శాతానికి పైగా నిధులు వ్యయం జరుగలేదు.

పలు హాస్టళ్ళ మరమ్మత్తులు, నూతన భవన నిర్మాణపనులు ఇంకా పూర్తికాని స్థితిలో వున్నాయి.విద్యాసంవత్సరం పూర్తయిన ప్రాథమిక,ప్రాథమికోన్నత,ఉన్నత విద్యాస్థాయి లోను,ఆపై విద్యాస్థాయిలోను విద్యార్థులకు ఉపకారవేతనాల బకాయిలను ఎసీస,ఎస్టీ సంక్షేమ శాఖలున్నాయి.ఎస్సీ.ఎస్టీ సస్టెయినబుల్, ఇంక్లూజివ్ దెవలఫ్మెంటు ఫండ్ నిధులను ఖచ్చితంగా వ్యయం చేసి,ఆయా వర్గాలకు ప్రయోజనం కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన,దళిత, గిరిజనసంఘాలు కోరుతున్నాం



శుక్రవారం తిరుమలలో వెంకన్న ఆలయంలో సింగపూర్‌మంత్రి షణ్ముగం

తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

శ్రీవారిని దర్శించుకున్న సింగపూర్‌మంత్రి షణ్ముగం

తిరుమల,జనవరి 26 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో దేశప్రజలు సుఖసంతోషాలతో వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు సింగపూర్‌మంత్రి షణ్ముగం తెలిపారు. శ్రీవారి దర్శనార్థం శుక్రవారం ఉదయం సింగపూర్‌మంత్రి షణ్ముగం,ఏపిమంత్రి నారాయణతో కలసి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు,ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు స్వామి వారితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేష వస్త్రాన్ని బహుకరించి చిత్రపటాన్ని అందించారు.

వారాంతపుసెలవులతో తిరుమల కిటకిట

శ్రీవారి దర్శనానికి 14గంటలు

తిరుమల,జనవరి 26 ప్రభాతవార్తప్రతినిధి: వారాంతపుసెలవులతో కలియుగవైకుంఠం ఏడుకొండలు శుక్రవారం సాయంత్రానికిభక్తజనసంద్రంగా మారింది. తిరుమలకు లక్షలమంది భక్తులు చేరుకోవడంతో మధ్యాహ్నం 12గంటలకు తిరుమలలో గదులు కేటాయించే పద్మావతిఅతిధిగృహం, సిఆర్‌వో, టిబి కౌంటర్ తదితర ప్రాంతాల్లో గదులుఖాళీలేవనే బోర్డులు పెట్టేశారు. గదులకోసం బారులుతీరారు. దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకొండకు చేరుకున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో శుక్రవారం సాయంత్రానికి వైకుంఠం-2లో అన్నికంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 14గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 38,118 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పెరిగినభక్తులతో తిరుమలకొండ కిటకిటలాడుతోంది. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో 2.47కోట్లు ఆదాయం చేకూరింది.





శుక్రవారం గణతంత్రదినోత్సవంలో జెఇఓ శ్రీనివాసరాజు

జాతీయనాయకుల స్ఫూర్తితో టిటిడి ఉద్యోగులు భక్తులకు సేవలు


గణతంత్రదినోత్సవంలో జెఇఓ శ్రీనివాసరాజు

తిరుమల,జనవరి 26 ప్రభాతవార్తప్రతినిధి: జాతీయనాయకుల స్ఫూర్తితో భవిష్యత్తులో భక్తులకు మరింత నాణ్యమైన సేవలందించి వారు సంతృప్తిచెందేలా పనిచేస్తామని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ఉద్ఘాటించారు. భక్తులకు టిటిడి అధికారులు,ఉద్యోగులు చక్కటి సేవలందిస్తున్నారని, భక్తుల సంతృప్తే ధ్యేయంగా టిటిడిలో మెరుగైన మార్పులుతీసుకువచ్చామని అన్నారు. 69వగణతంత్రదినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుమలలోని గోకులం అతిధిగృహంలో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెఇవో శ్రీనివాసరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతీయనాయకుల అకుంఠిదీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటివారిని టిటిడి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు సేవలందించాలని జెఇవో శ్రీనివాసరాజు ఉద్ఘాటించారు. భక్తుల సౌకర్యార్థం టిటిడి పలు చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులోనూ భక్తులకు నాణ్యమైన సేవలందించి ,మరిన్ని నూతన కార్యక్రమాలను అమలుచేస్తామని జెఇవో శ్రీనివాసరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయడిప్యూటీ ఇవో కోదండరామారావు, ఎస్ఇ 2 రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పర్యటన ప్రాంతాల్లో పవన్ పర్యటనలా?

సీమ జిల్లాలే టార్గెట్‌గా పర్యటన

అమరావతి,జనవరి26,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ జిల్లాలను టార్గెట్‌గా చేసుకొని పర్యటనలకు శ్రీకారం చుట్టడానికి శనివారం ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటి పర్యాయంగా అనంతపురం జిల్లాలో మూడురోజులపాటు పర్యటన చేయనున్నారు. గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పర్యటించిన సీమ జిల్లాలలోనే పవన్ పర్యటనలకు ప్రాముఖ్యత ఇవ్వనున్నట్లు తెలిసింది.జగన్ ప్రజాసంకల్ప పేరిట పాదయాత్రలను చేపట్టగా పవన్ చలోరే చలోరే చల్ అని శనివారం పర్యటించనున్నారు.పవన్ మూడు రోజులపాటు ధర్మవరం,పుట్టపర్తి,అనంతపురం,గుత్తి,కదిరి,తాడిపత్రి,రాప్తాడు నియోజకవర్గాల్లో పర్యటించడానికి ఆయన రూట్‌మ్యాప్ తయారుచేసుకొన్నారు. అయితే పవన్ కరువుయాత్ర పేరిట ఎన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తారో ఇంకా ఖచ్చితంగా తెలియడంలేదు.సీమ జిల్లాల వ్యాప్తంగా జనసేన పార్టీనేతలు కార్యకర్తలు,పవన్ అభిమానులు శుక్రవారం నుంచి జగన్ పర్యటనకు పెద్దఎత్తున తరలివెళ్ళారు.జగన్ పాదయాత్రలకు వచ్చిన జనాభాను మించి పవన్ పర్యటనకు కడప,కర్నూలు,చిత్తూరు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల నుంచేకాక అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాలనుంచి జనాలు తరలి పవన్



పర్యటించే ప్రాంతాలకు శుక్రవారం రాత్రికి రాత్రే చేరుకున్నారు.వైసీపీ నేతలు పవన్ పర్యటనపై ఆసక్తిగా తమ క్యాడర్ ద్వారా పవన్ పర్యటనలను ఆరాతీయనున్నారు.ఇదిలా ఉండగా వచ్చే ఎన్నికల్లో పవన్ అనంతపురం నుంచి బరిలో దిగుతారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో పవన్‌తన పుల్‌టైం రాజకీయాలలో రాష్ట్రంలో మొట్టమొదటి పర్యటనను అనంతపురం జిల్లానే ఎంపికతో ఈ పర్యటన ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొనింది.సంబంధిత ప్రాంతాలకు జనసేన రాష్ట్రనేతలు రెండురోజులుగా జిల్లాలో మకాం వేసి పవన్ పర్యటించే ప్రాంతాల్లో ఏర్పాట్లపై పర్యవేక్షిస్తున్నారు.అంతేకాక రాష్ట్రంలోనే పార్టీ కార్యాలయాల నిర్మాణంలో అనంతపురం గుత్తిరోడ్డులో పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.శనివారం అనంతపురంలో జరిగే సీమకరువుకు పరిష్కారమార్గాలపై చర్చించనున్నారు

రాజ్యాంగాన్ని పరిరక్షించుకొందాం

తమిళనాడు మాజీ ఎంపి తిరుమావలవన్

మదనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త : రాజ్యాంగాన్ని పరిరక్షించుకొందామంటూ తమిళనాడుకు చెందిన విడుదలై చిరుతల కక్షి(విసికె) పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపి తిరుమావలవన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మిషన్‌కాంపౌండ్‌లో భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ రక్షణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఎంపి తిరుమావలవన్ మాట్లా డుతూ దళితులపై దాడులు చేస్తే ఖబద్దార్ అంటూ బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం కోసం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాం గాన్ని రచించారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా శుక్రవారం జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్‌ను మరిచారన్నారు. దేశంలో పరిపాలన అస్థవ్యస్తంగా ఏర్పడిందన్నారు. దేశంలో అంబేద్కర్ కృషి వల్లే సామాజిక న్యాయం ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించింది ఆయన వ్యక్తిగతంకు కాదని అందరి అభ్యున్నతి కోసమేనన్నారు. ఈ అంశాన్ని మతవాదులు జీర్ణించుకోలేక తూట్లు పొడుస్తున్నారన్నారు. మతతత్వాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు.

పేరూరు, బిటిపి ప్రాజెక్టుల పేరుతో దోపిడి

రూ.1000 కోట్ల కుంభకోణం

వైఎస్సార్సీ రాప్తాడు సమన్వయకర్త ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి అనంతపురం జిల్లాలో చేపట్టదలచిన పేరూరు, బిటిపి ప్రాజెక్టుల పేరుతో పెద్దఎత్తున దోపిడికి అధికార పార్టీ తెరలేపిందని, దాదాపు వేయి కోట్ల రూపాయల మేర దుర్వినియోగం అయ్యే అవకాశాలు వున్నాయని వైకాపా రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. నీటి పారుదల శాఖలో క్రిందిస్థాయి నుండి పైస్థాయి దాక అందరికి సుపరిచితమైన పేరూరు, బిటిపిప్రాజెక్టుల పేరుతో సాగుతున్న భారీ కుంభకోణంగా ఆయన అభివర్ణించారు. తక్కువ ఖర్చుతో ఆరెండు ప్రాజెక్టులకు హంద్రీనీవా నీటిని తీసుకెళ్లవచ్చునని ఘంటాపథంగా తాము చెబుతున్నా, లెక్కలేని మరీ వివరిస్తున్నా.. పట్టించుకోకుండా అధికార తెలుగుదేశం పార్టీ ప్రజాధనాన్ని స్వాహా చేయడానికి తహతహలాడుతోందని ఆయన విమర్శించారు. శుక్రవారం జిల్లా వైకాపా కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వైకాపా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బోయ నరేంద్రబాబు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురుబ నాగిరెడ్డిలతో కలసి ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని పేరూరు ప్రాజెక్టుకు రూ.1147 కోట్లతో టెండర్లు పిలిచి చేజిక్కించుకోవాలని మంత్రి సునీతమ్మ గత మూడేళ్లుగా శతవిధాలా ప్రయత్నించిందన్నారు. ప్రస్తుతం దాదాపు రూ.800 కోట్లతో ప్రభుత్వం జిఓ జారీ చేసే విధంగా సునీతమ్మ సఫలం అయ్యిందన్నారు. ఈవిధంగా చూసినా రూ.300 కోట్ల రూపాయలు కాజేసేందుకు ముందుగానే ఎత్తుగడ వేసినట్లు ఎవరికైనా అర్థం అవుతుందన్నారు. హంద్రీనీవా ద్వారా పేరూరుకు నీళ్ల తీసుకెళ్లేందుకు కేవలం మడకశిర ప్రాంతంలోని తురకలాపట్నం వద్ద పెన్నానదిలోకి నీళ్ల వదిలితే నేరుగా పేరూరు డ్యాంకు చేరుతాయన్నారు. దీన్ని బట్టి నిధులే అవసరం లేకుండా హంద్రీనీవా ద్వారా ఈఏడాదే మంత్రి సునీతమ్మే నీళ్ల వదిలి, అక్కడే గంగపూజలు చేసి పేరుతెచ్చుకోవచ్చునని ఆయన సలహా ఇచ్చారు. ఈప్రతిపాదన అంగీకరించకపోతే ప్రభుత్వం ప్రస్తుతం జారీ చేసిన జిఓ ద్వారా 800 కోట్ల రూపాయల్లో కేవలం 200 కోట్లతోనే కాలువ పనులు చేసి హంద్రీనీవా నీటిని పేరూరు డ్యాంలోకి వదలవచ్చునన్నారు. ప్రభుత్వం జారీ చేసిన పేరూరు ప్రాజెక్టు జిఓలో సోమవాండ్లపల్లి, పుట్టకనుమల్లో రిజర్వాయర్లు అవసరమే లేదన్నారు. ఆరెండు చోట్ల రిజర్వాయర్లు నిర్మించకుండానే హంద్రీనీవా నీటిని పేరూరుకు తీసుకెళ్లవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవాండ్లపల్లి, పుట్టకనుమల రిజర్వాయర్లకు ఆయకట్టు ఎక్కడ వుందని ఆయన ప్రశ్నించారు. ఇదంతా లోపభూయిష్టంగా వుందని, కేవలం అధికార పార్టీ నేతల దోపిడి కోసం, కాలయాపన కోసమే ఈతతంగమంతా అంటూ ఆయన ధ్వజమెత్తారు. ఒక మాజీ ఎమ్మెల్యే సోదరుడికి రిజర్వాయర్ పనులు అప్పగించి భారీ ఎత్తున డబ్బు దండుకునేందుకే పరిటాల సునీతమ్మ ఈవ్యవహారం నడుపుతోందన్నారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు వదలాలని ఎన్నో ఏళ్లుగా పోరాడిందని తానైతే.. ఆప్రాజెక్టుకు రూపకర్తను తానే అని ప్రకాష్‌రెడ్డి చెప్పుకొచ్చారు. దివంగత నేత పరిటాల రవీంద్ర పేరూరు ప్రాజెక్టు కోసం ఎప్పుడు కృషి చేశాడు.? అసెంబ్లీలో దీనిపై ఒకసారైనా మాట్లాడారా..? అసెంబ్లీ రికార్డులను తిరగేయడంటూ ఆయన సవాల్ చేశారు. పరిటాల రవీంద్ర ఆశయం నెరవేరిందంటూ పేరూరు ప్రాజెక్టు జిఓ ద్వారా మంత్రి గొప్పలు చెప్పడం సరికాదని, వాస్తవ విషయాలు రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు, రైతులకు తెలుసునన్నారు. ఈవిషయంలో పేరూరు ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని, చర్చకు సిద్ధమా అంటూ సునీతమ్మ చేసిన సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామని, ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు తాను సిద్ధమని సైసవాల్ అన్నారు.. అప్పటికి ఇప్పటికి కొంత రేట్లు పెరిగాయని భావించినా వంద కోట్లు పెరిగే అవకాశం వుందని, అయితే అది కూడా 900 పైచిలుకు కోట్లతో టెండర్లు పిలవడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు.

కేంద్రమాజీ మంత్రి సాయిప్రతాప్ వైఎస్సార్సీ వైపు చూపు!

అమరావతి,జనవరి26,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,కాపునేత,కేంద్ర మాజీ మంత్రి ఎ.సాయిప్రతాప్ వైకాపా వైపు చూపుపెట్టినట్లు తెలిసింది.2014ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్‌కు దేశం అభ్యర్థిగా బరిలో దిగడానికి ప్రయత్నించి బిజెపి పొత్తులతో ఆస్థానం బిజెపి తరపున కేంద్రమాజీమంత్రి డి.పురందేశ్వరీ బరిలో దిగడంతో ఆయనకు పార్టీ టిక్కెట్టు లభించలేదు.ఆయన కాంగ్రెస్ తరుపున ఎంపిగా పోటీచేసి ఓటమికి గురై ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన తెదేపాలో చేరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆయన పాలనపై ప్రశంసలతో ముంచేత్తిపార్టీలో చేరారు.అయితే ఆయన దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్లాస్‌మేట్,ఆయన ఆత్మగా నేటికి కడపజిల్లా వాసులందరికీ తెలిసింది.సాయిప్రతాప్‌ను రాజంపేట పార్లమెంట్ బరిలో అప్పట్లో రాజశేఖరరెడ్డి తీసుకొని రావడం ఐదు పర్యాయాలు ఎంపికకు విశేషంగా కృషిచేశారు.గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పాలనలో ఎ.సాయిప్రతాప్‌కు కేంద్రమంత్రి పదవి దక్కేందుకు వైఎస్ కృషి ఫలించి సహాయమంత్రిగా కొనసాగారు.వైఎస్ మరణానంతరం సాయి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. అప్పట్లో వైఎస్ జగన్మోహనరెడ్డి వెంట నడవడానికి ప్రయత్నాలు కొనసాగాయి.జగన్ నుంచి నిర్దిష్టమైన హామీలభించక పోవడంతో సాయి సైకిలెక్కారు.ప్రస్తుతం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులలోను,పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్న దేశం నేతలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. రాముడు మంచి బాలుడు అనే తరహాలో సాయి వివాదరహితుడు అయితే ఏ నిర్ణయం తీసుకోలేదు.చివరికి ఆయన నాలుగుదశాబ్దాల రాజకీయ చరిత్రలో తనకంటూ



ఒక గ్రూపు ఏర్పాటుచేసుకొని కారణంగా ప్రస్తుతం ఆయన ఏరాజకీయ పార్టీలో ఉన్నా పెద్దగా పార్టీకి ఒరిగిందేమి లేదని ఆరోపణలున్నాయి.ఆయన తన వారసుడైన కూతురిభర్తను రాజకీయంగా తెరపైకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో విధిగా పాల్గొంటున్నా ఆయనను జిల్లాకు వచ్చే మంత్రులు పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.తాజాగా శుక్రవారం సాయిప్రతాప్ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టిన పాదయాత్రను ప్రశ్నించడం అందరికీ ఆశ్చర్యం కల్గిస్తోంది.అంతే కాకుండా జగన్ ఒక డైనమిక్ లీడరని,నిత్యం అయన ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నారని కితాబు ఇచ్చారు..ఇకసాయి అల్లుడ్ని రాజకీయ ఆరంగేట్రం చేయిస్తారని ప్రచారం జరుగుతోంది.సాయిప్రతాప్ జగన్ పాదయాత్రపై పొగడ్తలపై ఆపార్టీ జిల్లా అధిష్టానం ముఖ్యమంత్రిని కలసి సాయి వ్యవహారాన్ని వివరించనున్నట్లు తెలిసింది.అయితే సాయి కాపు సామాజిక వర్గంకు చెందిన నేత కావడంతో సాయిని పార్టీ అధిష్టానం పిలిపించి బుజ్జగిస్తారా? చర్యలు తీసుకుంటారా? అనే చర్చ కొనసాగుతుంది.సాయి కూడా దేనికైనా సిద్ధమే అనే విధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

విద్యుదాఘాతంలో ఇరువురు మృతి

బోరుబావి నుండి పైపులు తీస్తుండగా ఘటన

బత్తలపల్లి, అనంతపురం జిల్లా జనవరి 26 ప్రభాతవార్త పంటను కాపాడుకునేందుకు రైతులు కష్టపడుతుండగా ఆ కష్టం చేసే సమయంలో ఉన్నట్టుండి విద్యుత్ షాక్‌కు గురై మృతిచెండిన సంఘటన మండలంలోని మాల్యవంతం గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా బత్తలపలి మండలం మాల్యవంతం గ్రామానికి చెందిన పూజారి దాసరి రాముడి గ్రామంలోని కలికొండ సమీపంలో పిఏబిఆర్ కుడి కాలువ పక్కన తమకు వున్న రెండు ఎకరాల పోలంలో వరిపంట సాగుచేశాడు. వరిపంట సాగుకు బోరుబావి నుండి నీరు పెట్టాల్సి వుండగా ప్రభుత్వం నూతనంగా రైతులకు ఇస్తున్న మోటరును అమర్చేందుకు పాత మోటారు ఇవ్వాల్సి వుండడంతో కురబ దాసరి చంద్రశేఖర్(30) తాడిమర్రి మండలం ఏకపాదంపల్లికి చెందిన మెకానిక్ మధుసూదన్(34) సాయంతో బోరుబావిలోని పైపులను బయటకు తీస్తున్నాడు. మూడు పైపులు బయటకు తీసిన అనంతరం నాలుగవ పైపు తీస్తుండగా బరువు ఎక్కువై పక్కకు వాలిందన్నారు. వాలిన పైపు సరాసరి బోరుబావికి 15 అడుగుల ఎత్తులో వున్న 11కేవి కరెంటు తీగలపై పడిందన్నారు. దీంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించి రైతు శేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మెకానిక్ మధుసూదన్ తీవ్ర అస్వస్థతతో వుండగా బత్తలపల్లిలోని ఆర్డీటి ఆసుపత్రికి తరలించేలోగానే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతిచెందిన చంద్రశేఖర్‌కు భార్య సరస్వతితో పాటు ఇద్దరు కుమారులు వున్నట్లు తెలిపారు. మృతుడు మధుసూదన్‌కు భార్య మంజులతో పాటు కుమారుడు, కుమార్తె వున్నారు. బోరుబావి పైపులు విద్యుత్ లైనుపై పడగానే నిప్పురవ్వలు వెలువడ్డాయి. పక్కనే పొలాలలో వున్న రంగనాథ్, క్రిష్ణ, ఓసూరప్ప, బాలు తదితరులు హుటాహుటిన చేరుకుని దాసరి రాముడి జుట్టు పట్టుకుని పక్కకు లాగడంతో ప్రాణాపాయం తప్పి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. బోరుబావి వద్దనే రైతు చంద్రశేఖర్ కాళ్లు, చేతులు కాలి విగతజీవిగా పడిపోయాడు. బోరుబావి పక్కనే వరి పొలం వుండడం అందులో నీరు వుండడంతో ప్రమాదం నుండి బయటపడలేక మృతువాతపడ్డారు. విషయం తెలిసిన వెంటనే రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఉన్నతాధికారులకు నివేధించారు. సంఘటనా స్థలానికి సిఐ శివరాముడు, ఎస్ఐ హారూన్‌బాషా తన సిబ్బందితో చేరుకుని వివరాలు సేకరించారు.

కిడాంబి శ్రీకాంత్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి, జనవరి26 ప్రభాతవార్త: ఏపీకి చెందిన ప్రముఖ క్రీడాకారుడు కిడాండి శ్రీకాంత్‌కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఫోన్‌లో శ్రీకాంత్‌తో మాట్లాడి అభినందనలు తెలియజేశారు. ఉన్నతిశిఖరాలు అధిరోహించిన శ్రీకాంత్ రాష్ట్రంలోని క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచడాని కొనియాడారు. యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న కిడాంబి శ్రీకాంత్‌కు దేశంలో అత్యుతన్న పురస్కారం దక్కడం రాష్ట్రానికే గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు.

అప్పన్న స్వామికి తలనీలాల ఆదాయం రూ.4.50కోట్లు

అడివివరం (విశాఖపట్నం), జనవరి 26, ప్రభాతవార్త: సింహాచల శ్రీవరాహాలక్ష్మీనృసింహస్వామి వారికి మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన తలనీలాలకు సంబంధించి దేవస్థానం అధికారులు సింహగిరిపై వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాట ద్వారా 4కోట్ల 50లక్షలు 27వేలు ఆదాయంగా లభించింది. ఈ వేలంపాటల్లో గుప్తా ఎంటర్‌ప్రైజెస్ ఇండియన్ హెయిర్స్, శ్రీనివాస హెయిర్స్ గుత్తేదారులు పాల్గొన్నారు. వీరిలో అత్యధిక ధరకు గుప్తా ఎంటర్ ప్రైజెస్ ఏలూరు హక్కును దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవకుమార్, డిఈ మల్లేశ్వరరావు, ఏఈఓ ఆర్.వి.వి.ఎస్.ప్రసాద్, పర్యవేక్షకులు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పజల్లో చర్చకు వెళ్దాం.. సిద్ధమా

మంత్రి సునీత సవాల్..?

రాప్తాడు, అనంతపురం జిల్లా జనవరి 26 ప్రభాతవార్త: పేరూరు డ్యాంకు సాగునీరు రావని ప్రజల్లో నాటుకుపోయిన గట్టి నమ్మకాన్ని పటాపంచలు చేసి రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండల శివారు గ్రామాల రైతులకు సాగునీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చంద్రబాబునాయుడు నాయకత్వంలో రూ.803కోట్లు విడుదల చేయించి త్వరలో పనులు చేపట్టి ప్రజల కలలను సాకారం చేయనున్నామని దీన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్షపార్టీ నేత తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నోటికొచ్చిన మాట్లాడుతున్నారని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత మండిపడ్డారు. అనంతపురం జిల్లా రామగిరి మండల కేంద్రంలోని అతిథి భవనంలో మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి దేవినేని, ఎమ్మెల్యే బాలకృష్ణలపై చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు.

కొత్త చట్టం అమలైతేనే రోడ్లకు భద్రత

2008 నుంచి దేశంలో రోడ్డుప్రమాదాల వల్ల 55000 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఒక్క 2016లోనే రోడ్డుప్రమాదాల్లో 7 శాతం 18 ఏళ్లలోపు పిల్లలను బలిగొన్న దుర్ఘటనలే జరిగాయి.వాహనాల్లో పిల్లలప్రమాదాలను నియంత్రించే వ్యవస్థను వినియోగిస్తే 70 శాతం వరకు పసిపిల్లల ప్రమాదాలను 54 నుంచి 80 శాతం వరకు చిన్న పిల్లల ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచిస్తోంది.



రోడ్డుభద్రత నూతన చట్టం గత నాలుగేళ్లుగా చర్చల్లో నే మూలుగుతో ంది. మోటారు వాహనాల (సవరణ)బిల్లును 2017లో లోక్ సభలో ప్రవేశపెట్టినా ఇంకా రాజ్యసభలో ప్రవేశపెట్ట లేదు. రాజ్యసభ దీన్ని ఆమోదిస్తే ప్రస్తుతం అమలులో ఉన్న చట్టానికి బదులు విస్తృత సవరణలు, సంస్కరణలతో కూడిన రోడ్డుభద్రత చట్టం అమలు లోకి వస్తుంది. మోటారు వాహనాల చట్టం 1988 నాటిది. ఇప్పుడు దీనికి సవరణలు చేశారు. ఇది అమలులోకి వస్తే డ్రయివింగ్ లైసెన్సుల జారీ విధానం, పిల్లల సంరక్షణ, రోడ్డుపై నడిచే బాటసారులకు భద్రత, పెనాల్టీలు విధించడంలో మార్పులు క్రమబ ద్ధీకరణ తదితర అంశాలు ప్రాధాన్యంలోకి వస్తాయి. రోడ్డు భద్రత నిర్వహణ సమర్థవంతంగా ఉండడానికి వ్యవస్థాపరమైన పటిష్టమైన సమాచార వ్యవస్థ తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్ఒ) సూచించింది. ఈ సమాచార వ్యవ స్థలో డ్రయివర్ల నిర్వహణ, వ్యక్తిగత సమర్థత, లైసెన్సుల రకాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన రికార్డు, ఇవన్నీ ఇమిడి ఉంటాయి. భారత్‌లోని డ్ర యివింగ్ లైసెన్సు విధానంలో నియంత్రణ, సమ ర్థత బట్టి డ్రయివర్ల సంఖ్యలో వడపోత జరుగుతుంది. ప్రస్తుతం ఈ ప్రకియ ఎక్కువగా సిబ్బంది చేతుల మీదుగానే జరుగుతుంది. అయినా ఏటా కోటికి పైగా లైసెన్సులు జారీ అవుతున్నాయి. అయితే ఇందులో సిబ్బంది చేసే పనుల్లో అసమర్థత ఎక్కువగా చోటు చేసుకొంటోంది. నిర్ణయించిన విధానాల ప్రకారం తనిఖీలు లేకుండా, తులనాత్మకంగా వ్యవహారించకుండా కొన్ని లక్షల లైసెన్సులు ఇష్టానుసారంగా జారీ చేస్తున్నారు. కేంద్రీకృత నమోదు వ్యవస్థ లేకపోవడంతో వివిధ రాష్ట్రాలకు సంబంధించి బహుళ సంఖ్యలో ఒకే వ్యక్తికి లైసెన్సులు జారీ అవుతున్నాయి. లైసెన్సుల నేరాలపై అక్రమ పెనాల్టీలు విధించడం వల్ల డ్రయివర్లు అదే పనిగా తప్పులు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పుడు ఈ పొరపాట్లు ఏవీ జరగడానికి వీలు లేకుండా కొత్త బిల్లు లో నిబంధనలు రూపొందించారు. ముఖ్యంగా లైసెన్సింగ్ విధానానికి సాంకేతిక ప్రక్రియను అమలు చేస్తున్నారు. డ్రయివర్ల లైసెన్సింగ్ వ్యవస్థలో డిజిటల్ విధానం, క్రమబద్ధీకరణ, కేంద్రీకృతం చేస్తారు. దీనివల్ల డ్రయివర్ తో అనుసంధానం సులువుగా ఏర్పడి సమర్థతను పారదర్శకంగా అంచనా వేయడానికి, వడపోత విధానాన్ని అనుసరించడానికి, వీలవుతుంది. ట్రాఫిక్ నిబం ధనలను సమర్థ వంతంగా పర్యవేక్షించడానికి డిజి టలైజేషన్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. కేరళలో ప్రస్తుతం ఎల క్ట్రానిక్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఆ రాష్ట్రంలో రహదారి భద్రత పై నిఘా వ్యవస్థ ను, రవాణా నియంత్రణ విధానాలను ఆనుసరిస్తు న్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా అత్యంత వేగంతో వాహనాన్ని నడిపినా వెంటనే పసిగట్టి ఆటోమేటిక్ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థ ను అమలులోకి తెచ్చారు ఇప్పుడు కొత్త బిల్లు అమలులోకి వస్తే ఇతర రాష్ట్రాల్లో కూడా డిజిటల్ సిస్టమ్ వస్తుంది. 2008 నుంచి దేశంలో రోడ్డుప్రమాదాల వల్ల 55000 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఒక్క 2016లోనే రోడ్డుప్రమాదాల్లో 7 శాతం 18 ఏళ్లలోపు పిల్లలను బలిగొన్న దుర్ఘటనలే జరిగాయి. వాహనాల్లో పిల్లలప్రమాదాలను నియంత్రించే వ్యవస్థను వినియోగిస్తే 70 శాతం వరకు పసిపిల్లల ప్రమాదాలను 54 నుంచి 80 శాతం వరకు చిన్న పిల్లల ప్రమాదాలను ఆరికట్టవచ్చని ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచిస్తోంది. అయితే ప్రస్తుత చట్టంలో ఈ అంశం లేదు. ఇప్పుడు ఈ లోటు మొదటి సారి కొత్త బిల్లులో తీరనుంది. నాలుగేళ్ల వయస్సు దాటిన పిల్లలు ఎవరైనా డ్రయివింగ్ లో ఉన్నా లేదా ప్రయాణి స్తున్నా లేదా ద్విచక్రవాహనం పై వెనుక కూర్చుని వెళ్తున్నా సరే ఆ యా వాహనాలకు రక్షణగా హెడ్ గేర్ తప్పని సరిగా ఉపయోగించాలన్న నిబంధన కొత్త బిల్లులో చేర్చారు. దీని వల్ల పిల్లలను వాహనాలపై సురక్షితంగా చేర్చడానికి వీలవుతుంద ని ప్రతిపాదించారు. అదే విధంగా సేఫ్టీ బెల్టులు, పిల్లల రక్షణ పరికరాలు 14 ఏళ్ల లోపు పిల్లలు తప్పని సరిగా వినియోగించాలని బిల్లులో నిబంధన లు పాటించకుండా పిల్లల ను తీసుకువెళ్తున్న తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు వెయ్యి రూపాయలు జరిమానా భరించ వలసి వస్తుంది. జరిమానాలు అతిస్వల్పంగా ఉండడం వల్ల వాహనాదారులు తమ ఇష్టానుసారంగా ఎలాంటి భద్రత లేకుండా వాహనాలు నడుపుతూ ఘోరమైన ప్రమాదాలకు బలవుతున్నారు. ఇప్పుడు ఈ కొత్త బిల్లులో జరిమానాలను మరింత కఠినం చేయనున్నారు. ఉదాహరణకు డ్రంక్ డ్రయివింగ్ నేరానికి మొదటి సారి పెనాల్టీ రూ.10.000, రెండవసారి నేరానికి 15000 వంతున పెంచారు. హెల్మెట్లు , సీటుబెల్టులు ఉపయోగించక పోతే రూ 100 నుంచి ర.1000 కు పెనాల్టీ పెంచారు. 2020 నాటికి రోడ్డు ప్రమాదాలను సగానికి సగం తగ్గించాలని భారత దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇది సాధించాలంటే పాత చట్టాలను పట్టుకుని వేలాడితే ఎలాంటి ప్రయోజనం ఉండదు. సవరణలతో కూడిన సమర్థమయిన నిబంధనల తో కొత్త చట్టం అమలు లోకి వెంటనే రావలసి ఉంది. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈ నెలాఖరులోగా రోడ్డు భద్రత ప్రణాళికలను పటిష్టంగా అమలులోకి తేవాల్సి ఉంది.

-వార్తా రీసెర్చ్ డెస్క్

హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టుపై సమీక్ష



శుక్రవారం ఢిల్లీ మెట్రోరైల్ నిపుణులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి 26 ప్రభాతవార్త:హైదరాబాద్ మెట్రోరైల్ రెండోదశ ప్రాజెక్టుపనులు స్పీడందుకుంటున్నాయి. ఇందుకోసం రెండోదశ ప్రాజెక్టును చేపట్టేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఢిల్లీ మెట్రోరైల్ కార్పొరేషన్‌కు సమగ్ర నివేదిక ఇవ్వాలని బాధ్యతలు అప్పగించారు. నగరానికి డిఎంఆర్ నిపుణులు గడచిన రెండురోజులుగా వచ్చి ఇందుకు సంబంధించిన పనులు చేపట్టారు. హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండి ఎన్‌విఎస్‌రెడ్డి ఈ నిపుణులతోకలిసి హెచ్‌ఎంఆర్‌ఎల్ సీనియర్ ఇంజనీర్లు వివిధ కారిడార్లలో పర్యటించి పరిశీలించారు. వివిధ కారిడార్లలో పర్యటించిన అనంతరం మెట్రోరైల్ భవన్‌లో జరిగిన సమీక్షలో ఆర్థికంగా వనరుల లభ్యతమైనేమెట్రో రెండోదశ ప్రాజెక్టు ఆధారపడి ఉందని అన్నారు. మొదటిదశలో వచ్చే రాబడులు ఆధారంగానే కాకుండా కొత్తకొత్త ఆలోచనలు పంచుకుని వ్యయం తగ్గించేందుకు కసరత్తులు జరగాలని అన్నారు. ఇందుకుసంబం ధించి రాబడులు దండిగా వచ్చే కారిడార్లను విస్తృతంగా తనిఖీచేసిన తర్వాత డిఎంఆర్‌సి నిపు ణులకు రెండోదశ రూట్లను గరిష్టస్థాయి రవాణా డిమాండ్ ఉన్నవాటినే చేపట్టాలని సూచించారు. మొదట దశలో ఉన్న లోపాలను భర్తీచేసుకుంటూ మెట్రో మొదటిదశ రూట్లను సైతం రెండోదశకు అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఉన్నరైలు, బస్సు వ్యవస్థలు,ఎయిర్‌పోర్టు కనెక్టివిటీని సైతం పెంచాలని అన్నారు. ప్రభుత్వ, బహిరంగస్థలాల లభ్యత కూడా వీటిలో కీలకమైన సమస్యగా నిలిచింది. ఇక స్టేషన్లు, డిపోట్లు రెండో దశ ఏర్పాటులో మరింతగా అప్రమత్తంగా ఉండాలని మెట్రోరైల్ ఎండి డిఎంఆర్‌సి నిపుణులకు సూచించారు. ఇక సమగ్ర నివేదిక తయారీలోభాగంగా రెండోదశలో ట్రాఫిక్, రవాణా సర్వేలు, ప్రత్యామ్నాయ రూట్లు, అందుబాటులోని ప్రామాణిక మ్యాప్ ల ఆధారంగా ర్వేచేయాలి. ఇక మెట్రోరైళ్ల రైడరషిప్ పెంపు అధ్యయనం, మెట్రోమొదటిదశతో రెండోదశను అనుసంధానం చేయడం, ప్రస్తుతం ఉన్న రైలు, ఎంఎంటిఎస్,బస్‌వ్యవస్థలను రెండోదశకు అనుసంధానించడం కూడా కీలకమని ఎండి ఢిల్లీ మెట్రోరైల్ నిపుణులకు సూచించారు. అలాగే పాదచారులకు సౌకర్యాలు, ఫీడర్ బస్ సర్వీసులు, క్షేత్రస్థాయి లో సర్వేలు నిర్వహించి అలైన్‌మెంట్ల కోసం టోపోషీట్లు తయారీ, రెండోదశకు అవసరమైన భూమి గుర్తింపు, రైల్వేస్టేసన్లు, డిపోలు, విద్యుత్ ఇన్‌స్టాలేషన్లకు అవసరమైన స్థలసేకరణ జరగాలిస ఉంది. ఇక రైట్ అలైన్‌మెంట్‌కోసం జియోమెట్రిక్ డిజైన్ అమలుచేయాలని, కొత్తగా రెండోదశలో మెట్రోస్టేషన్లను గుర్తించాలని హైదరాబాద్‌మెట్రోరైల్ ఇంజనీర్లు డిఎంఆర్‌సికి నివేదిక ఇచ్చారు. ఇక టెక్నాలజీ ఎంపిక విద్యుత్, సిగ్నలింగ్‌వ్యవస్థ,కోచ్‌లు, ట్రాక్ వంటి వాటికి కొత్త సాంకేతికపరిజ్ఞానం, సెక్యూరిటీ అంశాలు, నిర్మాణ వ్యయంఅంచనా, నిర్వహణ ఖర్చులు వంటి వాటిపైసమగ్ర నివేదికలు ఇవ్వాలని డిఎంఆర్‌సి నిపుణులను హెచ్‌ఎంఆర్‌కోరింది. డిఎంఆర్‌సి ఎండి ఎస్‌డిశర్మ, ఛీఫ్ ఇంజనీర్లు డివిఎస్‌రాజు, లక్ష్మణ్, పంచం, ఎస్ఇలు విష్ణువర్ధన్‌రెడ్డి, వనోద్‌కుమార్, రాజేశ్వర్, డిసిపి బాలకృష్ణ ఇతర సీనియర్ ఇంజనీర్లు, హెచ్‌ఎంఆర్‌ఎల్, డిఎంఆర్‌సి నిపుణులు పాల్గొన్నారు.



శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లోచాడ వెంకటరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్న తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు

గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చాడకు విజ్ఞప్తి

తెలంగాణ గౌడ సంఘం

సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కరం కోసం కృషి చేయాలని తెలంగాణ గౌడ సంఘం సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యదర్శి చాడ వెంకటరెడ్డికి సంఘం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లె లక్ష్మణరావుగౌడ్, కేశం నాగరాజ్‌గౌడ్, కార్యదర్శి గూడ ఐలయ్యగౌడ్, బోమ్మగాని ప్రభాకర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గౌడ్ కులస్తులు క్రియాశీలక పాత్రను పోషించారని ప్రభుత్వం జంటనగారాలలో కల్లుదుకాణాలను తెరిపించినట్లుగా చూపించి అన్ని జిల్లాల్లో గీత సహకార సంఘాలకు సంబంధించిన కల్లు దుకాణాలపై ఒక పథకం ప్రకారం రాష్ట్ర స్థాయి అధికారిని నియమించి చట్టాలను తమ చుట్టాలుగా చేసుకుని కల్లు దుకాణాలపై ఎక్స్ఐజ్ అధికారులతో దాడులు చేయించి కల్తి నేపాన్ని అపాదించి, ఎక్స్ఐజ్ స్టేషన్‌లలోకి కార్మికులను తీసు కువచ్చి శారీరకంగా, మానసికంగా హింసలకు గురిచేసి భయభ్రాంతులు చేస్తున్నదని, అంతేకాకుండా కోర్టుల చుట్టూ తిప్పుతు న్నదని ఆరోపించారు. కల్లును సమూలం గా నిషేదించాలనే కుట్రతో బ్రాంచి, విస్కి, బీరు తదితర మనిషికి హాని కలిగించే మత్తు పానీయాలను అధిక మొత్తంలో ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పెంచుకుంటున్న దన్నారు. ఇలాంటి తరుణంలో తమ సమ స్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు చాడ వెంకటరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘంనాయకులుమారగొని ప్రవీ ణ్‌కుమార్‌గౌడ్, హారిచరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటగాళ్లతో క్రీడా సంఘాల చెలగాటం

-దశాబ్దాలుగా అవాంతరాలే

-ఒలింపిక్ సంఘంలో స్తబ్దత

-పైరవీకారులదే పై చేయి

తిరుపతి,జనవరి26ప్రభాతవార్త:క్రీడాసంఘాల్లో కీచులాట సృతిమించడంతో ఆట గాళ్ల పాలిట శాపంగా మారుతోంది. పలు క్రీడా సంఘాలు విభేదాలతో రోడ్డుకెక్కి విమర్శల పాలవుతున్నాయి. తాజాగా రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఇందుకు అద్దం పడుతోంది. రాష్ట్రం విడిపోవంతో క్రీడా సంఘాల్లో చీలికలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఏ సంఘాన్ని పరికించినా అంతర్గత విభేదాలు భగ్గు మంటున్నాయి. రాష్ట్ర విభన నేపథ్యంలో ఒలింపిక్ సంఘం మొదలుకుని నిన్నటి ఫుట్‌బాల్ సంఘం వరకు చీలకలు నిత్యకృత్యమయ్యాయి. ఈనేపథ్యంలో క్రీడాసంఘాల కుమ్ములాటల్లో ఆటగాళ్లు సమిధలవుతున్నారు. ఎటు పాలుపోక సతమతమై నిరాశకు గురవుతున్నారు.

క్రీడా సంఘాలపై అజమాయిషీ లేకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారయ్యాయి. చివరికి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కూడా చేతులెత్తేసే పరిస్థితి ఏర్ప డింది. దీన్ని బట్టి క్రీడా సంఘాల ఆధిపత్యం ఏ స్థాయిలో వుందో ఇట్టే అవగతమవుతోంది. ఫుట్‌బా ల్ పంచాయితీ రాష్ట్ర క్రీడల మంత్రిత్వ శాఖ ప్రత్యే క ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం దాకా వెళ్లింది. కలిసి పనిచేయాని ఆయన చేసిన సూచన ఏమాత్రం ప్రభావం చూపలేక పోయింది. దీంతో ఆయన కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిని ఎదుర్కొన్నారు. తాజా పరిస్థితులు ఒక్క సారి పరిశీలిస్తే రాష్ట్ర క్రీడా సంఘాల్లో అంతర్గత విభేదాలు కోకొల్లలు వెలుగు చూస్తున్నాయి. ఒకటా రెండా పదుల సంఖ్యలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం విశేషం.

దశాబ్దాల తరబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్ సంఘం అడుగడుగునా అవాంతరాలను ఎదుర్కొంది. రెండు దశాబ్దాల పాటు జాతీయ పోటీల్లో రాష్ట్ర జట్ల ప్రాతినిధ్యం లేకపోవడంతో క్రీడాకారులు తీవ్రంగా నష్టపోయారు. ఆటపై ఆసక్తి ఉన్నప్పటికీ ప్రతికూల అంశాలు ఎదురు కావడంతో ఇతర క్రీడల వైపు కొం త మంది దృష్టి సారిస్తే, మరి కొంత మంది పొరు గు రాష్ట్రాలకు తరలి వెళ్లారు. కోర్టుల చుట్టు తిరగ లేక ఉమ్మడి రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శిగా వ్యవహరించిన నాగరాజ పదవినుంచి తప్పుకు న్నారు. అధ్యక్షుడిగా టిజి వెంకటేష్ కొన్నేళ్ల పాటు పోరాటం సాగించి అలసి పోయారు.

విభేదాలు తారా స్థాయికి చేరుకోవడంతో విసిగి వేశారి పోయారు. ఈనేపథ్యంలో రాష్ట్రం విడిపోవడంతో కాస్తా ఊరట లభించింద నుకున్నారు. ఇక్కడ మళ్లీ అవే సంఘటనలు పునరావృ తం కావడంతో ఫుట్‌బాల్ సంఘం విమర్శల పాలైంది. అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణ ఒక వర్గానికి, కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసులు ఇంకో వర్గానికి నేతృత్వం వహించి పోటాబోటీగా టోర్నీలు నిర్వహించడంతో క్రీడాకా రులు నిశ్చేష్టులయ్యారు. ఎక్కడ పాల్గొనాలో అంతు పట్టక కొంతమంది తటస్తంగా వుండి పోయారు. దీంతో ఫుట్‌బాల్ క్రీడాకారుల భవిషత్ ప్రశ్నార్థకంగా మారుతోంది. :ఇదిలావుండగా క్రీడా సంఘాలకు తలమానికంగా నిలవాల్సిన రాష్ట్ర ఒలింపిక్ సంఘంలో మూడేళ్లుగా స్తబ్దత నెలకుంది. రెండుగా చీలిపోయిన ఆ సంఘం కోర్టుల చుట్టు తిరుగుతోంది. దీంతో వివిధ క్రీడా సంఘాల్లో నెల కున్న అంతర్గత విభేదాలు పరాకాష్టకు చేరి రెండు ముక్కలయ్యాయి. రెండు దశాబ్దాల నుంచి ఈ పరం పర కొనసాగుతున్నా చోద్యం చూస్తున్నారు. రాష్ట్ర హాకీ సంఘంలో ఒక వెలుగు వెలిగి అక్కడ విభేదిం చి మహిళా హాకీ సంఘానికి పురుడు పోసి చివరకు అక్కడి నుంచి ప్రసన్నకుమార్‌రెడ్డి నిష్క్రమిం చాడు. ఆ తరువాత స్కేటింగ్, స్విమ్మింగ్ అంటు కొన్నేళ్లు కాలం వెళ్లదీసిన ఆయన ప్రస్తుతం లాన్‌టె న్నిస్ గూటికి చేరాడు.

కబడ్డీనే ప్రాణంగా తన ఉద్యోగాన్ని పణంగా పెట్టిన ఆ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి కెపి రావు రాజకీయాలు తట్టు కోలేక వేరు కుంపటి పెట్టాల్సి వచ్చింది. దీంతో తొలి సారిగా దేశంలో బీచ్ కబడ్డీకి బీజం పడిదింది. కాల క్రమేణ అది కూడా పురుషుల సమాఖ్యలో విలీనమై పోయింది. ఇవి మచ్చుకు మాత్రమే కాని ఇలాంటి సంఘటనలు ఇతర సంఘాల్లో సైతం వున్నాయి. లాన్‌టెన్నిస్ సంఘంలో కీలక పదవిలో వుండి అక్కడ పొసగక పోవడంతో ఎస్.దుర్గా కుమార్ ప్రత్యామ్నాయంగా రాష్ట్ర టెన్నిస్ సర్క్యూట్ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆ సంఘం నేతృత్వంలో తిరుపతి వేదికగా శుక్రవారం నుంచి ర్యాంకింగ్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఇక వెయిట్ లిఫ్టింగ్ సంఘంలో నెలకున్న విభేదాలతో పవర్ లిఫ్టింగ్ సంఘం ఆవిర్భవించింది. ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో వెలుగుచూన్నాయి.

కాగా, పదవుల కోసం కొందరు, పైరవీల కోసం మరికొందరు సంఘాల్లో ఆదిపత్యం చెలాయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా యి. మరి కొందరైతే కేవలం స్వలాభం కోసం సంఘాలను ఏర్పాటు చేసి ఆటగాళ్ల భవిషత్‌ను తుంగలో తొక్కేస్తూ విమర్శలెదుర్కొంటున్నారు.

ప్రభుత్వం క్రీడా సంఘాలకు కేటాయిస్తున్న నిధులను ఆపేస్తే దారికి వచ్చే అవకాశాలు ఎక్కువగా వున్నాయని శాప్ అధికారులు పేర్కొంటున్నారు. నిర్ధిష్టమైన నిబంధనలను ప్రవేశపెట్టి కాలపరిమితిని విధిస్తే గాడిలో పడతాయని అభిప్రాయ పడుతున్నారు.

చెక్కులతో చిక్కులు

పెట్టుబడి సాయానికి సమస్యలు

ఒకే సారి 70 లక్షల చెక్కులే సమస్య

ముద్రిస్తే మరో మూడున్నర కోట్ల భారం

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:రైతు పెట్టుబడి పథకం కింద చెక్కులు ఇస్తే ప్రభుత్వం సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ 2018 సీజను నుండి పెట్టుబడి పథకాన్ని అమలు చేయనుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చెక్కులను ఇవ్వాలని నిర్ణయించింది. ప్రతీ రైతుకు ఎకరానికి నాలుగు వేల రూపాయల చొప్పున ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు 8 వేల రూపాయలను చెక్కుల రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. మరి చెక్కులుగా ఇస్తే ప్రభుత్వంపై ఏడాదికి దాదాపు మరో మూడున్నర కోట్ల రూపాయల మేర అదనపు భారం కానుంది. ఇప్పటికే పెట్టుబడి పథకం కింద ఒక పంటకు సుమారు 6 వేల కోట్ల రూపాయల మేర ప్రభుత్వంపై భారం పడనుందని అధికారవర్గాల అంచనా. ఈ మొత్తాన్ని రైతులకు చెక్కులుగా ఇస్తే తెలంగాణ ప్రభుత్వం సమస్యలను ఎదుర్కొవాల్సిన తప్పని సరి పరిస్థితి ఎదురవుతోంది. ఏకబిగిన కావాల్సిన 70 లక్షల చెక్కులు సాధ్యం కాదంటూ బ్యాంకులు తేల్చిచెప్పడంతో ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయలన్న నిశ్చయానికి వచ్చినట్లు తెలియవచ్చింది. వినియోగదారులకు చెక్కులు కావాలంటే బ్యాంకుల్లో కొన్నింటిని ఉచితంగా ఇస్తారు. అదనంగా కావాలంటే కొంత సొమ్మును చెల్లిస్తే మరిన్ని చెక్కులు ఇస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సరిగ్గా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. రైతు పెట్టుబడి పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఒకేసారి 70 లక్షల చెక్కులు అవసరమయ్యాయి. అయితే ఒకేసారి అన్ని చెక్కులు సమకూర్చడం తమ వల్ల కాదని బ్యాంకులు చేతులెత్తేశాయి. కేంద్రప్రభుత్వంతో మాట్లాడుకుని ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలని బ్యాంకులు కుండబద్దలు కొట్టినట్లు చెప్పడంతో చెక్కులు కావాలంటూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే చెక్కులను ప్రత్యేకంగా ముద్రిస్తారు. అలా ముద్రించి ఇచ్చిన చెక్కులను రాష్ట్రంలో బ్యాంకులకు అందచేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. ఆ తర్వాత వాటిపై రైతుల వివరాలను, పెట్టుబడి సాయం సొమ్మును నమోదు చేసి అందచేస్తారు. ఖరీఫ్ నుండి అమలు చేసే ఈ పథకం కింద రైతులకులు చెక్కులు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉప సంఘం చేసిన సూచనలతో ముఖ్యమంత్రి ఇందుకు సుముఖత వ్యక్తం చేశారు. కాగా తాజా లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతు ఖాతాలు 71.75 లక్షలు ఉన్నాయి. ఇలా చూసినా రైతుల సంఖ్య అటు ఇటుగా 70 లక్షల వరకూ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అంతమంది రైతులకు చెక్కులు ఇవ్వాలంటే వాటిని ఇచ్చేందుకు అయ్యే ఖరు ్చను రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. రైతులైన వినియోగదారులకు 30 చెక్కులను ఉచితంగా ఇస్తారు. అంతకంటే ఎక్కువ కావాలంటే ఒక్కో చెక్కును 2.50 రూపాయల నుండి ఐదు రూపాయల వరకూ వసూలు చేస్తారు. ఆ ప్రకారం 70 లక్షల చెక్కులకు సుమారు 2 కోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని అధికారులు లెక్కలు కడుతున్నారు. రబీ సీజనుకు కూడా అప్పటి అవసరంను బట్టి మళ్లీ చెక్కులను ముద్రించుకోవాల్సి ఉంటుంది.

కాగా ఒకేసారి 70 లక్షల చెక్కులు ముద్రించడం సాధ్యమయ్యే పని కాదని అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. కాబట్టి వినియోగదారులకు తమకు చెక్కులు కావాలంటే బ్యాంకులు ఇండెంట్ పెట్టి సమయం ఇస్తాయి. ఆ మేరకు ఇన్ని లక్షల చెక్కుల ముద్రణకు కనీసం రెండు నెలల సమయం అయినా తీసుకుంటుంది. అంటే ప్రభుత్వం కేంద్రం నుండి అనుమతి తీసుకుని ముద్రణకు ఆర్డ ర్ ఇస్తే దాదాపు మార్చి నెల వరకూ సమయం పడుతుంది. అందుకే చెక్కుల ప్రక్రియను వేగవంతం చేయాలని సర్కార్ నిర్ణయిగా అధికారులు చెబుతున్నారు. కాగా రాష్ట్రంలో రైతు పెట్టుబడి పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ఈనెల రెండో వారంలో అభిప్రాయ సేకరణ చేసింది. ఇందులో మెజార్టీ రైతులు చెక్కులను ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలోని 30 జిల్లాలకు చెందిన 551 మండలాల్లోని 624 గ్రామాల్లో పంట పెట్టుబడి పథకంపై సర్వే పేరుతో రైతుల అభిప్రాయాలను సేకరించింది. పెట్టుబడి సహకారాన్ని ఏ రూపంలో అందిస్తే బాగుంటుందని రైతులను ప్రశ్నిస్తే భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే చెక్కుల ద్వారా అందించాలని మెజార్టీ రైతులు సూచించారు.

పసుపు తోటలకు తెగుళ్లు

తగ్గుతున్న దిగుబడి

ఆందోళనలో రైతాంగం

హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో వాతవారణ ప్రభావంతో పసుపు తోటలకు తెగుళ్ల సోకడంతో రైతాంగం ఆందళన చెందుతోంది. ప్రస్తుతం పసుపు పంటలపై ఆకు రోగం, దుంపకుళ్ల తెగులు వంటివి వ్యాపించడంతో వీటి ప్రభావం దిగుబడిపై ఉంటుందని వాపోతున్నారు. రాష్ట్రంలోని మల్లాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, నిజామాబాద్, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో తెగుళ్లతో కొంత నష్టం జరిగిందని రైతులు చెబుతున్నారు. మిగిలిన జల్లాల్లో కూడా తెగుళ్ల రాకున్నా ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎకరానికి 5 నుండి 7.10 క్వింటాళ్ల మేర దిగుబడి తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వాణిజ్య పంటగా పేరొందిన పసుపు పంటపైనే రైతులు ఆశలు పెంచుకున్నారు. రెండు మూడేళ్లుగా అంతంత మాత్రంగానే ఉన్న పసుపు ఉత్పత్తుల ధరలు ఈ ఏడాది ఎలా ఉంటాయో అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి వాతావరణ ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తెగుళ్ల సోకినా పంటను కాపాడుకున్నారు. ప్రస్తుతం పసుపు పంట ఆకులు కోసి కొమ్మలను తవ్వే పనిలో రైతులు నిమగ్నమై ఉన్నారు. ఇక మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమవుతున్నారు. తీరా దిగుబడి మార్కెట్‌కు తరలించే సమయానికి ఎంత ధర ఉంటుందోనన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. గత ఏడాది మార్కెట్‌లో క్వింటాలుకు 5 వేల రూపాయల నుండి 7 వేల రూపాయల మధ్యలో ధర పలుకగా, దిగుబడులు వచ్చినా రేటు రాక రైతులు నష్టపోయారు. ఈ ఏడాది క్వింటాలుకు 6 వేల రూపాయల నుండి 8 వేల రూపాయల వరకూ ధరలు ఉన్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పెట్టుబడి పెరిగిన నేపథ్యంలో క్వింటాలుకు 10 వేల రూపాయల చొప్పున చెల్లించాలని రైతుల నుండి డిమాండ్ ఉంది. కాగా రాష్ట్రంలో పసుపు సాగుకు అనుకూలమైన ఎర్రనేలలు ఉండడం, యాజమాన్య పద్ధతులు అవలంబిం స్తుండడంతో ఈ సాగు రైతులకు లాభదాయకంగా మారింది. నాలుగేళ్ల క్రితం పసుపు ధరలు బంగారంతో పోటీ పడడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్‌లో పసుపు పంటకు ధర ఉన్నా లేకున్నా ఇంటి పంటగా భావించి ఒక్కో రైతు ఎకరం నుండి ఐదు ఎకరాల వరకూ సాగు చేస్తున్నారు. రాష్ట్రంలోని రైతులు గుంటూర్, ఆర్మూర్ రకాలతోపాటు, సుగుణ, సుదర్శన్ వంటి రకాలను వేస్తున్నారు. వీటిలో కుర్కుమిన్ శాతం తక్కువగా ఉండడంతో పలువురు రైతులు కేరళ తదితర రాష్ట్రాల నుండి తీసుకొచ్చిన రకాలను సాగు చేస్తున్నారు. ఇటీవల బెడ్ పద్ధతిని అవలంబిస్తూ కొందరు రైతులు ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్ల వరకూ దిగుబడిని సాధిస్తున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో 47 వేల హెక్టార్లలో పసుపు తోటలను రైతులు సాగు చేశారు. 2016 ఖరీఫ్ సీజనులో 46 వేల హెక్టార్లలో సాగు చేయగా, 2017 ఖరీఫ్‌కు మరో 10 వేల హెక్టార్లలో ఎక్కువగా సాగైంది.



రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 12,800 హెక్టార్లలో పసుపు సాగు చేయగా, జగిత్యాల జిల్లాలో 12,378 హెక్టార్లు, నిర్మల్ జిల్లాలో 7,269 హెక్టార్లు, మహబూబాబాద్ జిల్లాలో 5,617 హెక్టార్లు, వరంగల్ రూరల్ జిల్లాలో 4,250 హెక్టార్లు, వికారాబాద్ జిల్లాలో 1,637 హెక్టార్లలో పసుపును వేశారు.

మార్చి నుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు



శుక్రవారం విజయవాడలో గౌరవ వందనం స్వీకరిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాదరావు

స్పీకర్ కోడెల శివప్రసాదరావు

అమరావతి, జనవరి26 ప్రభాతవార్త: మార్చి మొదటి వారం నుంచి నెలాఖరు వరకూ బడ్జెట్ సమావేశాలు నిర్వహించ నున్నట్లు రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత ఆయన పోలీసుల నుంచి గౌరవ వందం స్వీకరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 69 ఏళ్లు అవుతున్నాయన్నారు. దేశంలోని 137కోట్ల మంది కుల, మతాలకు అతీతంగా కృషి చేస్తే, రాబోయే కొద్ది సంవత్సరాల్లో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా గుర్తింపు పొందడం ఖాయమన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉద్యోగులు పాల్గొన్నారు.

శాసనమండలిలో..

రాష్ట్ర శాసనమండలిలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శాసనమండలి ఆవరణలో మండలి ఛైర్మన్ ఎన్ఎండి ఫరూక్ జాతీయ జెండాను ఎగురువేశారు.

ఆర్టీసి బస్సు, సిమెంట్ లారీ ఢీ: ఐదుగురు మృతి

తాడేపల్లిగూడెం,జనవరి 26, ప్రభాతవార్త: దైవ దర్శనానికి బయలుదేరిన పది నిముషాల్లోనే ఐదుగురు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయిన విషాదకర సంఘటన శుక్రవారం జరి గింది. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా తా డేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి బ స్సును సిమెంటు లోడు లారీ ఢీకొట్టిన దుర్ఘటన లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మహి ళలు దుర్మరణం చెందారు. ఒరిస్సాకు చెందిన 60ఏళ్ల వృద్ధురాలు కూడా ఈ ప్రమాదంలో మృత్యు వాత పడ్డారు



శుక్రవారం ప్రగతి భవన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సిఎం కెసిఆర్

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



శుక్రవారం బిజెపి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

హాజరైన దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో భారత 68వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి, సికింద్రాబాద్‌ఎంపీ బండారు దత్తాత్రేయ, బిజెపి శాసనసభా పక్ష నాయకుడు జి.కిషన్‌రెడ్డిలు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఇంకా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లు ఇంద్రసేనారెడ్డి, చింతా సాంబమూర్తి, డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విషయం, పలువురు నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ చిత్రకారులకు ప్రోత్సాహం

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో వర్ధమాన చిత్రకారులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బి.వెంకటేశం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రముఖ పర్యాటక, చారిత్రక, పురాతన కట్టడాల వద్ద ఉన్న దుకాణాల వద్ద వాటి పేర్లను మంచి ఆర్ట్ ఫామింగ్‌లో ఉండేటా ఏర్పాటు చేస్తామని చెప్పారు. శుక్రవారం చిత్రమయి ఆర్ట్ గ్యాలరీలో 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా ఇక్కడ ఎన్నో ఆర్ట్ పెయింటింగ్‌లను నిర్వహించి ఎంతోమంది చిత్రకారులను ప్రోత్సహించామన్నారు. పర్యాటక ప్రదేశాల పరిసరాలు మంచిగా ఉండటం వల్ల పర్యాటకుల సంఖ్య పెరుగుతుందనీ, దాని ద్వారా ప్రభుత్వానికి పేరుతో పాటు ఆదాయం కూడా భారీ స్థాయిలో సమకూరుతుందన్నారు. గత ఏడాది దాదాపు 75 వేల మంది చిత్రకారులు ఈ ఆర్ట్ గ్యాలరీని సందర్శించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం సుమారు లక్షా 50 వేల మందికి పైగా సందర్శకులు వచ్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పర్యాటక ప్రదేశాల వద్ద ఆర్ట్ ఫామింగ్‌లో ఉండేలా చిత్రీకరించి చిత్రకారులను గుర్తించి ఉత్తమ పెయింటింగ్‌కు లక్ష రూపాయల బహుమతిని అందిస్తున్నామన్నారు. రెండో బహుమతిగా రూ. 50 వేలు, మూడో బహుమతిగా రూ. 30 వేలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో 50కి పైగా పశువులు మృతి

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం దుబ్బాతండాలో 50కి పైగా పశు వులు మృత్యువాత పడ్డాయి. తం డాలో ఎక్కడ చూసినా చనిపోయిన పశువులే కనిపిస్తున్నాయి. విష ఆహారం తినడం వల్లే ఇత పెద్ద సంఖ్యలో పశువులు చనిపోయి ఉంటాయని తండావాసులు భావి స్తున్నారు. అయితే ఈ ఘటన ప్రమాద వశాత్తూ జరిగిందా లేక ఎవరైనా కావాలనే చేశారా అన్న అనుమానం గ్రామస్థుల్లో నెలకొంది.

హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సదస్సు

హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: మరో ప్రతి ష్టాత్మక అంతర్జాతీయ సదస్సుకి హైదరాబాద్ వేదిక కాబోతోంది. హైదరాబాద్‌లోని శామీర్‌పేట్ లోని లియోనియా రిసార్ట్‌లో ఐదు రోజుల పాటు ఈ సదస్సు జరుగనుంది. ఈనెల 27 నుండి 31వ తేదీ వరకూ జీవకణ శాస్త్రం-18 సదస్సు హైదరా బాద్‌లో జరగనుంది. మొదటిసారిగా ఈ సదస్సుకి భారత్ అతిధ్యం ఇస్తుంది. ఇండియన్ సొసైటీ ఆఫ్ సెల్ బయాలజీ, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఫర్ సెల్ బయాలజీ, ఏసియన్ ఫసిఫిక్ ఆర్గనైజేషన్ ఫర్ సెల్ బయాలజీ (ఏపీఓసీబీ)లు కలసి సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తు న్నాయి నోబెల్ పురస్కార గ్రహీత మార్టిన్ చాల్ఫీ 27వ తేదీన ఈ సదస్సులో ప్రారంభోపన్యాసం చేస్తారు ఈ సదస్సులో 30 దేశాల నుండి 300 సంస్థల నుండి సైంటిస్ట్‌లు, రీసెర్చర్లు, స్కాలర్లు పాల్గొంటారు. ఈ అంతర్జాతీయ జీవకరణ శాస్త్రం సదస్సులో 1,200 మంది విద్యార్థులు కూడా ఈ సదస్సులో పాల్గొన నున్నారు. కేంద్ర మంత్రి సుజనా చౌదరి, మంత్రి కె.తారకరా మారావు ఈ సదస్సుకు హాజరు కానున్నారు.

టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండికి ఐపాస్ అవార్డు

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఐపాస్ పథ కం అమలులో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కనబరిచిన ప్రతిభకు గానూ రాష్ట్ర ప్రభుత్వం టిఎస్ ఐపాస్ అవార్డుకు ఎంపిక చేసింది. పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌చేతుల మీదుగా డిస్కం సిఎండి రఘుమారెడ్డికి అంద జేశారు. టిఎస్ ఐపాస్‌లో భాగం గా విద్యుత్ కనెక్షన్ కోసం తమకు అందే దరఖాస్తులను త్వరి తగతిన మంజూరు చేయడంకోసం ఎస్‌పిడిసి ఎల్ సంస్థ సులభ తరమైనప్రక్రియ ను రూపొం దించింది. ఫలితంగా అవార్డు దక్కింది. ఈ సందర్భంగా టిఎస్ ఎస్‌పిడిసి ఎల్ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

భారత్‌కు గెలుపుపై ఆశలు

జోహెన్స్‌బర్గ్: భారత్-దక్షిణాఫ్రికా మూడో టెస్టు రసవత్తరంగా మారింది. మూడో రోజు శుక్రవారం ఆటంతా టీమిండియాదే. రహానె (48), కోహ్లి (41), భువి (33), షమి (27), మురళీ విజయ్ (25) రాణించడంతో దక్షిణాఫ్రికాతో చివరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టు 247 పరుగులకు ఆలౌటయ్యింది. అంతకుముందు దక్షిణాఫ్రికా ఆధిక్యం 7 పరుగులుండటంతో ఆతిథ్య జట్టుకు 240 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. అస్థిరంగా మారిన పిచ్‌పై...బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతున్న తరుణంలో ఇది పెద్ద లక్ష్యంగానే కనిపిస్తోంది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆ జట్టు ఆట ముగిసేసరికి వికెట్ నష్టపోయి 17 పరుగులు చేసింది. ఓపెనర్ డీఎన్ ఎల్గర్ (11 బ్యాటింగ్) తలకు బంతి తగలడంతో ఆటను తాత్కాలికంగా నిలిపివేశారు. పిచ్ భయంకరంగా స్పందిస్తుండటంతో బంతులు అనూహ్యంగా బౌన్స్ అవుతున్నాయి. ఆ తర్వాత వర్షం పడటంతో ఆటను ముగించారు.



మూడో రోజు భారత్ ఆట సాగిందిలా....

49/1తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమిండియా ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయింది. స్కోరు బోర్డుపై మరో రెండు పరుగులు చేరగానే ఓపెనర్ కెఎల్ రాహుల్ (16) అవుటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన పుజారా కూడా ఒక్క పరుగు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కోహ్లి (41), విజయ్‌తో కలిసి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. స్కోరు 100 పరుగులకు చేరగానే విజయ్ (25) అవుట య్యాడు. దీంతో తొలి సెషన్‌లో భారత్ మూడు వికెట్లు కోల్పోయింది. రోహిత్ శర్మ స్థానంలో జట్టులోకి వచ్చిన అజింక్యా రహానె....కోహ్లితో కలిసి

మూడో రోజు కోహ్లిసేన ఆధిపత్యం

బౌన్సీ పిచ్‌పై సఫారీలకు ఇచ్చిన లక్ష్యం పెద్దదే

ఇన్నింగ్స్ ముందుకు నడిపాడు. 41 పరుగుల వద్ద కోహ్లి అవుటయ్యాడు. హార్థిక్ మరోసారి తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు. కానీ ఇబ్బంది పెడుతున్న పిచ్ మీద రహానె, భువీ కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 55 పరుగులు జోడించాడు. వేగంగా ఆడిన రహానె (48) కొద్దిరో అర్థ సెంచరీ చేజార్చుకున్నాడు. రహానె అవుటయినప్పటికీ...షమీ, భువీ వేగంగా పరుగులు రాబట్టారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 35 పరుగులు జోడించారు. షమీ (28 బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సరతో 27 పరుగులు)వేగంగా ఆడాడు. 76బంతులు ఎదుర్కొన్న భువనేశ్వర్ కుమార్(33) మోర్కెల్ బౌలింగ్‌లో 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. మరికాసేపటికేబుమ్రా (0) అవుటవ్వడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది. సౌతాఫ్రికా బౌలర్లలో రబాడ, మోర్కెల్, ఫిలాండర్‌లకు తలో మూడు వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్‌లో 7 పరుగుల ఆధిక్యం ఉండ టంతో విజయం కోసం ఆజట్టు 241 పరుగులు చేయాల్సి ఉంది

ఇండోనేసియా మాస్టర్స్‌లో సింధుపై

సైనా సంచలన విజయం



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: కాలి గాయం నుంచి కోలుకున్న సైనా నెహ్వాల్ చురకత్తిలా దూసుకుపోయింది. భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ సంచలన విజయం నమోదు చేసింది. ప్రత్యర్థి ఎవరైనా ఒకటే... గెలుపే ముఖ్యం అంటూ సాగిన పోరాటంలో సైనా నెహ్వాల్, ఒలింపిక్ పతకదారు పివి సింధును ఓడించింది. ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీలో అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన సైనా...తెలుగు తేజం పివి సింధును (రెండో సీడ్) సునాయాసంగా ఓడించింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో 21-13, 21-19 తేడాతో సింధును సైనా మట్టికరి పించింది. తొలి గేమ్‌ను సునాయాసంగా గెలిచిన సైనా రెండో గేమ్‌లో శ్రమించాల్సి వచ్చింది. మొత్తానికి రెండో గేమ్‌ను గెలుచుకుని సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీస్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన నాలుగో సీడ్ క్రీడాకారిణి రాట్చానోక్ ఇంటనాన్‌తో సైనా నెహ్వాల్ తలపడనుంది. అంతర్జాతీయ టోర్నమెంట్లలో సైనా, సింధు తలపడటం ఇది మూడో సారి. గతంలో తలపడిన రెండు టోర్నమెంట్లు స్వదేశంలో జరిగినవే. 2014లో సయ్యద్ మోడీ గ్రాండ్ ఫ్రీ గోల్డ్ టోర్నీలో సింధును సైనా ఓడించింది. ఆ తర్వాత 2017లో జరిగిన ఇండియా ఓపెన్ సూపర్ సిరీస్‌లో సైనాపై సింధు ప్రతీకారం తీర్చుకుంది. తాజాగా జకర్తాలో జరిగిన పోరులో మరొకసారి సైనా గెలిచి ముఖాముఖి ఆధిక్యాన్ని 2-1కు పెంచుకుంది. ఇదిలా ఉంటే ఒకసారి ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పిబిఎల్)లో కూడా సైనా, సింధు ముఖాముఖిగా రెండుసార్లు తలపడ్డారు. అయితే పిబిఎల్-3లో మాత్రం వీరి మధ్య పోరు జరగలేదు.

సెమీస్‌కు దూసుకెళ్లిన యువ భారత్

న్యూజిలాండ్: ఐసిసి అండర్ 19 ప్రపంచ కప్‌లో భారత్ సెమీఫైనల్‌కు ఎదురులేకుండా దూసుకెళ్లింది. లీగ్ దశలో మూడు మ్యాచ్‌లనూ గెలిచిన భారత్... శుక్రవారం భారత జట్టు టోర్నీ లో భాగంగా క్వార్టర్ ఫైనల్లో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. దీంతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో సెమీస్‌లో తలపడేందుకు సన్నద్ధమైంది. తొలుత టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ పృథ్వీ షా(40), శుభ్నమ్ గిల్ 86), అభిషేక్ శర్మ (50) బ్యాటిం గ్‌లో రాణించడంతో భారత జట్టు గౌరవ ప్రదమైన స్కోరు చేయగలిగింది. మిగతా ఆటగాళ్లు ఎవరూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఐదు గురు ఆటగాళ్లు రెండంకెల స్కోరు కూడా చేయలేకపోవడం గమనార్హం. బంగ్లా బౌలర్లు క్వాజి ఒనిక్ 3, నయీమ్ హీసన్ 2, సైఫ్ హాసన్ 2 వికెట్లు తీశారు. వీరి ధాటికి భారత్ 49.2 పరుగులకు ఆలౌటై 265 పరుగులు చేసింది. 266 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ మొదటి నుంచి తడబడుతూనే ఉంది. 23పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయిన బంగ్లాదేశ్...ఇక తేరుకోలేకపోయింది. వరుసపెట్టి వికెట్లను కోల్పోయింది. బంగ్లా బ్యాట్స్‌మెన్ టెస్టు మ్యాచ్‌ను తలపించారు. భారత బౌలర్లు నాగర్ కోటి 3వికెట్లు, శివమ్ మావి ,అభిషేక్ వర్మ చెరో రెండు వికెట్లు తీసి రాణించడంతో ఆ జట్టు 42.1 ఓవర్లలో 134 పరుగులకే చేతులెత్తేసింది. దీంతో భారత్ 131 పరుగుల తేడాతో విజయం సాదించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శుభ్నమ్ గిల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఈనెల 30న జరగనున్న సెమీఫైనల్-2లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాక్‌తో తలపడనుంది. ఈనెల 29న జరగనున్న సెమీఫైనల్-1లో ఆస్ట్రేలియా - అఫ్గానిస్తాన్ మధ్య విజేత ఎవరో తేలనుంది.



పద్మశ్రీతో విరిసిన తెలుగు తేజం శ్రీకాంత్



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. ఇందులో క్రీడల విభాగంలో తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్‌ను పద్మశ్రీ అవార్డు వరించింది. ఇండోనేషియా సూపర్ సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టైటిల్‌తో పాటు మరెన్నో విజయాలను శ్రీకాంత్ సొంతం చేసుకున్నాడు. గుంటూరు జిల్లాలోని చంద్రమౌళినగర్‌కు చెందిన శ్రీకాంత్ హైదరాబాద్‌లోని గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందాడు. 2014లో జరిగిన చైనా ఓపెన్ సిరీస్ ప్రీమియర్‌లో విజేతగా నిలిచిన తొలి భారతీయుడిగా కిదాంబి గుర్తింపు సాధించాడు. 2014 నవంబర్ 16న ప్రపంచ బ్యాడ్మిం టన్‌లో సూపర్ డాన్‌గా పేరొందిన లిన్ డాన్‌ఖు 21-19, 21-17తేడాతో ఓడించి 2014 చైనా ఓపెన్ సూపర్ సిరీస్ ప్రీమి యర్ గెలుచుకున్నాడు. అప్పటి నుంచి శ్రీకాంత్ భారత పురుషుల బ్యాడ్మింటన్ విభా గంలో ఎదురులేని క్రీడాకారుడిగా రాణిస్తూ దేశ కీర్తిని శిఖరాగ్రాన నిలపుతున్నాడు. శ్రీకాంత్‌కు పద్మశ్రీ లభించడంతో తెలుగు రాష్ట్రాల్లో ఆనందం నెలకొంది.

నేడు, రేపు బెంగళూరులో ఐపిఎల్ ఆటగాళ్ల వేలం

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: క్రికెట్ అభిమానుల నుంచి ఆటగాళ్ల వరకు ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తోన్న ఐపిఎల్‌లో మొదటి దశ ఆరంభమైంది. ఇక శనివారం, ఆదివారంతో ఏ జట్టు తరుపున ఎవరెవరుఆడబోతున్నారో తేలనుంది. వెయ్యికి పైగా క్రికెటర్లు ఐపిఎల్‌లో పాల్గొనేందుకు పోటీపడినా బిసిసిఐ కేవలం 578 మందిని మాత్రమే వేలానికి ఆమోదించింది. పైగా వీరందరిలో గరిష్ట ధర 2 కోట్లుగా పేర్కొంది. ఈ వేలంలో రెండు జట్లు మాత్రం ఎక్కువ మొత్తంలో ఖర్చుపెట్టనున్నాయి. అంటే దాదాపు 6.5కోట్లకు పైగా ఖర్చు పెట్టనున్నట్లు సమాచారం. ఆ రెండు జట్లుకింగ్స్ ఎలెవన్ పంజాబ్, రాజస్తాన్ రాయల్స్. గతేడాది జరిగిన ఐపిఎల్ వేలంలో ఇంగ్లాండ్ ఆల్ రౌండ్ ఆటగాడైన బెన్ స్టోక్స్ అత్యధిక ధర పలికాడు. 14.5కోట్ల రూపాయలు పలికిన అతని ధర రైజింగ్ పూణె సూపర్ జెయింట్స్ జట్టు చెల్లించింది. ఈ సంవత్సరం రైజింగ్ పూణె, గుజరాత్ లయన్స్ పోటీలో ఆడటం లేదు. వీటికి బదులుగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ 2016, 2017 రెండు సంవత్సరాల విరామం తర్వాత పిచ్‌లోకి దూసుకెళ్లనున్నాయి.

ఐపిఎల్ 11 గురించి పూర్తి వివరాలు ఇలా

ఐపిఎల్‌లో ఆడేందుకు రిజిష్టర్ చేసుకున్న ఆటగాళ్ల సంఖ్య : 1122

రిజిస్ట్రేషన్ అయిన సభ్యుల్లో నుంచి బిసిసిఐ ఎంపిక చేసిన ఆటగాళ్ల సంఖ్య : 578

ఐపిఎల్ సీజన్‌కు భారత్ నుంచి పాల్గొనబోతున్న ఆటగాళ్ల సంఖ్య : 360

మొత్తం విదేశీ ఆటగాళ్ల సంఖ్య : 218

క్యాప్‌డ్ ప్లేయర్లు: (182 మంది విదేశీ, 62మంది భారతీయులు)

అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు : 332 (298 మంది భారతీయులు, 34 మంది విదేశీయులు)

అసోసియేట్ దేశాలైన ఆటగాళ్ల సంఖ్య : 2 (కెనడా, నేపాల్)

వేలానికి ముందేఅట్టిపెట్టుకున్న ఆటగాళ్ల సంఖ్య : 18

వేలంలో అందుబాటులో ఉండే గరిష్ట ఆటగాళ్ల సంఖ్య : 182

ఎనిమిది మంది విదేశీయులతో కలిపి జట్టులో ఉండాల్సి ఆటగాళ్ల గరిష్ట సంఖ్య : 25

ఆటగాళ్లలో గరిష్టంగా 2 కోట్ల రూపాయల ధరను కలిగి ఉన్న వాళ్లు : 36 (విదేశీలు 23, భారతీయులు 13)

రూ.1.5కోట్ల ధరగా ప్రకటించిన ఆటగాళ్లు : 31



రూ.75లక్షలుగా ప్రారంభ ధర ఉన్న ఆటగాళ్లు : 23

రూ.50లక్షలుగా ప్రారంభ ధర ఉన్న క్రీడాకారులు : 122 మంది

పాకిస్తాన్ తరపు నుంచి ఆడుతున్న ఆటగాళ్ల సంఖ్య : 0

ఏప్రిల్ 7 నుంచి మే 27 వరకు ఐపిఎల్ మ్యాచ్‌లు....

ఐపిఎల్ 11వ సీజన్‌కు సంబంధించిన మ్యాచ్‌లు ఈ ఏడాది ఏప్రిల్ 7 నుంచి మే 27వరకు జరుగుతాయి. ఏప్రిల్ 7న ముంబైలో మొదలై మే 27న వాంఖడే స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. అయితే ఐపిఎల్ మ్యాచ్‌ల కోసం అర్థరాత్రి దాకా మేల్కొని ఉండనవసరం లేదు. ఎందుకంటే సాయంత్రం 4గం.ల మ్యాచ్ సమయాన్ని 5.30గం.లకు, రాత్రి 8గం.లకు జరిగే మ్యాచ్‌లను 7గం.లకే మార్చారు. ఐపిఎల్ 11వ సీజన్ నుంచి ఐదేళ్ల కాలానికి ఐపిఎల్ ప్రసార హక్కుల్ని స్టార్ స్పోర్ట్స్ సొంతం చేసుకుంది.

ఎట్టకేలకు ఆసీస్ బోణీ

నాలుగో వన్డేలో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా గెలుపు



ట్రావిస్ హెడ్

సిడ్నీ: ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరుగుతోన్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య కంగారులు ఎట్టకేలకు బోణీ చేశారు. ఇప్పటికే తొలి మూడు వన్డేలు నెగ్గిన ఇంగ్లాండ్ సిరీస్‌ను కైవసం చేసుకోగా...నాలుగో వన్డేలో ఆసీస్ గెలిపించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు 44.5ఓవర్లలో 196 పరుగులకే ఆలౌట్ అయ్యింది. తొలి రెండు వన్డేల్లో అద్భుతమైన బ్యాటింగ్‌తో ఇంగ్లాండ్ విజయాల్లో కీలకపాత్ర పోషించిన రూట్ ఈ మ్యాచ్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. అడిలైడ్ పిచ్ మీద ఓ మాదిరి లక్ష్యాన్ని ఆసీస్ ఏడు వికెట్లు కోల్పోయి సాధించింది. 96 పరుగులు చేసిన ట్రావిస్ హెడ్ కంగారుల విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి రెండు వన్డేల్లో పేలవ ఆటతీరు కనబరిచిన హెడ్‌పై మూడో వన్డేలో వేటు వేశారు. కానీ నాలుగో వన్డేకు ముందు ఆరోన్ ఫించ్ గాయపడటం హెడ్‌కు కలిసొచ్చింది. ఈసారి ఓపెనర్‌గా బరిలో దిగి ఫామ్‌ను అందుకున్నాడు. మరోవైపు ఫించ్ తొలి మూడు వన్డేల్లో అద్భుతంగా రాణించాడు. మూడు మ్యాచ్‌ల్లో వరుసగా 107, 106, 62 పరుగులు చేశాడు. కానీ ఆసీస్‌ను మాత్రం గెలిపించలేపోయాడు. ఫించ్ ఎంత బాగా ఆడినప్పటికీ....విజయం మాత్రం దక్కకపోవడంతో నిరాశ చెందాడు. ఫించ్ పది సెంచరీలు సాధిస్తే...వాటిలో ఐదు మ్యాచ్‌ల్లో ఆసీస్ ఓడింది.

ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్స్‌కు ఫెడెక్స్

మెల్‌బోర్న్, జనవరి 26: ఇక్కడ జరగుతున్న ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ సెమీస్ నుంచి సౌత్‌కొరియన్ యువ సంచలనం హియాన్‌చుంగ్ గాయంతో వైదొలగడంతో స్విస్ ఆటగాడు రోజర్ ఫెదరర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ఏక పక్షంగా సాగుతున్న సెమీఫైనల్లో ఫెదరర్ 6-1, 5-2 స్కోరు ఆధిక్యంలో వుండగా చుంగ్ ఎడమ కాలు బొటన వేలుకు గాయమైంది. క్వార్టర్‌ఫైనల్లో సంచలనం సృష్టించి సెమీస్‌కు చేరిన చుంగ్ అనూహ్యంగా గాయపడి అర్థాంతంగా ఆట నుంచి వైదొలిగాడు. తొలి సెట్‌ను 6-1 స్కోరుతో కోల్పోయిన చుంగ్, రెండో సెట్‌లో 2-5 స్కోరుతో వెనుకబడిన నేపథ్యంలో గాయం బాధించడంతో వైదొలిగాడు.



హియాన్‌చుంగ్

ఐపిఎల్ వేలంలో కోట్లు పలకనున్న ఆటగాళ్లు వీరే..!

పోతుగంటి వెంకట రమణ స్పోర్ట్స్ ప్రతినిధి: పొట్టి క్రికెట్‌లో ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన టీ20 ముఖ చిత్రానే మార్చిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)లో పాల్గొనే ఆటగాళ్ల వేలం నేడు, రేపు బెంగుళూరులో జరగనుంది. రిటెన్షన్ లిస్ట్‌లో ఉంచుకున్న క్రీడాకారుల జాబితాను జట్ల యాజమన్యాలు ప్రకటించాయి. ఇప్పటికీ ఏ జట్టుకు చెందని క్రీడాకారులే వేలంలో పాల్గొననున్నారు. ఈసారి నాణ్యమైన ఆటగాళ్లు అందుబాటులో ఉండటంతో వేలం పాట ఆసక్తికరంగా మారింది. స్టార్ ఆటగాళ్లను సాధారణంగానే కొంచెం అటూ ఇటుగా భారీ ధరకు కొనుగోలు చేస్తాయి ఫ్రాంచైజీలు. ఇప్పుడిప్పుడే అరంగేట్రం చేసిన...సత్తా చాటుతున్న యువ ఆటగాళ్ల దశ మార్చే సమయం కూడా ఇదే. కొంతమంది కుర్రాళ్లు...సీనియర్లకు మించి అధిక మొత్తాన్ని కొల్లగొట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు. అయితే వేలంలో ఫ్రాంచైజీలు ఏఆటగాడిపైకాసులవర్షం కురిపించ నున్నారో అనేఅంశాలపై ప్రభాతవార్త కథనం...

కోట్లు కొల్లగొట్ట నున్న ఆటగాళ్లు వీళ్లే

ఈ ఏడాది వేలానికి 578 ఆటగాళ్లకు బిసిసిఐ ఎంపిక చేసింది. అందులో 361 మంది భారత ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం ఆటగాళ్లలో ప్రతిభావంతులైన 16మందికి కనీస ధరను రూ. 2కోట్లుగా నిర్ణయించారు. వీరిలో బెన్‌స్టోక్స్, అశ్విన్, శిఖర్ ధావన్, మిచెల్ స్టార్క్, క్రిస్‌గేల్, యువరాజ్ సింగ్, డ్వేన్ బ్రావో ప్రధాన ఆకర్షణ. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఆల్‌రౌండర్‌గా పేరొందిన బెన్‌స్టోక్స్ (ఇంగ్లాండ్) గతేడాది వేలంలో ఊహించని స్థాయిలో రూ.14.5కోట్లు ధరకు పూణె దక్కించుకుంది. పూణె లీగ్ ఫైనల్ వరకు చేరడంతో అతడే కీలకపాత్ర పోషించాడు. తాజా వేలంలో సైతం అతిన్న దక్కించుకోవడానికి ఎంతైనా వెచ్చించడానికి ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయి. 2008 నుంచి జరిగిన ఐపిఎల్ వేలాల్లో స్టోక్స్ అత్యధిక మొత్తాన్ని సొంతం చేసుకుని రికార్డు సృష్టించాడు. భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్



అశ్విన్, రహానె గొప్ప ఆటగాళ్లే అయినప్పటికీ ఇటీవలి కాలంలో పరిమిత ఓవర్ల క్రికెట్‌లో జాతీయ జట్టులో ఎక్కువ మ్యాచ్‌ల్లో ఆడలేదు. ప్రస్తుతం జాతీయ జట్టుకు ఆడుతున్నందున వీరిపై ఫ్రాంచైజీలు ఆసక్తిగానే ఉన్నాయి. మరోవైపు బ్యాట్‌తో రాణిస్తూ...బంతితో వికెట్లు తీసే అనుభవం ఉన్న కేదార్ జాదవ్‌ను తిరిగి వేలంలో దక్కించుకోవాలని విరాట్ కోహ్లి నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు భావిస్తోంది. స్వదేశంలో భారత్ విజయాల్లో కీలకపాత్ర పోషించిన మణికట్లు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్‌కు భారీ డిమాండ్ ఉంది. పొట్టి ఫార్మట్‌లో విశేషానుభవం ఉన్న కెఎల్ రాహుల్, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్‌లకు మంచి ఫ్యాకేజీ లభించనుంది. అఫ్గనిస్థాన్ యువ సంచలనం రషీద్ ఖాన్ గతేడాది సీజన్‌లో తన ప్రతిభతో ఎక్కువ మందినా ఆకట్టుకున్నాడు. కీలక సమయంలో జట్టును ఆదుకున్న స్పిన్నర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ తిరిగి సొంతం చేసుకున్నా ఆశ్చర్య పోనవసరం లేదు. కోల్‌కతా నైట్ రైడర్స్ 'కెకెఆర్)కు రెండు సార్లు అందించిన గౌతమ్ గంభీర్‌పై ఢిల్లీ డేర్ డెవిల్స్ ఆసిక్త కనబరుస్తోంది. వేలంలో అశ్విన్, గంభీర్‌ను తీసుకొని స్థానిక ఆటగాడైన గౌతీకి జట్టు పగ్గాలు అప్పగించాలని ఢిల్లీ యాజమాన్యం ప్రణాళికలు వేస్తోంది. గంభీర్‌ను తిరిగి తీసుకునే వెసులుబాటు కెకెఆర్‌కు ఉన్నప్పటికీ అట్టిపెట్టుకునే ఉద్దేశం ఉంటే అతన్ని వదిలి పెట్టకపోయేదని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్‌టిఎం ద్వారా టీ20 స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్ క్రిస్‌లిన్‌ను చేజిక్కుంచుకోవాలని షారూఖ్ ఖాన్ నేతృత్వంలోని కోల్‌కతా యోచిస్తోంది. అంతర్జాతీయ టీ20ల్లో అగ్రశ్రేణి జట్టు టీమిండియాపైనే రెండు శతకాలు సాధించాడు వెస్టిండీస్ క్రికెటర్ ఎవిన్ లూయిస్. కరీబియన్ ఆటగాడు లూయిస్‌తో పాటు గత కొంతకాలంగా సంచలనాలు నమోదు చేస్తున్న కోలిన్ మునో (న్యూజిలాండ్) భారీ ధరకు అమ్ముడు



పోయే వారిలో ముందున్నారు. కెరీర్‌ల 400వ టీ20 మ్యాచ్ ఆడిన విండీస్ ఆల్ రౌండర్ కీరన్ పొలార్డ్‌ను ఆర్‌టిఎం ద్వారా ముంబయి ఇండియన్స్ తిరిగి తీసుకోవచ్చు. మ్యాచ్‌ను ఒంటిచేత్తో గెలిపించే సత్తా అతని సొంతం. పొట్టి ఫార్మట్‌లో అనుభవం ఉన్న సీనియర్ స్పిన్నర్ హర్భజన్ సింగ్‌పై కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మొగ్గు చూపుతోంది. బౌలింగ్‌లో మంచి ఎకానమీ ఉన్న భజ్జీ లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తోనూ రాణిస్తాడు. గతేడాది మెరుగైన ప్రదర్శన చేసిన కృనాల్ ఫాండ్యా, బసిల్ థంపీ, ఆవేశ్ ఖాన్, దీపక్ హుడా, హైదరాబాద్ స్థానిక ఆటగాడు మహ్మద్ సిరాజ్‌లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చు. టీమిండియా భవిష్యత్ ఆషాకిరణాలు, అండర్ 19లో అద్భుత ప్రదర్శన చేస్తోన్న యువ క్రికెటర్లు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వీరంతా తమ శిబిరంలో వేలంపై చర్చించుకుంటుండటం విశేషం. గతంలో అండర్ 19లో రాణించడం ద్వారా రిషబ్ పంత్, సర్ఫరాజ్ ఖాన్, చాహల్‌తో పాటు పలువురు ఐపిఎల్‌లో చోటు దక్కించుకున్నారు. ప్రస్తుతం న్యూజిలాం డ్‌లో జరుగుతోన్న ప్రపంచకప్ జట్టులో విజృంభిస్తున్న కమలేశ్ నాగర్ కోటి, శివమ్ హావి, ఆ జట్టు కెప్టెన్ పృథ్వీ షా, శుభమ్ గిల్, అభిషేక్ శర్మ ఫ్రాంఛైజీలో దృష్టిలో ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.